Vol. V

No. 4

16th March, 1979.
(Friday)
25 Phalgun, 1900 S.E

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions. .. 497

Short Notice Questions and Answers. .. 520

Statement by the Chief Minister:

re: Enhancement of D.A. and Payment of Interim Relief to the Government Employees. .. 523

Discussion on No-confidence Motion against Council of Ministers. .. 528

Matters Under Rule 329:

re: Removal of 92 Employees of Siris Ltd. .. 615

re Shortage of Railway Wagons in Gudur Railway Station, Nellore District for lifting Limes. .. 617

Calling Attention to Matters of Urgent Public Importance:

re: Misappropriation Charges against Business Manager of Sidhout Agricultural Development Bank, in Cuddapah District. .. 619

re: Retrenchment of Attendents etc., in Nagarjunasagar Canal Department. .. 621

Papers Laid on the Table. .. 621

Government Bill:

The A. P. Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1979. .. 623

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twentysixth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 16th March, 1979.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Question No. 301, *3334 was postponed.

Allocation of Godavari Waters Among the states

302—

*2348Q.-Sarvasri K. Govinda Rao (Anakapalli), Bhattam Sreeramamurthy (Paravada) and Nallapreddya Sreenivasul Reddy (Venkatagiri):-Will the Minister for Major Irrigation be pleasedto state:

(a) whether the Chief Ministers of Andhra Pradesh, Karnataka and Maharashtra States met at Bombay in the month of April, 1978 and discussed about the allocation of Godavari waters among the States;

(b) if so, whether they have arrived at any agreement; and

(c) if so, whether a copy of the decision taken by them will be placed on the table of the House?

పార్లమెంటరి సెక్రటరి (ఆర్. నాగభూషణం) :-(ఎ) అవునండీ.

(బి) స్థూలంగా ఒక అంగీకారానికి వచ్చినప్పటికి, లాంఛనప్రాయమైన ఒప్పందం ఏదీ కుదరలేదు. దీని తరువాత ఆంధ్రప్రదేశ్, కర్నాటక ముఖ్య మంత్రుల మధ్య మహారాష్ట్ర, కర్నాటక ముఖ్యమంత్రుల మధ్య విడి విడిగా సమావేశాలు జరిగాయి. 4.8.1978 తేదీన ఆంధ్రప్రదేశ్, కర్నాటక ముఖ్య మంత్రుల మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

(సి) ఆ ఒప్పందపు ప్రతి సభా సమక్షంలో ఉంచబడింది.

* An astrisk before the name indicates confirmation by the member.

Summary record of the discussions of the meeting held between the chief Ministers of Karnataka and Andhra Pradesh at Bangalore on 4th August, 1978.

The following were present :

Karnataka.	*Andhra Pradesh.*
(1)	(2)
1. Sri D. Devaraj Urs Chief Minister.	(1) Dr. M. Channa Reddy, Chief Minister.
2. Sri N. Narasimha Rao, Chief Secretary.	(2) Sri G. V. Sudhakara Rao Irrigation Minister.
3. Sri J.C. Lynn, Secretary to Chief Minister.	(3) Sri M. Gopalakrishnan, Secretary, Irrigation and Power.
4. Sri B.C. Angadi Special Secretary P.W. and E. Deptt. (Irrigation).	(4) Sri B. Gopalakrishana Murthy, Adviser, Irrigation and Power.
5. Sri S.R.S. Sastry, Chief Engineer Water Resources Development Organisation.	(5) Sri K. R. Chudamani, Adviser, Irrigation and Power.
6. Sri B. Subramanyam, Chief Engineer, Bangalore Water Supply and Sewerage Board.	(6) Sri Satyanarayan Singh, Special Officer, Water Resources.

After discussion, the following points were agreed to :

Andhra Pradesh and Karnataka agree the Karnataka would, in addition to its existing utilisation above the proposed Singur Project in the Manjira Sub-Basin and the utilisation for Karnataka and Chulkinala Projects, as per the agreement of 17th September, 1975 read with the agreement of 19th December, 1975, utilise one T.M.C. of water more for lift irrigation from the Manjira river.

In order to utilise this quantity or any other additional quantity that may be agreed to later, on the Manjira Karnataka may put up such pondage as may be necessary and as may be agreed to between Andhra

Pradesh and Karnataka to utilise one T.M.C. or such additional agreed quantitities as may become avilable for this purpose.

3. Andhra Pradesh and Karnataka agree that Karnataka may utilise 2 5 (Two point five) T.M.C., of water in the Manjira Sub-basin in its territory in the catchment below Nizamsagar Project.

4. Andhra Pradesh and Karnataka agree that Andhra Pradesh may go ahead with the construction of the Singur Project, as proposed by Andhra Pradesh, with the maximum capacity of 30 T.M.C., of gross-storage with FRL/MWL of plus 523 6 metres (1717 41 ft.) above M.S.L.

5. Karnataka will take necessary action to acquire any land or structures that may be submerged and/or affected under Singur Project and Andhra Pradesh agrees to bear the cost of acquisition, the cost of rehabilitation of the displaced families and the cost of construction of bridges and roads that may become necessary. Such acquisition and rehabilitation shall be as per the norms prevailing in Karnataka at the time of acquisition/rehabilitation. Karnataka also agrees to the submergence of the river bed and its steam-beds.

6. In the event of Andhra Pradesh developing Hydro-Electric Power at Singur Project, Karnataka and Andhra Pradesh agree to share the cost and benefits of such power in such proportion as may be agreed upon.

7. (*a*) Subject to the clearance of Polavaram Project by the Central Water Commission for an F.R.L./M.W.L. plus 150 ft., the State of Andhra Pradesh agrees that a quantity of 80 T.M.C. at 75 per cent dependability of Godavari Waters from Polavaram Project can be diverted into Krishna River above Vijayawada Anicut displacing the dischages from Nagarjunasagar Project for Krishna Delta, thus enabling the use of the said 80 T.M.C. for projects upstream of Nagarjunasagar.

(*d*) Andhra Pradesh agrees to bear the cost of diversion fully.

(*e*) Maharashtra and Karnataka are at liberty to utilise their share of 35 T.M.C. mentioned in sub-para 7(*b*) above from the date of clearance of the Polavaram Project by Central Water Commission with F.R.L./M.W.L. of plus 150 ft., irrespective of the actual diversion taking Place.

(*f*) It is also agreed that if the diversion at 75 per cent dependability as stated in clause (*a*) above exceeds the said quantity of 80 T.M.C.

due to diversion of Godavari Waters from the proposed Polavaram Project into Krishna river, further diminishing the releases from Nagarjunasagar Project such excess quartity shall also be shared between the three States in the same proportion as in sub-clause (*b*) above.

(Sd.),
D. DEVARAJ URS,
Chief Minister, Karnataka.
20th September, 1978.

(Sd.),
M. CHANNA REDDY,
Chief Minister, Andhra Pradesh.
15th November, 1978.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:— ప్రశ్న వేసిన వారి పేర్లలో ఒకటే చదువుతున్నారు. రెండు పేర్లు చదవడం ధర్మం. యిద్దరికి సంబంధించినది. ఈ అగ్రిమెంట్‌ను అనుసరించి ప్రస్తుతానికి తీసుకోబోతున్న చర్య ఏమిటి ? ఏ రకంగా ఫలప్రదం అయి రైతాంగానికి సదుపాయం జరగడానికి తక్షణం తీసుకోబోతున్న చర్యలు తెలియజేస్తారా?

శ్రీ జి. వి. సుధాకర రావు:— కర్ణాటక ఆంధ్రప్రదేశ్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం సింగూరు ప్రాజెక్టు వల్ల కర్ణాటక ప్రాంతంలో ఏ భూములు అయితే మునిగిపోతున్నాయో వాటి గురించి ఒప్పందం జరిగింది. కర్ణాటక ప్రభుత్వం వాటిని గురించి ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. కర్ణాటక ప్రభుత్వం సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ వారి ముందు పెట్టిన అభ్యంతరాలు తిరిగి తీసుకొనడం జరిగింది. అందువల్ల సింగూరు ప్రాజెక్టు నిరాటంకంగా జరిగే అవకాశం ఏర్పడింది. జూరాల ప్రాజెక్టు గురించి కర్ణాటకలో కొంత కృష్ణానది తీరంలో యిప్పుడు జరుగుతున్న దానిని గురించి కూడ కర్ణాటక ప్రభుత్వం అభ్యంతరం లేకుండా ఒప్పుకొన్నది. అందువల్ల జూరాల ప్రాజెక్టు కూడ అంతర్ రాష్ట్ర సమస్యలు లేకుండా చేపట్టే అవకాశం కలిగింది. ముఖ్యంగా గోదావరి నది నీటిని కృష్ణానదికి తరలించే దానిలో మొత్తం 80 టి.ఎమ్.సి. నీరు గోదావరి నుంచి కృష్ణకు తరలించే అవకాశం ఉన్నదని దానిపై కొంత బేధాభిప్రాయం కలిగింది. మహారాష్ట్ర కర్ణాటకకు 100 టి.ఎమ్.సి. నీరు తరలించవచ్చునని అభిప్రాయ పడింది. చివరకు మనం చెప్పిన 81 టి.ఎమ్.సి. వారు అంగీకరించివారు. ఆ 80 టి.ఎమ్.సి లో మహారాష్ట్ర, కర్ణాటకకు 25 టి.ఎమ్.సి. యివ్వడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు 45 టి.ఎమ్.సి. వున్నది. గోదావరి నుంచి కృష్ణకు తరలింపు విషయంలో కర్ణాటక, మహారాష్ట్రకు కూడ కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ఎవార్డ్ జరిగింది. కృష్ణా వాటర్ డిస్‌పూట్ ట్రిబ్యునల్ వారు స్పష్టంగా చెప్పారు. గోదావరి నుంచి కృష్ణకు నీళ్ళు తరలింపు జరిగినప్పుడు మహారాష్ట్ర కర్ణాటకకు ఈ నీళ్ళలో కొంత భాగం ఉంటుంది అని. దాని ననుసరించి మహారాష్ట్ర కర్ణాటకకు 25 టి.ఎమ్.సి నీరు ఇవ్వడం అనివార్యం అయింది. దాని వల్ల రైతులకు జరిగే లాభాలు చాల ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి, కృష్ణలో ఎన్ని నీళ్ళు ఉన్నాయో ఆ నీళ్ళు కమిటెడ్ వాటర్ క్రింద వచ్చినాయి. కృష్ణ వాటర్ ట్రిబ్యునల్ ఎవార్డ్ ప్రకారం గాని మహారాష్ట్ర, కర్ణాటక,

మధ్యప్రదేశ్, ఒరిస్సా తదితర రాష్ట్రాలతో జరిగిన ఒప్పందం ప్రకారం గోదావరి, కృష్ణ నదిలో మనకు వచ్చేది కమిటెడ్ వాటర్ అని చెప్పజాలుచాను. ఈ 45 టి.ఎమ్.సి. అధికంగా దొరికినాయి. వాటిని మనం ఉపయోగించుకున్నట్లయితే కొన్ని ప్రాంతాలు ముఖ్యంగా నల్లగొండ, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాలు, రాయలసీమ ప్రాంతంలో అనంతపుర ఆ ప్రాంతాలకు, కడప, అలాగే పశ్చిమగోదావరి, వైజాగ్ ఈ ప్రాంతాలు ఈ నీరు ఉపయోగించుకొంటాయి. ముఖ్యంగా కరువు ప్రాంతాలకు ఈ నీళ్ళను తరలించి వాటితో రైతులు ఎక్కువ పండించే అవకాశం ఏర్పడుతుంది. ఇదే మాదిరిగా ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు చేపట్టడానికి కూడ వీలు అవుతుంది,

(శ్రీ) నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ఈ ఎగ్రిమెంటు కన్‌క్లూడ్ అయిన తరువాత గోదావరి జలాలు కృష్ణ వైపుకు మళ్ళించి కృష్ణ నుంచి సోమశిల, రాయలసీమకు ఇచ్చేదానికి చాలకపోతే గోదావరి జలాలు సప్లిమెంట్ చేస్తారా?

(శ్రీ) జి.వి. సుధాకరరావు :—నేను మనవి చేశాను. గోదావరి నీళ్ళు కృష్ణకు తీసుకువచ్చే ఉద్దేశ్యం అదే. గోదావరి ప్రాంతంలో పోలవరం బారేజ్ కట్టినట్లయితే నాగార్జునసాగర్ నీరు కరువు ప్రాంతానికి అందడం లేదనే బాధ వుండి. గోదావరిలో నీళ్ళు ఉన్నాయి. సక్రమంగా ఉపయోగించుకున్నట్లయితే తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, వైజాగ్, శ్రీకాకుళం ఈ ప్రాంతాలకు, తెలంగాణా ప్రాంతానికి గోదావరి నీటితో ఎంతో లాభం చెందుతుంది. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ 80 టి.ఎమ్.సి. ఇచ్చినది. 45 టి.ఎమ్.సి. సాధించడం వల్ల సోమశిల ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :— గోదావరి నుంచి కృష్ణకు 80 టి.ఎమ్.సి. నీళ్ళు మన ఉపయోగం కోసం మళ్ళించుకుంటున్నాము. దానిలో మహారాష్ట్రకు, కర్ణాటకకు వాటా యివ్వడం ఏ రకంగా ధర్మం అయింది? ఏ రకంగా అవసరం అయింది? దానిని పునరాలోచించడానికి వీలు అవుతుందా?

(శ్రీ) జి.వి. సుధాకరరావు:— అంతర్ రాష్ట్ర విధానాన్ని బట్టి ఏ బేసిన్ నీళ్లు ఆ బేసిన్ వారు వాడుకోవడం న్యాయం అవుతుంది. గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు తరలించడం తక్కువ. ఏ బేసిన్‌లో నీటివి ఆ బేసిన్ వారు వాడుకోవాలి. కృష్ణావాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ వారు యిది నిర్ణయించారు. ఇక ముందు ఎప్పుడైనా గోదావరి నుంచి కృష్ణా బేసిన్‌కు,—ఒక బేసిన్ నుంచి యింకో బేసిన్‌కు నీళ్లు తరలించడం జరిగినప్పుడు మహారాష్ట్ర కర్ణాటకకు ఆ నీళ్ల కృష్ణ నీళ్లుగా పరిగణించబడి ఆ నీళ్లలో వాటా ఉంటుందని నిర్ణయం అయింది. ఇది ఉచితమా, న్యాయమా? ఈ సమస్య యిదివరకు ట్రిబ్యునల్ నిర్ణయించినది కాబట్టి ఆ విషయాలు ప్రశ్నించే సమస్య ఉత్పన్నం కాదు. 8-40 a.m.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):—మంజీరా, నిజాంసాగర్ బేసిన్లలో వేల కొలది గుంటలు, చెరువులకు గత 28 సంవత్సరాలుగా ఎన్నో గండ్లు పడినవి. ఆ గండ్లను పూడ్చడం లేదు. నిజాంసాగర్ కి మంజీరా అడ్డం వస్తుందని, ఆ నీళ్ళవల్ల

అడ్డం వస్తుందని ఆ గండ్లను పూడ్చడం లేదు, ఈ ఒప్పందంవలన ఏమీ ఆటంకం లేదుగదా, అందువలన, యీ గండ్లను వెంటనే పూడ్చడానికి పూనుకుంటామని వాగ్దానం చేస్తారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:—ఊరికే వాగ్దానం చేయడం ఉచితం కాదు. వేలకొలది చెరువులకు గండ్లు పడినవి అంటున్నారు. ఆ విషయం ఇంతవరకు ఎవరూ నా దృష్టికి తీసుకురాచ్చారేమో, అయితే, యీ కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ నిర్ణయం ప్రకారం నిజాంసాగర్‌కు కొంత నీళ్ళు కేటాయించడం జరిగింది, దీనివలన, యీ గండ్లుపడిన చెరువులను మరమ్మతు చేయడం జరగలేదేమో నాకు తెలియదు. ఆ వివరాలన్నీ చూడవలసి ఉంటుంది కేవలం నిజాంసాగర్‌కు నీళ్ళు ఇవ్వడం ఒక్కటే కారణం కాకపోవచ్చు. వేరే కారణాలు కూడా వుండవచ్చు. ఆ విషయాలన్నీ చూడవలసి ఉంటుంది.

శ్రీ వి శివరామకృష్ణారావు (బద్వేలు) :—మంత్రిగారు - తుంగభద్రలో సరిపోయినంత నీళ్ళు వున్నాయని, రాయలసీమకు నీటి కొరత వుండదని చెప్పారు. ఇప్పుడు మద్రాసుకు తీసుకువెళ్ళడానికి ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. దీనితోపాటుగా రాయలసీమకు కూడా యీ నదీ జలాలు ఇవ్వడానికి-అగ్రికల్చర్ పర్పస్ కొరకు-ఇన్వెస్టిగేట్ చేయమని ప్రభుత్వం ఆ యంత్రాంగానికి ఉత్తర్వులు ఇస్తుందా?

శ్రీ జి.వి. సుధాకరరావు :—అధ్యక్షా, నీళ్ళు సరిపోతాయని నేను చెప్పలేదు. ఈ వున్న 45 టి.ఎం.సి. వాటర్‌ను మనం ఉపయోగించుకునే అవకాశం వుంది మన అవసరాలు దీనివలన కొంత తీర్చుకోవడానికి అవకాశం వుందని చెప్పాను. ఈ 45 టి.ఎం.సి. వాటర్‌తో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల అవసరాలకు పూర్తిగా సరిపోతుందని నేను చెప్పలేదు. ఇంక, రాయలసీమ లెఫ్ట్ కెనాల్ ఇన్వెస్టిగేషన్ జరుగుతూనే వున్నది. మద్రాసువారు, మన సిబ్బందికలిసి పని చేస్తున్నారు ఆ ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తరువాత, దీనికి సంబంధించిన వివాదాలు పరిష్కారం అయినప్పుడు ఆలోచించవచ్చు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు:— మంత్రిగారు సమాధానం చెబుతూ చాలా విలువైన ఇన్‌ఫర్‌మేషన్ మాకు ఇచ్చారు. ఈ అగ్రిమెంటు తరువాత యీ నీరు మన ప్రాంతాలకు పనికివచ్చేట్లు, బాగువడేట్లుగా చేయడానికి అవసరమైన పథకాలు వెంటనే చేబడతారా? చేపట్టడానికి అవకాశాలున్నాయని చెప్పారు. ఇప్పుడు చెప్పడానికి వీలులేదుగాని, వారివద్ద ఇంకా సమగ్రమైన ఇన్‌ఫర్‌మేషన్ వున్నని. కాబట్టి, అదంతా కూడా ఒకసారి మాకు సర్క్యులేట్ చేస్తారా? ఆ అగ్రిమెంటును అనుసరించి మీరు తీసుకోబోతున్న చర్యల వివరాలు మాకు తెలియజేస్తారా?

శ్రీ జి. వి. సుధాకరరావు:— నేను పదేపదే చెబుతున్నాను. ఈ 45 టి. ఎం. సి. నీళ్లగురించి, ఇంకా ఏమైనా మిగిలిన నీళ్ళు వుంటే, వీటన్నింటిని పంపకం గురించి ప్రతిపక్షనాయకులు, మా పార్టీ నాయకులు అందరితో కూర్చుని, సమగ్రంగా ఆలోచించి తగిన చర్య తీసుకోవాలని ఉన్నది.

Construction of Veghavathy Project in Pachipenta Salur Tq.

303—

*3203Q -Sarvasri S.R.T.P.S. Veeiapparauj (Salur) Poola Subbaiah (Markapur) and Ch. Rajeshwer Rao Sircilla):—Will the Minister for Major Irrigation be pleased to state :

(a) Whether it is a fact that the veghavathi Project in Pachipenta of Salur Taluk, Srikakulam District had been sanctioned but not excuted so for; and

(b) so, when the project will be executed?

The Minister for Medium Irrigation (Sri K. Obula Reddy) :—

(a) No scheme on Veghavathi Project has been sanctioned.

(b) Does not arise.

(శ్రీ) కె. గోవింద రావు —ఇంతకుముందు యీ వేగావతి ప్రాజెక్టు కట్టటానికి నిర్ణయం చేసినట్లుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు మంత్రిగారు ఏమీ లేదంటున్నారేమిటి ?

(శ్రీ) కె. ఓబుల్ రెడ్డి :—ఆ వార్త సరియైనది కాదు.

Monthly Pocket-Allowances of Rs. 25/- to Postgraduate Stduden's staying in s.w. Hostels

304—

*3572Q,-Sri Kasu VenktaKrishna Reddy (Narsraopet) — Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether there is any proposal before the Governament to restore the payment of pocket money of Rs. 25/- p.m. to the postgraduates studeits staying in the Social Welfare hostels;

(b) whether the Governament will consider to enhance the monthly pocket allowance to Rs.50/- p.m. in view of the increased cost of living; and

(c) if so, the date from which the decision reffered to in clause (b) will take effect?

(శ్రీ) కె వి ఆర్. ఎస్. పద్మనాభరాజు (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి):—(ఎ) సమాధానం సభామముఖంలో ఉంచబడింది.

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ) ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:—పోస్టుగ్రాడ్యుయేట్స్‌కు ఆంధ్రయూనివర్సిటీలో 25 రూ.లు పాకెట్‌మనీ ఇస్తున్నారు. పి.జి సెంటర్లలో ఈ లిస్టు ఆఫ్ బాక్‌వర్డ్ క్లాసెస్‌లో "సి" కేటగిరి వారికి ఇస్తున్నారు. తక్కిన ఎ.బి.డి. కి యివ్వడము

లేదు. శ్రీ కాకుళం పి.జి. సెంటరు వారు సాంఘిక సంక్షేమశాఖామంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మెమొరాండం యిచ్చారు. అది అక్కడ ఇచ్చారా, లేదా? తెలియజేస్తారా?

8-50 a.m. శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—1974లో యీ సోషల్ వెల్ఫేర్ హాస్టెల్స్ రద్దుచేసిన తరువాత యీ స్టూడెంట్-మానేజ్డ్ హాస్టెల్స్‌కు ఆపేశారు. ఇది రద్దు చేసిన తరువాత, రెగ్యులర్ బోర్డర్సుకు బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి 25 రూ.లు 7-8-74 నుంచి పాకెట్ మనీ మంజూరుచేశారు. యూనివర్శిటీ ఎట్ాచ్డు హాస్టెల్స్‌లోనివారికికూడా ఇది ఇస్తున్నారు-అంటే, ఈ సోషల్ వెల్ఫేర్ హాస్టెల్‌లో వుండే విద్యార్థులు యూనివర్శిటీ ఎట్ాచ్డు హాస్టెల్స్‌లో చేరారు, వారికి ఇస్తున్నారు, కాని, రెగ్యులర్‌గా వుండే యూనివర్శిటీ మరియు కాలేజి ఎట్ాచ్డు హాస్టెల్స్‌లోని వారికి ఇవ్వడం లేదు. వీరికి ఫుల్ మెస్ చార్జెస్ ఇవ్వబడుతున్నవి. హైదరాబాద్, వైజాగ్ ప్రాంతంలోని మిగిలిన వారికి కూడా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

శ్రీ కె సత్యనారాయణ:—నాగార్జున యూనివర్శిటీ విద్యార్థులకు, ఎట్ాచ్డు హాస్టెల్స్‌లో వున్న బాక్‌వర్డ్ క్లాసెస్ స్టూడెంట్సుకు యీ పాకెట్‌మనీ ఇవ్వడంలేదని విషయం పరిశుశ్వానికి తెలుసా? ఆ విద్యార్థులు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం దానిపై చర్య తీసుకుంటుందా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—మనవిజేశాను. ఈ పాకెట్‌మనీ ఇవ్వాలనే వుద్దేశం లేకపోయినప్పటికీ, వైజాగ్‌లో కొంతమందికి ఇవ్వడం జరిగింది. కొంతమందికి ఇచ్చిన తరువాత, దానిని ఆపడం మంచిదికాదని, దానిని ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది.

శ్రీ కె. సత్యనారాయణ-నాగార్జున యూనివర్శిటీ ఎట్ాచ్డు హాస్టెల్స్‌లో వున్న విద్యార్థులకు యిస్తారో, ఇవ్వరో చెప్పండి.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—ఈ పాకెట్‌మనీ విషయంలో, గవర్నమెంటు కమ్యూనికేషన్ విషయంలో కొంత పొరపాటు జరిగింది . . .

శ్రీ కె. సత్యనారాయణ:—నాగార్జున యూనివర్శిటీ ఎట్ాచ్డు హాస్టెల్ విద్యార్థులకు ఇస్తారా, ఇవ్వరా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—ఆలోచన చేస్తాం.

Selling of gum Purchased by G.C.C. in Telangana Area to Private Merchants from Bombay

305—

*539—Q.-Sri Bhattam Srirama Murthy:—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the gum purchased by the Girijan Cooperative Corporation in Telangana area is being sold to private merchants from Bombay without resorting to auction;

(b) whether such sales were effected on credit basis also; and

(c) if so, the names of the purchasers for the last 5 years ?

(శ్రీ) కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—

(ఎ) తెలంగాణా ప్రాంతంలో సేకరించిన జిగురును బహిరంగ వేలము ద్వారాను, టెండరు వేలం ద్వారాను ఒక్కొక్కసారి టెండర్లు పిలవటం ద్వారాను, ప్రయివేటు సంప్రదింపుల ద్వారాను ఇటివరకు అమ్మారు. ఇప్పుడూ అమ్ముతున్నారు.

(బి) అవునండీ. 1976, ఫిబ్రవరి నుండి 1977, ఆగస్టు మధ్యకాలంలో అరువు సౌకర్యం కల్పించబడింది.

(సి) మెసర్సు ఎన్. దేవిదాస్ అండ్ కంపెనీ, బొంబాయి.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి:— ఆక్షన్ వేయడం జరుగుతున్నది అదికూడా వదిలిపెట్టి ప్రైవేటు నెగోసియేషన్స్ ద్వారా కూడా డిస్‌పోజాఫ్ చేస్తున్నారు. అందులోనూ క్రెడిట్ ద్వారా కూడా ఇస్తున్నారు, ఇందులో కొంత కుంభకోణం జరుగుతున్నది అందుకని దీనిని పునరాలోచన చేసి, యీ క్రెడిట్ పద్ధతి లేకుండా ఆ మొత్తం ఎప్పటికప్పుడు ఆక్షన్ ద్వారా మాత్రమేచేసి, ప్రభుత్వానికి జి.సి.సి. ద్వారా జమ కట్టే పద్ధతి ఆలోచిస్తారా ?

(శ్రీ) కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:— గౌరవ సభ్యులు చెప్పినట్లుగా యీ దేవీదాస్ కంపెనీ వారికి అరువు ఇవ్వడం జరిగింది. బ్యాంకు గ్యారంటీ తీసుకుని, తరువాత నోటుద్వారా యిచ్చారని వుంది. దీనిపై ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎ.సి.బి. కి యీ విషయాలలో నేను రిఫర్ చేశాను. థరోగా ఎగ్జామిన్ చెయ్యమని.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి:— ఇప్పుడు క్రెడిట్‌పై ఇచ్చారుగదా. ఇంత వరకూ వసూలు కాకుండా వున్న మొత్తం ఎంత ? మొత్తం క్రెడిట్‌పై యిచ్చిన మొత్తం ఎంత ?

(శ్రీ) కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు:— మొత్తం అంతా వసూలు అయింది.

(శ్రీ) వి. సన్యాసినాయుడు (ఎలమంచలి):—ఈ దేవీలాల్ కంపెనీకి ఎప్పటి నుంచి ఇస్తున్నారు ?

(శ్రీ) కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—దేవీలాల్ కంపెనీ వారికి 1974–75 లోనే ఇచ్చారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఇస్తున్నా, 1977 నుంచి ఆపు చేశారు. ఇవ్వడం లేదు.

Committing of Offence of Untouchability by B.D.O, Podalakur, on S.C. people of Kanuparathi Village

306—

*3759 Q-Sri N. Venkata Subbaiah (Koduru):—Will the Minister for Social welfare be pleased to state:

(a) whether the District Collector Nellore has received a complaint dt. 26-12-1978 from Scheduled Castes people of Kanuparthi village of Rapue Taluk against the Block Development Officer, Podalakur who abused them in vulgar, forbidden and unparliamentary language and committed an offence of practice of untouchability;

(b) if so, the action taken to prosecute the Block Development Officer in accordance with the provisions o the Civil Rights Protection Act 1955;

(c) whether the Distrist Collector Nellore has also received another complaint dated 25-12-78 from the Andhra Pradesh Teachers Federation, Nellore District unit against the same B.D.O, regarding the abuse of the teachers;

(d) whether it is also a fact that the teachers have given a notice of Mass Dharna against the illegal action of the Block Development Officer; and

(e) if so, the action taken thereon?

(శ్రీ) కె. వి. అర్. ఎస్. పద్మనాభరాజు:—(ఎ) అవునండీ.

(బి) సబ్ డివిజినలు మేజిస్ట్రేటు అయిన నెల్లూరు రెవెన్యూ డివిజినలు అధికారి ఈ విషయాన్ని గురించి విచారణ జరిపి పొదలకూరు బ్లాకు అభివృద్ధి అధికారిపై చేసిన ఆరోపణలు అసత్యమైనవని తెలియజేశారు. అందువలన 1955 పౌర హక్కుల రక్షణ చట్టపు నిబంధనల క్రింద సదరు అధికారిని ప్రాసిక్యూట్ చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) అవునండీ.

ఉపాధ్యాయ ప్రతినిధులతో ఇకముందు మరింత వివేకవంతంగాను, మర్యాదగాను వ్యవహరించవలసిందిగా 20-1-79 తేదీగల అర్.సి.ఎస్ 6-20 469/78 (జిల్లా పరిషత్తు విభాగం) నెంటరు లేఖలో బ్లాకు అభివృద్ధి అధికారికి సలహా ఇవ్వబడింది.

(డి) అవునండి.

(ఇ) కలెక్టరు పంపిచిన అధికారులు ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులతో 6-2-1979 తేదీన చర్చలు జరిపారు. మిగిలిన అన్ని అంశాలను పరిష్కరించుకొనడంలో సత్సంబంధాలు కలిగివుండగలమని బ్లాకు అభివృద్ధి అధికారి, ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు ఆ చర్చలలో అంగీకరించారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):- ఈ హాట్స్ గ్రాంటు విషయంలో మీరు ఇళ్ళు వేయడంలేదు. మీకు ఎందుకు ఇవ్వాలి అని అందరి ఎదుట అయన వీరిని దుర్భాషలాడినట్లు వీరు చెబుతున్నారు. ఆర్. డి. ఒ. ఎంక్వయిరీ చేసినా మాకు న్యాయం జరగలేదని అక్కడవున్న హరిజనులు ప్రాతపూర్వకంగా తెలియ జేశారు. ఇక్కడ చెప్పడానికి కూడా వీలులేని మాటలు వారిమొడల అతను వుప యోగించినట్లుగా తెలుస్తున్నది. కనీసం ఆ బి.డి. ఒ. ను వెంటనే అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేసి ఆ గ్రామంలో హరిజనులనుపిలిపించి, జాయింట్ కలెక్టరుతో ఎంక్వయిరి చేయిస్తే న్యాయంజరుగుతుంది. ఆయన్ని వెంటనే అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చెయ్యడమో, సెలవుపై పంపడమో చేస్తారా ?

శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజు:— సబ్-డివిజనల్ మాజిస్ట్రేటును ఎంక్వయిరీ చేయమని పంపారు. వారు ఎంక్వయిరీచేసి రిపోర్టు యిచ్చారు. అందులో ముగ్గురు విద్యార్థులు-ఏడెనిమిదేళ్ళ వయసుగలవారు-అందులో ఒకరు వచ్చారని, ఇద్దరు రాలేదని, ఇదంతా అక్కడ వున్న నాగయ్య అనే వ్యక్తికి బి. డి. ఒ కి నచ్చక పోవడం వలన ఇదంతా జరిగిందని తెలుస్తున్నది. ఏమైనప్పటికి గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి, నేను మళ్ళీ కలెక్టరుకు ప్రాసి దీనిపై కనుక్కుంటాను.

శ్రీ వి. శివరామకృష్ణారావు:— హరిజనులు, టీచర్స్‌పై కూడా యీ విధంగా జరుగుతున్నదని వారు రిప్రజెంట్ చేశారు. టీచర్సును కూడా అవ మాన పరుస్తున్నారని వారు చెబుతున్నారు. హరాస్ చేస్తున్నారు. వారు రిప్రజెంట్ చేసి యింతకాలం అయినా ఇప్పటివరకు ఎందుకు చర్య తీసుకోలేదు? ఇప్పుడయినా ట్రాన్స్‌ఫర్ చేస్తారా ?

శ్రీ కె.వి.ఆర్.ఎన్. పద్మనాభరాజు:-కలెక్టర్‌తోను, పీలుంచే పంచాయతీ రాజ్ సెక్రెటరీతోను కూడా మాట్లాడతాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్):— ఈ హాట్స్ గ్రాంట్ విషయంలో వెంకయ్య నాయుడుగారు చెప్పిన విషయం నాదృష్టికి కూడా వచ్చింది. మొగళ్ళూరులో కూడా ఇదేవిధంగా చేశారు. నావద్ద లెటర్ కూడ వుంది. మంత్రిగారికి పంపిస్తాను. మావూరి కుర్రివాడొకడు వెళితే అతనితో కూడా చాల నిందాపూర్వకంగా మాట్లాడాడు. నేను కలెక్టరుకు రిపోర్టుచేస్తు న్నాను. దీనిపై గట్టి చర్య తీసుకోకపోతే యీ వర్దతి చాలా పెరిగిపోయే పరిస్థితి వుంది.

శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజు:— నేను అందుకే చెప్పాను. ఇదివరకు రిపోర్టు ఉన్నప్పటికి, కలెక్టరుతో మాట్లాడతాను. పంచాయత్‌రాజ్ సెక్రెటరీగారిని పిలిపించి మాట్లాడతాను. మళ్లీ ఎంక్వయిరీ చేయాలని కూడా చెబుతాను.

Construction of Pucca Godowns for Machilipatnam Ports

307—

*2707-Q.-Sri B. Niranjana Rao (Malleswaram):—Will the Minister for Law and Ports be pleased state :

(a) whether any proposal is under consideration with the Government to construct pucca godowns for the Machlipatnam Port;

(b) whether the Government are aware that trading public are diverting export business to other ports due to lack of godown facility; and

(c) whether Government will allot sufficient funds for this item of work in view of frequent cyclones?

ఓడ రేవుల శాఖామంత్రి(శ్రీ ఎన్. భాస్కరరావు) :—(ఎ) అవునండీ.

(బి) కేవలం గోదాముల సౌకర్యం లేనందువల్లనే, వర్తకులు తమ ఎగుమతులను ఇతర ఓడరేవులకు తరలిస్తున్నారని చెప్పటం నిజంకాదు.

(సి) వనరుల లభ్యతను బట్టి తగినన్ని నిధులు కేటాయించడం జరుగుతుంది.

(శ్రీ బి. నిరంజనరావు :— మంత్రిగారు, అక్కడ నుండి ఇతర రేవుల కు పోవడం నిజంకాదు అంటున్నారు. అదివాస్తవంకాదు. ఈ మధ్య ఢిల్లీ వెళ్ళినప్పుడు చాలామంది అక్కడ సౌకర్యాలు-గిడ్డంగులు-లేవు కాబట్టి ఇతర చోట్లకు పోతున్నామని చెప్పడం జరిగింది. తుఫాను ప్రాంతం కాబట్టి ఆ కట్టేదేదో పక్కాగా కట్టాలి. దీనికి ఎంత మొత్తం కేటాయించారు?

(శ్రీ ఎన్. భాస్కరరావు:—బందరులో పర్మనెంటుగా గోదాములు కట్టాలని యీ సంవత్సరం, నిర్ణయించాము. అందుకు 18 లక్షలు రు. లు కేటాయించడం జరిగింది. బహుశా రెండు మూడు రోజుల్లో ఆర్డర్సు కూడా వస్తాయని మనవి చేస్తున్నాను. అయితే, ఇక్కడ గోదాములు లేకపోవడం వలన క్రూడ్సు ఇతర చోట్లకు పోయారనే మాట వాస్తవం కాదు. ఉదాహరణకు—ఐరన్ ఓర్—ఎక్స్ పోర్టు ఓర్, మెకనైజ్డ్ సిస్టమ్ ద్వారా ఎక్స్‌పోర్టు అవుతుంది కాబట్టి విశాఖపట్నం నుండి పోతుంది. అందువలన ఇక్కడ గోదాములు లేనందువల్ల క్రూడ్ దెబ్బ తినలేదని, ఇక్కడ నుండి వేరేచోటికి వెళ్లడం జరగలేదని మనవిచేస్తున్నాను.

FOREIGN EXCHANGE DERIVED BY A.P. GOVT. BY EXPORTING PRAWNS

308—

*2601.-Q.—Sri E. Subba Rao (Kuchinapudi) :—Will the Minister for Fisheries be pleased to state :

(a) the amount of foreign exchange derived by the Government of Andhra Pradesh by exporting the Prawns.

(*b*) the amount derived from Guntur district in particular; and

(*c*) whether the Fisheries Department prepared to spend for the betterment of the roads leading to the coastal villages where prawns are procured from the nearby towns ?

The Minister for Fisheries (Sri G. Rama Swamy) :—(*a*) The total exports made by Andhra Pradesh Fisheries Corporation (A State Government undertaking) are as detailed below :

Year.	*;Value in Rupees.*
1976–77	.. 96,28,965–54
1977–78	.. 1,20,05,007–68
1978–79 (Upto end of February) ..	..1,24,42,637–40

(*b*) The amount derived from Guntur district during the year-1976-77 to 1978-79 are as detailed below :

Year.	*Value in Rupees.*
1976–77	.. 1,25,323–90
1977–78	.. 70,291–30
1978–79 (Upto end of February). ..	.. 59,609–00

(*c*) Government will take up the formation of village access roads at an estimated cost of Rs. 336.20 lakhs in Visakhapatnam,East Godavari and Guntur districts in conjunction with the Andhra Pradesh Fisheries Projects cleared by the world Bank. From the plan funds it is proposed to take up (1) strengthening of the existing feeder roads from Noupada-Venkatapuram road to Devanalthada and (2) construction of road from Devanalthada to Bhavanapadu in Srikakulam district at an estimated cost of Rs. 9.23 lakhs.

In addition, it is also poposed to take up construction of roads and foot-bridges, bridges, cause-ways in Nellore district at an estimated cost of Rs. 46.85 lakhs with the U.K. aid which is under consideration of Government of India.

(శ్రీ ఇ. సుబ్బారావు :—రొయ్యలు చాల రుచికరమైన పదార్థము. మాకు 2-00 a.m.
దక్కకుండా చౌకగా కొని తీసుకుపోయి కేరళ, మద్రాసు, కలకత్తాలలో అమ్మడం వల్ల మన రాష్ట్రానికి ఫారిన్ ఎక్స్‌చేంజి రాకుండా పోతున్నది. అందువల్ల ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా కొని ఎక్స్‌పోర్ట్ చేసే పద్ధతి ఏమైనా ఆలోచిస్తారా?

(శ్రీ) జి. రామస్వామి :—ఫిషరీస్ డిపార్టుమెంటు ఏర్పాటు ఉద్దేశ్యమదే. తద్వారా ఎక్స్‌పోర్ట్ చేయడం అనికాదు. మత్స్యపారిశ్రామికుల ఆర్థికవసతులను పెంచడానికి కృషి దినదినము పెరుగుతున్నది.

(శ్రీ) జి. నాగేశ్వరరావు (పొన్నూరు) :—పార్లిన్స్ గుంటూరు జిల్లా నిజాంపట్నం రేవుదగ్గర పట్టుకుని యితర దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తున్న సంగతి తెలుసు. అవి ఏ పోర్ట్ ద్వారా ఎక్స్‌పోర్ట్ అవుతున్నవి నిజాంపట్నం పోర్ట్ ఎట్లా డెవలప్ చేస్తారు? వరల్డ్ బ్యాంక్ ఎయిడ్‌ని పార్టిమిన్ చేసినదా? చేస్తే ఎంత చేసినది? ఫిషింగ్ హార్బర్ ఎప్పుడు పూర్తి అవుతుంది?

(శ్రీ) జి. రామస్వామి :—వరల్డ్ బ్యాంక్ సహకారముతో విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ-దీనికి 17 న ముహూర్తము పెట్టారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ 1983 నాటికి పూర్తి అవుతుంది.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ఫిషింగ్ హార్బర్స్ డెవలప్‌మెంట్ వరల్డ్ బ్యాంక్ సహాయంతో చేస్తున్నామన్నారు. వారిచ్చిన లెక్కల ప్రకారం ఏటా సుమారు 1 1/2 కోట్ల రూపాయల ఆదాయం ఎక్స్‌పోర్ట్ వల్ల వస్తున్నదని అన్నారు. ఆ వచ్చిన ఆదాయం నుంచి ఫిషర్‌మన్ విలేజెస్‌కి మంచి నీటి వసతులకుకాని, శానిటరీ అరేంజిమెంట్స్‌కికాని, రోడ్స్‌కి కాని ఏమైనా ఖర్చు చేశారా? చేసి వుంటే ఎంత చేశారు? చేయకపోతే కారణమేమి? ఇకముందైనా చేస్తారా?

(శ్రీ) జి. రామస్వామి :—ప్రత్యేక ప్రశ్న వేయాలి.

(శ్రీ) పి. (శ్రీ)రామమూర్తి (పరవాడ) :—3 ఫిషింగ్ హార్బర్స్ గురించి చెప్పారు. (శ్రీ)కాకుళం జిల్లాలో భావనపాడు గురించి ప్రస్తావన చేయలేదు. ఈ ఏడు దానికి గ్రాంట్స్ శాంక్షన్ అయినవా? తడ నుంచి ఇచ్ఛాపురం రోడ్ పరిశీలనలో వుంది. ఆ రోడ్‌ని పూర్తిచేస్తున్నారా?

(శ్రీ) జి. రామస్వామి :—వరల్డ్ బ్యాంక్ ద్వారా వస్తున్న సహాయం గురించి ప్రశ్న అడిగారు. భావనపాడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా పార్టిసిపెట్. 181 లక్షల పార్టిసిపెట్. గవర్నమెంటు ఆఫ్ ఇండియా దీనిని క్లియర్ చేసినది.

(శ్రీ) కె. గోవిందరావు :—ఎ. పి. ఫిషరీస్ కార్పొరేషన్ పెట్టి మనకు ఆదాయం వచ్చేటట్లు చేస్తున్నామన్నారు. ఫిషర్‌మన్‌కి కిలోకి రూ. 90 లకు బదులు రూ. 75 లు వస్తున్నదని చెబుతున్నారు. నష్టము వస్తున్నదని చెబుతున్నారు. కిలోకి రూ. 15 లు నష్టము రావడానికి కారణము ఏమిటి?

(శ్రీ) జి. రామస్వామి :—అది నష్టము కాదు. మర పడవల ద్వారా, ట్రాలర్స్ ద్వారా పట్టే చాటికి తల, తోక తీసి వేస్తున్నారు. తోక తక్కువ బరువు వుంటుంది. తల చాలా బరువు వుంటుంది.

(శ్రీ) కె. బి. సిద్దయ్య :—గ్రామీణ ప్రాంతాలలో రోడ్స్ వేయడానికి ఏమైనా ఖర్చు చేస్తున్నారా అంటే కొన్ని పథకాలను చదివారు. వాటికి ఈ సంవత్సరం కేటాయింపులు ఏమైనా వున్నాయా?

(శ్రీ జి. రామస్వామి :—వరల్డ్ బ్యాంకు ద్వారా తీసుకున్న పథకాలు 1988 నాటికి పూర్తి అవుతాయని మనవిచేస్తున్నాను.

(శ్రీ బి. నిరంజనరావు :—మంత్రిగారు చెప్పిన వాటిలో కృష్ణా లేదు. నా నియోజకవర్గ పరిధిలోని చిన గొల్లపాలెంలో పైగర్ రొయ్య అనేదానిని గ్రామ సర్పంచ్ దౌర్జన్యముగా రూ. 5 లకు కొని మచ్చిలకు తీసుకుపోయి రూ. 60 లకు అమ్ముతూ రూ. 55 ల లాభమును పొందుతున్నారు.

(శ్రీ జి. రామస్వామి :— రొయ్య 60 రూపాయలా ?

(శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :— గుంటూరు జిల్లా నుంచి నెల్లూరువరకు కోస్తా ప్రాంతములోని రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదన వున్నట్లు చెప్పడం లేదు. ఆ ప్రతిపాదన వున్నదా లేదా? 15 రూపాయల తేడా వుంటున్నదని గోవిందరావుగారు చెప్పారు. మోనోపలి హక్కులు ఈ వ్యాపారములో వున్నవి. ఫిషర్‌మన్ సముద్రములోకి పోయి పట్టుకువచ్చిన వానికి రూ. 30 లు మాత్రమే వస్తున్నది. మధ్యవారు రూ. 90 లకు అమ్ముకుంటున్నారు. అందువల్ల మోనోపలి హక్కులకి అవకాశం లేకుండా కార్పొరేషన్ నిర్వహించి మత్స్యపారిశ్రామికులకు సహాయపడడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా ?

(శ్రీ జి. రామస్వామి:—ఫిషర్‌మన్‌కి సహాయపడడానికే ఎ. పి. ఫిషర్‌మన్ కార్పొరేషన్‌ని పెట్టడం జరిగింది. ఫిషర్‌మన్ ఆర్థికముగా బాగుపడడానికి కార్పొరేషన్ పథకాలను వేసి కృషి చేస్తున్నది.

PLYING OF MORE BUSES FROM TIRUPATHI TO TIRUMALA

309—

*2674 Q.–Sri K. B. Siddaiah (Puttur) :—Will the Minister for Transport be pleased to state :

(a) whether it is a fact that there are no sufficient number of buses from Tirupathi to Tirumala and that piligrims are made to wait for hours in long queues ; and

(b) if so, the steps that are proposed to eliminate this problem ?

రవాణాశాఖా మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి) :—88 బస్సులు తిరుగుతున్నాయి. ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం లేదు.

(శ్రీ కె. బి. సిద్దయ్య :—88 బస్సులు నడుస్తున్నాయన్నారు. దీని నిర్వహణ చేసస్థానము నుంచి ఎ.పి. ఎస్. ఆర్. టి. సి. తీసుకున్న తరువాత బస్‌ల సంఖ్య తగ్గినది. ఒస్‌ల కండిషన్ సక్రమంగా లేదని, అవసరమైన బస్‌లు లేవని తీవ్రమైన ఆరోపణలు వున్నాయి. ప్రయాణీకులు చాల యిబ్బంది పడుతున్నారు. ఇంతకు ముందు ఎన్ని బస్‌లు వుండేవి ? దూర ప్రయాణీకుల నుంచి లింక్ సర్వీస్ అని పేరు పెట్టి అదనముగా ఛార్జి చేస్తున్నారు. లింక్ సర్వీస్‌కు అదనపు ఛార్జి లేకుండా మామూలు ఛార్జితోనే నడుపుతారా ?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—ఇదివరకు 60 బస్‌లు వుండేవి. 400 ట్రిప్స్. ఇప్పుడు 28 బస్‌లు పెంచడం జరిగింది. బ్రహ్మోత్సవాల టైములో ఎక్స్‌ట్రా ట్రిప్), ఎక్స్‌ట్రా బస్‌లు వేస్తున్నాము. లింక్ సర్వీస్ గురించి ఎగ్జామిన్ చేస్తాను.

(శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి:—ఇదివరకు వెయిట్ చేస్తూ పోయే పరిస్థితి వుండేది. ఇప్పుడు సరాసరి బస్‌లు 5 నిమిషాల కొకటి పోతున్నాయి అన్నారు మంచిది. ఒక ప్రక్క లింకు సర్వీసులు నడుస్తున్నవి. రద్దీ తగ్గుతోంది కాని బెంగుళూరు, మద్రాసు వంటి దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఈ బస్‌లు ఇంకొక బస్‌లు ఎక్కడములో బాధలకు గురవుతున్నారు. సరాసరి బస్‌లు డైరెక్ట్‌గా వైకి కొండ మీదకు పంపించే ప్రతిపాదన ఏమైనా వుందా ?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—అది డిఫికల్టీ. Because it is a Ghat road. It is also dangerous to allow such big buses with load. 9-10 a. m.

(శ్రీ కె. వెంకట్రామయ్య (గుత్తి) :—ఈ మధ్య తిరుపతి వెళ్ళినప్పుడు చూశాను, బస్సుల పరిస్థితి చాల అధ్వాన్నంగా వుంది. సీట్ నెస్ లేదు. దుర్వాసన కలరా వచ్చే ప్రమాదం వుంది. సీట్‌గా వుంచటానికి చర్యలు తీసుకుంటారా ?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—ఏదైనా పర్టిక్యులర్ రోజు అలా వుంటే వుండివుండవచ్చు కాని ప్రతిరోజూ అలా వుండవు. కలరా రాదు.

(శ్రీ సన్యాసి దొర (శృంగవరపుకోట) :—తిరుపతి నుండి తిరుమల పోయే బస్సు రాత్రి ఎనిమిదిదన్నర వరకే పోతున్నవి. దేవస్థానంవారు నడిపేటప్పుడు రాత్రి 11 గంటలవరకూ నడిపేవారు. వెళ్లవారు 4 గంటలకే బయలుదేరేవి. ఇప్పుడు ఉదయం 7 గంటలకు బయలుదేరుతున్నది కనుక తిరిగి దేవస్థానం వారికి ఆ బస్సులు నడపడానికి ఇస్తారా ?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—రాత్రి 11 గంటలవరకూ బస్సు వుంది పద్మావతి బస్ స్టాండ్, వెంకటేశ్వర బస్సుస్టాండ్, సెంట్రల్ బస్ స్టాండ్ అని మూడు బస్ స్టాండుల నుండి బస్సులు నడుపుతున్నారు. ఒక రోజు అలా జరిగిందేమో. ఎనీ హౌ ఐ విల్ చెక్ ఇట్ అప్.

(శ్రీ బి. ఆర్యుగం (వెపంజేరి):—యాత్రికులు మద్రాసునుండి కర్ణాటకమండి రేణిగుంట నుండి వస్తూవుంటారు కనుక వారికి రేణిగుంట నుండి ఇతరచోట్ల నుండి డైరక్టుగా కొండ మీదకు బస్సులు నడిపిస్తే అక్కడ రద్దీ తగ్గుతుంది కనుక అలా నడపటానికి ప్రయత్నిస్తారా ?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—లాంగ్ డిస్టెన్స్ రూట్ బసెస్ ఘాట్ రోడ్లు మీద నడపడం కష్టం. ఇట్ ఈజ్ డేంజరస్ ఆల్సో.

Difference of Prices of Oil Engines and Electric Motors Purchased Through Loans from Co-op Banks and Rural Banks.

310—

*3878 Q—Sri N. Raghava Reddy (Nakrekal) :— Will the Minister for Cooperation be pleased to state :

(a) the reasons for disparity of Rs. 500 to Rs. 600 in the prices of oil engines and electric motors that have been purchased by paying cash and those that have been purchased by ryots on loans obtained through rural banks, Land Development Bank and Coopertive Bank in Nalgonda District;

(b) the reasons why the prices for oil engines and electric motors obtained through loans from Cooperative Banks are higher than those of Rural Banks; and

(c) whether appropriate steps will be taken to remove the said disparity ?

సహకారశాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి) :— ఎ. బి. ధరల వ్యత్యాసం గురించి ఇంతవరకూ అధికారుల దృష్టికి తీసుకురాబడలేదు.

సి. కరీంనగర్ జిల్లా నుండి రిప్రజెంటేషన్సు వచ్చాయి. గౌరవ సభ్యులు జనార్థనరెడ్డి, వెంకటేశ్వరరావుగారు రిప్రజెంటేషన్సు పంపించారు. దానిమీద రిమార్క్సు కాల్ ఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. ఠంకార్ (నర్సంపేట) :—ఇది సాధారణంగా జరుగుతున్నది. సొసైటీల ద్వారా, ఇతర బ్యాంకుల ద్వారా రుణం ద్వారా కొంటున్న వాటికి రేటులో 500, 600 రూపాయలు తేడా వుంటున్నది. డైరెక్టుగా నగదు ఇవ్వండి, ఈ లింక్ సిస్టమ్ ఎందుకు పెట్టారు? ప్రాథమికంగా మంత్రిగారికి రాక పోవచ్చు గాని అన్ని పార్శ్వాలలో అనుభవిస్తున్నారు కనుక దానిపై ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి :—కరీంనగర్, నల్గొండ, కొన్ని జిల్లాలలో ఆగ్రో ఇండస్ట్రీసు కార్పొరేషను వారి మోనోపలి వుంది. ఇంతకుముందు పంప్ సెట్స్ అయిల్ ఇంజన్సు సప్లయి చేయడానికి వారికి ఏజన్సి ఇవ్వబడింది. దానిపై రిప్రజెంటేషన్సు ఇవ్వడం జరిగింది. సక్రమంగా సకాలానికి సప్లయి చేయడం లేదు. ధరలలో తేడా వుంది అని కరీంనగర్ జిల్లా కలెక్టరు రిపోర్టు చేశారు. స్మాల్ ఫార్మర్స్ ఏజన్సి నుండి, ల్యాండు మార్టిగేజ్ బ్యాంకు నుండి కేటాయించిన డబ్బు వినియోగం కావడంలేదు. వారి మోనోపలి వుందని వారు రిపోర్టు చేస్తే క్యాబినెట్ తిరిగి పరిశీలిస్తుంది.

శ్రీ నరసింహారెడ్డి (సంగారెడ్డి) :—నల్గొండలో ఆగ్రో ఇండస్ట్రీస్ వారి మోనోపలి వుండటం చేత 3,100 వున్న అయిల్ ఇంజన్ 4600 రూపాయలు అమ్ముతున్నారు. అందువల్ల రైతులకు నగదు ఇస్తే వారు చౌకగా కొనుక్కొనే అవకాశం వుంది కనుక దానిని పరిశీలిస్తారా ?

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— నేరుగా రైతుకు డబ్బు ఇస్తే అతను కొనకుండా బినామీ ఓచర్ ఇచ్చిన సంఘటనలు వున్నాయి. అందువల్ల సబ్సిడి దొరికేది కూడా దొరకకుండా వున్న పరిస్థితి వుంది. రైతులకు సకాలంగా, సకాలంలో, సరైన ధరకు అందాలంటే మోనోపలి పోవాలి. దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

(శ్రీ వి. శోభనాదీశ్వరరావు (ఉయ్యూరు) :—ప్రతి ఇంజన్‌పై ఇంత రేటు అని కంపెనీవారు నిర్ణయిస్తారు. దాని కంటే ఎక్కువగా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారు తీసుకోవడం దురదృష్టం. కంపెనీ రేటు కంటే రూపాయి కూడా ఎక్కువ అమ్మకూడదని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చెప్పి వసూలుచేస్తే వారిపై చర్య తీసుకుంటారా?

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—రేటులో పెద్ద తేడా వున్నట్లు కనబడటంలేదు. కాని ఎక్కడ చూసినా సకాలానికి అందటం లేదని, ఫిర్యాదు వుంది. తాతా పైప్స్ మొదలైన లేబుల్స్ వేరే వాటిపై అంటించి కిర్లోస్కర్, కాల్టెక్స్ మొదలైన లేబుల్స్ అంటించి సరఫరా చేసిన సంఘటనలు కూడా వున్నాయి. రైతులకు ఉపయోగపడేవి, వారికి తక్కువ ధరకు వచ్చేవి, సకాలంలో ఇచ్చేట్లుగా డబ్బు ఉపయోగించటానికి ప్రభుత్వం పరిశీలిస్తోంది.

9-20 a.m.

(శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— అధ్యక్షా, నేను దాదాపు పది సంవత్సరాలు ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు ప్రెసిడెంటుగా వుండి చూశాను. రెండు వైపుల తప్పిదం వుంది. నిర్బంధంగా తీసుకుంటామంటారు, కొంత పెచ్చు వేసే అవకాశం రైతులే కల్పిస్తున్నారు. మిస్‌యుటిలైజేషనుకు దారి తీయకుండా ఏర్పాటు చేశామని మంత్రిగారు సెలవిచ్చారు. మిస్‌యుటిలైజేషను యిప్పటికి జరుగుతున్నది. బిల్స్ తెచ్చి ప్రొడ్యూస్ చేస్తున్నారు, ఏదో సేల్స్ టాక్స్ క్రింద ముట్టజెప్పుతున్నారు. రైతులకు కావలసిన అప్పు యితరత్రా యిచ్చే ఏర్పాటు చేయడములో యిది జరుగుతున్నది. ఈ పేరు మీద అప్పు మార్చుకునేదానికి చేస్తున్నారు.

మిష్టరు స్పీకరు :— మీరు ప్రశ్న వేయండి.

(శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :— దానికి ఏదైనా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రైతులకు డబ్బులు ముట్టజెప్పడములో ప్రమాదం లేదు.

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— మైనరు యిరిగేషను క్రింద బావికి ఆయిలు యింజనుకు మరో దానికి స్పెసిఫిక్ పర్పస్ కొరకు అగ్రికల్చర్ రీ ఫైనాన్స్‌వారు అప్పులు యిస్తున్నారు. ఆంధ్ర దేశములో యివి చాలా మిస్‌యూజ్ అయినవని అగ్రికల్చర్ రీ ఫైనాన్స్ వారు చెప్పారు సరిగా వుపయోగిస్తే తప్ప యివ్వం అని చెప్పారు. రిజర్వు బ్యాంకు నిబంధనలు, ఎ. ఆర్. డి. సి. నిబంధనలు పాటించక తప్పదు. మైనరు యిరిగేషనుకొరకు వుపయోగపడే పంపుసెట్సు, ఆయిలు యింజన్సు లాంటి వాటికి చరణ్ సింగు గారు కొంత పర్సంటు తగ్గించారు. మనం కూడ 11 నుండి 9½ పర్సంటు చేశాము, ఏ పర్పస్ కొరకు అయితే

యివ్వడం జరుగుతుందో వాటి కొరకు వుపయోగించక తప్పదు. రైతులకు వుపయోగపడే విధంగా కార్యక్రమాలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :— రేటు కాంట్రాక్టు అని ఒకటి వుంటుంది. కొలేషన్స్ యిచ్చేప్పుడు ఆ రేటు కాంట్రాక్టర్స్ కొంతమంది ఎక్కువ కొంతమంది తక్కువ ఇవ్వడం జరుగుతుంది. దాని పర్యవసానమే ప్రతి యింజనుకు అయిదారు వందలు పెరగడం. రైతుకు అవసరముంది తీసుకొని వస్తే సరైన ధరకు ముడుతుంది. కొలేషను అనడముతో బ్యాంకువాడికి సంబంధము వుంటుంది, వ్యాపారస్తులు యిస్తారు. దానివల్ల రేటు పెరుగుతున్నది. అలా జరగకుండా సక్రమమైన చర్య తీసుకునేదానికి ఏమి ఆలోచన చేస్తున్నారు ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :— అంతా బాగా డిస్కస్ చేశాము. ఎగ్రో యిండస్ట్రీస్ వారి మొనాపలి వుంది. నేను జిల్లాలలోకి వెళ్ళినప్పుడు జరిగింది. అవసరమైతే శాసనసభ్యులతో డిస్కస్ చేస్తాము రైతులకు వుపయోగపడే కార్యక్రమము అయిదారు వందలు ఎక్కువ ధర కాకుండా సకాలములో దొరికే కార్యక్రమం రూపొందిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :—ఎగ్రో యిండస్ట్రీస్ కాదు, వేరేవారు కూడా ఇస్తున్నారు.

(జవాబు లేదు)

REGULARISATION OF SERVICES OF CONTINGENCY STAFF IN R & B AND OTHER DEPTS.

11—

*3751 Q—Sri Ch. Parasuram Naidu (Parvathipuram) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) Whether it is a fact that the contigency staff in the R & B and other departments have long standing continuous service of several years; and

(b) if so, the reasons for not regularising the service of the above employees;

Minister for Roads & Buildings (Sri M. Manik Rao) :—(a) Yes Sir.

(b) There are no rules governing the services of the contingency staff (Attendants) and the matter is under consideration of the Government.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, ఈ సిబ్బంది ఎంతో కాలము నుండి పని చేస్తున్నారు. 20, 30 ఏండ్లు వారి సర్వీసు వుపయోగించుకున్నారు. పర్మనెంట్‌గా వారి పని అవసరమని రుజువు అయింది. ఎందుకు వారిని ఖాయం చేసి అందరికి యిచ్చే సౌకర్యాలు సెక్యూరిటీ వారికి యివ్వకూడదు.?

(శ్రీ) ఎం. మాణిక్ రావు :—20, 30 సంవత్సరాలు అని చెప్పారు. This has been introduced only in the year 1970.. గౌరవసభ్యులు చెప్పినట్లు ఎక్సెండెన్స్ వుండి వేజెస్ మీద వుంచే పద్ధతి బాగా లేదని ప్రభుత్వం ఒప్పుకుంటున్నది. దానికి కమిటీని వేశాము. మూడు నాలుగు రోజులలో ఒక నిర్ణయం తీసుకుంటాము. వారం రోజులు పడుతుంది. రెగ్యులర్ ఎక్సెండెన్స్ పెట్టినప్పుడు రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ ఆలోచన.

(శ్రీ) గోవింద రావు :—రోడ్స్ బ్రిడ్జెస్ కట్టే వర్కర్సు 10 సంవత్సరాలు అయినా అలా వుంచడం న్యాయమా? ఆలోచిస్తామనేది చాలా సంవత్సరాల నుండి చెబుతున్నారు. ఇప్పటికైనా ఫైనలైజు చేస్తారా?

(శ్రీ) యం మాణిక్ రావు :—ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దీని కొరకు ఫైనాన్సియల్ కమిట్ మెంట్ ఎంత వుంటుందనేది ఆలోచన చేయాలి. వర్క్‌చార్జిడ్, ఎన్. ఎమ్. ఆర్ కంటెన్జెన్సీ వీరందరు వున్నారు. ఇప్పటికి మూడు మీటింగులు జరిగినవి. 12 నాడు 21 నాడు, ఏడు నాడు మీటింగులు జరిగినవి. ఈ రోజు కూడ మీటింగు వుంది. చీఫ్ సెక్రటరీ ఫైనాన్సు అండ్ ప్లానింగ్, ఇరిగేషను డిపార్టుమెంటు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు యీ రోజుకు కూర్చుంటున్నారు. I think they have decided most of the norms. సీరియస్‌గా కూర్చుని ఆలోచన చేస్తున్నారు. వర్క్‌చార్జిడ్ మిగతావారి రిప్రజంటేటివ్స్ అందరినీ పిలిచి మాట్లాడాము అన్ని విషయాలలో నిర్ణయానికి వస్తున్నాం. వారం పది రోజులలో నిర్ణయాకి వస్తామని మనవి చేస్తున్నాను.

श्री ज्ञान प्रकाश (दर्सी)—वर्कचार्ज्ड का अर्थ यह है कि काम करे तो कर्मचारी नहीं तो लाचारी। पी. डब्लू. डी. इरिगेशन डिपार्टमेंट, पंचायत राज डिपार्टमेंट और एलेक्ट्रिसिटी डिपार्टमेंट इन चार विभागों मे हजारों वर्क चार्ज्ड उद्योगी काम करते है। लेकिन आजतक उन पर न तो इंडस्ट्रीयल डिस्प्यूटट्स एक्ट लागू किया गया और न कोई दूसरा कानून। यदि आप उनकी सर्विसेस को रेगुलराइज नहीं करसकते तो कम से कम उनकी सर्विसेस को सेमी-रेगुलराइज कीजिए। क्योंकि यही लोग नेशन बिल्डर्स है। २५, ३० साल से आपकी सेवा कर रहे हैं इसलिए इनको कम से कम एक्स ग्रेशिया या ग्रेचुविटी आदि देना चाहिए।

श्री एम मानिक राव :—मै माननीय मित्र देव से नम्रता पूर्वक निवेदन करता हूं कि लाचार लोगो के लिए हमारी सरकार विचार कर रही है। आपने जहा इतने दिन सबर किया है वहा कुछ दिन और सबर कीजिए। क्योंकि सबर का फल मीठा होता है।

(శ్రీ) యం. ఓంకార్ :—అధ్యక్షా, కంటిన్‌జెన్సీ వర్కర్సు రిప్రజెంటేటివ్స్ నాకు కలిశారు. వారు చెప్పింది ఏమంటే ప్రభుత్వము కమిటీలు వేయడం శాసనసభ వున్నంతవరకు ఏదో విధంగా కాలయాపన చేయడం ఆ తరువాత అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తరువాత మా గోడు పట్టించుకునే నాధుడు వుండడు అని కంప్లేంటు చేశారు. ఈ విషయం అనేక డిపార్టుమెంట్సుకు సంబంధించిన విషయం. వివిధ డిపార్టుమెంట్సులో వీరు వున్నారు. ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు యీ సమస్యను పరిష్కారం చేయవచ్చు. ఉదాహరణకు జ్యూట్ మిల్లులాంటి ప్రైవేటు వ్యవస్థలు వున్నవి. ఏ మిల్లుకు

సంబంధించి ఆ మిల్లువారు చేసుకుంటారు. ఇక్కడ కూడా మొత్తం సమస్యకు ఒక పరిష్కారం కుదరకపోతే ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంట్ ఎందుకు చేయ కూడదు? ఆర్ అండ్ బి కి సంబంధించి వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటారా?

(శ్రీ) యం. మాణిక్ రావు :— ఓంకారు గారికి బాగా తెలుసు. వారు వర్కుచార్జ్‌డ్ శాఖకు అధ్యక్షులుగా వున్నారు. వారు మేము అందరం కలసి నిర్ణయం చేశాము. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా నేను నా కొలిగ్స్‌తోను ముఖ్యమంత్రిగారితోను మాట్లాడుతాను. ఒకటి మనవి చేస్తున్నాను. We are very close and very near to take a decision. ఈ రోజు సాయంత్రం మీటింగు వుంది. వారికి తెలుసు. వారు మెంబరుగావున్నారు. నిన్న సాయంత్రం పిలిపించాము. ఈ రోజు పిలిపిస్తున్నాం. వర్కుచార్జ్‌డ్ ఏంప్లాయీస్ ఆర్ అండ్ బి లో, యిరిగేషనులో పంచాయతీ రాజ్‌లో వున్నారు. అన్ని ఏసోసియేషన్స్ రిప్రజంటేటివ్స్‌ను పిలిపించి మాట్లాడుతున్నాము. We are going to take a decision as early as possible. మీటింగులు జరుగుతున్నాయని వారికి తెలుసు. మాట్లాడుతున్నాము. ఫైనాన్సియల్ కమిట్‌మెంట్ ఎంత అవుతుంది నేది ఆలోచన.

(శ్రీ) సిహెచ్. విరల్ రెడ్డి :— అధ్యక్షా, ఈ ప్రశ్నను మీరు పోస్టుపోన్ చేసారు. ఇది పాలసికి సంబంధించింది కాదు. ఆలోచించి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు చేయాలని పోస్టుపోన్ చేసారు, వర్కుచార్జిడు వారిని కాని వారందరిని కాని పర్మనెంటు చేయడానికి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటారా? 9-30 a.m.

(శ్రీ) ఎమ్. మాణిక్ రావు :—(శ్రీ) విరల్ రెడ్డిగారు చెప్పినట్లు మేము ఆలోచన చేస్తున్నాము. అన్ని విషయాలు వారికి తెలుసు. అట్లాగ చేయాలనే మేము ఆలోచన చేస్తున్నాము.

(శ్రీ) గొతు లచ్చన్న :—మంత్రిగారు తెలిపిన ప్రకారం కాకుండా ఈ సమస్య చిరకాలంనుంచి పెండింగులో ఉంది. ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రి గారు—మొత్తం క్యాబినెట్‌లో కూర్చొని నిర్ణయం చేయవలసిన సమస్య అని మన కందరికి తెలుసు. ఆ దృష్టిలో నేను మనవి చేస్తున్నాను. ఈ శాసన సభ పూర్తి అయ్యేలోగా ఈ సమస్యకు ఒక శాశ్వతమైన పరిష్కారం చేసే అవకాశం ఉందని మంత్రిగారు చెబుతారా ?

(శ్రీ) ఎమ్. మాణిక్ రావు :— గౌరవ సభ్యులు లచ్చన్నగారు చెప్పినట్లు మేము ప్రయత్నం చేస్తున్నాము. వారం, 10 రోజులలో నిర్ణయం తీసుకుంటాము కాని దానికి అన్ని విషయాలు ఆలోచన చేస్తున్నాము. రెండు రోజులు ఎక్కువ, తక్కువ కావచ్చు. రోజూ మీటింగులు అవుతున్నాయి. 3 1/2 గంటలకు మీటింగు ఉంది. To-day also we are having a meeting. Eventhough I cannot give a date, within a week or ten days we are going to slove the problem; I can sure the House that 80% of the problem is sloved.

CONSTRUCTION OF FLY-OVER BRIDGE AT TIRUPATHI.

312—

3805 Q.—Sri A. Eswara Reddy:—Will the Minister for Municipal-Administration be pleased to state :

(*a*) whether the work of construction of the fly over bridge at Tirupathi town which is a long felt need, has been started and

(*b*) If so, the stage at which the work stands and the probable-time by which it would be completed ?.

Sri M. Manik Rao :—

(*a*) *and* (*b*) Sir, the fly over bridge referred to by the Member is perhaps the Road Over Birdge that is being taken up by the Roads and Buildings Department in Tirupathi town. If it is so, the work on approaches to the Road Over Bridge is just started and is expected to be completed by July, 1980.

Regarding the work on the Railway Bridge proper the work on two trestles is in progress. The work on the Railway Bridge proper is expected to be completed by March, 1980.

Sri A. Eswar Reddy :— Sir, this overbridge is a long felt need of the citizens of Tirupathi and the piligrims coming there. ఈ శాసన సభ పుట్టినప్పటినుంచి దీనిని గురించి ప్రస్తావిస్తున్నాము, ఎంతో మంది మంత్రులు వస్తున్నారు. శ్రీ జె. వి. నరసింగరావుగారు, బి. వి. సుబ్బారెడ్డి గారు, సిహెచ్. వెంకట్రావుగారు వచ్చారు. ఇప్పుడు మాణిక్ రావుగారు వచ్చారు, ఇది అనాదిగా జరిగిపోతున్నది. ఇప్పుడు నోటు పెట్టారు. 1980 జూలై, నాటికి అది పూర్తి కాగలదని భావించబడుతున్నదని అంటున్నారు. మాకు నమ్మకం లేదు. అక్కడ ఎయిర్ పాసింజర్సు తిరుచూరు పోవాలంటే నానాయాతన పడుతున్నారు. 40 నిముషాలు గేటు వేస్తున్నారు. మంత్రిగారు వచ్చినప్పుడు గేట్లు తెరచి ఉంటాయి. కాబట్టి వారికి ఆ కష్టం తెలియదు. కాబట్టి దానికి ఏమైనా తొందరలో చేస్తారా ?

శ్రీ ఎమ్. మాణిక్ రావు :— గౌరవసభ్యులు ఈశ్వరరెడ్డిగారు చెప్పింది నిజం, 27-6-1977 లో వర్కు శాంక్షను అయింది. మొత్తం దీనికి అయ్యే డబ్బు 51.19 లక్షలు. నేను 1972లో మున్సిపల్ శాఖామంత్రిగా ఉన్నప్పుడు కూడా దీనిని తీసుకోవాలని ప్రయత్నం చేసాము. అక్కడ ఈరోజున 75 మంది పట్టేదారులు ఉన్నారు. శ్రీ ఈశ్వరరెడ్డిగారికి నాకన్నా ఎక్కువ అనుభవం ఉంది. వారు బాధపడుతున్నారు. మధ్యలో మఠం వచ్చింది, రైల్వే క్వార్టర్సు గురించి అన్నారు. ఇవన్ని రెగ్యులరైజు చేసాము. మొత్తం క్లియరెన్సు అంతా లభించింది. వర్కు ప్రారంభం అవుతుంది, నేను తిరుపతి వెళ్ళినప్పుడల్లా

కలెక్టరుతో, ఇంజనీర్లతో రెవ్యూ చేస్తున్నాను. ఇది పూర్తి అవుతుందని వారికి హామీ ఇస్తున్నాను. భగవంతుని దయవల్ల మాణిక్‌రావు కాలంలో పూర్తి అవుతుందని వారికి హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— బాగానే ఉంది. ఓవర్ బ్రిడ్జి వచ్చే పరిస్థితి అయితే ఇంకొక గేటు ఉంది. దానిని క్లోజ్ చేసివేస్తే యమయాతన అవుతుంది. అది కూడా ఉండేట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :— ఈ బ్రిడ్జి అవుతుంది. వారు చెప్పిన బ్రిడ్జి అవసరం లేకుండా ఒక కొత్త మార్గం వేసాము. ఇప్పుడు రేణిగుంట క్రిందినుంచి బై పాస్ నుంచి వచ్చి చక్కగా ఒక రోడ్డును అక్కడున్న గుట్ట ప్రక్కనుంచి తీసుకొని వస్తే మాకు ఏ ఓవర్ బ్రిడ్జి అవసరంలేదు. స్ట్రెయిట్‌గా క్రిందకు తీసుకొనిపోయి కలిపితే సరిపోతుంది ; ఎయిర్ పోర్టునుంచి కాని కడపనుంచి కాని మద్రాసునుంచి కాని రేణిగుంట బ్రిడ్జి క్రింద నుంచివస్తూ ఉంటాము,ఆ బ్రిడ్జి నుంచి వస్తేబకే గెడ్డ ఉంది.దాని పక్కనుంచి చక్కగాతీసుకొని వస్తే It will only be 8 kilometers costing Rs. 35 lakhs. I have already given instructions for survey. ఆ బ్రిడ్జిలు రెండు అవసరం లేకుండా స్ట్రెయిట్‌గా మనం వేయవచ్చు అని ప్రభుత్వం ఆలోచనలో ఉంది.

శ్రీ ఎ. ఈశ్వర్ రెడ్డి :—మంత్రిగారు పిగ్మ్మటస్‌గా కనిపించడం లేదు, పెద్ద ఐడియాతో ఉన్నారు.

Sri M. Manik Rao:—I have given instructions to my engineers. We have already started investigation on that.

శ్రీ కె బి సిద్దయ్య :—1980 మార్చినాటికి ఆ బ్రిడ్జి పూర్తి అవుతుందని మంత్రిగారు వాగ్ధత్తపూర్వకంగా ఇచ్చారు. కాని అక్కడ పని ఏమీ జరగడం లేదు. తిరుపతికి దక్షిణంగా గేటు ఉంది. తిరుచానూర్, రేణిగుంట, విజయవాడ, మద్రాసుకు పోయే మార్గం అది. తిరుచానూర్‌లో ఒక్కొక్కసారి 50 నుంచి 100 వివాహాలు జరుగుతాయి. ఆ గేటు దగ్గర చాలా సేపు ఆగవలసి వస్తున్నది. ట్రాఫిక్ మొత్తం జామ్ అయిపోతుంది, 1980 మార్చి నాటికి ఆ బ్రిడ్జి పూర్తి అవుతుందని అన్నారు. ఆ బ్రిడ్జికి ఎస్టిమేషను ఎంత ? ఇప్పుడు ఎంత శాంక్షను చేసారు ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :— టోటల్ ఎస్టిమేషను 51.19 లక్షలు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—అక్కడ అన్ని స్థలాలు క్లియర్ చేసారు కాని ఆర్.టి.సి. స్థలం అడ్డు వస్తున్నది. అది మంత్రిగారికి తెలుసా ? అది ఎక్వయిర్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—వారు చెప్పింది నిజమే. అది సెటిల్ అయింది.

శ్రీ ఎన్.ఎస్ ఎన్. రెడ్డి :—మాణిక్ రావుగారి కాలంలో పూర్తి అవుతుందని అన్నారు, వాపు ఎంతకాలం మంత్రిగా ఉంటారు? ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఎమ్. మాణిక్ రావు :—భగవంతుని ఆశీర్వాదం, ఈశ్వర రెడ్డిగారు, అంతాకృషి చేస్తే అవుతుంది. పని పూర్తి అవుతుంది. ఎలైన్ మెంట్సు 3, 4 సార్లు మారింది. ఈ పని జరుగుతుంది, ఫైనాన్సియల్ డిఫికల్టీ లేకుండా మనవిచేస్తున్నాను

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

SCARCITY OF DRINKING WATLR IN VIJAYAWADA

312-A:

SNQ No. 3941-W Sri Pothina Chinna (Vijayawada West);-Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that there is scarcity of drinking water in Vijayawada:

(b) whether there is any proposal to execute additional protected water supply scheme at Vijayawada: and

(c) if so, the cost of the scheme and when will it be executed?

మునిసిపల్ పరిపాలనా శాఖామంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు) :—(ఎ) లేదండీ. ప్రస్తుతం రోజుకు ఒక్కొక్కవ్యక్తికి 21 గ్యాలన్ల చొప్పున రోజు మొత్తంలో 8.465 మిలియను గ్యాలన్ల నీరు సరఫరా చేస్తున్నారు.

(బి) (సి):—రోజుకు 16 మిలియను గాలన్ల నీరు అదనంగా ఏర్పాటుచేసే నిమిత్తం నీటి సరఫరాను మెరుగుపరచే పథకం మంజూరు చేయబడింది. దాని వ్యయం రూ. 219 లక్షలు. అది మూడు దశలలో చేపట్టబడుతుంది. పథకం మొదటి దశ క్రింద 1978–74లో రూ. 146.10 లక్షల వ్యయంతో చేపట్టిన పనులు కొనసాగుతున్నాయి. ఆపని 1980 మార్చి నాటికి పూర్తిచేయాలని సంకల్పించ బడింది.

9-40 a.m.

శ్రీ పోతిన చిన్న:— విజయవాడలో కృష్ణానదిలో ఉండే నీరు కొన్ని లక్షల గాలనులువృధాగా సముద్రములోనికి పోతున్నది. ఇది మొదలు పెట్టి ఇప్పటికి 5 ఏళ్లు అయింది. 5 ఏళ్ళనుంచి వర్కు జరుగుతూనేఉంది. మళ్లీ ఒక స్కీము వేసి వెంటనే చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఈ పనిని ఎంత త్వరగా చేస్తారు?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు:— దీని మొదటి దశవల్ల 80 వేల గేలనుల నీరు సరఫరా అవుతుంది. నేను అది పెర్సనల్ గా చూశాను. అది 80 మార్చి వరకు కాకుండా తొందరలోనే చేయాలని ఇన్ స్ట్రక్షన్స్ ఇచ్చాను. తొందరలోనే పూర్తి చేసేందుకు చర్య తీసుకుంటాను.

శ్రీ పోతిన చిన్న:— రాత్రిపూట రెండు గంటలకు నీరు ఇస్తున్నారు. ధనవంతులకైతే స్టోరు చేసుకునే సదుపాయాలు ఉంటాయి. కాని కార్మికులకు బీదవారికి నీరు స్టోరు చేసుకోడానికి ఏమీ ఉండవు. చాల కష్టము అవుతుంది. పగటిపూట ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:— వారు చెప్పింది నూటికి నూరు పాళ్లు వాస్తవం. తెల్లవారు జామున రెండు గంటలకు నీరు ఇస్తున్నారు. మహిళలు కూడ వెళ్ళి మునిసిపల్ కమీషనరుకి విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రక్కన కృష్ణలో నీరు వృధాగా పోతుంది. కృష్ణలంక వారికి త్రాగడానికి నీరు లేదు. ఇది చాల అన్యాయం. అందుచేత ఈ వేసవి కాలము లోపల విజయవాడకు మంచినీటి కొరత లేకుండా చేస్తామని హామీ ఇస్తారా? కనీసం వీధి టాప్స్‌కూడా సరిచేయడం లేదు.

(శ్రీ) వి. నాగేశ్వరరావు:— ఇంకా తొందరగానే చేసి మంచినీరు అందివ్వాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది ఇప్పుడు 11,160 హౌసుసెస్ కనెక్షన్స్ ఉన్నాయి. 1107 వీధి నీళ్ళాయిలు ఉన్నాయి. రాత్రిపూట రెండు గంటలకు నీరు వదలడం అనే విషయం నేను కమిషనరుతో ఆలోచించి ఆ విధంగా శ్రద్ధ కలుగ కుండా నీరు వదిలేట్లు ఆదేశాలు ఇస్తాను.

(శ్రీ) పోతిన చిన్న :— అది ఎప్పటికి పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారు ?

(శ్రీ) వి. నాగేశ్వరరావు:— 1980 నాటికి ఇది పూర్తి కావాలని ఉన్నది. 80 కన్న ముందే ఇవ్వాలని చెప్పి నేను చెబుతున్నాను.

Telugu as Official Language in Courts in Kurnool Krishna & Nizamabad

312-B:

S.N.Q.-No. 3947 F. Sri Bhattam Sreeramamurthy:—Will the Minister for Law & Ports be pleased to state:

(a) whether the Government are aware of the fact that the Chief Justice of the High Court has announced on 2nd March, that it has been decided that administration of Justice would begin in Telugu shortly in Kurnool Krishna and Nizamabad districts (which was published in Andhra Jyothi dated March 3rd);

(b) whether the said system will be extended gradually to other districts also; and

(c) if so, the particulars thereof ?

న్యాయ, ఓరేవుల శాఖమంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు):-(ఎ) ప్రధాన న్యాయమూర్తి ఆ మేరకు ఒక ప్రకటన చేశారు.

(బి) (సి) హైకోర్టు ఈ విధంగా వివరీకరించింది:—ప్రారంభంలో కర్నూలు కృష్ణా, నిజామాబాదు జిల్లాలోని జిల్లామున్సిఫ్ మరియు మేజిస్ట్రేటు కోర్టులు కొన్నింటిలో తెలుగును ప్రవేశపెట్ట దలచినట్లు, అదికూడా సంగ్రహముగా విచారణను జరుపుటకు మరియు అప్పీలుకు అవకాశము లేకుండా కేసులలో ప్రవేశపెట్ట దలచినట్లు తెలియజేసింది. ఇది ప్రయోగాత్మక దశలో వున్నది.

(శ్రీ) ఎం. వెంకటేశ్వరరావు:— ఆ కొన్ని ఎవ్వి ?

(శ్రీ ఎన్. భాస్కరరావు:— అది హైకోర్టువారు చెప్పలేదు.కాని మెజస్టీటు కోర్టులోనూ, జిల్లా మున్సిఫ్ కోర్టులోను పెడతామని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—హైకోర్టు న్యాయమూర్తి కాకుండా మన న్యాయశాఖామాత్యులు కూడా ఒక ప్రకటన చేశారు. తెలుగులో న్యాయ పరిపాలన జరిగేట్లు చూస్తామని ఒక ప్రకటన చేశారు. అందుచేత ఆ ప్రకటన చేసేప్పుడు వీరేమి అనుకున్నారో, వారి ఉద్దేశము ఏమిటో, వారి లక్ష్యము ఏమిటో దయచేసి చెబుతారా ?

(శ్రీ ఎన్. భాస్కరరావు:— దీనికి, నా స్టేటుమెంటుకి ప్రధాన న్యాయమూర్తిగారి స్టేటుమెంటుకి కొంత ఆధారాలు లేకపోలేదు. జి. ఓ, నం, 8 9 అని 1965లో మన ప్రభుత్వము వారు ఒకటి ఇష్యూచేశారు. దాంట్లో ఏమి అన్నారు అంటే సబార్డినేటు కోర్టులో ఇంగ్లీషునే కాకుండా తెలుగును కూడా ఇంటర్ డ్యూస్ చేస్తే బాగుంటుంది, అలా పెట్టడానికి ప్రభుత్వానికి హక్కు ఉంది హై కోర్టును సంప్రదించి అని అన్నారు. అందుకు కారణంగా మేము ఈ జి. ఓ. ని ఇష్యూ చేస్తున్నాము అని 1965లో మన ప్రభుత్వము వారు ఈ జి. ఓ. ని ఇష్యూ చేశారు. ఏ జిల్లాలో ఏ యే లాంగ్వేజ్ పెట్టాలి అని నిర్ణయం చేసినప్పుడు ఇంగ్లీషుతోబాటు తెలుగును కలుపుతూ తరువాత అనంతపూరులో ఉర్దూ, కన్నడ కూడ మాట్లాడుకోవచ్చును అని నిర్ణయంచేసి అప్పుడు ప్రభుత్వము ఒక జి. ఓ. ని తీసింది. అదే విధంగా విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలలో ఒరియా కూడా మాట్లాడుకోవచ్చు, సంప్రదింపులు చేసుకోవచ్చు కోర్టులలో అని నిర్ణయం చేసింది అప్పటి ప్రభుత్వం. ఆ జి. ఓ. ని ఆధారము చేసుకునే ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిగారు ఇప్పుడు ఎక్స్‌పరమెంటల్‌గా మూడు ప్రాంతాలలో ఉన్న మూడు జిల్లాలలో ఏర్పాటు చేసి తెలుగుని ప్రయత్నం చేసి చూద్దాము అని చెప్పిచేస్తూ ఉన్నారు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— ఆ ఎక్స్‌పెర్‌మెంటు చేస్తున్న కొన్ని జిల్లాలలో అయినా ఇటువైన ఇంగ్లీషు వాడడం ఉండదా? ఇంగ్లీషుతోబాటు తెలుగు కూడా ఉంటుందా?

(శ్రీ ఎన్. భాస్కరరావు:— సాధ్యమైనంత వరకు అచ్చంగా తెలుగులోనే జరగాలి అని నిర్ణయం చేసినట్లుగా హైకోర్టువారు తెలియజేశారని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— సాధ్యమైనంతవరకు అంటే అర్థము ఏమిటి ? ఇప్పుడు తెలుగులో మాట్లాడకూడదు అనే నిషేధము ఏమైనా ఉందా? లేదు అలాగ, కాబట్టి ఇప్పుడు ఇంగ్లీషు పనికి రాదు కేవలము తెలుగు మాత్రమే ఇక్కడ వ్యవహారము జరగాలి అని నిర్ణయము చేశాము అన్న మాట అయితే అది క్లారిఫై చేస్తారా ?

(శ్రీ ఎన్. భాస్కరరావు :— ఇంగ్లీషు వాడకూడదు అని ప్రొహిబిషను లేదు అని మనవి చేస్తున్నాను. అయితే సెక్షను 217 (2) క్రిమినల్ ప్రోసీజరు కోడు క్రింద ఒకటి ఉంది. స్టేటు గవర్నమెంటుకి అధికారం ఉంది, సెక్షను

265 క్రింద జడ్జిమెంటు ఎందులో ఉండాలి అని హై కోర్టు వారు నిర్ణయం చేస్తారు అని ఉంది. అందుచేత ప్రభుత్వం వారు హైకోర్టు కన్సల్టేషనుతో ఆనాడు ఆజి.ఓ.ను తీసినారు. ఆ జి. ఓ. ప్రకారమే ప్రస్తుతం ఈ మూడు కోర్టులలో ఎక్స్‌పెర్ మెంటు చేసి చూద్దామని అది నుంచిగా ఉంటే ఆ విధంగా అన్ని జిల్లాలకు కూడా ఎక్స్‌పెర్ మెంటుని విస్తరింపచేసి చూస్తాము.

(శ్రీ) కె. బి. సిద్ధయ్య :—ఇప్పుడు మెజస్ట్రీటు కోర్టులో కాని మున్సిఫ్ డిస్ట్రిక్టు కోర్టులో గాని సాక్ష్యాలు అన్ని తెలుగులోనే జరుగుతాయి. కాని ఆఖరికి అర్గ్యుమెంటు జడ్జిమెంటు ఇంగ్లీషులో వస్తున్నది. ప్రజలకు సంబంధం లేని భాషలో ఇది జరుగుతూ ఉండడం చాల విచారకరం. కనీసం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని జడ్జిమెంటు ఎ.ఐ.ఆర్. రిపోర్టులు తెలుగులో వచ్చేట్లు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎన్. భాస్కరరావు:— ఇప్పుడు హైకోర్టువారు విశదీకరించిన దాంట్లో 9·50 a. m.
అర్థమే అది. అయితే ఒక ఇబ్బంది ఉంది. స్టెనో టైపిస్టులు, టైపు మిషన్లు అనేక ఇబ్బందులు ఉన్నాయి. అయితే అవన్నీ కూడా ఇందులో కన్‌వర్టు చేసుకొన్నప్పుడు పూర్తిగా జడ్జిమెంటు ఇవ్వడం వీలవుతుంది. ఇప్పుడు కూడా వాళ్ళ ఎక్స్‌పిరిమెంట్ అదే. జడ్జిమెంట్ కూడా క్రింది కోర్టులలో తెలుగులోనే ఇవ్వాలని నిర్ణయం చేశారు. అయితే ఏ విధంగా నిర్ణయం చేశారంటే దానికి ఏ విధంగా అప్పీలు లేకటువంటి కేసులలోనే చేయాలని నిర్ణయం చేశారు. ఎందుకంటే అపీలు ఉంటే అక్కడ ఉన్న జడ్జికి తెలుగు రాకపోవచ్చు కదా. ఆ ఇబ్బందుల కారణంగానే అపీలు లేని కేసులలోను, లేక చిన్న చిన్న సమ్మరీ ట్రయల్స్ కేసులలోను తెలుగులో సంభాషణే కాకుండా జడ్జిమెంట్ కూడా ఇవ్వాలని నిర్ణయం చేశారని మనవి చేస్తున్నాను.

(శ్రీ) బి. నిరంజనరావు :— తెలుగులో పెడుతున్నారు మంచిదే. ఆ మెజిస్ట్రేటులకు జడ్జిమెంటు వ్రాసేందుకు ట్రయినింగు యిచ్చే ఆలోచన ఉందా ?

మిష్టర్ స్పీకర్ :— అవసరం ఉండదు.

Question hour is over,

The Chief Minister will now make a very important statement.

STATEMENT BY THE CHIEF MINISTER

re: Enhancement of D. A. and payment of interim relief to the Government employees.

The Chief Minister (Dr. M. Channa Reddy):—As the Honourable House is aware, the Pay Revision Commission had been appointed by the previous Government on 1st January, 1978·

Various Services Associations have been representing to Government in regard to a number of their service conditions in general and

their emoluments in particular and also for the interim relief before the Pay Revision Commission submits its report and the Government takes a decision on it. I had requested the Minister for Finance and the Minister for Revenue to meet the representatives of these Associations and discuss their requests. I have also met them myself. These discussions have been held both sides to appreciate each other's point of view. I am glad they were held in an amosphere of cordiality and of mutual trust and confidence which is the spirit which should form all dealings between the representatives of the Government on the one hand and of their employees on the other. I am particularly happy that after the discussions the representatives of the various associations left the final decision on the various issues particularly on interim relief and the D.A. and the dates thereof to me.

It has been represented that since the 12 Months average of the Consumer Prices Index has come to 328, one more dose of D.A. has to be sanctioned in accordance with past practice in this regard. It has also been represented that since the Pay Rivision Commissioner has been given an extension of time for submission of his report, Government may consider the sanction of interim relief. Government have carefully considered both these requests. The Government are confronted with a constraint of financial resources, with the result that they have been able to keep the Plan Outlay for 1979-80 only at the level of 1978-79 and have not been able to step it up despite the commitments Government have towards the weaker sections of the population. Any interim relief or any sanction of D.A. is bound to effect adversely Government's capacity to fulfil the expectations of the weaker sections. However, Government are fully aware of their responsibility to their own staff which motivated Government to give various Reliefs and benefits so far and that resulted in the appointment of the Pay Revision Commissioner.

I am glad to announce that having given their present requests also the most careful and sympathetic consideration, and having taken into consideration all factors, the Government have decided to sanction the following measures: The Government have decided to sanction one more dose of D.A. from 1st January 1979 to all categories of employees to whom such elinhancement has been given in the past, at the rate of 3 1/2% of pay subject to a maximum of Rs.10 upto a pay range of Rs.300 p.m. and 2 1/2% of pay subject to a maximum of Rs. 20 upto a pay range of Rs. 900 p.m.

With this the total percentage of D.A. for these categories would come to 60.5 and 44.5 respectively. The Government have also decided to give an Ad Hoc increase of Rs. 5 p.m. to all village Officers and Village Servants with effect from the same date. The total cost of these measures will be Rs. 7 crores per annum.

Any final decision regarding the emoluments of the Government employees can be taken only after the report of the Pay Revision Commissioner is received. However, as a token of their sympathy for the staff and taking into account the present financial situation, the Government have decided to sanction an Ad Hoc interim relief of Rs. 25 p. m. with effect 1-4-79. This is estimated to cost Rs. 17 crores per annum.

The interim releif will be applicable to all categories of employees whose cases have been referred to the Pay Revision Commisioner and whose pay is less than Rs. 2,000 p. m., *viz:* employees of the State Government, Local Bodies. Workcharged Establishment and Aided Institutions, excluding teaching and other staff in Universities, Government Colleges and Government-aided private colleges who have been given the benefit of the U. G. C. scales of Pay. The interim relief will however not be applicable to Junior Lecturers in Junior Colleges for whom interim relief was already sanctioned by Government.

The issues relating to Contingent Establishment including part-time contingent establishment have been referred to a Committee of Officials under the Chairmanship of the Chief Secretary. Pending receipt of the recommendations of this Committee, the above interim relief will be applicable to those categories also.

The interim relief will be adjusted later against any benefit that may accrue as a result of Government's decision on the report of the Pay Revision Commissioner and the recommendations of the Officials Committee under the chairmanship of the Chief Secretary and future increaments where neeessary.

I, however, suggested to the representatives, that they should take up a scheme for setting up a welfare fund for non-gazetted and last grade employees, to which I am happy to say that they have willingly and readily agreed.

The intention is that the fund should constitute a corpus, the interest on which could be utilised for various welfare activties of the employees and for interest free loans for purposes such as marriages or education of children, etc. The fund would be administered by Committee consisting of representatives of various Service Associations under the Chairmanship of the Finances Secretary. Further details of the fund and the manner it would be operated would have to be worked out. It was

also agreed that the employees would continue to make a contribution of this type fromtheir salaries atleast for any four years so that a fairly sizeable corpus could be built up for this purposes.

As a gesture, I have agreed to pay the interim relief from 1-3-1979, on the condition that this one month's relief amount-about 1.42 croreswill be credited towards the initial corpus of this fund. It will thus be seen that virtually this interim relief is being paid to them from 1-3-1979 itself.

The more important of the other decisions arrived at after the discussions are as followos :

In regard to extension of the family benefit fund scheme to all categories of employees it was agreed that the matter would be referred to the Government of India as a legal issue is involved in such extension.

In regard to the request for enhancing raising the superannuation to 60 years I made it clear that it would not be possible for Government to consider this in view of its implications for employment and promotional opportunities.

It was agreed that the existing temporary employees will be regularised and the legal difficulties in this regard would be tried to be sorted out. It was agreed that the principle of subsidising the Service Associations so that they can have the services of full time office bearers be accepted and that further details to the Associations should be covered by this etc.,. would be worked out.

In regard to prematurily retired non-gazetted Officers, I pointed out that Government had already issued orders in this regard. However, the orders will not be extended to all non-gazeted officers who have not yet been reinstated and who will now be reinstated. It was also agreed that the provisions in the rules which enable Government to prematurily retired Government employees would be deleted.

I assured the representatives that all necesary help would be given to provide them with Government land at concessional rates wherever possible or to aquire land where necessary for purposes of construction of houses by Govt. employees. For this purpose separate Housing Federation would also be set up. I also mentioned that Government would be taking up on a large scale the construction of Government accommodation at places like taluk Headquarters partiacularly in agency areas with assistance from the HUDCO.

It was agreed that the question of constituting a bench of the Tribunal to which appeals lie from the decisions of members of the Tribunal would be examined so that the hardship involved in going in appeal to Supreme Court in all such cases could be avyided.

It was agreed that amendment of the rules would be considered so as to permit additional 5 years in age for in service persons apperaing for competitive examinations of the Public Service Commission.

It was agreed that Special Casual Leave to Office Bearers of the the Service Associations would be enhanced to 3 weeks in a year.

Representations have also been made to the Government regarding making workcharged Establishment regular Government employees. Government have decided that all workcharged posts required on regular basis for maintenance will be made permanent and all workcharged employees who have completed ten years of total service will be made eligible to all benefits like leave, pension, *etc.*, on par with Government employees. Their pay scales will however be received after the report of the Pay Revision Commissioner is received and in the light of that report. The number of posts that could be required on a permanent baiss for purposes of maintenance and anomalies between the workcharged Establishment of different Departments and certain instances of non-implementation of the existing orders are already receiving the attention of the Committee appointed under the chairmanship of the Chief Secretary to Government which will get these issues ezamined through its Sub-Committees before finalising its report. All workcharged employees with more than five years of service will be made eligible for the benefits now extended to provincialised workcharged establishment under G.O.Ms.No.407, dated 27th March, 1972. N.M.R. employees will be absorbed in workcharged establishment as and when vacancies arise. The decision regarding the workcharged establishment to cost Rs. 2 crores per annum.

The total cost of all the above measures will be Rs. 26 corres per annum.

Government have a dual responsibility. As an employer they are responsible for the welfare of their employees. But they also have a responsibility to society at large and more particularly to its weaker sections. These responsibilities are not necessarily contradictory, nevertheless, Government have to balance both of them in such a way that burdens and benefits are equitably distributed. We have kept these considerations in view in arriving at the above decisions. I am sure the employees will appreciate the extent to which the Government have gone in meeting their requests and will reciprocate the spirit behind this gesture by giving their utmost for the welfare and development of the State.

Cases against the N.G.O.s demonstrating on 5-3-1979 will be withdrawn.

A committee will be appointed to go into the system of personal files and for rationalisation of conduct rules.

(శ్రీ యస్. యస్. యన్. రెడ్డి :—ఆ స్టేటుమెంటు మెంబర్స్‌కి ఇస్తే బాగుంటుంది.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—ముఖ్యమంత్రిగారి స్టేటుమెంటు కాపీ ఇస్తే మన డిస్కషన్‌కి బాగా ఉంటుంది.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—యస్.....

Sri S. Jaipal Reddy:—Really the Chief Minister has made a very important statement. We are happy that an agreement has been reached between the Government and the N.G.G.Os. But he has not mentioned any thing about the N.M.R. employees.

Sri M. Venkaiah Naidu :—Sir, we can have a discussion on this.

Mr. Speaker:—Now, let us continue discussion on no-confidence motion against the Council of Ministers Sri P. Sundaraiah to speak.

DISCUSSION ON NO-CONFIDENCE MOTION AGAINST THE COUNCIL OF MINISTERS

శ్రీ పి సుందరయ్య :—అధ్యక్షా, ఒక సంవత్సరం అయిన వెనువెంటనే ఈ మంత్రివర్గం మీద మేము విశ్వాసరాహిత్య తీర్మానము పెట్టవలసిన అవసరం ఏమి వచ్చిందని చెప్పి చాలా మంది రెయిజ్ చేశారు మాకు తెలుసు. 200 మంది సభ్యులు ఆ వైపున ఉన్నప్పుడు, మా ప్రతిపక్షాల వైపు 70,75 మంది ఉన్నప్పుడు ఈ విశ్వాసరాహిత్య తీర్మానముతో వారిని ఓడించేసి ప్రతిపక్షాల తరపున ఒక మంత్రివర్గం ఏర్పాటు చేయాలనేటువంటి ఆశతో కాని అటువంటి పరిణామం రాబోతుందని కాని ఈ విశ్వాసరాహిత్య తీర్మానము పెట్టలేదు, కొన్ని కీలక సమస్యల మీద మంత్రివర్గం వాగ్దానము చేసిన మేరకు కూడా అమలు జరపకుండా చేశారు. శాసనసభ్యులకు వారి మీద విశ్వాసము పోలేదన్న సంగతి నాకు బాగా తెలుసు. వీరు తీసుకొనే పద్ధతివల్ల వీరిమీద ప్రజలలో విశ్వాసము పూర్తిగా పోయిందా అంటే వారు వెళ్ళి ఎన్నికలలో నిలబడేది లేదు; మేము పరీక్ష చేసేది లేదు, వారిలో వారికి తగాదాలు వచ్చి, వారిలో వారు తగాదాలు పెట్టుకొని వారి మంత్రివర్గం కూలిపోతే అప్పుడు మిడ్ టెర్మ్ ఎలక్షన్సు వారు పెట్టదలచుకొంటే అప్పుడు ఏమవుతుందో చెప్పలేము కాని ఈరోజు వారి మీద ప్రజలకు విశ్వాసము పోయిందని విశ్వాసరాహిత్య తీర్మానము పెట్టి మేము చెప్పినంత మాత్రాన వారు అంగీకరించేది లేదు, మా మాటలు విని వారు రాజీనామా చేసి ఎన్నికలకు పోయేది లేదు. అందుచేత ఆ ఉద్దేశముతో పెట్టినది కాదు. కాని గవర్నమెంటు ఈ సంవత్సరములో చేసిన ముఖ్యమైన పనులు కాని, అవలంభిస్తున్న విధానాలుకాని చూస్తే ప్రజలకు ఎలాంటి ఉద్దేశము కలుగజేస్తూ ఉంది పీటి నుంచి అంటే ఒక్క అడుగు అన్నా వెనక్కు తగ్గకపోతే, రాబోయే పరిణామాలు మాత్రము బాగా ఉండవని హెచ్చరిక చేయడానికే ఈ విశ్వాసరాహిత్య తీర్మానము పెట్టడం జరిగింది. ఆ హెచ్చరిక చేసే దానికొరకు మాత్రమే మావిశ్వాస రాహిత్య తీర్మానం. ఆ మాత్రం ఫలితం కలిగించి యిప్పుడు అడ్డు లేకుండా వెళ్ళే ప్రభుత్వ విధానాలు కాస్త అయినా వెనుకకు తగ్గి, తాము చేసే వాగ్దానాల మేరకు అయినా ప్రజలకు

10-10 a.m

కాస్తో కూస్తో చేస్తే కొంతవరకు అయినా మెరుగుపడుతుందేమో, లేకపోతే ప్రజలలో వస్తున్న వ్యతిరేకత అనేక రూపాలలో తీసుకుంటున్నది అని పొచ్చరిక చేసే దానికి ప్రభుత్వ దృష్టికి తేవాలి అక్కడ 220 మందిని పెట్టుకొని మిమ్ములను బైటకు త్రోసివేసి ప్రజా ఉద్యమం 23 జిల్లాలలో, విజయనగరం జిల్లా కలుపుకొని, అంత పెద్దది లేకపోతే యిక్కడ పెద్దగా గట్టిగా లేవదీసినా, యింత రభస చేసినా, ఎంత వ్యతిరేకించినా పరిస్థితులు మారవు అని మాకు తెలుసు. శాసనసభా వేదిక—ప్రజలలో ఉండే అసంతృప్తిని, సభముందు, మీ ముందు పెట్టే దానికే విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టడానికి కారణం. వ్యవసాయ కార్మికులు, భూమి లేని పేదలకు భూమి యిస్తాము, సీలింగ్ చట్టం చాల ఆదర్శకరమైన సీలింగ్ చట్టం తెచ్చాము. దానిని మా ప్రభుత్వం అధికారానికి రాగానే రెండు మాసాల లోపల భూమి పంపకం వారోత్సవం జరిపాము అని చెప్పారు. అంత చెప్పినా, మీ మాటలు సీటిమూటలుగా ఉన్నాయితప్ప వాస్తవంలో జరగడం లేదు. సీలింగ్ చట్టం ప్రకారం అగుటలో పెట్టడి. వేలకొలది భూస్వాములు, లక్షల కొలది ఎకరాలు బినామీగా చట్టానికి వ్యతిరేకించి దొంగ లెక్కలు చెప్పారు. దొంగ లెక్కలు తయారు చేశారు. కాపాడుకుంటున్నాను. కోర్టులను స్వాధీనం చేసుకుంటున్నారు. మైమరపించి, లంచాలు యిచ్చి ట్రిబ్యునల్స్‌ను అనుకూలంగా చేసుకుంటున్నారు. వాస్తవానికి పరిశీలనైనా తీయండి. అక్కడ సీలింగ్ ఏమి ? రెండు పంటలు పండే మాగాణి అయితే 10 ఎకరాల నుంచి 15 ఎకరాలు. భూసారాన్ని బట్టి, సారంగల భూమి అయితే 10 ఎకరాలు, లేకపోతే 15 ఎకరాలు. అంతకుమించి భూమి ఉండకూడదు రెండు పంటలు పండేది అయితే 10, 15 ఎకరాలు, ఒక పంట పండేది అయితే 25 ఎకరాలు. కుష్కి అయితే 20, 24 ఎకరాలు అని వివిధ జిల్లాలలో వివిధ ప్రాంతాలలో ప్రకటించారు. అది అమలు జరుగుతోందా ? అమలు జరగడం లేదు. పెద్ద పెద్ద భూస్వాములు అనేక ఉపాయాలు ఉపయోగించి, తమ పలుకుబడిని ఉపయోగించి లక్షల ఎకరాలు దాచుకొన్నారు అని మా లెక్కల బట్టి కనిపిస్తున్నది. ఇవ్వవలసినవారు ట్రిబ్యునల్స్‌కు లెక్కలు అందజేయలేదు అందజేసినవి 12 వేల దరఖాస్తులు, దానిలో మిగిలిన భూమి 12 లక్షల ఎకరాలు అని చెపితే ట్రిబ్యునల్స్‌లో ఈరోజు 1,400, 1500 కేసులు తేలాలి, మిగిలినవన్నీ తీర్పు చెప్పినది. మిగిలిన భూమి మూడు నాలుగు లక్షల ఎకరాల కన్న ఎక్కువ లేదు అని ట్రిబ్యునల్ తీర్పు యిచ్చినది 12 లక్షల ఎకరాలు భూమి కంటె ఎక్కువే ఉన్నదని చెపితే ట్రిబ్యునల్‌లో మూడు నాలుగు లక్షల ఎకరాల కన్న ఎక్కువలేదని చెప్పినప్పుడు—పేద ప్రజలను గిరిజనులను, హరిజనులను వారిని ఉద్ధరించడానికే ప్రత్యేకంగా వచ్చాము అని చెపుతున్న ప్రభుత్వం. యిది నిజమా. దొంగ లెక్కలు ఎక్కడ వున్నవి. ట్రిబ్యునల్ ఎందుకు ఆమోదం తెలియజేస్తున్నది ఆలోచించండి. చట్టంలో లోపాలు సవరించి భూమి ఎక్కడ వున్నది. భూస్వాములు ఎక్కడ ఉన్నారు, అనుభవించేది భూస్వామా? వారు అనుభవించేది ఎవరి పేరుతో నున్నది. బినామిదారులను పట్టి తేవడం కర్తవ్యం. ఆ విధంగా చేయకుండా ఉన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాలు చేసినది ఏమిటి ?

అన్యాయంగా ఆక్రమించుకున్నారు. వాడు వెళ్ళి స్వాధీనం చేసుకుందామనేది కాదు వారి ఆశయం. ఏ ఏ గ్రామంలో ఏ ఏ భూస్వామి ఈ తప్పుడు లెక్కలు పెట్టి దాచుకొన్నారు భూమిని ఎత్తి చూపుతారు ప్రజలకు. మళ్ళీ మరచి పోకుండా చుట్టు ప్రక్కల ప్రజలకు, ప్రభుత్వోద్యోగులకు, ప్రభుత్వానికి యిబ్బిగో ఈ భూస్వామి అదనంగా యింత భూమి దాచుకొన్నారని చూపిస్తామని పోతూ ఉంటే అది భూ ఆక్రమణ. లాండ్ గ్రాబ్. ఇతరుల సొత్తు వీళ్లు క్రమించేయటానికి వెళ్లారట. లాండ్ గ్రాబ్. ఎవడి అబ్బ సొమ్ము ఆక్రమించే దానికి. చట్ట ప్రకారంగా రావలసిన భూమి స్వాధీనం చేసుకుంటాము అంటే లాండ్ గ్రాబ్ అంటున్నారు. దానికి అర్థం ఇంగ్లీషువచ్చిన ప్రతివారికి తెలుసు. వేద ప్రజలు చట్టప్రకారంగా రావలసిన భూమి చూపించి ఆ భూమిని పంచిపెట్టమని అడిగితే కాదు, ఇదేదో యితరుల సొత్తుగా ఉన్న దానికి అక్రమంగా అన్యాయంగా దొంగించుకొని పోతున్నారు అంటున్నారు. గ్రాబ్ అంటే దొంగిలించుకొని పోతున్నారని. దోపిడి చేసుకొని పోతున్నారని పత్రికలలో చిత్రించినది. దానిని మొదలే అణచి వేస్తున్నది. జనార్థనరెడ్డిగారు రెవెన్యూ మంత్రిచట్టానికివ్యతిరేకంఅంటున్నారు భూస్వాములు దొంగతనంగా దాచుకొన్నది వ్యతిరేకంకాదు. దానిని బైటకు తీసుకురావడానికి తీసుకొన్న చర్య న్యాయ సమ్మతంకాదు. ఫలానా భూస్వామి యిక్కడ దాచుకొన్నారు అని చెప్పే దానికి వెళ్ళినవారు చట్టాన్ని ధిక్కరించారన్న మాట. ప్రజలను అణచి పెట్టే దానికి చేసేది చట్టమా? వాస్తవం కాదా అని చెప్తున్నాను. మొత్తం ఉద్యమం 274 గ్రామాలలో 20 వేల ఎకరాలు భూములు మాత్రమే గీట్లు పెట్టారు. బంజరు, అడవి బంజరు, చెరువు లోతట్లు భూస్వాముల క్రింద ఉన్నటువంటివి. ప్రభుత్వం క్రింద యిదివరకు స్వాధీనంలో ఉన్నటువంటివి 30 వేల ఎకరాలు ప్రభుత్వ భూములు పెంచే దానికి అడ్డం ఏమిటి అని చూపించబోయారు ఆంధ్ర దేశంలో 50 వేల గ్రామాలలో మాఅంచనా ప్రకారం 20 లక్షల ఎకరాలు మిగులు భూమి ఉన్నది. 20 వేల ఎకరాలే ఎందుకు చూపించాము అంటే మా బలం అంతే. 5 ఎకరాలు 10 ఎకరాలు దాచుకొన్నటువంటి వారి జోలికి పోలేదు. 500 ఎకరాలు, 1000 ఎకరాలు దాచుకొన్నవారిని చూపించాము. పెద్దవారు చూపిస్తే చిన్నవారు చూపిస్తారు. వేదలు, సామాన్యులు వ్యవసాయ కార్మికులు వెడితే గ్రామాలలో ఏమి అంటున్నారో మీకు తెలుసు. మాల మాదిగలు వచ్చి నూ భూమ లమీద పడుతున్నారని కులతత్వాలు రెచ్చగొడుతున్నారు. దురదృష్టం వారంతా కాంగ్రెస్–ఐ వారు కుల తత్వాలు రెచ్చగొడుతూ, ఈ హరిజనుల ఈ గిరిజనుల మీద లాఠీ చార్జి చేసినది ఏ హరిజనులను, గిరిజనులను ఉద్ధరిస్తున్నామని చెపుతున్నారో ఆ హరిజనుల మీద గిరిజనుల మీద కాల్చారు అని చెపుతున్నారు. 274 గ్రామాలలో 20 వేల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాలు ఉన్న గ్రామాలు వదిలివేసి మిగిలిన గ్రామాలు తీసుకోండి. 16,20 వేల గ్రామాలలో మా అంచనా ప్రకారం 20 లక్షల ఎకరాలకు తక్కువ గాకుండా మిగులు భూమి వున్నది. అదంతా భూస్వాములు దాచుకున్నారు.

ఆదిలాబాద్ కేంద్రంగా పని చేస్తున్నది. మా కార్యకర్త వచ్చాడు. ఐదుగురు పేర్లు తీసుకొని వచ్చాడు. ఆ పేర్లు ఓంకార్ గారికి ఇచ్చాను. ఆయన తీసుకురాలేదు. ఒకాయన 10 వేల ఎకరాలు దాచుకొన్నారు, ఒకాయన 5 వేల ఎకరాలు దాచుకొన్నారు ఒకాయనకు పలుకుబడి వున్నది. చూపుతాము అన్నారు. ఒళ్ళు పరిగిపోతుంది. హిందూ ముస్లిమ్ తగాదాలు తెస్తారు. హిందూ జాగీర్‌దారులు వందల వేల ఎకరాలు ఉన్న వారిని చెప్పమన్నాము, ముస్లిమ్ ఒక్క మాత్రం ముందుకు తీసుకురాకండి అని చెప్పాము. మా మీద కేసులు పెడుతున్నారు. తరుముతున్నారు ఈ విషయాలు తెలియవా? ఈ రోజు నా కార్యకర్త యిక్కడకు వచ్చి చెపితేనే తెలిసినదా? వారికి తెలియవా? ఆదిలాబాద్‌లో వేలకొలది ఎకరాలు దాచుకొన్నది ప్రభుత్వానికి తెలియదా? అదేరకంగా పరితాలూకాలోకూడా, ప్రతిగ్రామంలో కూడా లేరా, మీకుతెలియదా? ఇక్కడ 220 మంది వున్నారు కాబట్టి—మాకు తెలియదు—అని బుకాయిస్తే బుకాయించవచ్చు, నేను జనార్ధనరెడ్డి గారిని అడుగుతున్నాను—వారికి పేర్లు కూడా తెలుసు. ఊళ్ళు తెలుసు ఇవన్నీ అబద్ధం అని చెప్పమనండి. నేను ఇవన్నీ రుజువు చేస్తాను కొరుటూరు, దాని పక్కనే సోమరాజుపల్లి వున్నాయి—తుపాకులు కాల్చిన గ్రామం. కోదండరామిరెడ్డి, లింగారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, బలరామిరెడ్డి, రాఘవరెడ్డి వగైరా వగైరా వున్నారు. 5000 ఎకరాలు అక్కడ మిగుల్చుకున్న భూమి; ఆ కొరుటూరులో వుంచే చూపించాము. లాక్కుని స్వాధీనం చేసుకోలేదు, ఆ బలం మాకు ఇంకా రాలేదు, ముందుముందు వస్తుందేమో నేను చెప్పలేను. అదే రీతిగా, వారి ఎళ్లాయిపాళెం అక్కడ వారికి బంధువులున్నారు, నాకు కూడా వున్నారనుకోండి, అది వేరే విషయం. ఆ ఎల్లయపాళెంలో— చేవూరు సుబ్బరామిరెడ్డి, చెరుకూరు పట్టాభి రామిరెడ్డి, ఆర్. వి. జి. కృష్ణారెడ్డి వున్నారు—మేము చూపించిన భూమి 150 ఎకరాలు. అసలు, మీ చట్ట పరికారం 20 ఎకరాలంచే ఎక్కువ లేకపోతే, ఒక పంట పండింది, 150 ఎకరాలు వున్నా, వారికి రావలసినది పోనిచ్చి మిగిలిన 130 ఎకరాలు మేము చూపిస్తుంచే మీరు చేసేదేమిటి? ఆ భూములను ఆక్రమించుకున్నారా? పంటలు దోచుకుటున్నారని మీరు అబద్దాలు చెబుతున్నారుతప్ప, అక్కడ పంటలు లేవు. భూమిపై కాల్చారా? లేదు. ఆ భూమి చూపించడానికి స్త్రీలు, బిడ్డలు, పురుషులు ఊరేగింపుగా పోతుంచే ఆ ఊరు దాటకముందే గురిపెట్టి తుపాకులు కాల్చారు. ఆ గురిపెట్టి కాల్చిన కాల్పుల్లో తిరిపాలు అనే యువకుడు చనిపోయాడు. 18 ఏళ్ళ యువకుడు అదే రకంగా రవణమ్మ— ఆమె చెయ్యి పోయింది. నేను చూశాను. ముగ్గురు బిడ్డలు ఉన్నారు. భర్త చిన్న వయసువున్న మనిషి ఊరు బయటకు రాగానే మీరు కాల్చవలసిన అవసరమేమిటి? గురిపెట్టి ఎందుకు కాల్చారు? అందులోను, ఆ స్త్రీ తన బిడ్డను ఒక చేత్తో ఎత్తుకుని, రెండవ చేత్తో జండా తీసుకుని పోతుంచే, జండా పట్టుకున్న చేయిపై గురిపెట్టి కాల్చారు. అలు కాల్చవలసిన అవసరమేమివచ్చింది?

10-20 a.m.

మేము 144 సెక్షన్ విధించాము అనవచ్చు, ఊరేగింపు ప్రశాంతంగా పోయినప్పుడు కూడా, చట్ట పరికారం మేము చేశాము అంటే, ఇటువంటి చట్టాల ప్రకారం, ఇటువంటి నిబంధన ప్రకారం మీకు కాల్చే అధికారం వుందనుకుంటే అనుకోవచ్చుగాని, ఈ విధంగా మాత్రం సమస్యలను పరిష్కరించలేరని మాత్రం నేను చెబుతున్నాను. ఎంతమంది హరిజనులను మీరు ఈ విధంగా కాలుస్తారు? సోమరాజుపల్లి మామిడిపూడి గ్రామాలకు నేను వెళ్ళాను. అక్కడ కూడా హరిజనులే, దెబ్బతిన్న వారందరూ పైకులాలవారెవరూ కాదు, అంతా హరిజనులే, వేదవారే, వారంతా కూడా కాంగ్రెస్-ఐ కి ఓటు వేసిన వారు ఆ మామిడిపూడి, మామిడిపూడి వెంకట రంగయ్యగారు పుట్టిన ఊరు. వారికి అనేక సన్మానాలు చేస్తారు. 91 సినపత్సరాలు అని, పెద్ద చరిత్రకారుడు, విజ్ఞాన వేత్త అని సన్మానాలు చేస్తారు. ఆ ఊరిలో వున్న హరిజనులపై మీరు చేసిన పని ఏమిటి? అల్లూరు ఆదిశేషారెడ్డి అనే ఆయనకు 25౫ ఎకరాల మాగాణి వుంది. జాస్తి తిరువాకట్టి పండించుకున్నాడు, సీలింగు చట్టానికి సంబంధించి అదనంగా వాకున్నది మూడెకరాల నాలుగు సెంట్లు అని చూపి చాడు, పైన వున్న ఎకరాలన్నీ తీసుకున్నా మిగిలిన 200 ఎకరాలన్నా మీకు స్వాధీనం చేయాలి గదా. ఆ విషయం ఆలోచించారా? ఆలోచించకుండా కాపాడుకుంటూ పోయారు. అక్కడ ప్రజలు చేసింది ఏమిటి? 120 ఎకరాలు ఈయన అక్రమంగా దాచుకున్నాడు అని చూపించారు. దానికి మీ పోలీసులు వెళ్ళి చేసిన పని ఏమిటి? అది చూపిస్తామని ప్రజలు వెడితే, ప్రజలపై గురిపెట్టి తుపాకుర, కాల్పులు జరిపి, ఒక హరిజన అమ్మాయిని, 20-25 ఏళ్ళ కంటే ఎక్కువలేవు, ఆమె మూడేళ్ళ చంటిపాపను ఎత్తుకుని వస్తే, ధైర్యంగా చిన్న బిడ్డను చంకలో పెట్టుకుని ఊరేగింపులో వస్తావా? అని తన్నారా? అది కూడా మహాపాతకమే—కాని, ఆ బిడ్డను తీసుకుని ప్రక్కనే వున్న మురికాల్వలోకి విసిరికొట్టారు మీ పోలీసులు. దీనిని విచారించారా? ఇది మీ చట్టానికి అనుకూలమేనా? 144 సెక్షన్ ప్రకారంగా మూడేళ్ళ పాపను తల్లి చంకనుండి తీసి ప్రక్కనున్న మురికాల్వలోకి విసిరికొట్టారంటే అంతటి మహా పాతకానికి ఒడిగట్టారంటే—పోలీసుల అధికారంలో మీరున్నారా, మీ అధికారంలో పోలీసులున్నారా? అనే విషయం ఆలోచించుకోండి, ఈ ప్రభుత్వం ఇట్లాగే పోతే, ప్రజలకు మీపై విశ్వాసం ఉంటుందా? ప్రజలకు మీపై ఇంకా కొంతకాలం భ్రమలు వుండవచ్చు, ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలన్నా, ప్రజలలో వున్న విశ్వాసాన్ని కాపాడుకోవాలన్నా, ప్రతిపక్షాలయిన మేము, మీరు కలిసి కొంత పనిచెయ్యాలన్నా -యిది పద్ధతికాదు. సోమరాజుపల్లిలో—అక్కడ కూడా యీ ఉద్యమం జరుగుతూ వుంటే, అక్కడ వారు చూపిస్తామని వెడితే, అక్కడ ఏమి జరిగింది? 144 సెక్షను వున్నదని, దానిని ధిక్కరించారని ఆ ఏడుగురు నాయకులను అరెస్టు చేశారా? మొత్తం ఊరిపైబడి జబ్బులోవుండి, ఆ భూములవేపు రాని వ్యక్తులను కూడా అరెస్టు చేసి కొట్టడం మొదలు పెట్టినప్పుడు ప్రజలు చుట్టుముట్టారు, అప్పుడు తుపాకులు కాలు

స్తారా? తోట నరసయ్య అనే అతను హాస్పిటల్‌లో ఉన్నాడు. ఈ విధంగా దాచుకున్నవి 20 వేల ఎకరాలున్నాయి. ఇవి 50-100 ఎకరాలకు మించినవి మాత్రమే. మొత్తం అస్సి చూపిస్తే అది 20 ఇండ్ల వరకు వెడుతుంది. మంత్రి గారు ఆ రోజున వాగ్దానం చేశారు—ఇటువంటివి ఏమైనావుంటే కలెక్టరుతో ఆలోచించి, విచారించి యిటువంటివి వుంటే చేస్తాం అని. ఇక్కడ ఎం మాట అంటారు—నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లి అక్కడొక మాట అన్నారు—పత్రికలలో వచ్చింది—యీ భూమి ఆక్రమణ ఉద్యమం అంతా అక్రమం; ఇది చట్టవ్యతిరేక ఉద్యమం అని మీరు ఉపన్యాసాలు చేస్తూ వుంటే..

శ్రీ ఎన్.జనార్దనరెడ్డి :—నేను ఇక్కడొక మాట అక్కడొకమాట చెప్పించికాదు. మునుపు మన కొచ్చెర్ల సత్యనారాయణగారు యిదే సమావేశంలో యీ మాదిరి భూముల గురించి చెప్పినప్పుడు—నేను అప్పుడు కూడా చెప్పాను—నేను నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు మీ కార్యకర్తలు జక్కా వెంకయ్యగారు వగైరాలు వచ్చి నాకు నివేదిక యిస్తే, పరకాయపూడి గ్రామంలో వారంరోజుల్లో బయటకు తీస్తామని ప్రకటించి, ఆ తరువాత సి.వి. శేషారెడ్డిగారు, ఎం.ఎల్.ఎ నా దృష్టికి తీసుకువస్తే ఇవన్నీ పంపించి, సర్వే చేయించి, 350 ఎకరాలదాకా అక్కడ వున్నదని చెప్పాము. నేను చెప్పిందల్లా ఒక్కటే. ఈ మాదిరిగా మీ శాసనసభ్యులు వర్కర్సు వచ్చి మాకు నివేదించినప్పుడు, వాటిని వెంటవెంటనే వారంరోజుల్లోనే చర్య తీసుకోమని చెప్పిన. చేసిన సా దృశ్యాలు వుండగా, ఇలా మీరు అక్రమంగా ఆక్రమించుకుని, రైతులు నాది అంటున్న భూమిలోకి ప్రవేశించి, అనవసరంగా లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌లోకి ఎందుకు ఇరుక్కుంటారు? ఎందుకు అనవసరంగా రెచ్చగొడతారు? ఇది మంచిదికాదని చెప్పడం జరిగింది. ఆ విధంగా గనుక చేస్తే, ప్రభుత్వం సహకరిస్తుందని, దానివలన సత్ఫలితాలు వస్తాయని కూడా చెప్పడం జరిగింది.

శ్రీ పి. సుందరయ్య :— అది వాస్తవం కాదు. అది ఉద్యమానికి ముందు రోజుల్లో చెప్పినమాట. పైనాపురంలో అక్కడ వున్న ముగ్గురు భూస్వాములు అయిదువేల ఎకరాలుంది. అక్కడ 1500 ఎకరాలు, మిగతా భూమి పక్కన వున్న వేరే గ్రామాలలో ఉంది, అక్కడ ఆ భూమినంతా వారు దాచుకుంటే, ఆఫీసర్లు తోడు దొంగలుగా ప్రవర్తిస్తే, అక్కడకు వెళ్ళి వెయ్యి ఎకరాలు వీరు చూపిస్తే —ఆయన అంటాడు, నాకు అయిదువేల ఎకరాలుంది, మీరు వెయ్యి ఎకరాలు ఆక్రమించుకున్నారు, అంతవరకు నేను రాజీ పడతాను—అని, నాకు తెలిసిన విషయమిది మిగిలిన నాలుగువేల ఎకరాల సంగతేమిటి? అది తరువాత చూసుకుందాము, ముందు స్వాధీనం చేసుకుని ఆ భూములు మాకు ఇవ్వమని అడిగితే— లీగల్‌గా ఎట్లా చెయ్యాలనేది మూడు నెలలుగా జరుపుతున్నారు. మీరు పోలీసు ఆఫీసర్సు హార్టులైన్‌లో ఏమి మాట్లాడుకుంటున్నారు? 10-30 a.m. రహస్యంగా మీరు ఏమి మాట్లాడుకుంటున్నారు? హాట్ లైన్సు మేము కేవ్ రికార్డు చేసే అవకాశం లేదు కనుక చెప్పలేము కాని హాట్ లైన్సు ఉన్నాయి. పోలీసులకు పంపే ఆర్డర్లు ఏమిటో మాకూ తెలుసు.

లిస్టు చదువగలను మేము అడిగింది ఏమిటి? గొంతెమ్మ కోరికలా? సీలింగు పెట్టిన తరువాత అక్కడ ఆస్తులు ఉంటూ వేరే ఫ్యాక్టరీలు పెట్టుకుని 20 ఎకరాలు మాగాణి 50 ఎకరాల మెట్ట పోగా ఇంకా మిగిలిన భూములుంటే వాటిని మీరు తీసుకుని పంచడానికి తయారుకాకపోతే మీరు ఏ సమస్యను పరిష్కరించగలరు? మన రాష్ట్రంలో ఐదు కోట్ల జనాభాలో మూడున్నర కోట్లు పంది గ్రామాలలో నివసిస్తున్నారు. వారిలో 80 శాతం భూమి లేని వ్యవసాయ కూలీలు. వారికి ఇండ్ల స్థలాలు ఇస్తున్నాం, స్కాలర్‌షిప్పు ఇస్తున్నామంటే ఇస్తున్నంతవరకు సంతోషమే కాని దానితో సమస్య తీరుతుందా? 14 శాతమో 10 శాతమో ఉద్యోగాలు ఇస్తామంటే సమస్య పరిష్కారం అవుతుందా? వేరే విధంగా వెయ్యో రెండు వేలో ఆదాయం ఉన్న వారికి భూమి ఉండకూడదు చిన్న ఉద్యోగాలలో ఉన్న వారి విషయంలో కొంత నష్ట పరిహారం ఇవ్వవచ్చు పట్టణాలలో ఇండ్లు కట్టుకుని అద్దెలు సంపాదిస్తూ ఫ్యాక్టరీలు కట్టుకుని వడ్డీ వ్యాపారం చేస్తూ, భూమిపై వచ్చే ఆదాయంపై ఇన్‌కం-టాక్సు లేదు కనుక భూములు కూడా చేతిలో పెట్టుకుని అక్కడా ఇక్కడా పెత్తనం చేస్తామంటే ఇక సీలింగు చట్టం ఎందుకు? మాటలు చెప్పి ఎంత కాలం హరిజనులను గిరిజనులను మోసం చేస్తారు? మా చేతులలో లేదు. కాని ఈ రకంగా మాటలు చెబుతూ అన్యాయం కొనసాగిస్తుంటే మీ పలుకుబడి ఎంతోకాలం ఉండదు. పెనుబలి సంగతి అందరికి తెలిసినదే, భూస్వాముల కేంద్రం. రమచారెడ్డి అనే అతడు తన భూములలో 80 చెట్లుంటే చెట్టుకు రు. 10 లు కల్లు గీత వారు ఇస్తామంటే ప్రభుత్వం తీసుకున్న చెట్లు తన చెప్పుచేతుల్లో లేవని గీత పారిశ్రామికులు సహకార సంఘం పెట్టుకున్నారనే కోపంతో రండి, డొక్క బ్రద్దలు చేస్తాను అని నానాబూతులు తిడితే, గీత పని వారి మీద సవాలు చేస్తే, వారూ వీరూ కలబడ్డారు. అందులో ఒకరికి ఐదెకరాల బినామీ ఉంది. అంతకు ముందు 5 సెంట్లు లేనివాడు ఐదెకరాల బినామీతో వాటి ఏజెంటు ఐనాడు. ఐదెకరాలు అతడు అనుభవిస్తే మాకు చిక్కు లేదు. ప్రజలను చితకకొడితే చిక్కు వస్తుంది. ఎవరు ముందు, ఎవరు వెనుక అనేది వేరే విషయం. ఇప్పటికైనా ఆ కేసు విరమించుకోండి. సామరస్యంగా పరిష్కారం చేయండి. ముఖ్యమంత్రిగారు, రివెన్యూ మంత్రిగారు చేసిన వాగ్దానం ఏమిటి? ఏదో జీతాల బిల్లు తెస్తాం అంటున్నారు బినామీగా ఆక్రమించుకున్న వారి గురించి కలెక్టరు విచారించి నిజంగా దాచుకున్నాడా లేదా అనేది ప్రజా కమిటీల ద్వారా—ఉద్యోగులు, భూస్వాముల మధ్యనే కాకుండా అన్ని పార్టీల ప్రతినిధులతో కూడిన ప్రజా కమిటీలద్వారా—అదనంగా వచ్చిన భూములను పంచాలి. నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కాంగ్రెసు-ఐ ఎక్కువగా గెలిచింది కనుక భూ పార్టీ వారే ఉండాలని

(Mr. Deputy Speaker in the chair).

అంటే కాదు. ప్రభుత్వమే కాంగ్రెసు-ఐ ప్రభుత్వం. గ్రామాలలో అన్ని పార్టీల కమిటీలను వేసి ఎక్కడ బినామీ ఉన్నాయో విచారణ జరిపించాలి ఈ సమస్యపై ఇంతకంటె ఎక్కువగా పోలేను. గ్రామాలలో ఇండ్లస్థలాలు ఇస్తాం అన్నారు. పట్టణాలలో ఇండ్లస్థలాలు ఇస్తాం అన్నారు. హైదరాబాదులో చూస్తున్నాం. గుడిసెలు వేసుకుంటూంటారు. కాంగ్రెసు ఐ నాయకులే వేయిస్తూంటారు. మంత్రుల ఇండ్ల చుట్టూ చాలా స్థలం ఉన్నా ఎవరూ అక్కడ గుడిసెలు వేయరు, బాగా పోలీసు బందోబస్తు ఉంటుంది కనుక. పదే పదే వాగ్దానాలు చేయడమే తప్ప వారికి ఇండ్లస్థలాలు ఇవ్వడం జరగడం లేదు. ఒకటి, రెండు, మూడు సంవత్సరాలలో ఈ కార్యక్రమం పూర్తి చేయడానికి సంవత్సరానికి ఇంతమందికి ఇస్తామని చెప్పండి. వాగ్దానాలకు అంతూపొంతు ఉండదు చుక్కలకు విశ్వానికైనా పరిమితి ఉందేమో కాని మీ వాగ్దానాలకు పరిమితిలేదు. భూములు ఇస్తాం అన్నారు భూములను మెరుగు చేస్తే డబ్బు ఇస్తాం అన్నారు. ఇప్పటికి తీసుకున్న భూములకు మీరు ఇవ్వవలసిన డబ్బు పన్నెండున్నర కోట్లు ఉంది. ఒకే పర్యాయం డబ్బు ఇస్తే కాని స్వాధీనం చేసుకోడానికి వీలు లేదని హైకోర్టు తీర్పు ఉంది. జుడిషియరీతో ఇంటర్ ఫియరెన్స్ అవుతుంది కనుక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటును ట్రాన్స్‌ఫర్ చేయలేము అన్నప్పుడు హైకోర్టు విషయంలో చేయగలిగింది ఏమి? అందుచేత డబ్బు ఇవ్వాలి. ఒకే పర్యాయం ఇవ్వాలి ఎక్కడ ఉంది డబ్బు? లేదు. ఈ సంగతి ప్రజలకు చెప్పారా? హైకోర్టు తీర్పు వల్ల ఒకేసారి డబ్బు ఇవ్వవలసి ఉంది కాని డబ్బు లేనందువల్ల తీసుకున్న భూములకు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. ఈ పరిస్థితిలో పది సంవత్సరాల వరకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పలేము. కాని చెబుతూనే ఉంటారు. ఇండ్ల స్థలాలు అందరికి ఇస్తామని చెబుతూనే ఉంటారు ఎవరికి ఇండ్లస్థలాలు ఉండవు. పట్టణాలలోను గ్రామాలలోను ఒకటే పరిస్థితి. రెండు కమ్యూనిస్టు పార్టీలు స్థానికంగా ఉండే కొన్ని పార్టీలు, వ్యక్తులే కాక మిగతా పార్టీల వారందరూ పాల్గొంటే లక్ష మంది పది లక్షల మంది వచ్చి డిమాన్‌స్ట్రేట్ చేసేవారు ఇతే ఈ విధంగా డిమాన్‌స్ట్రేటు చేసి తిరుగుబాటు తెచ్చేవరకు ఊరుకుంటారా? లేక మీ వాగ్దానం ప్రకారం ఏమైనా చేస్తారా? అనంతపురంలో చేస్తుంటే పోలీసుల సహాయము తీసుకుని బాష్పవాయువు తయారు చేసుకుంటే—ఇదంతా ఇండ్లస్థలాలు ఇచ్చే కార్యక్రమమా? ఇది వ్యవసాయ కార్మికులకు సంబంధించినదా? ఇస్తాం అన్న భూములు ఇవ్వరు. దాచుకున్న భూములు ఇవ్వరు. సీలింగు చట్టాన్ని తిరిగి మార్పు చేయరు. చిన్న వారినుండి డబ్బు ఇచ్చి కొనండి, పెద్ద వారి నుండి నష్టపరిహారం లేకుండా తీసుకోండి ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి హరిజన, గిరిజన కుటుంబానికి రెండెకరాల మాగాణి లేక ఐదెకరాల మెట్ట పంచితేనే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఇట్టి మాటలు చెప్పి ఊరికే వాగ్దానాలు చేస్తే కొంత మందిని కొంత కాలం మోసగించ వచ్చును, చాలా మందినైనా కొంత కాలం మోసగించవచ్చునేమో కాని అందరిని ఎంతో కాలం మోసం చేయడం సాధ్యం కాదు. ఇందిరా గాంధీ చెప్పిన మాటలు మంచి

మాటలే కావచ్చు. వాటిని నమ్మి ఆ మాటలకు భ్రమపడి వోటు వేసారు. వానిని నిలబెట్టుకోవాలన్నా కాస్తో కూస్తో చేస్తే నిలబడతారు కాని లేకపోతే లేదు. రైతులకు వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా హరిజనులను గిరిజనులను పెడితే మనం దేశాన్ని ముందుకు తీసుకుపోలేము. మేము హరిజనులకు గిరిజనులకు చెబుతున్నాం—మేము ఏ పని సంకల్పిస్తారో బ్రతుకవచ్చును. హరిజనులను గిరిజనులను కలిపినప్పటికి ఆంధ్రదేశ జనాభాలో 25 శాతం మించి లేరు. ఇతర కులాల్లో కూడా పేదప్రజలున్నారు. హరిజనులలోనైనా గిరిజనులలోనైనా ఎక్కువ మంది పేద వారైనప్పటికి, కొద్ది మంది భూస్వాములు పెట్టుబడిదారులు ఉన్నప్పటికి, ఆ కొద్ది మందైనా ఇతర కులాలలోని భూస్వాములు ఏ కిరాతకాలు చేస్తారో వీరూ అదే కిరాతకాలు చేస్తారు. అందువల్ల పేద ప్రజలందరిని కలుపుకుంటే గప్పు ప్రయోజనం లేదు అప్పుడే మీకూ లాభం అని చెబుతున్నాం.

10 40 a. m. రైతుల సమస్యలకు ఏమైనా పరిష్కారము చేస్తున్నారా? ఈ మధ్య రెవెన్యూ మంత్రిగారు పన్నులు నిర్బంధముగా వసూలు చేయము అన్నారు. ఏప్రిల్ వరకు నిర్బంధము చేయము అన్నారు. మార్చి అయిపోతున్నదనుకోండి కొన్ని ప్రాంతాలలో 3 సంవత్సరాలు రెమిషన్ యిస్తున్నారు. వాయిదా వేస్తున్నారు. ఒక సంవత్సరం వాయిదా వేస్తే తరువాత సంవత్సరములో ఆ సంవత్సరం శిస్తులు కాని, అప్పులు గాని అవి, పాత బకాయిలు వసూలు చేయడం వారి ఉద్దేశ్యము కాదని, ఆ తరువాత సంవత్సరము నుంచే లెక్క వేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. రెండవ సంవత్సరం నుంచి కట్టడమనే సమస్యకానే కాదు.

రిజర్వ్ బ్యాంకుతో మాట్లాడి తగు ఏర్పాటు చేస్తామని, ఆ బాధ్యతను తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు అన్నారు. బకాయిలు కట్టాలి. కట్టకపోతే ఈ సంవత్సరముది, పాతది కట్టాలి. కట్టకపోతే పెనాల్టీలు వేస్తున్నారు. ఇంతకన్న తుద్రమైన వ్యాపారాన్ని ఎవరైనా చేస్తారా అసహ్యకరమైన వడ్డీ వ్యాపారాన్ని ఎవరైనా చేస్తారా షేక్‌స్పియర్ షైలాక్ అన్నారు, అంతకంటె మించినవారు వీరు. పెనాల్టీలు ఎందుకు వేస్తున్నారో అర్థము కావడములేదు. రాజగోపాలాచారి గారు రైతుల అప్పుల భారాన్ని తగ్గించడానికి అసలుకు రెండురెట్లు మొత్తము వడ్డీ రూపములో కడితే ఆ అప్పు చెల్లించినట్లే కట్టవలసిన అవసరం లేదని చట్టాన్ని తీసుకువచ్చారు. వారుచేసిన చట్టాని ఎందుకు వీరు మరచిపోయారు? పన్నుల బాకీ గాని, అప్పుల బాకీగాని, పెనాల్టీలు లేకుండా ఎందుకువసూలు చేయకూడదు? అసలుకు రెండు రెట్లు వడ్డీ చెల్లిస్తే ఆ అసలును రద్దు చేయాలి. 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల కొన్ని చోట్ల 20 ఎకరాల మెట్ట గలిగినవారి పైన వున్న పెనాల్టీలను పూర్తిగా రద్దు చేయాలి. వారిపైన పెనాల్టీలను వేయకూడదు

జప్తులు. వున్నవారు పన్నులు కట్టకపోతే జప్తులు చేయవచ్చును. అప్పులన రద్దు చేయాలని అనడం లేదు. అవమానపరిచే విధంగా జప్తులు చేయకూడదు. గడియారాలు, మంగళసూత్రాలు, బిరువాలు పగులకొట్టడము అవి పద్ధతులా? ఎప్పుడో బ్రిటీష్ వారి కాలములో చేసిన చట్టాలు ఈనాడు పనికిరావు. ఆచరణలో ఏమి జరుగుతున్నదనేది చూడాలి. తగు విధంగా చట్టాలను సవరించాలి.

ధరలు, గ్యారంటీ అన్నారు. ఇక్కడ రోజూ చెబుతున్నాము. మంత్రి గారికి ఓపిక వున్నంత కాలము చెబుతున్నాము, వారు వాగ్దానాలను చేస్తున్నారు, యఫ్.సి.ఐ. ఘనకార్యము చేసినది,సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఘన కార్యాన్ని చేసినది, ఇది సాధించాము, అది సాధించాము అన్నారు. కాని ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే వున్నట్లువుంది. ఇప్పటికి ఎన్ని లక్షల టన్నుల ధాన్యాన్ని కొనిపించారు? పొగాకు విషయం చెరకు విషయం అంతే. ఫల్గుణ ధాన్యము. మేలు రకము పెట్టి రూ. 103-లు పెట్టికొనడం లేదు. రు. 80/ లకు రైతులనుంచి కొనే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. నిర్బంధ జప్తులు మంత్రి గారు వాగ్దానము చేశారు. ఈ భూమి శిస్తు అంతా ఏందుకు, కోటి కుటుంబాల నుంచి వసూలు చేయడం, ఈ గొడవ అంతా ఎందుకు, దీనిని రద్దు చేసి మరొక మార్గాన్ని ఆలోచిస్తామన్నారు. పర్వతరెడ్డి కమిటీ రిపోర్టు మార్చి 15 నాటికి వస్తుంది అన్నారు. ఈ మార్చి నెలాఖరులోగానే శాసనసభలో బిల్లును పెడతాను అన్నారు. ఆ రోజున నిర్బంధ వసూళ్ల అల్లరి సందర్భములో మంచి మాట చెప్పి వుండవచ్చు ఆ రోజుతోనే మేము మరచిపోవాలని వారి ఉద్దేశ్యమా? ఈవేళ 16 వ తేది. ఇంకా సమావేశము 14 రోజులు వుంది. ముఖ్యమంత్రిగారు దయ తలిస్తే ఏప్రిల్, అంతా సమావేశాన్ని కొనసాగించవచ్చును. అప్పుడైనా మాకు మర్యాద వుంటుంది కేకలు వేస్తారనే భయమైయినా వుంటుంది. ఈ సమావేశము ముగిసేలోపల బిల్లును తీసుకురావాలి. కార్మికులు. ఇక యస్. జి ఓ. లకు సంబంధించి ముఖ్యమంత్రిగారు 8 పేజీల స్టేటుమెంటును చదివారు. గవర్నమెంటు ఉద్యోగులు వాటితో సంతృప్తిపడితే మంచిదే. మా ప్రాణముమీదకు రాకుండా వారు వారు చేసుకున్న ఒప్పందము. ఒక లక్ష 26 వేల వర్క్ ఛార్జుడ్ యస్. యం. ఆర్ వర్కర్స్ వున్నారు. 1958-59లో ఆంధ్రలో వున్నప్పుడు ఇక్కడ 58-62 మధ్య ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినపుడు మంత్రులు హామీ యిస్తూ వచ్చారు. యస్. యం. ఆర్. వర్క్ ఛార్డ్ ఏ రూపములో వున్నా 3 సంవత్సరాలు పని చేసినవారిని పెర్మనెంట్ చేయాలన్నాము. 3 సంవత్సరాలు కాదు 5 సంవత్సరాలు అన్నారు. 1955 నుంచి 1980 అంటే 25 సంవత్సరాలు అయినా కూడ అనేక సమ్మెలు, ప్రదర్శనలు, ఆమరణ నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. ఒడంబడికకు వచ్చారు. కొండత్రవ్వి ఎలుకను పట్టినట్లు వుంది. ఆర్థికమంత్రిగారు అంగీకరించారు. యస్. యం. ఆర్. వారి లెక్క పరికారము 80,000. మా లెక్క పరికారం 70 వేలు. ఈ 70,000 గురించి ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఖాళీలు వచ్చినపుడు వర్క్ ఛార్జ్డ్ కిందచేర్చుకుంటాము అంటున్నారు. ఎన్ని సంవత్సరాలకు ఖాళీలు వస్తాయి. పెద్ద బొరుగు పెట్టి ఏదో చేశామంటే వర్కర్స్ ఏ విధంగా సంతృప్తి పడినారో. 10 సంవత్సరాల వర్క్-ఛార్జ్డ్‌గా వున్నవారిని పెర్మనెంట్ చేస్తామన్నారు ఎంత మందిని లెక్కలోకి తీసుకుంటున్నారు.మామూలు వర్క్ ఛార్జ్డ్ ఎంప్లాయీస్‌ని ఫంక్షనల్ వర్క్ ఛార్జ్డ్‌గా తీసు కొంటున్నారు. పెర్మనెంట్‌గా కాదు వారు తాత్కాలికంగా సంతృప్తి పడినారు. సంతోషము. 27 కోట్లు

అవుతుందని వారు చెప్పవచ్చు ప్రతివారికీ రూ 10 లు తగ్గకుండా యిస్తున్నామన్నారు. బాగానేవుంది. వారికి యింతకంటె బలములేక రూ 10 లతో సంతృప్తి పడితే మంచిదే. ప్రస్తుతం అంగీకరించి వారికి బలము వున్నపుడు చూసుకొందాము అంటే వేరు సంగతి. ఏమైనా ఇది సంతృప్తికరమైన విషయంకాదు. ఇండస్ట్రియల్ వర్కర్స్.జూట్ మిల్‌లో సమ్మె జరుగుతున్నది. డి బి, ఆర్. మిల్ లాక్ ఔట్ డిక్లేర్ చేశారు. పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ లాక్ ఔట్ డిక్లేర్ చేశారు. లేబరు ఇన్వెస్టిగేషన్స్‌కి నాయకత్వం వహించిన వెంకటస్వామిగారు అంటారు. నిజమే. మీలాగా నాకుకూడ బాధగా వుంది. మాకు అధికారం లేదంటారు.పోలీసును వీరిదగ్గర పెట్టుకొని వారు లాక్ ఔట్ డిక్లేర్ చేస్తూవుంటే బలము లేదంటే ఎట్లా? పోలీసును పంపించకపోతే ఆ యాజమాన్యాలే దిగివస్తాయి. బెంగాల్‌లో చేసినది చెప్పాను. చేస్తామన్నారు కాని చేయలేదు. స్టూడెంట్స్, టీచర్స్, డాక్టర్స్, మిడిల్ క్లాస్ ఎంప్లాయీస్. ఆశ్చర్యపడ్డాను. 10 సంవత్సరాలు, 14 సంవత్సరాలు సర్వీసు అయినా కన్‌ఫరమ్ చేయకుండా పెంపకరీ డాక్టర్సుగానే కంటిన్యూ చేస్తున్నారు ఏమి న్యాయము? ముఖ్యమంత్రిగారికి ఒక కేసు విషయం 18 సంవత్సరాలు సర్వీసు వున్నవారి విషయం చెప్పాము. కన్‌ఫరమ్ చేశారు. అట్లాగే 2,500 మంది వున్నారు. అందులో 10 సంవత్సరాలు, 14 సంవత్సరాలు సర్వీసు పూర్తి అయిన వారు వున్నారు. ఇది ఎక్కడి న్యాయము? అంటే ఉద్యోగాలు చేసుకుంటూ విదేశాలకు వెళ్ళి అక్కడ డబ్బు సంపాదించుకొంటారు అంటున్నారు. వారికి పెర్మిషన్ ఎందుకు యిచ్చారు అంటే పాత ప్రభుత్వాలు యిచ్చాయి, మమ్ములను ఏమి చేయను టారు అంటున్నారు. టీచర్స్ విషయం పదే పదే చెబుతున్నాను ప్రైమరీ స్కూల్సు గాని, హైస్కూల్స్ గాని, కాలేజస్ గాని డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యముతో, పలుకుబడి సంపాదించాలనే ఉద్దేశ్యముతో ప్రైవేటు మేనేజిమెంట్సు నడుపుతున్నాయి. వాటిని ప్రభుత్వం స్వాధీనము చేసుకోవాలి. ఇకనుండి ఎవరికీ పెర్మిషన్ యివ్వవద్దు. ప్రభుత్వంనుంచే డబ్బు తీసుకొని తమ సొంత వ్యాపారానికి ఉపయోగించుకుంటున్నారు. కొంతమంది మంచి వారు వుంటారు.

టీచర్లకు సెలవ కొలది జీతాలు ఇవ్వటం లేదు. డి.ఇ.ఓ లను అడిగితే మాకు అధికారం లేదంటారు వారికి కూడా భాగాలు వున్నాయి. మమ్మల్ని ఏమి చేయగలుంటారు అని అంటున్నారు. లా అండ్ ఆర్డర్ సంతృప్తికరంగా ఉందంటున్నారు. దాని గురించి చెప్పటానికి ముందు రాజకీయపార్టీలకు, సామాన్య ప్రజలకు గమనిక వున్నదా అని అడుగుతున్నాను.వాటి వెనకరూలింగ్ పార్టీవుందని నేను అనకపోయినా కొందరు వున్నారని కొంత మంది అంటున్నారు. జగిత్యాల సిరిసిల్లలో జరిగిన సంఘటనలు అందరకూ తెలుసు పోలీసు రిపోర్టులో 20 వేల మంది వున్నారని తెలిస్తే నక్సలైట్లు అయితే అంత మందిని ఎలా ప్రయోగం చేస్తారు. భూస్వాములు చేస్తున్న ఆగడాలను ప్రభుత్వంసహించి ఊరుకొంటున్నది.ఎవరి మీద కాల్పులు జరిపారు. కరీంనగర్‌లో రెండు మూడు స్థానాలు తప్ప మిగిలినది మీరే గెలుచుకున్నారు. మీరు గెలిచిన స్థానాలలో హరిజనులను రెచ్చగొట్టి నక్సలైట్స్

అంటున్నారు. గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడకుండా చిచ్చు పెడుతున్నారు. ఎన్ని సందర్భాలలో లా అండ్ ఆర్డర్ పెయిల్ అయినదో అందరకూ తెలుసు. ఈరన్న ప్రాణానికి ప్రమాదం వుంది. వారికి రక్షణ కలుగచేయాలని చెబితే, నేను సెక్యూరిటి ఆఫీసరును పక్కన పంపుతాను. ఆయన కాపాడుతాడు అంటున్నారు. హ్యాపలంకే ఎన్నో కేసులు పున్నాయి. స్త్రీల గౌరవాన్ని కాపాడుతూ వారిపై అత్యాచారాలు జరగకుండా ఏమి చర్యలు తీసికొంటున్నారు? ధనసూర్యావతి రు స్వరాజ్యం గారు మేము చెబితే వినిపించుకోవటం లేదు. మీరైనా చెప్పండి అంటున్నారు. నర్సీకల్‌లో లేడి డాక్టరును సబ్-ఇన్స్‌పెక్టరు లంచం తీసుకోమని బెదిరించటం సూర్యాపేటలో ఇద్దరు పిల్లలు మధ్యాహ్నం సినిమాకు వెళ్లి వస్తుంటే దారిలో పట్టుకొని చెరచి చంపి బావిలో వేశారు. ఇది పోలీసులు చేశారని నేను చెప్పటం లేదు. కాని పోలీసులు ఏమి చేస్తున్నారు? మిరియాల గూడాలో లారీలో ఒక స్త్రీని చెరచి చంపి రోడ్డుమీద పడేస్తే పోలీసులు కోషులను పట్టుకున్నారా! బంధరు సమీపంలో గొల్లపల్లిలో పదవతరగతి చదివే అమ్మాయిని ఇద్దరు రౌడీలు చెరిచారు ఇలాంటి సంఘటనలు నాలుగైదు ఆ సభ్యురాండ్రు చెప్పారు. రమీజాబీ వ్యవహారంలో బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నేను మాట్లాడినప్పుడు వ్యభిచారాన్ని ఎట్లా అణచాలని చర్చవచ్చినప్పుడు స్త్రీ ఇష్టపడి వ్యభిచారం చేస్తే ఆపలేదు. ఎవరైనా బలవంతంగా చెరిస్తే కఠినంగా శిక్షించండి. పోలీసు స్టేషన్స్‌లో స్త్రీలను చెరచకుండా చూడండి; అలా చెరిచిన అధికారులపై కఠిన చర్యలు తీసికోండి, అని చెప్పటం జరిగింది. ఎం.ఎల్.ఏ; ఎం.ఎల్.సి. ప్రజా ప్రతినిధులకు రక్షణ వుండాలి. సబ్ కలెక్టరు కాని, బి.డి.ఓ కాని నువ్వు ఎం.ఎల్.ఏ అయితే నాకేం అన్నట్లుగా ప్రవర్తిస్తే దానిని సహించేది లేదు. ఆఫీసర్ల రాజ్యం పోవాలి. వారిష్టమైనట్లు మమ్మల్ని అవమానపరిస్తే మేము సహించం. కొత్తగూడెంలో సబ్‌కలెక్టరు బాండెడ్ లేబరు వుందని సోదా చేస్తే గౌరవసభ్యుని ఇల్లు సోదాచేస్తే ఆ ఆఫీసరు మంచివాడా! అంతమంచి ఆఫీసరు అయితే ఇంత కాలం కొత్తగూడెంలో ఎక్కడా బాండెడ్ లేబర్ లేకుండా ఈనాడు కొత్తగా వెంకటప్పయ్య గారి ఇంట్లోనే దొరికారా! అధికారులు ప్రజాప్రతినిధులపై అధికారం చెలాయిస్తే మాత్రం మా ప్రాణం పోయేంతవరకూ ఊరుకోము. ప్రజాప్రతినిధులు తప్పు చేస్తే దండించవచ్చు. ఇక్కడ గట్టిగా అరిస్తే అయినా మా ఇబ్బందులు, మా బాధలు మాకు అర్థమవుతాయనే ఉద్దేశ్యంతో ఈ అవిశ్వాస తీర్మానం తీసుకువచ్చాము కాని మిమ్మల్ని కూలద్రోసే పరిస్థితి లేదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి:—అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రతిపక్షాల వారు నిన్న అవిశ్వాస తీర్మానము ప్రతిపాదించినప్పుడు మాట్లాడుతూ వుండగా ఒక పెద్దమనిషి నాకు ఒక చీటిమీద చిన్న విషయం వ్రాసి పంపించాడు. వారు మాట్లాడుతున్న తీరు ఎలా వుందీ అంటే "A blind man searching for a block cot in a dark night in a dark room. which is not there. అన్నాడు. వారితో ఏకీభవించకతప్పడం లేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్):— ఎవరు పంపించారో దయచేసి చెప్పండి.

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి:—అది నా అభిప్రాయం కాదు. నాన్నగారు. పరితినిధులవారిని మేము ఎంత గౌరవంగా చూచినా ప్రతి విషయములోను వారి సహకారం కోరినా, వారు మాపట్ల విశ్వాసం వుంచకపోవడం చాల సహజమైన టువంటి విషయం. ఎంత మంచి పని చేసినా ఒకపరిస్పెక్టివ్‌వ్యూతో చూస్తారనేది మనందరికి తెలుసు. జనవ్ ఒక వైపు చూస్తే ఏంజల్‌లాగా కనబడుతుంది. ఒకవైపు చూస్తే డెవిల్‌లాగా కనబడుతుంది. దానిని పర్‌స్పెక్టివ్‌వ్యూ అని చెప్పారు. కాబట్టి చూస్తే అంతా ఏంజల్స్‌లాగా కనబడుతుంది. ప్రజలవైపునుండి చూస్తే ఏంజల్స్‌గా కనబడుతుంది. ప్రజలందరుకూడా మమ్ములను ఆశీర్వదించిపంపిస్తున్నారు, అయితే అటు వైపు నుండి చూసేవారికి మేము దయ్యాల్లాగా కనబడుతున్నాము అయితే అసలు దయ్యాలు మంత్రాలు చదువుతున్నాయి. అవతలవైపు నుండి అంతే కూడా తప్ప ఏమీ లేదు అనుకుంటాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—దయ్యాలంటే పార్లమెంటు లాంగ్వేజా?

(ఇంటరప్షన్స్)

(Sri S. Jaipal Reddy rose to speak. Some Members from Treasury Benches were also on their legs,trying to interrupt)

Sri S.Jaipal Reddy (Kalvakurthi)—Sir, I yielded yesterday,now if they don't yield, I will make them yield.

Sri M. Venkiah Naidu:—Sir, why Mr. Jaipal Reddy is trying to impress upon the Treasury benches?

(Bell)

Sri S. Jaipal Reddy—Sir, a Point of Order. Our Education Minister is not a Member of this House. Secodly we are discussing a NO Confidence Motion in which he has no part to play and he does not even have a vote to caste. How can he reply and how can he participate in the debate. That is my point of order

(interruptions)

Mr Deputy Speaker—I am sorry Mr. Jaipal Reddy, he is not replying, he is only participating.

Sri S. Jaipal Reddy.—Sir, he cannot participate, he can discuss on behalf of the Cabinet.

(interruptions)

11-00a.m. Sri B. Venkatram Reddy.—Sir, let me submit that under Article 177 of the Constitution of India I am entitled to speak.

(some of the Members from Treasury Benches wanted to draw the attention of the Deputy Speaker to permit them to speak)

(Bell)

Sri S. Jaipal Reddy:—Sir, let me further amplify before you clarify.

Sri B. Venkatram Reddy:—Sir, I may be permitted to submit that that under Article 177 of the Constitution of India, I am entitled to speak, but I am not entitled to vote.

Sri S. Jaipal Reddy:—True Sir, he is entitled to speak in regard to the subject of Education, in regard to the allegations levelled against him, but he cannot speak on a "No Confidence Motion".

(interruptions) (Bell)

Sri B. Venkatram Reddy:—Sir, it is a question of joint and several responsibility and in accordance with the rules, I have a right to speak.

Sri S. Jaipal Reddy:—Sir, he has no locus standi.

Mr. Deputy Speaker:—No please, Mr. B. Venkatrama Reddy is entitled to speak under the provisions of the Constitution and you know that provision also Mr. Jaipal Reddy. He can continue.

Sri S. Jaipal Reddy:—Sir, I think he can only speak under 42 nd Constitutional amendment.

(Interruptions)

(laughter)

(Mr. Speaker in the Chair)

Sri P. Sundarayya (Gannavaram) :— Sir, the Deputy Speaker has already given a Ruling on this point of order and so let the business of the House continue..

Smt. T. Lakshmi Kanthamma :— Sir, before you came here, Mr. Reddy said :-

"అపోజిషనులో కూర్చున్నవారు దయ్యాలు అన్నారు."

Whoever it is, whether it is from the Opposition or that side, the word దయ్యాలు is it a Parliamentary word?

(interruptions.)

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :— అట్లా అనలేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— పార్లమెంటులో కూర్చున్నవారు దయ్యాలా మనుష్యులా ?

Sri S. Jaipal Reddy :— Sir, it is absolutely a Parliamentary, because we have an opportunity to apply these words.

Sri B. Venkatrama Reddy :— Sir, yes, yes, he has applied even bigger words than this

(laughter).

I think I am explaining veryclearly than what he said. నిన్న జయపాల్ రెడ్డిగారు తమ ఉపన్యాసం మొదలుపెడుతూ యీ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేస్తూ వచ్చింది, చేసింది. ఈ వాగ్దానాలను పాటించలేక

పోయింది అన్ని మాటలు చెబుతున్నారని చెబుతూ టైమింగ్స్ ఫర్ ఆఫీసు మారుస్తామని చెప్పి వెనక్కుపోయారు, ఏమైందో అర్థం కావడం లేదు అన్నారు.

Sri S. Jaipal Reddy :— Sir, I never said that. I never called it as "promises" but I call it "preposterous policy pronouncements..

Sri B. Venkatrai Reddy :- Allright Sir, I thank him for his figurative expression.

ఈ మాట చెప్పినప్పుడు ఆయన పెనల్ట్స్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషను మెన్షన్ చేశారు.వార్నింగ్స్ లా కూడ మెన్షన్‌చేశారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషను పెనల్ట్స్‌లో ఒకభాగం ఒపీనియన్ గ్యాదరింగ్ మరొకభాగం ఒపీనియన్ మేకింగ్. పెరసెప్టివ్ డిసిషన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషను వుంది కొన్ని విషయాలలో ప్రభుత్వం ఒక పాలసీ నిర్ణయం చేసేప్పుడు ప్రజల అభిప్రాయం ఏ విధంగా వుందో తెలుసుకోడానికి ముందు ప్రపొనౌన్స్ చేయడం జరుగుతుంది. అది ప్రజలు ఎలా రిసీవ్ చేస్తున్నారు అనే విషయం తెలుసుకోడానికి జరుగుతుంది, వారు ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చిన తరువాత దాని రీయాక్షను తెలుసుకున్న తరువాత ప్రజలు దానిని స్వీకరించడానికి సిద్ధముగా వున్నారా లేరా అనేది చూచి ఆ తరువాత నిర్ణయం చేసేదానికి ఒపీనియన్ గ్యాదర్ చేసే పరిస్థితి. అది పెరెసెప్టివ్ అడ్మినిస్ట్రేషను. ఆ వుద్దేశముతో చెప్పాను. మన కార్యాలయాల సంగతి మనందరకు తెలుసు. 10 గంటలు, 10—30 గంటలకు రావటం వుంటే దాదాపు 11 గంటల దాకా పని మొదలు పెట్టలేకపోతున్నాం. మధ్యాహ్నం ఒంటిగంటకు లంచ్‌బ్రేక్, దాదాపు మూడున్నర దాకా తిరిగి పనిచేయడం జరగడం లేదు, మళ్ళ 5 గంటలు అయ్యేప్పుడు క్లోజింగ్ టైములో బస్సులు అందవు తొందరగా యిండ్లు చేరుకోవాలనే వుద్దేశముతో దాదాపు నాలుగున్నర గంటలనుండి లీవ్ ఫర్ హోం అనే మూడ్‌లో వుండడం జరుగుతుంది. ఈ పరిస్థితులలో ఎన్నో మ్యాన్ అవర్స్ వేస్టు అవుతున్నాయని ఒక మానవుడు టైమ్ అవర్స్ ఆఫ్ ది డే లో వర్కు చేస్తే యింకా ఎక్కువ పని చేయగలడు, పటిష్టంగా పని చేయగలడు అనే వుద్దేశముతో ఉదయం ఎనిమిదిన్నరకో తొమ్మిది గంటలకో పని మొదలుపెడితే మధ్యాహ్నము వరకు పనిచేసి ఆ తరువాత విశ్రాంతియిస్తే బాగుంటుందనే సూచనను గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చేయడం జరిగింది. ఆ సూచనకు మీ వుద్దేశము ఏమిటి అని పేరియన్ సెక్టార్స్ ఆఫ్ ఆర్గనైజేషన్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషనును కనుగొనడం జరిగింది. వారందరు సమ్మతిస్తే వుపయోగకరంగా వుందని అంచే చేస్తామనే వుద్దేశముతో పర్పోజ్ చేయడం జరిగింది గాని ఏడు ఎనిమిది గంటలకు మిమ్ములనందరిని పనిలోకి తీసుకువస్తామనే మాట చెప్పి వెనక్కుపోవడం జరగలేదని మనవి చేస్తున్నాను. అడ్మినిస్ట్రేషనులో ఒక నియంతృత్వ ధోరణి గాకుండా ప్రజాస్వామ్య ధోరణిలో యీ ప్రభుత్వము నడిపించబడుతున్నది కాబట్టి ఆ వుద్దేశముతో పబ్లిక్ ఒపీనియన్ తెలుసుకోడానికి యిది ప్రపోజ్ చేయడం జరిగింది. అందుచేత మాట చెప్పి వెనక్కుపోయే విషయం కాదని మనవి చేస్తున్నాను.

ఇకపోతే గౌరవసభ్యులు, ముఖ్యమంత్రిగారు ఉపన్యాసం చెప్పినప్పుడు ప్రతి మాట వాది జీ.ఓ. కావాలన్నారని చెప్పారు. గౌరవసభ్యులు అనేకసార్లు ఐ ఎ ఎస్ ఆఫీసర్సు రాజ్యం అయిపోతున్నది, ఆఫీసర్సు మాట వినడంలేదు, ప్రజల సంగతి పట్టించుకోవడం లేదు, ప్రజాప్రతినిధులు చెప్పినా వినడం లేదు, రెడ్ టేపిజం వల్ల నష్టాలు కలుగుతున్నాయని చెప్పారు. ఎంతో అనుభవం కలిగినటు వంటి ముఖ్యమంత్రిగారు, ఆయన యింతకుముందుకూడ ఎన్నో రకాల ఆయన చెప్పిన విషయాలు పాటించకపోతే వచ్చిన యిబ్బందుల, వాటికి సంబంధించిన విషయాలలో అభిజ్ఞులువారు, మీరు పాసు చేసిన ఆర్డర్సును క్రింది వారు పాటించడం లేదని యిక్కడ 329 క్రింద ప్రశ్నల రూపములో తెచ్చిన ఘటనలు

వున్నాయి. ఇట్లాంటిని లేకుండా చేయడానికి ఎక్కడికైనా పోయినప్పుడు పర్యటలు 11-10 a.m.
మాకు ఈ యిబ్బంది ఉందని అంటే దానిని వెంటనే తొలగించడానికి ఒక నిర్ణయం తీసుకొని నేను ఈ విధంగా చేస్తున్నాను అని చెప్పిన తరువాత దానిని లక్ష్య పెట్టకుండా ఉద్యోగస్థులు అశ్రద్ధ చేస్తే దాని శాన్‌టిటీ ఉండదు, ప్రజా ప్రతినిధు నైనటువంటి ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటకు గౌరవం ఉండదు, అదిఉండాలనే మాటతో "Every order of mine' every announcement of mine in a public meeting shall be treated as a G.O. and I wanted that it should be implemented" అని చెప్పడం జరిగింది. జైపాల్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా అదే రకంగా పాటించబడాలని మా ఉద్దేశం. ప్రజా ప్రతి నిధులు ఎవరు ముఖ్యమంత్రి అయినా కూడా ఇదే రకంగా పాటించబడాలని మా ఉద్దేశం. అందుకే ముఖ్యమంత్రిగారిని అభినందించవలసినదానికి బదులు ఆయనను ఎక్కిరిస్తే అన్యాయమని, ఆ విషయంలో ఆయనను సపోర్టు చేయాలని కూడా మనవి చేస్తున్నాను. కేవలం ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సుకు ఈ ప్రభుత్వం కాని ఏ ప్రభుత్వం కాని ఒక రబ్బరు స్టాంపుగా ఉండడం ఆయనకు ఇష్టం లేదనే విషయం నాకు తెలుసు. ఆ రబ్బరు స్టాంపుగా ఉండకుండా ఉండడ కోసం ఆయన ఆ విధం అన్నారు ఆయన ఆ విధంగా ఏ సందర్భంలో అన్నది నాకు బాగా జ్ఞాపకం ఉంది. విశాఖపట్టణంలో శ్రీకృష్ణ కాలేజి 8 కిలోమీటర్ల అవతల ఉంది. రోజూ విద్యార్థులు అక్కడకుపోయి వచ్చేటప్పటికి విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలుగు తున్నది. అక్కడ డచ్ బంగ్లా దగ్గర స్థలం ఉంది. ఆ కాలేజి అక్కడ షిఫ్ట్ చేస్తే బాగుంటుందని స్థానికులు చెబితే, పోయినసారి గత ముఖ్యమంత్రిగారు ఇట్లాగే చెబితే అది పాటి చబడలేదని వారు చెబితే "No this must happen. I want to shift this and this is my order. అనే మాట అంటే 8 నెలల తరువాత కూడా ఇంకా ఆ కలెక్టరు ముందుకు సాగిరాలేదనే కోపంతో, బాధతో "No, my announcement is an order. You must treat it as a G. O." అనే మాట చెప్పి షిఫ్ట్ చేయడానికి ఫెసిలిటేట్ చేస్తే తప్పా? ఆ విధంగా ఒక రెస్పాన్సిబిల్‌తో ప్రభుత్వం నడిపించుకొని పోవాలనే ఉద్దేశంతో "Every

announcement of mine relating to the people shall be treated as a G.O and be implemented as a G.O."

అని చెప్పడంలో తప్పు కూడా లేదని నేను మనవిచేస్తున్నాను. దానికి తప్పకుండా అభినందనలు చెప్పాలని కూడా మనవిచేస్తున్నాను.

బెసెస్ ఫర్ ఆల్ విలేజెస్ అనేటటువంటి మాట గురించి చెబుతాను. నిన్న జైపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ 5 వేల బస్‌లను ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రిగారు అన్నారని చెప్పారు. అది కరెక్టు కాదు. ముఖ్యమంత్రిగారు కరెక్టుచేశారు. 5 వేల గ్రామాలకు బస్‌లు ఏర్పాటుచేయాలనే ఉద్దేశం ఉందనిచెప్పారు. ఒక్కొక్క విషయంలో ఒక్కొక్క డ్రయివ్ ఇవ్వవలసి వస్తే ఒక ఆర్డినరీ రొటీన్-అడ్మినిస్ట్రేటర్‌లాగ ఒక డ్రైడ్జరీ స్టైల్‌తో ముందుకు సాగించుకొని పోవాలంటే,మన కున్నటువంటి అడ్మినిస్ట్రేటివ్ మెషినరీతో తరతరాలనుంచి రెడ్‌టేపిజం ఉన్నటువంటి పరిస్థితులలో ఒక స్పిరిటెడ్ డ్రయివ్ ఇవ్వకపోతే లాభం లేదనే ఉద్దేశంతో అక్టోబరు రెండవ తేదీనాటికి ఊరు ఊరికి బస్ పోయేటటువంటి ఏర్పాటు చేస్తామని, అన్నారు. ప్రతి ఊరికి బస్ కనెక్టు అయ్యే ఏర్పాటు చేద్దామనే ఒక లక్ష్యంతో ముందుకు సాగి పోవాలని అన్ని బస్‌లు ఏర్పాటు చేసుకుంటే, ఒక వేళ అన్ని గ్రామాలకు బస్‌లు పోలేదు అనుకుందాము. అక్టోబరు 2వ తేది ప్రాముఖ్యత ఏమిటో మనకందరికి తెలుసు, అసలు ప్రయత్నం జరిగిందా లేదా,? ఆ దృక్పథంతో మనం నడిచామా లేదా, ఆ గమ్యంతో మనం నడిచామా లేదా, ఆ వైపు మనం ఎంత ప్రగతి సాధించాము అనే విషయాన్ని అర్థం చేసుకోకుండా కేవలం హేళన చేయడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ఆతరువాత ఎన్ని గ్రామాలకు బస్‌లు పోయాయో, ప్రజలు ఎంత సంతోషపడ్డారో, మాకు తెలుసు, అసలు బస్ ముఖం చూడనివారికి బస్ చూపించడం జరిగింది. అందులో కూడా నేషనలైజేషనుకు విరుద్ధంగా పోతున్నారు. డీనేషనలైజేషను చేస్తున్నారనే మాట కూడా మాట్లాడారు, అది కూడా న్యాయం కాదని మనవిచేస్తున్నాను 8 కిలో మీటర్ల వరకు కోరిలేట్ అయి ఉంటే ఏదైనా ప్రయివేటు బస్ ఎలా చేయాలి కాని 8 కిలో మీటర్లకు మించిపోతే తప్పకుండా ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్ ఉండాలనే ధ్యేయంతో మనం ముందుకు సాగి పోయాము. 5 వేలనన్ని బస్‌లు ఏర్పాటు చేసాము. దాదాపు 70 రూట్లలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తరువాత ఎక్కడైనా అవసరమైతే ప్రయివేటుగా ఫెర్ వెదర్ రూట్సులాగ చిన్న చిన్న మార్గాలు కూడా ఇచ్చి బస్ పోయేటటువంటి పరిస్థితి ఏర్పాటుచేసి ఆ తరువాత నేషనలైజ్ చేయాలనే సదుద్దేశాన్ని హేళన చేయడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇందులో సక్సెస్ కావడానికి ప్రయత్నం చేస్తున్నాము. అందుకు వారు కూడా సహకరించవలసిన ధర్మం ఉందనిమనవిచేస్తున్నాను.

మోడల్ స్కూల్సు విషయం మాట్లాడారు. అవి ఏమైనాయి,ఎక్కడున్నాయి, ఎలా ఉన్నాయి అని అన్నారు. ఇది చాలా సులభమైన ప్రశ్న. ఈనాడు ప్రాథమిక

విద్యాలయాలు 40 వేలు మన రాష్ట్రంలో ఉంటే, 70 కోట్ల రూపాయలు మనం ప్రాథమిక విద్య క్రింద ఖర్చు పెడుతూఉంటే, 65కోట్లు కేవలం జీతాలమీద ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. మొగ్గిట్యూడ్ ఆఫ్ ది ప్రోబ్లం ఈ రకంగా ఉంది. ప్రాథమిక విద్యాలయాలు ఇంటికప్పు లేనటువంటి విద్యాలయాలు, గదులులేని విద్యాలయాలు, మురికి కూపాలలాగా ఉన్నటువంటి విద్యాలయాలు, వాతావరణం సక్రమంగా లేకుండా బీదరికిం వాళ్ళు పడుచున్నటువంటి పరిస్థితి వీటికి డానిగినటువంటి గుడ్డలతో అక్కడికి దుర్గతితో వచ్చేటటువంటి విద్యార్థులు ఉండే డటువంటి విద్యాలయాలు ఉన్నాయి. మనం ఈ విద్యార్థుల గూర్చి ఆలోచించాలంటే. విద్యా సౌధానికి సరైనటువంటి పునాది వేయడానికి ప్రాథమిక విద్యను సంస్కరించాలనే ఉద్దేశంతో వాటిని ప్రారంభిస్తున్నాము. పట్టణాలలో ఎన్ జి.జి.ఓ లు 50, 60 రూపాయలు జీతాలు కట్టుకొని పబ్లిక్ స్కూల్లకు పంపిస్తున్నారు. అక్కడ క్రమశిక్షణ ఎక్కువగా ఉంది కనుక అక్కడికి పంపిస్తున్నారు, ఒక యోని ధోరణితో చెప్పివిస్తూ ఉంటే చిన్న పెద్ద అనే బేధాభిప్రాయం లేకుండా ఉంటుంది. ఇవి గ్రామాలకు కూడా పబ్లిక్ స్కూల్సునకో ఉండే కర్తవ్యం కాక పోయినా ఆ రకమైనటువంటి కృషితో చక్కటి వాతావరణంలో, ఇంటికన్నా బడి మిన్న అనే పద్ధతిన, ప్రజలు అర్థం చేసుకునే పద్ధతిన ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేయాలని అనుకుంటే తప్పా? ఈనాడు సైతికవిద్య చాలా తక్కువగా ఉందని మనకు తెలుసు. విద్యార్థులలో అశాంతి చెలరేగి పోతున్నదనే విషయం మనకు తెలుసు. అందుకు నీతికి సంబంధించిన కథలు బోధన చేస్తే చిన్నతనంలో ఒక రకమైనటువంటి నీతితో కూడినటువంటి సైతిక ప్రవృత్తి ఏర్పాటు చేయాలనే దుద్దేశంతో ఈనాడు చేశారు. ఈనాడు ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థి —ని బి.ఏ. చదివే విద్యార్థి కాని, యూనివర్సిటీకి వస్తే ఇచ్చినటువంటి విద్యార్థి కాని ఏమయినా ప్రయోజనం తీసుకొనుటకు స్టేజి మీదకు రావాలంటే అతను బిగ్ బిజినెస్ మెన్ తిరిగి నడుస్తున్నాడు. బలహీనంగా ఉంటున్నాడు. అందుచేత ఉదయమే ప్రాథమిక విద్యాలయాలలో యోగాసనాలు నేర్పితే, వాళ్ళకు డ్రిల్ నేర్పితే బాగుంటుంది, కొంత శరీర వ్యాయామం కావాలనే ఉద్దేశంతో చేస్తున్నాము మన పిల్లలు స్కూలుకు పోతూ ఉంటే వారికన్నా బరువైన పుస్తకాల పెట్టెను మోసుకొని పోతూ ఉంటే మనం చూస్తున్నాము ఆ లోడ్‌ను తగ్గించి వారి వయస్సుకు తగినటువంటి పద్ధతులలో విద్యా బోధన చేయాలనే సదుద్దేశంతో ఈ అభ్యుదయ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నాము

11-20 a.m.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ముఖ్యమంత్రిగారు 5 వేల బస్‌లు అని ఎప్పుడూ అనలేదు. 5 వేల గ్రామాలని అన్నారని మంత్రిగారు తెలుసుకున్నారు. I request a reference may be made to "The Hindu" dated 29th July - news item dated July 28

(Interruptions from Treasury Benches)

Sri S. Jaipal Reddy:—He made a reference to me. The news item is-additional 5000 busses will be introduced.

Dr. M. Chenna Reddy:—It is probably based on the misunderstanding of the reporter. There cannot be a question of 5000 busses It is a question of 5000 villages.

(శ్రీ బి. వెంకటరామారెడ్డి:—దానికి అదనంగా 4 కోట్ల 65 లక్షల రూపాయలు కావలసి వచ్చింది. మామూలుగా కేవలం ప్రభుత్వమే నడిపిస్తున్నట్లయితే 70 కోట్ల బడ్జెట్ లో 65 కోట్ల రూపాయలు కేవలం వేతనాల ఖాతాలకే పోతున్నటువంటి పరిస్థితిలో పబ్లిక్ ఇన్వాల్యూమెంట్ కూడా ఉంటే మంచిది. పబ్లిక్ అభిప్రాయం ప్రకారంగా ప్రజల అభిప్రాయం ప్రకారంగా రేపు సమాజానికి వచ్చే సవాళ్ళను ఎదుర్కొనేదానికి ఎటువైపు పద్ధతి మనం రూపొందించాలి అంటే పబ్లిక్ ఇన్వాల్యూమెంట్ కూడా కావాలి అనే దృష్టితో ఈ స్కూల్స్ ఏర్పాటు చేసి వాటి నైతిక స్థాయికి సంబంధించి, రేపటి పౌరులకు సంబంధించిన శిక్షణ పది రోజులు ట్రెయినింగ్ ఇచ్చి చూడాలి ఒక ఆదర్శమైనటువంటి వాతావరణంలో ఉరుగుతున్నటువంటి ఒక స్కూల్ను చూపించి తర్వాత ఆ స్కూల్ను ఏర్పాటు చేయడం కోసం కూడా ఇప్పటికి దాదాపు 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అందులో యూనిఫారమ్స్ ఏర్పాటు చేస్తూ ఉన్నాము. మీకు తెలుసు. ఒక కల ఇంటి బిడ్డ నిల్చి చొక్కా వేసుకొని వచ్చి కూర్చుంటే ప్రక్కనే చిన్న వాడు అయి ఉండేటటువంటి హరిజనుని బిడ్డ చినిగిపోయిన చొక్కా వేసుకొని వచ్చి కూర్చుంటే ప్రక్కన ఉండే వారిపైన న్యూనత భావము ఏర్పడకూడదు అనే వుద్దేశ్యంతో వారికి యూనిఫారమ్ ఇవ్వాలని అనుకున్నాము మరి ఆ వ్యయం ఎక్స్ట్రా చేయగానే వారికి మిల్క్ ఇవ్వాలి అనుకున్నాము. మరి వారందరికీ ఒక జత యూనిఫారం ఇచ్చి రావడానికి కూడా 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది ఈ వసతులు అన్నీ ఏర్పాటు చేసుకోవాలని ఈ రకమైన ఆదర్శమైన పాఠశాలలు ఏర్పాటు చేయాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగిపోతూ ఉన్నది. అయితే రెండు పద్ధతులు. ఒకటి ఏమిటంటే 4 కోట్ల 65 లక్షల రూపాయలు ఖరీదు అవుతుంది కాబట్టి దీనిని అంతటినీ కూడా మనం అంతరిచుకున్న తరువాత మొదలు పెడదామా లేదా మొదలు పెట్టిన తరువాత ఆ ప్రయత్నం చేద్దామా అనే విషయానికి వస్తే సౌకర్యాన్ని బట్టి ఎడ్మినిస్ట్రేటివ్ మెకానిజమ్ను బట్టి పీపులుకి ఉండే అర్జిని బట్టి పీపులుకి ఉండే డిమాండును బట్టి కొన్ని పార్టు పనం ముందు మొదలు పెట్టి సాగిపోతూ ఉంటే అదే పాలసీ చేస్తూ ఉంటుంది. అనేక రకమైన ప్రాజెక్టులు, ఎన్ని కోట్లు అవుతాయో అవి అన్ని బ్యాంకులో పెట్టుకొని మొదలు పెట్టలేదు. కాని అవి మొదలు పెట్టిన తరువాత వాటికయి అవి పాలసీ చేస్తూ వచ్చినవి. మనం ఆదర్శమైన ఈ స్కూల్స్ను మొదలు పెట్టినట్లయితే పీపుల్ ముందుకు వస్తారు లెట్ గో ఎహెడ్ అనే ఉద్దేశముతో 470 స్కూల్స్ ఐడెంటిఫై చేశాము. వాటికి కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. అది సక్రమంగా రూపొందించిన తరువాత ఆనాడు

జైపాల్‌రెడ్డిగారే పార్టీ పేరు అనే అనిపార్టీయం లేకపోతే మమ్మల్ని తప్పకుండా అభినందిస్తారని నాకు తెలుసు మనం ఏ ఇల్లు కట్టాలి అన్నా ఇటుకపై ఇటుక పేర్చాలి, దానికి తుది మెరుగులు కావాలి, అది అయ్యేంతవరకు ఏ మంత్రి కండంత కూడా మాకు కల మరాటీలాగ కనిపించలేరు మా ముఖ్యమంత్రిగారి దగ్గర రాజ దండముంది కాని మత్తు దండము లేదు. ఇవి అన్నీ ఏర్పాటు చేసి అంటే కొంత కాలం పడుతుంది ఆ వైపు వెళ్ళు నడుస్తున్నామో లేదా అభ్రద్ధ చేస్తున్నామా అనే విమర్శించే హక్కు వారికి ఉన్నది గాని అది ఏదో ఎక్కడో ఉన్నది జాన్నారు ఎక్కడో మీరు చూపాలి అంటే వాళ్ళు కండ్లు ఉండికూడా చూడకపోవడం జరుగుతోంది ఏమోఅని నాకు అనిపిస్తూ ఉంది ఆది అన్యాయం అని మననిచేస్తున్నాను, పోతే సీకర్ సెక్షన్ కి ఇళ్ళు ఇస్తారు అన్నారు, ఏమి చేశారు, అన్నారు, దానిలో మేము ఏమి చేస్తున్నామనే విషయాన్ని మాఇన్ఫర్మేషన్ అండ్‌పబ్లిక్ రిలేషన్స్‌ద్వారా మేముకరపత్రాలద్వారా ప్రచురణ చేసి ఉన్నాము. ఒక లక్ష హౌసెస్ మెయింటెన్ కాస్టుకి ఇవ్వాలని ఇందులో50 వేలు అర్బన్ ఏరియాలో ఏర్పాటు చేయాలని చెప్పి ఇళ్లు లేనివారికి,గుడిశ, గూడు లేని వారికి ఫుట్‌పాత్‌పై పడుకొనేవారికి స్లమ్ క్లియరెన్స్ చేసి వాళ్లకు చేస్తే బాగుంటుంది అనే ఉద్దేశంతో ఏ రకంగా మా హౌసింగ్ మినిస్టరు, కార్పొరేషన్ మిగతా వారు అంతా కూడ ప్రయత్నం చేసి ఒక పథకాన్ని తయారు చేసి ఇచ్చారు. దానికి అనుగుణమైనటువంటి పద్ధతిలో మేము ముందుకు సాగిపోతూ ఉన్నాము. ఈ అంకెలు ఇన్ని కూడా ఇక్కడ చెప్పి మీ సమయాన్ని వృధా చేయాదలచుకోలేదు. అయితే మేము ఏ దృక్పథంతో అయితే నడుస్తున్నామో ఏ మార్గాన నడుస్తున్నామో అది సదుద్దేశముతో అర్థము చేసుకోవాలని మనవి చేస్తున్నాను,

శ్రీ ఎస్ జైపాల్‌రెడ్డి:—మాకు అంకెలు కావాలి. మాటలు చెబుతున్నారు.

SRI B.Venkatram Reddy:—We have supplied them. If you want I am ready to hand over to the hon Member all the details. These are circulated.

Mr. Speaker:—Please place them on the Table of the House.

Sri B. Venkatram Reddy: Yes I will do so: we have got enough number of copies.

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—అధ్యక్షా, ఒక మాట మనవిచేస్తాను. అందరికీ కావలసినంత పద్ధతిన, అందరికీ ఎన్ని అవసరమో అన్ని ఇళ్ళు, ప్రతిఅందరికీ, అవసరమైన వారందరికి ఒకేసారిగా కావాలి అని అంటే వచ్చే విషయం కాదు. అటు గౌరవసభ్యులు రాజేశ్వరరావు గారు ఉన్నా చేయలేరు, జైపాల్‌రెడ్డిగారు ఉన్నా చేయలేరు, సుందరయ్యగారు ఉన్నా చేయలేరు. ఈ అందరూ ఉన్నా చేయలేరు. మేము అభ్రద్ధ చేయకుండా ఈపని చేస్తున్నామో లేదా మరి మాకు ఆ మోటివేషన్ ఉన్నదా లేదా అనేది మాత్రం పరీక్షచేయాలి. ఆ పరీక్ష చేయ

వలసిన అవసరం, సహృదయంతో విమర్శన దృష్టితో చూస్తే మీకు అర్థము అవుతుంది. ప్రజలు మాశారు. ఇటీవల మూడు ఎన్నికలలో మేము గెలిచాము. అదే మాకు తీర్పు అని మనవిచేస్తున్నాను. మేము ప్రజలకు ఇచ్చిన వాగ్దానం సంవత్సరం లోపల నిలబెట్టుకొనలేక పోయి ఉండి మేము వారిని మోసము చేశాము అని సుందరయ్యగారు అన్నట్లుగా వారు భావించిఉంటే మరి వాళ్ళు మాకు ఆ రకంగా తిరిగి ఓటుఇచ్చి మరీమీద విశ్వాసాన్ని ప్రకటించి ఉండేవారు కాదు. దురదృష్టవశాత్తు వాళ్ళకు ప్రజలదగ్గర లేదు కాబట్టి మరి ఇక్కడ వచ్చి మామీద అవిశ్వాసము పెడుతున్నారు. ప్రజలపై విశ్వాసము వుంచి వారిపైన వారికి విశ్వాసము లేదు. ఇకపోతే ఎడ్మినిస్ట్రేటివ్ రెడ్ టేప్ విషయంలో ఏమి చేశారు మీరు అన్నారు. ఒక స్టేజీలో రెండు స్టేజిలుకన్నా ఫైల్సు మూవ్ కావని చెప్పారు. అది ఎవరూ చెప్పినమాట. అది ఎవరూ సాలభ్యము చేయని చేయలేకపోలేని మాట ఇదివరకు ఎవరూ ప్రయత్నం చేయని మాట; మేము చేయాలని అనుకున్నాము. దానికి మా ఆఫిసర్స్‌కి చెప్పడం జరిగింది.

The Chief Minister said "I want a note on that; I want to be guided; I want that this red-tape should be cut off",

ఒక ఫైలుని రిలుసు చూసే ఆవ్యము అయ్యే పరిస్థితి లేకుండా చూడండి అని చెప్పడం జరిగింది. దానిమీద సరిఅయిన నిర్ణయం కూడా త్వరలో తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను అయితే ఏ ప్రయత్నం చేయబోయినా ప్రతి విషయం కూలంకషంగా అన్ని వైపులు ఆలోచించి చేయలేకపోవడం తప్పు కాబట్టి వారు తుగ్లక్ అని అన్నారు. ఇలా అట్లా చేస్తేనే తుగ్లక్ అవుతాడు. తుగ్లక్ చాల తెలివిగలవాడు. కాని కొన్ని పొరబాట్లు చేశాడు. అటువంటి పొరబాట్లు మేము చేయదలచుకోలేదు. అతి త్వరలోనే ఒక రూపము తెలుస్తుంది. ఇవి అన్నీ త్వరలోనే ఒక రూపము దాలుస్తాయి అని మనవిచేస్తున్నాను అయితే ముఖ్యమంత్రిగారు ఒక సెపరేటు యు. జి. సి. ఫర్ ది స్టేటు ఏర్పాటు చేస్తాము అన్నారు అది ఏమయింది అని మా జైపాలరెడ్డిగారు అన్నారు. ప్రశ్నలలో అడిగారు. అప్పుడు చెప్పాను, ఇప్పుడు చెబుతున్నాను —మా జైపాల్ రెడ్డిగారు అంటే ఆయన ఏ విధంగా నా స్నేహితుడు, ఇప్పుడూ స్నేహితుడే. నేను ముఖ్యమంత్రిగారి దగ్గర వెరిఫై చేస్తున్నాను. ఈ యు.జి.సి. కి సంబంధించి నేను చెప్పింది ఒక దశ్కిణాదికి మొత్తం ఒక యు.జి.సి. ఉండాలి అని కోరాను గాని ఈ రాష్ట్రానికి యు. జి. సి. ఉండాలనే ముఖ్యమంత్రిగారు చెప్పలేదని మనవి చేస్తున్నాను. I am subject to correction of course by Mr. Jaipal Reddy ముఖ్యమంత్రిగారు చెప్పింది ఈ రాష్ట్రానికి యూనివర్సిటీ సర్వీస్ కమిషన్ కావాలి కాలేజి సర్వీస్ కమిషన్ కావాలి అని చెప్పి అని నా ఉద్దేశము. ఆ రకంగా వైస్-ఛాన్సలర్స్ కాన్ఫరెన్సులో మేము ప్రపోజలు చేశాము దానిని పరీక్ష చేయమని పరిశీలన చేయమని ఒక కమిటీని ఏర్పాటు చేశాము. ఆ కమిటీ వారు రిపోర్టు వచ్చిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవాలి అనుకుంటున్నాము అనే విషయం వారు చెప్పారు. మొన్న 18వ తేదీన వైస్-ఛాన్సలర్స్ కాన్ఫరెన్సు జరిగినప్పుడు కూడా ఈ విషయాన్ని పరిశీలన చేయడం జరిగింది. తుది నిర్ణయం

ఇంకా జరగలేదు. తుది రిపోర్టుకూడా ఇ కా రాలేదు ఆపైపు మేము ప్రయ త్నము చేస్తున్నాము అని మనవిచేస్తున్నాను పోతే యు. జి. సి. విషయం అధ్యక్షా, గౌరవ సభ్యులు జైపాల్‌రెడ్డిగారికి తెలిసిన విషయమే. కేంద్ర యు.జి.సి. విషయంలో యూనివర్సిటీస్‌కి దక్షిణాదిన ఉండే యూనివర్సిటీస్‌కి గ్రాంట్సు ఇచ్చే విషయంలో ఎంత పక్షపాతం వైఖరి అవలంబిస్తున్నదో మీకు మరి ఈ రాష్ట్రా లతో కర్నాటక ఆంధ్రలతో ఉండే యూనివర్సిటీస్‌కి ఏరకమైన తారతమ్యం చూపి స్తున్నారో అని అనేక సారులు ఈసభలో మనవిచేశాను. దక్షిణాదిని ఏ ఒక చైరు లేదు. except for Sociology, in any of the South India Universities sponsored by the U.G.C.-ఉత్త రాదిన ఎన్నో యూనివర్సిటీలు పెడుతున్నారు. దక్షిణాదికి సంబంధిం యూనివర్సిటీల విషయం వచ్చేప్పటికి చాలా అన్యాయం జరుగున్నది. బ్లాక్ గ్రాంట్సు విషయం మన రాష్ట్రంలో రెండు యూనివర్సిటీలు ఉన్నాయి. కాకతీయ నాగార్జున యూనివర్సిటీ హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఏమంటే ఈ యూనివర్సిటీలు ఎప్పుడో ఏర్పాటు తరువాత, కేంద్రం అనుమతితో ఏర్పడిన తరువాత, యు. జి. సి. అనుమతితో ఏర్పడిన తరువాత ఒక చట్టం ఏర్పడిన తరువాత ఇటీవలి యు. జి. సి. అధికారులు, కేంద్ర మంత్రి మా అనుమతి లేకుండా యూనివర్సిటీ ఎలా పెట్టారు మేము వప్పుకోము అన్నారు. వీరు ప్రభుత్వంలోకి రాకమునుపే, కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తే, ఆ విషయం యు.జి.సి. కి ద్రోహానికి కూడా తెలియకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ఎమ్మెల్సీ 12 ఎ క్రింద ఎడ్మిషన్ టు గ్రాంట్ ఆన్ ఎయిడ్ క్రింద వైస్ ఛాన్సలర్‌ను తీసేసే హక్కు కూడా లేకుండా, మీరు వప్పుకోవాలి ఆ ప్రావిజన్ డిలీట్ చేయాలి, వైస్ ఛాన్సిలర్ పైన ఏమన్నా ఆరోపణ ఉంటే ఆ ఆరోపణలు విచారించే హక్కు కూడా ఛాన్సిలర్‌కు ఉండనక్కరలేదు. The king does no wrong: likewise the Vice-Chancellor does no wrong. అన్నటువంటి మాటమీరు అక్కడ ఆ ప్రొవిజన్ తీసివేస్తేతప్ప మేము ఎప్పటికీ 12 ఎ క్రింద ఎడ్మిట్ చేయము అంటే, ప్రభుత్వంవైపునుండి ఈ ప్రొవిజన్ తీసివేయడం న్యాయం కాదు, ఆంధ్ర 11-30 a.m. యూనివర్సిటీ, వెంకటేశ్వరా యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీలలో ఈ ప్రొవిజన్ ఉంది అనే ప్రొవిజన్ మా యూనివర్సిటీ ఏక్టులో రూపొందించాము. కాబట్టి ఆవిధంగా తొలగించడానికి అవకాశం లేదు అని చెబితే ఇంతవరకు మాకు సమాధానం రాలేదు. అది ఒక దురదృష్టకరమైన విషయం. అట్లాగే జవహర్‌లాల్ నెహ్రూ సెక్యులాజికల్ యూనివర్సిటీ విషయంలో కూడా ఈ రకంగానే అన్యాయం జరుగుతున్నది. జైపాల్‌రెడ్డిగారు ఇటువైపు ఎంత ఉదృతమైన ఉపన్యాసాలు ఇచ్చారో. వారి మిత్రులతో కూడా ఆ రకమైన ఉపన్యాసాలు ఇస్తే న్యాయం జరుగుతుందని, అందుకు మాకు తోడ్పడాలని వారిని కోరుతు న్నాను. జైపాల్‌రెడ్డిగారు కరప్షన్ విషయం చెప్పారు. హోటల్సుకు సంబంధించి ఒక ఎలిగేషన్ చెప్పారు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు మూసీ బ్రిడ్జి కాంట్రాక్టు విషయం కూడ ఒక ఎలిగేషను చెప్పారు ఈ విషయం గతంలో చర్చకు వచ్చినప్పుడు ప్రభుత్వంవారు హోటల్సు ఎనోసియేషన్ ఇచ్చిన రిప్ర

జంక్షేషన్ పైన తీసుకున్న చర్య ఏమిటో పేపర్సు టేబిల్ మీద పెట్టడం జరిగింది. కౌన్సిల్‌లో రాజారాంగారని ఈ విషయం ప్రస్తావించినప్పుడు రాజారాం గారు ఒక డిడయిల్డు రిపోర్టు ఒక స్టేట్ మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. ఆరో పణలు చేయడం సులభం. నిన్న తమరు పాయింట్ అవుట్ చేశారు సబ్‌స్టాంపి యేట్ చేయడానికి ఎలిగేషన్స్ పెట్టాలని. దానికి మంత్రివర్గం అన్ని విషయాలు పరిశీలన చేసి ఏమి జరిగిందనే విషయం చూసిన తరువాత ప్రైమాఫాసీ లేదని నిర్ణయం చేసి కమిటీ వేయ్యాలని చెప్పి అనుకున్నాము. దానికి కారణం ఏమంటే 1976వ సంవత్సరంలో అప్పుడు ఉండే ప్రభుత్వానికి ఒక రిప్రజంటేషన్ వస్తే ఆ రిప్రజంటేషన్ మీద 1978 వరకు కూడా చర్య తీసుకోకపోతే. ఈ నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత 30-8-78న ఒక ఆర్డరు వేయడం జరిగింది. ఏమనంటే బ్లాక్ మార్కెట్‌లో చేస్తూ ఈ విధంగా ధరలు ఉండాలని ఆర్డరు ఇవ్వడం జరిగింది. అయితే హోటల్సు వారంతా సమ్మెచేస్తామని, హోటల్సు అన్నీ ఇన్ డెఫినెట్ గా మూసేస్తామని, బెదిరించినప్పుడు, ముఖ్యమంత్రి,
11-10 a.m సివిల్ సప్లయిస్ మంత్రి ఊరులో లేని పరిస్థితిలో సివిల్ సప్లయిస్ కమిషనర్ ఒక సమావేశం ఏర్పాటుచేసి, ఉన్నటువంటి 30 కేసులు కూడా కొంచెం స్లోగా పోదాము, తగిన నిర్ణయం తీసుకునే దాకా మనం వాటిని పర్సూ చేయవద్దు అనే ఒక అండర్ స్టాండింగ్ ఆయన వారితో వచ్చి ఆయన కలెక్టర్సుకు, ఇది కొంచెం స్లోడౌన్ చేయండి, మీరు ఈ కేసులు పర్సూ చేయవద్దు తుది నిర్ణయం తీసుకునేదాకా కొంచెం ఆపుతే మంచిది అనే విషయాన్ని సివిల్ సప్లయిస్ కమీషనర్ ముఖ్యమంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రి లేనప్పుడు నిర్ణయం చేసి ఆ తరువాత ఫైలు ప్రాసెస్ చేసి పంపడం జరిగింది. దానిని ముఖ్యమంత్రి, ప్రభుత్వం కూడా ఎండార్సు చేసి సివిల్ సప్లయిస్ కమీషనర్ చేసిన నిర్ణయంను సపోర్టు చేస్తూ దానిని సాటిఫయి చేసింది. ఇది ఉన్న విషయం

Sri S. Jaipal Reddy:— He is not merely speaking as a member of the House but also as a member of the Government. సివిల్ సప్లయిస్ మంత్రి ఈ విషయంలో జవాబు చెప్పినప్పుడు మీటింగు పెట్టాడని గానీ అతను కలెక్టర్సుకు అవార్డు ఇచ్చాడని గాని వారు ఇచ్చిన నోటులో కేబినెట్ మీటింగు నోటు, ముఖ్యమంత్రి ఆఫీసు నోటు, ముఖ్యమంత్రి సెక్రటరీ నోటు ఉన్నాయి తప్ప ఈ సివిల్ సప్లయిస్ కమీషనర్ సివిల్ సప్లయిస్ మంత్రి లేనప్పుడు, ముఖ్యమంత్రి లేనప్పుడు మీటింగు పెట్టారు, వారు ఏదో ఆదేశాలు ఇచ్చారు అన్న మాట కొత్తగా వస్తున్నది.

It appears to be an after thought.

(శ్రీ బి. వెంకటరామారెడ్డి :— ఆ విషయంలో వారు చెప్పిన విషయాన్ని కూడా ఇంకా విపులీకరిస్తూ-సివిల్ సప్లయిస్ మంత్రి ఏమి స్టేట్ మెంట్ ఇచ్చారో నాకు తెలియదు కానీ - రాజారాంగారు ఇచ్చినప్పుడు ఆ స్టేట్ మెంటు అన్ని విషయాలు తేదీలతో సహా వివరాలు అన్నిటితో సహా క్లారిఫయి చేస్తూ ఒక స్టేటు మెంటు ఇవ్వడం జరిగింది. దాంట్లో సివిల్ సప్లయిస్ మంత్రి లేని రోజున,

ముఖ్యమంత్రి లేనిరోజున సివిల్ సప్లయిస్ కమిషనర్ నిర్ణయంతీసుకున్నాడు అని, కలెక్టర్సుకు పంపించాడు అని. ఆ నిర్ణయాన్ని తరువాత రేటిఫై చేశారని, ఇవన్నీ క్రానలాజికల్ ఆర్డరులో తేదీలతో వివరాలు పొందుపరచి సబ్మిట్ చేయడం జరిగింది. బహుశ ఈ సభలో ఆ స్టేట్‌మెంట్ కాపీలు సబ్మిట్ చేసి ఉంటారు అనుకుంటాను. లేని పక్షంలో We are ready to give a copy of the statement given by Mr. Rajaram in the Council. మూసీ బిడ్జి విషయం, ఇది మరీ ఆశ్చర్యకరమైన సంగతి. గౌరవ సభ్యులు అన్నారు కొండరు రికాల్ చేశారు కాబట్టి కట్టు అన్నారు. ఇది చాలా ఎక్స్‌ట్రార్డినరీ ఉదినాకు. దేనికైనా మోటివేషన్ ఉండాలి. ఒక మెన్షనింగ్ ఉండాలి. ముగ్గురు కంట్రాక్టర్సులో మూసా ఖాద్రీ అనే వ్యక్తి పేరు కూడా చెప్పినట్లు, లోయస్టు బెండరర్ అని చెప్పినట్లు ఉన్నారు లోయస్టు బెండరర్‌కు ఇవ్వకుండా ఎందుకు రికాల్ చేశారు అనే మాట. ఏ కొండరు కాల్ ఫర్ చేసినా, పి.డబ్ల్యు.డి.లో గానీ ఎందులో అయినా సరే గానీ ఆ వ్యక్తి కొండరు చేయడం మొదలుగా గానీ ఆ వ్యక్తి పూర్వాపరాలు తెలుసుకోవడం అవసరం. ఆ వ్యక్తి సక్రమంగా నెరవేర్చ గలుగుతాడా లేదా అనే విషయం డిపార్టుమెంట్ వారు సాటిస్‌ఫయి కావలసిన అవసరం ఉంది. బేసిల్లీ అంత పెద్ద సమ్మ ఎంట్రస్టు చేసినప్పుడు అతనికి సామర్థ్యం ఉందా లేదా అనే విషయం తెలుసుకోవలసిన అవసరం కూడా ఉంది. ఇవన్నీ ఉండి లోయస్టు కొండరు అయితే వేరే ఏ రకమైనటువంటి బేడ్ రిమార్క్సు లేనట్లయితే అతని లోయస్టు కొండరు యాక్సెప్టు చేయవలసిన ధర్మం ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. అయితే ఈ ఖాద్రీ విషయంలో నాకు తెలిసినంతవరకు, నేను సమాచారం సేకరించినంతవరకు – కొండరు కమిటీకి రిఫర్ చేయమని ప్రభుత్వం చెప్పింది. కొండరు కమిటీకి రిఫర్ చేసిన తరువాత పబ్లిక్ హెల్తు ఇంజనీరు. ఎవరైతే దీనిని నిర్వహించవలసిన అవసరం ఉందో, అతను ఈ లోయస్టు కొండరర్ 1975 లో పోరపాటు చేశాడు. గతంలో ఇచ్చిన కాంట్రాక్టులో అతని ఇ.ఎమ్.డి; కూడా ఫార్‌ఫీట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఇతను నిర్వహించలేడు అని ఉద్దేశం నాకు ఉంది కాబట్టి better if you recall the tender అనేమాట సెక్రటరీ చెప్పిన తరువాత ఫైనాన్స్ అండ్ ప్లానింగు సెక్రటరీ కూడా ఖాద్రీ విషయం నిర్ణయం తీసుకొని. పబ్లిక్ హెల్తు సెక్రటరీ చెప్పినటువంటి మాకు కాంట్రాక్టు ప్లీజ్ రీకాల్ కొండర్సు అని అన్న తరువాత అప్పుడు ప్రభుత్వం వీరిద్దరు సెక్రటరీలు చెప్పాక రేటిఫికేషన్ ఎండార్సుమెంటు చేయడం జరిగింది. ఇది జరిగిన విషయమని మనవి చేస్తున్నాను.

(Interruptions from Opposition Benches) 11-40 a.m.

Mr. Speaker :— No, please sit down. Let him continue.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— ఒక మంత్రి మిస్‌లీడు చేస్తూ ఉంటే..

మిస్టరు స్పీకరు :— మిస్‌లీడని మీరు అనుకుంటున్నారు. కరక్టు అని వారు అనుకుంటున్నారు. మీరు మాట్లాడేటప్పుడు ఇవి అన్నీ చెప్పవచ్చు.

(Interruptions)

Sri S. Jaipal Reddy :- He is referring to certain things which are patently wrong.

(Interruptions)

Sri S. Jaipal Reddy :— On a point of clarification.

Mr. Speaker :— There is no necessity for clarification.

(Interruptions)

శ్రీ బ. జైపాల్‌రెడ్డి :— నేను చెప్పేవి అబద్ధాలు అంటే ఖండించే అధికారం అవతల వారికి ఉన్నది. నేను మాట్లాడేటప్పుడు వారు అభ్యంతర పెట్టడం న్యాయం కాదని విన్నవించుకొన్నాను. వారు మాట్లాడేటప్పుడు మేము అభ్యంతర పెట్టలేదు.

పోతే, ఆ రకంగా రెండర్స్ రికార్డ్ చేస్తే చాంట్లో ఇల్ గాలెన్ గోల్డు ఉందని అడగడం న్యాయము కాదు. జైపాల్ రెడ్డిగారు పుష్టివూర్తి ఉత్సవం గురించి మెన్‌పన్ చేశారు. అధ్యక్షా, ఇది కేవలం వ్యక్తిగతమైన విషయం, కొంతమంది నాస్తికులు ఉన్నారు, కొంతమంది ఆస్తికులు ఉన్నారు. వారివారికి వుండే బిలీఫ్స్ వారికి ఉంటాయి. అంతమాత్రాన ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారా అన్న విషయం మీద నేను ఒకానొక మాట చెప్పదలచుకొన్నాను. గౌరవసభ్యులు మిడివల్ టైమ్సుకు సంబంధించిన ఫండును ముఖ్యమంత్రిగారు జరుపుకున్నారు అన్నారు. చాలా సంతోషం అంతకు మునుపు మన పార్టీలలో ఉండేటటువంటి నాయకులు అంతకన్నా పెద్ద వారంతా కూడా జరుపుకున్నప్పుడు జైపాల్ రెడ్డి గారు ఇదే అబ్జక్షన్ రెయిజ్ చేశారా లేదా అన్న విషయం నేను అడుగుతున్నాను. తమరు నాకు అనుమతి ఇస్తే నేను జనార్దన్ ఠాకూర్ వ్రాసిన పుస్తకములోని 75 వ పేజీలో పొందుపరచిన చరణ్ సింగు గారు వ్రాసిన ఉత్తరం చదివి వినిపిస్తాను.

"When a Harijan M. L. A. of Uttar Pradesh wrote to Charan Singh objecting to the manner in which the birth day had been celebrated, the Home Minister wrote back "I was not in favour of any celebration on any large scale but my friend and other young men held a different view, as they felt that birth-day celebrations are not innovative. They have been organised in the past also by other political personalities. For example on the 5th April, people celebrated the birth day of Mr. Jagjivan Ram. I do not know whether you or your advisers had sent a similar letter of protest at that time. If people attended in large numbers they did so purely out of love and affection for me and their attendance was spontaneous.

చరణ్ సింగ్‌గారు అన్న మాట నేను జైపాల్ రెడ్డిగారిని మరల అడుగుతున్నానని మనవిచేస్తున్నాను

"whether you or your advisers had sent the same letter to protest?"

(Interruptions from Opposition Benches)

Sri S. Jaipal Reddy :—I will clarify.

(Interruptions)

శ్రీ నిహెచ్. రాజేశ్వరరావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. గౌరవ నియులైన వెంకట్రామ రెడ్డిగారు మాట్లాడుతూ జైపాల్ రెడ్డిగారి ప్రస్తావన తెస్తూ ఈ షష్టిపూర్తి ఉత్సవాలు జగపవచ్చునా లేదా అనే అంశము పైన ఉదహరిస్తూ ఢిల్లీలో జరుపుకున్నారు దాని సందర్భముగా ఇంకొకరు జరుపుకున్నారని వెల్లడించారు. షష్టిపూర్తి జరుపుకోకూడదు అన్న చర్చ రాలేదు. నిన్న వచ్చిన చర్చ షష్టిపూర్తి జరిగిన విధానం..... ఏ పద్ధతిలో జరుపుకున్నారు అన్నదే వస్తుంది.

Mr. Speaker :—There is no point of order.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—రాజేశ్వరరావుగారు మెన్షన్ చేసినటువంటి విషయం, నేను పూర్తిగా నివేదికచదవక ముందే వారు అడ్డము వచ్చారు. వారి డౌట్ నేను క్లియర్ చేయబోతున్నాను. అసలు షష్టిపూర్తి విధానం విషయంలో మిత్రుడు జైపాల్ రెడ్డిగారు లేవనెత్తి అబ్జక్షన్ మెన్షన్ చేస్తూ ఇది వారు రెయిజ్ చేసివప్పుడు అక్కడ కూడా ఇట్లాగే రెయిజ్‌చేసి ఉంటే బాగుండేదేమో, రెయిజ్ చేశారా అని మాత్రమే అడుగుతున్నాను. చరణ్ సింగ్‌గారు అన్నది మాత్రము చదివి వినిపించాను. షష్టిపూర్తి ఉత్సవాలలో ఏమేమో జరిగింది, ఎంతెంతో వచ్చింది. ఏమైపోయింది. అధికారం దుర్వినియోగం జరిగిందని ఆరోపణ. అవునా: రాజేశ్వర రావుగారికి సమాధానం కావాలి అనుకుంటున్నాను. నాకు తెలిసినంతవరకు, నేను చూసినంతవరకు తులాభారాలలో గాని లేక మేము మంత్రులు చేసిన రవీంద్ర భారతిలో జరిపిన షష్టిపూర్తి ఉత్సవములో రూ. 2500 చొప్పున మేమందరము వేసుకొని షష్టిపూర్తి చేయాలని అనుకున్న మాట వాస్తవం. మా నాయకుడు అయన. జర్నలిస్టే సదభ్యముగా మేము తగిన విధంగా గౌరవించాలని రవీంద్ర భారతిలో ఒక సభ ఏర్పాటు చేశాము. అది కేవలం కవితాకాండ మాత్రమే. కూచిపూడి నృత్యం ఏర్పాటు చేశాము. ఆ తరువాత ఆ డబ్బు రూ. 2 వేల చొప్పున తిరిగి ఇవ్వవలసిన పరిస్థితి వస్తే మాకు మిగిలింది ముఖ్యమంత్రిగారు మమ్ములను వెనక్కి తీసుకోండంటే ఈ రు. 2 వేలు వారివారికి ఇవ్వమని కమిటీవారు చెప్పినప్పుడు మేము రు. 60 వేలు కూడా ముఖ్యమంత్రిగారి నిధికి ఇస్తాము వారు దీనిని ఏదయినా పబ్లిక్ పర్పస్‌కి ఉపయోగిస్తే ఇది షష్టిపూర్తి జ్ఞాపకార్థం పిల్లలకు ఉపయోగపడుతుందని మీరు వినియోగించండి అన్న మీదట వారికి ఇచ్చాము. వారి స్వగ్రామములో తులాభారం జరిగిన రోజున నేను వెళ్ళాను. ఆ రోజు ఆయన రు. 9,500 తూగారు. ఈ రు. 9,500 అక్కడికక్కడే జీర్ణావస్థలో ఉండి శిథిలమైపోయిన ఒక దేవాలయానికి మీరు వినియోగించుకోండని ఆయన ఇవ్వడం జరిగింది.

11-50 a.m. ఈ రూ. 9,500లు ఆయన అక్కడికక్కడే ఖైన ద్ధతిన ఉండే ఒక దేవాలయానికి మీ దగ్గర ఉంచుకోండి, రూ. 9,500 లు మీ దేవాలయానికి వినియోగించుకోండి. ఇంకా దీనిని యింప్రూవ్ చేయాలంటే తరువాత ఆలోచిద్దాము అని అక్కడికక్కడే యివ్వడం జరిగింది. గుంటూరులో జరిగిన పబ్లిపూర్తినాడు నేను చూశాను. రూ. 9 వేల చిల్లర. సంఖ్య జ్ఞాపకం లేదు. వెంటనే హనుమయ్యగారికి హాండోవర్ చేసి ఈ హౌస్‌లో ఉండే ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్ బాగు చేయడం కోసం పబ్లిక్ పర్పస్ కొరకు వినియోగించుకోండి. వినియోగించినాకు అకౌంట్ చూపండి అని యిచ్చేశారు. ఒంగోలులో మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 60 వేల రూపాయలు యిచ్చినప్పుడు ఆ 60 వేల రూపాయలు వారు వెంటనే ఒక ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. ఈ రకంగా వచ్చిన డబ్బు మొత్తం ఎకౌంట్ చేసుకుంటూ ప్రజలకు సంబంధించిన కార్యక్రమాన్ని చేయాలనే ఉద్దేశ్యంతో ఒక ట్రస్టు ఏర్పాటు చేశారు అనే విషయం విశ్వసనీయంగా, దృఢంగా నాకు తెలుసునని మనవి చేస్తున్నాను పబ్లిపూర్తి చేయాలని కొంతమంది వచ్చి 60 వేల రూపాయలు వసూలు చేస్తాము. మీ పేరుతో కళ్యాణ మంటపం ఏర్పాటు చేస్తాము. పబ్లిపూర్తి కళ్యాణ మంటపం ఏర్పాటు చేస్తాము అని చెప్పినప్పుడు ముఖ్యమంత్రి అది వద్ద. ఈ రకమైన పద్ధతి మంచిది కాదు నాకు అక్కర లేదు. ఈ విషయాలన్నీ ఎకౌంట్ చేయడం న్యూసెన్స్. ఇట్లా చేయవద్దు, దీని వెనక అవసరమైన కథలు వస్తాయి అని చెప్పి వారు వద్దు అని చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఒక నాయకుడిని అభిమానించి ఎవరైనా ఏర్పాటు చేసినట్లయితే అది ఎకౌంట్ ఫర్ కాని నాడు మనం బాధపడాలి. సెంట్రల్ గవర్నమెంట్‌లో ఒక వార్త చూశాము. ఇన్‌కం టాక్స్ వారు వెరిఫై చేయబోతున్నారని. We welcome it. అయితే నేను ఒకటి అడుగుతున్నాను. 6వ సంవత్సరంలో సి. బి. గుప్త గారు బర్త్ డే జరిగినప్పుడు 43 లక్షలు పర్స్ యిచ్చారు. చరణ్ సింగ్ గారికి ఎన్ని లక్షల పర్స్ ఇచ్చారో మీకు తెలుసు. చరణ్ సింగ్‌గారి మనుమడు అమెరికాలో పుడితే ఇక్కడ ఫంక్షన్ చేసినప్పుడు ఎంత డబ్బు యిచ్చారో తెలుసు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:— పాయింట్ ఆఫ్ ఆర్డర్. సర్.

శ్రీ బి. వెంకటరామరెడ్డి:— నేను విజ్ఞప్తి చేసేది ఒకటే మాట. నేను ఎవరిమీద ఆరోపణ చేయడం లేదు.

Smt. T. Lakshmikanthamma:- You cannot bring the names of those who are not in this House to defend themselves.

Mr. Speaker:=There is no insinuation against any one.

Sri B. Venkatram Reddy:- If that is the ruling why did they mention the name of Smt. Indira Gandhi several times here.

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను ఎవరు పబ్లిపూర్తి చేసుకున్నా వారి గురించి ఆరోపణ చేయడానికి యిక్కడ లేను. నేను కోరేది ఒక్కటే ఈ రకమైన యిన్‌కం టాక్స్ లెక్కలు తనిఖీలు అనేది మన నాయకులు చేసినప్పుడు కూడ

జరిగినవా? జరగాలని మీరు కోరుతున్నారా? జరిగితే సంతోషపడతారా? సంతోషపడాలని నేను కోరుతున్నాను. వారికి కూడా ఆలాంటి విచారణ జరగాలని మనవి చేస్తున్నాను జైపాల్ రెడ్డి గారు చాల చిన్న విషయం చెప్పారు. మిస్టర్ బాజి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ అంతకు మునుపు కన్న యిప్పుడు బాగా ఉండాలని ఒక సమర్థనీయుడైన ఆఫిసర్‌ను, అంతకు ముందు చక్కటి చరిత్ర ఉండే ఆఫీసర్‌ను

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— ఎమర్జన్సీ చరిత్ర.

శ్రీ బి వెంకటరాంరెడ్డి:—వారి ప్రభుత్వంలో ఉండే ఎల్ .కె. అద్వాని గారు నవంబరు ఒకటవ తేదీన we have missed a very good officer in Mr Baji. It is an acquistion for you. అన్నారు అట్లాంటి ఆఫీసర్‌ను ముఖ్యమంత్రిగారు యిక్కడకు తీసుకు వచ్చి డైరక్టరేట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్‌ను పటిష్టం చేయాలని ప్రయత్నం చేశారు. ఇంకా చక్కటి ఆఫీసర్స్‌ను వేశారు. మా డిపార్ట్‌మెంట్ నుంచి కూడా తీసుకు వెళ్లారు. మంచి వారిని వేసి ప్రజలకు సమాచారాన్ని అందుబాటులో ఉంచే విధంగా పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతో చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎందరో వస్తారు. మీరు చూశారు కాశ్మీరు నుంచి షేక్ అబ్దుల్లా గారితో పాటు వచ్చారు. ఒక వేళ అయన చెప్పినది నిజమే అయితే తప్పు ఏమో నాకు అర్థం కాలేదు. అయన ఆఫీసు చక్కగా ఉంటే తప్పు లేదని నా ఉద్దేశ్యం మన సంస్కృతి ప్రతిబింబించే రకంగా ఆఫీసు ఉంటే యింకా సంతోషకరమైన విషయం అని మనవి చేస్తున్నాను. ఒక మాట మాత్రం సవాల్ చేస్తున్నాను నేను కనుక్కొన్నాను. ఆయన దగ్గర ఉన్న కార్పెట్ వరంగల్ జైలులో నేసినది. అయన చెప్పిన దానిలో సగం ఖరీదు కూడా కాదు. బుజువు చేయమని కోరుతున్నాను.

Sri S. Jaipal Reddy:—Will you agree for the appointment of a House Commitee?

Sri B. Venkatram Reddy:—For that small thing you want House Commitee?

Sri S. Jaipal Reddy:—I am prepared I am throwing a challenge to the Government Let the Government agree to constitute a House Committee.

(interruptions)

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి:— అపోజిషన్ లీడర్ దగ్గర ఉండే కార్పెట్ ఎంత ఖరీదో చెప్పమని అడుగుతున్నాను.

Sri M. Venkaiah Naidu :—You appoint a House Committee.

(interruptions)

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి:—ఈ కార్పెట్ ఒక వేళ అందమైనది అయితే నేను వెళ్లిన నాడు చూసి సంతోషపడతాను. జైపాల్ రెడ్డి వెళ్లినప్పుడు చూసి సంతోషపడతారు. వెంకయ్యనాడు వెళ్లి చూసిన నాయుడు సంతోషపడతారు.

మంచిదే ముఖ్యమంత్రిగారి యింటలో ఫర్నిచర్ విషయం చెప్పారు, నాకు తెలుసు. ముఖ్యమంత్రిగారు, 1952 నుంచి మంత్రిగాను, కేంద్రమంత్రిగాను, రాష్ట్రమంత్రిగాను గవర్నరుగాను, అనేక రాజకీయ పదవులలో ఉంటూ వచ్చారు. నేను జైపాల్ రెడ్డి, మిగిలినవారందరు ఆయన యింటలోఎంత ఫర్నిచర్ ఉందో చూస్తువచ్చాము అంతకన్న మించి మాకు యిచ్చిన ఫర్నిచర్ కలిపితే ఎంత వున్నదో అంతకన్న ఎక్కువ ఉన్న దేమో చెప్పమని మనవి చేస్తున్నాను. అందంగా రూపొందిస్తే, సున్నంకొడితే కూడ తప్పు అని చెప్పి అనుకుంటే చాలా పొరపాటు అని మనవిచేస్తున్నాను. యిల్లు యింవూర్వ్ చేశారని ఆరోపణ. ఇంతకు మునుపు యిదే విషయాన్ని భాట్టం శ్రీరామమూర్తిగారు హెచ్చరించినప్పుడు రాజారామ్ గారు మీరు మంత్రిగా ఉన్నారు. నేనుమంత్రిగా ఉన్నాను. నారమ్స్ ప్రకారం ఎంత అయితే యివ్వబడిందో అంతకన్న ఒక రూపాయ కూడా ఖర్చు పెట్టడానికి నేను ఒప్పుకోను అనే విషయం మీకు తెలుసు, అంతకన్న జరగలేదు అనే మాట అన్నప్పుడు గౌరవసభ్యులు శ్రీరామమూర్తిగారు I thank you for the clarification అన్నారు. దీని విషయం యింతకన్న ఎక్కువ ప్రస్తావించడం అనవసరం అని మనవిచేస్తున్నాను.

12 00 Noon భాట్టం శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ తోటకూర వెంకటప్పయ్యగారి విషయం. ఈరన్నగారికి జరిగిన విషయం, తెలుగు మహాసభల విషయం మాట్లాడారు వెంకటప్పయ్యగారి విషయంలో నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, యివతల వైపు ఉండే సభ్యులు అందరు ఒక గౌరవసభ్యుడు లేని సమయంలో సోదా చేయడానికి ప్రయత్నం చేయడం మంచిదికాదు. అది పద్ధతి కాదనే అందరు ఏకీభవించి ఈ వాకౌట్ ఎడ్జర్న్ చేయమని కోరారు. ఈ విషయంలో అంగరికి ఏకీభావం ఉన్నది. వెట్టిచాకిరి నిర్మూలన చేసే విషయంలో ఒక అధికారి తనకుఉండే అధికారాన్ని దుర్వినియోగం చేశారా లేదా అనే మాట వచ్చినప్పుడు అతను దుర్వినియోగం చేసినదిచేయనిది సమగ్రమైన పరిశీలనచేసి చేయాలనే ఉద్దేశ్యంతో డెమొక్రాటిక్ నారమ్స్ ఏ రాష్ట్రంలో జరగని పద్ధతిన జుడిషియరీలో యింటర్ ఫిర్ కాకూడదని అడ్వకేట్ జనరల్ను అడిగి కనుక్కుంటాము. కావాలంటే చీఫ్ జస్టిస్ ఒపీనియన్ తీసుకుంటాము, because they are saying this is a Judicial matter. నేను మాట అంటే నేరమా ? అవతల జనతావారు అంటూ వచ్చారు, There is no respect for rule of law, అంటూ వచ్చారు, జనతా పార్టీ వారు There is no respect for judiciary అంటూ వచ్చారు. జుడిషియరీని రెస్పెక్ట్ చేయాలని తరువాత నిర్ణయం చేయాలని మేము అంటే ఎడ్వకేటు జనరల్ చెప్పిందేదో చెప్పారు. ఆర్బిట్రరీగా అథారిటేరియన్గా డిస్పాటిక్గా పోకూడదనే ఉద్దేశంతోనే మేము చేసిన విషయం అది. It is subject to clarification. అనుకున్నాం. ఇంతకంటె పర్యవేక్షణాస్వామిక పద్ధతిన ఎవరు నిర్వహిస్తారని మనవి చేస్తున్నారు. ఇందులో తప్పు లేదని మనవిచేస్తున్నాను. నేనే ఐతే వాకు వేరే అభిప్రాయం ఉండేదని మనవి చేసున్నాను. వెట్టి చాకిరి నిర్మూలన విషయంలో

గౌరవ సభ్యులమ నేను ఒక మాట అడుగ దలచుకున్నాను, మనకున్న ప్రివిలేజిలు ఏమిటి? Can we say beyond the privileges we have ? సెర్చి విషయంలో We have no privilege under law. So far as search is concerned any officer within the precincts of the law..

(interruptions)

Sri S Jaipal Reddy :—We never sought privileges. He cannot put us in the wrong path.

Sri B. Venkatram Reddy:—We can never go beyond the privileges we have got. ప్రివిలేజి విషయంలో నేను మనవిచేస్తున్నాను. మనకున్న ప్రివిలేజిలు మనకు తెలుసు. సెర్చి విషయంలో మనకున్న ప్రివిలేజిలు అతడు భంగం చేసాడా అనే విషయం వచ్చినప్పుడు అతను ఇచ్చిన ఆర్డరు జుడిషియల్ ఆర్డరు అనప్పుడు చర్య తీసుకోవాలా లేదా అనే విషయం జుడిషియరీకి సంబంధించింది కనుక ఎడ్వకేటు జనరలుకు వదిలితే తప్ప ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

(Interruptions)

ఆ విషయం ఇంతటితో వదిలివేస్తున్నాను. ఈరన్న విషయంలో నాకు చాలా సంతోషం. మా పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు ఈరన్నకు అవమానం జరిగిందనే బాధతో వారు కూడా మాతో బాటు ఏకీభవించి హరిజనులకు అన్యాయం జరుగకూడదనే మాట చెబుతున్నారు చాలా సంతోషం. మేము అదే మాట కోరుతున్నాం. అదే రకంగా ఏ హరిజనుడికి ఎక్కడ అన్యాయం జరిగినప్పటికి కండెమ్ చేయాలని మనవి చేస్తున్నాను. ఈ మాట బెల్చిలో జరిగినప్పుడు ఏమైనదని అడుగుతున్నాను.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—బెల్చిలో జరిగినప్పుడు ఇందిరా గాంధి she had a joy ride on elephant. ఆంధ్ర ప్రదేశ్ లో జరిగినప్పుడు ఆమె ఏమైనది ?

(అనేక మంది గౌరవ సభ్యులు ఇరు వైపులా లేచి నిలబడి మాట్లాడసాగిరి)

మిస్టర్ స్పీకర్ :—సిట్ డౌన్, కూర్చోండి.

(శ్రీ గాతు లచ్చన్న :—సిట్ డౌన్ అని ఎడమ చేయి ఎత్తుతారే కాని కుడి చెయ్యి ఎత్తరేమి ?

(శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—సిగ్గుపడాలి.

(అనేక మంది గౌరవ సభ్యులు ఇరు వైపులా లేచి నిలబడి మాట్లాడసాగిరి)

మిస్టర్ స్పీకర్ :—నేను ఉభయ పక్షాల వారికి మనవి చేస్తున్నాను. ప్రశాంతంగా డిబేటు జరుగనివ్వండి. క్లారిఫికేషన్లు తరువాత, నాకు పక్షపాతం లేదు. ప్రశాంతంగా జరగాలన్నదే నా ఉద్దేశం.

(అనేక మంది గౌరవ సభ్యులు లేచి మాట్లాడసాగిరి)

Sri S. Jaipal Reddy:—Why did not Smt. Indira Gandhi go to Turkman gate?

(శ్రీ వి. వెంకటస్వామిరెడ్డి :— (శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు మరొక విషయం, ప్రపంచ తెలుగు మహా సభల గురించి మాట్లాడారు. వాటిని దురుద్దేశంతో వాయిదా వేయలేదు. ఆరు లక్షల రూపాయలు ముందుగా వారికి ఏంపాలని అడిగారు. కొన్ని కోరికలు కోరారు. తక్కువ వ్యవధిలో ఏంపలేకపోతున్నామనే ఉద్దేశంతో తగిన విధంగా సమగ్రమైన చర్చ చేసి ఇంకా బాగా చేయాలనే ఉద్దేశంతో వాయిదా వేశాం కాని మరేమీ కాదు. ఆ నాడు తప్పకుండా శ్రీరామమూర్తి గారి సహకారం, అందరి సహకారం తీసుకుంటాము. ఇంటిగ్రేషన్ ఆఫ్ ది స్టేటుకు భిన్నంగా ఆలోచించే మాట, ఆ ఉద్దేశం లేదని అటువంటి మాట న్యాయం కాదని కరెక్ట్ కాదని మనవిచేస్తున్నాను. నేను ఈ విషయాన్ని క్లారిఫై చేస్తున్నాను. రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ ఒక విషయం మనవిచేసారు. బాపిరాజు ధర్మ సంస్థ విషయంలో చెప్పారు. వారికి ఒక పాయింటు క్లారిఫై చేయదలచుకున్నాను. ఎవరు ఇష్టిపూర్తి చేసుకున్నప్పటికి, ఏ ఫంక్షన్ను చేసుకున్నప్పటికి, బాపిరాజు ధర్మ సంస్థలను ప్రభుత్వం తీసుకోదలచుకున్నదనే విషయం కొన్నిలులో ముఖ్య మంత్రి గారు ఇక్కడ నేను ఎనౌన్స్ చేసాము అక్కడ ఎవరు ఇవ్వవలసి ఉన్నా. ఎసెట్స్—లయబిలిటీలకు సంబంధించి నిష్పాక్షికమైన ఎంక్వైరీ జరగాలనే ఉద్దేశ్యంతో ఎమ్.ఆర్. పాయిని అప్పాయింట్ చేసాము. ఆయన రిపోర్టు యింకా ఇవ్వలేదు. 30 లక్షల రూపాయల వరకు ఇవ్వవలసిన మాట రాంగ్ ఇన్ ఫర్మేషను అని మనవిచేస్తున్నాను. ఏ ఫంక్షన్ను జరిగినప్పటికి ఎడ్మినిస్ట్రేటివ్ నిర్ణయాలలో ఎటువంటి పొరపాటు జరుగదని గట్టిగా వారికి మనవిచేస్తున్నాను. అదే నేను క్లారిఫై చేస్తున్నాను. లాండ్ గ్రాబ్ మూవ్ మెంట్కు సంబంధించి నేను ఒక మాట అడుగుతున్నాను. 1972 లో భూసంస్కరణలు ఏర్పాటు చేయాలని లాండ్ సీలింగు చట్టం ఏర్పాటు చేస్తున్నప్పుడు ఆమె ఇటు వైపు ఉన్నారు. రైతు రక్షక సంఘం అని పని చేసిన వారితో ఉన్నారు. ఆమె న్యాయంగా మాతో బాటు ఉండవలసింది. నేను వారిని ఏమీ అనడం లేదు.

(శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— నా పార్టీని అంటే నన్ను అన్నట్లే లెక్క.

(శ్రీ వి. వెంకటస్వామి రెడ్డి :— ఒక్క మాట మనవిచేస్తాను. లాండ్ గ్రాబ్ అవసరం లేకుండానే లాండ్ పొసెషన్ పిక్, లాండ్ పొసెషన్ ఫార్ట్ నైట్ పెట్టి భూమిని ఆక్రమించుకునే పద్ధతిలో భూమిని పంచిపెట్టాలని ఉద్దేశంతో ముందుకు సాగిపోయింది ప్రభుత్వం. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మేము చాలా ఎడ్వాన్సుగా ఉన్నామని మనవిచేస్తున్నాను. ఎక్కువ భూమిని ఇచ్చామని మనవిచేస్తున్నాను. ఇంకా పట్టిష్టం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు ఎక్కడైనా ఎవరైనా దొంగతనంగా దాచింది ఉంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే వారు సహకరించినట్లయితే తప్పకుండా ఆ విషయం పరిశీలనచేసి న్యాయం కలుగచేస్తామని భూమి లేని నిరుపేదలకు న్యాయం చేస్తామని మనవిచేస్తున్నాను.

భూమి లేని నిరు పేదల కోసం నిలబడిన ప్రభుత్వం, దళిత వర్గాల కోసం నిలబడిన ప్రభుత్వంతో వారు సహకరించాలి, దానిని బలపరచాలి, ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి మాతో కలిసి చెట్టపట్టాలు వేసుకుని నడవాలి కాని ఎందుకు వ్యతిరేకంగా ఉండే వారితో కలిసి విశ్వాస రాహిత్య తీర్మానం పెట్టారో తెలియకుండా ఉంది. ఒకటి ముందుకు వెరొకటి వెనుకకు లాగే పద్ధతిని రాజేశ్వరరావుగారు మాత్రం ఆ పార్టీ వారితో కలిసి విశ్వాస రాహిత్య తీర్మానం పెట్టవలసింది కాదు న్యాయంగా శ్రీరామమూర్తిగారు కూడా మాతో సహకరిస్తే ఇంకా మా చేతులు స్ట్రెంథెన్ అవుతాయి. భూమి లేని వారందరికి భూమి పంచి పెట్టే కార్యక్రమం చేపడతామని మనవి చేస్తూ మిగిలిన మా గౌరవ సభ్యులకు పైన ఇవ్వడానికి ఈ విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ఈ సభ వారు రిజెక్ట్ చేయాలని కోరుతున్నాను వీలైతే వాకవుట్ చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

Sri S. Jaipal Reddy :—Speaker, Sir.

(Interruptions)

I have sought the permission of the Speaker. He has referred to many things and I do not want to go into them again. In regard to the statements of the Chief Minister, there is a documentary evidence and I can show it to the Minister privately in the Chambers after the House is adjourned. With regard to the Musi Bridge, our Education Minister..

(Interruptions

Sri R. Changa Reddy :—We will not allow you to speak.

Sri S. Jaipal Reddy :—I am not going to yield. Sir, Our Education Minister has conveniently omitted certain facts. I said that Joint Secretary of the Department rademmended that the lowest tender of Mr. Moosa Khadri must be accepted. On that, a Board of Chief Engineers consisting of Chief Engineer. R.&B., C.E ,P & H.C.E (Genl) was constituted and it was asked to look into the matter. The Board unanimously recommended that the lowest tender of Mr.Moosa Khadri must be accepted. But our Minister has no answer on this.

Sri B. Venkatram Reddy :—But the Chief Engineer (PH) did not agree for this. So....

(Interruptions)

Sri S. Jaipal Reddy :—I want clarification about Shahstipurthi.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ - శాసన సభ నిబంధనల ప్రకారం విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించినప్పుడు ప్రతి పాయంటుకు సమాధానం చెప్పవలసినబాధ్యత ప్రభుత్వానికి ఉంది. ముఖ్య మంత్రిగారికి ఉంది. ఈ సభలో సభ్యుడు కాని వారు తమ రూలింగు ప్రకారం పాల్గొనవచ్చును కాని ప్రతి పాయంటుకు సమాధానం చెప్పడం అది ముఖ్య మంత్రి చేయవలసిన పని.

మిస్టర్ స్పీకర్ :—చెప్పవచ్చును, బాగా చెప్పవచ్చును, దివ్యంగా చెప్పవచ్చు ఉభయులకూ చెబుతున్నాను. ఫ్లైం వేస్ట్ కాకుండా డిబేటు ప్రశాంతంగా కానివ్వండి.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— అధ్యక్షా, శ్రీ వెంకట్రామిరెడ్డి గారు మాట్లాడుతూ నేను లాండ్ రిఫారమ్స్ కోసం కృషి చేసినందుకు కాంప్లిమెంట్సు చెప్పినందుకు ధన్యవాదాలు. భూమిని ఫండమెంటల్ రైట్సు నుంచి తీసివేసిన పార్టీ ఎవరు? ఎన్నాళ్ళనుంచో కబుర్లు చెప్పడమే కాని ఇన్ని పాయంట్ల కార్యక్రమం, అన్ని పాయంట్ల కార్యక్రమం అంటూ భూసంస్కరణలు అమలు చేయకుండా ప్రొగ్రెసీవ్ పాలసీలు అమలు చేయకుండా కబుర్లు చెబుతూపోతే మాకు కూడా వారి పార్టీకి పట్టిన గతే పడుతుందని ఒప్పుకుంటాను.

భూసంస్కరణలను ఖచ్చితంగా మేము మా పార్టీ అమలు చేయాలని అనుకోడం వల్లనే ప్రధాన మంత్రి ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రికి భూసంస్కరణలు అమలుచేయాలని ప్రత్యేకం ఉత్తరాలు వ్రాసారు. ఖచ్చితంగా భూసంస్కరణలు అమలు చేయాలి కబుర్లు చెప్పడం కాదు. చెప్పినవి చేసి చూపించాలి. ఐ డు నాట్ వాంట్ ఎనీ డిస్టర్బెన్స్-

శ్రీ కె. రంగారావు:— చల్లఎల్లి రాజా భూమికి ఎగ్జెంప్షన్ ఇవ్వమని వ్రాయడం కూడానా—

మిస్టర్ స్పీకర్ :— నేను మరల చెబుతున్నాను.

Let us have an orderly debate I appeal all the Members to observe order.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:— అధ్యక్షా, ఈరన్న గారి విషయంలో మంత్రి వెంకట్రామిరెడ్డి గారు వారి పార్టీ సభ్యుడైనప్పటికి మేము పానుభూతి చూపినందుకు కృతజ్ఞత తెలిపారు. ఐతే గోడల నిండా ఈరన్న దొంగ, ఈరన్న దొంగ, ముఖ్యమంత్రి మహా గొప్పవాడు అని వ్రాసారు. ఇదేమిటి? ఈరోజు మరొక బాధాకరమైన విషయం జరిగింది. Not less then 5 people, who are Sub-Inspectors undergoing Training వారిని హరిజనులు కనుక దేవాలయంలో ప్రవేశించడానికి వీలులేదంటే ఏ విధంగా రాజ్యాంగం ఇచ్చిన రక్షణ అమలు చేయగలరుతారని అడుగుతున్నాను. బడ్జెటులోనో గవర్నరు ఎడ్రసు పైననో రోడ్డు లేదు, హాస్పటలు లేదు, ఇది కావాలి, అది కావాలి అనడం కాదు. విశ్వాస రాహిత్య తీర్మానం అంటే కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ వచ్చింది? ఎక్కడ వచ్చిందో ఓపిక ఉంటే వినండి.

(అనేక మంది గౌరవసభ్యులు ప్రభుత్వపక్షం నుంచి లేచి మాట్లాడసాగిరి.)

12-20 p.m.

శ్రీ యన్. అమర్‌నాథరెడ్డి:—అమ్మగారు ఇక్కడ వున్నారు కాబట్టి ఆమె అంటే వారికి చాలా యిష్టము.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—అమ్మ వున్నచోట బిడ్డలు వుండాలి కాబట్టి బిడ్డలు యిటువైపుకు వస్తే నేను స్వీకరిస్తాను.

(a) whether there is Constitutional breakdown

(b) whether there is Constitutional subversion.

(c) whether there is breakdown in the administration.

గవర్నమెంటుకు ఎంత బ్రూట్ మెజారిటీ, రోడ్‌రోలర్ మెజారిటివున్నా అధికారంలో వుండడానికి వీలులేదు. నాకు 290 ఓట్లు వున్నాయి అనేది ప్రశ్నకాదు. Even if we are one person, you have no business to subvert the Constitution. రాజ్యాంగములో వ్యక్తులకు రక్షణ కల్పించారు ప్రజలకు కల్పించారు, హరిజనులకు కల్పించారు. స్త్రీలకు కల్పించారు. ఈ రక్షణలు కల్పించడములో ఫెయిల్ అయినపుడు ప్రభుత్వములో వుండడానికి వీలులేదు, అర్హత వుండదు. ఒక్క క్షణము కూడ అధికారములో వుండడానికి వీలులేదు. అధికారమునుంచి వెళ్ళిపోవలసిన అవసరం వచ్చి. ఏ స్టేటులో ఏమి జరిగింది అనేది ప్రశ్నకాదు. ఎవరి స్టేటులో వారు చూసుకుంటారు ఢిల్లీలో ఢిల్లీలోనివారు చూసుకుంటారు. మనస్సును చంచలముగా అక్కడక్కడ పరిగెత్తించడం మంచిది కాదు. ఇలాంటి పరిస్థితులు వుండడమువల్ల, పరిస్థితులు విషమిస్తూ వుండడము వల్ల రాజ్యాంగములో యిచ్చిన రక్షణలక భంగము జరుగుతూ వుండడమువల్ల ప్రజల ధన, మానములకు రక్షణ లేకపోవడమువల్ల, హరిజనులపైన దౌర్జన్యాలు, అవమానాలు జరుగుతూ వుండడమువల్ల, రోజురోజుకూ మితిమీరిపోతూ వుండడమువల్ల ప్రభుత్వం అధికారంలో వుండడానికి వీలులేదు. ఈ ప్రభుత్వం ఇనాగ్‌రేషన్ దేనితో చేసుకొన్నది అంటే, రమేజాబీని నలుగురు పోలీసులు రేప్ చేసిన సంఘటనతో చేసుకున్నది ముక్తదర్ కమీషన్ ఎంక్వయిరీ రిపోర్టు ఇచ్చారు. దానిపైన ఏమి చర్య తీసుకొన్నారు? తరువాత ఎన్ని రేప్స్ జరిగాయి? ఒక జడ్జి యిచ్చిన రిపోర్టును అమలు జరపకుండా, చర్యలు తీసుకొనకుండా వుంటే ఆ రిపోర్టు అవసరము ఏమిటి? ప్రభుత్వమే రాజ్యాంగాన్ని ఉల్లంఘించింది. కేంద్ర ప్రభుత్వ ఆస్తులకు, రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు, ప్రజల మాన, ధన, ప్రాణాలకు రక్షణ కల్పించలేని ఈ ప్రభుత్వం అధికారంలో వుండడానికి అర్హతను కోల్పోవున్నదా? మీరు బాగా చదువుకున్నవారు, తెలిసినవారు. ఈ విషయాలన్ని ఆలోచించాలని మనవి చేస్తున్నాను. నగర జీవనము భద్రముగా వుందా? లా అండ్ ఆర్డరు అనేది వుందా? సివిలైజుడ్ లైఫ్ అనేది వుందా అని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వము వుందా? ప్రభుత్వ యంత్రాంగము సక్రమముగా పని చేస్తున్నదా, స్తంభించిపోయినదా, నిర్జీవమైపోయినదా అనేది సమానము కాదు, ఇది యదార్థ విషయము. చరిత్రలోని ఏ వ్యక్తులతోను పోల్చడానికి దొరకరు. రావణాసురుడిలో కూడ గొప్ప గుణాలు వున్నాయి. ఒక వ్యక్తికి యొక్క సర్దాలకు, యిష్టానిష్టాలకు, పట్టిపూర్తి ఉత్సవ వెకిలిచేష్టలకు ప్రజలు కుమిలి, అవమానపడి క్రుంగి క్రుసించి పోతున్నారు. ఈ ప్రభుత్వం పూర్తి అవినీతికి పాల్పడింది స్పెసిఫిక్ ఛార్జెస్ తీసుకువస్తే కమిటీని వేస్తామని ఆర్థిక మంత్రిగారు కౌన్సిల్‌లో చెప్పారు. గౌరవ సభ్యులు స్పెసిఫిక్ ఛార్జెస్ యిచ్చారు. With regard to

boteliers in Andhra Pradesh, శాసనమండలి సభ్యులు ఎంతోమంది సంతకాలు పెట్టి పిటిషన్ యిచ్చారు. దాని గతి ఏమైనదో? బాగారెడ్డిగారైనా రిజైన్ చేశారు. రాజారాంగారు యింకా పదవిలో ఎందుకు వున్నట్లు ఆయన చేసిన వాగ్దానాన్ని నెరవేర్చలేక పోయినప్పుడు దీనిని బట్టి అవినీతి విషయములో హరిని వారే దృవపరచుకుంటున్నారు. మంత్రులకు ఇది అలవాటేమో తెలియదు. ప్రివిలేజి తరువాత ప్రివిలేజి ముఖ్యమంత్రిమీద ఒక ప్రివిలేజి మోషనును తీసుకువస్తాము. ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు మొన్న ఏమి చెప్పారు? కోర్టులో ఛార్జిషీటు ఫైలు చేశారని తప్పు సమాచారము యిచ్చారు. అది ప్రీచ్ ఆఫ్ ప్రివిలేజి కదా? మూసా ఖాదిరి విషయములో బోర్డు ఆఫ్ ఇంజనీర్స్ ఖచ్చితముగా యివ్వాలని చెబితే ఒకటి చెప్పారు. అది ఎట్లా తెలుసు అంటారు. తెలుసు అంటే ఎక్కడ నుంచి సమాచారము వచ్చింది, తెలియక పోతే మీకు ఏమి తెలుసు అంటారు. వాళ్ళకి బోర్డు ఆఫ్ ఇంజనీర్స్ యివ్వాలని అన్నారు. దీని భావమేమి తిరుమలేశ? ముఖ్యమంత్రిగారికి స్నేహితుడు పి. సత్యనారాయణరెడ్డి రు 57,22,585 ల కొండరు పెట్టారు. ఇది హైయస్ట్ కొండరు. మధ్యలో ఇంకొకరు మూసా ఖాదిరి 56,33,350 రూపాయల కొండరు పెట్టారు. లోయస్ట్ కొండరు యిది. ఇవ్వదలచుకొంటే యింకొకటి యివ్వవచ్చును కదా. హోలీ వేడుకలలో ముఖ్య మంత్రిగారి పక్కనే వున్నారు. మూసాఖాదిరిని తీసివేసి యి కొకరికి యివ్వ డానికి బోర్డ్ ఆఫ్ ఇంజనీర్స్ ఒప్పుకోలేదు. కోర్టుకు పోయి స్టే ఆర్డరు తెచ్చు కున్నారు. హౌస్‌ని మిస్‌లీడ్ చేశారు.

క్రైమ్ రేట్ ఎంత పెరిగిందో చూడండి. 365 రోజుల కాలము పూర్తి అయినపుడు చేసుకునే సెలబ్రేషన్స్‌ని ఏమి అంటారు? దానిలో జరిగింది, ఎచీవ్‌మెంట్స్ ఏమి అంటే

In 1977. Total number of offences under various Sections of I.P.C. 45,644.

In 1978. 54,927.

Cases of murder-116

Decoity- 192- 273

Robbery–302- 370

Tresspassing, Molestation of women increased by 3347

Rioting 2400-2800

ఈ ఎడాది కాలములో ఇంత పెద్ద ఎత్తున ఘన కార్యాలను సాధించారు. శాంతి కాముకులైన ప్రజల ప్రాణాలు, ఆస్థులను కాపాడడములో ఈ ప్రభుత్వం విఫల మైనది.

12-30 p.m.

కనీసం తమ గోడు అయినా చెప్పుకుందామని హరిజనులు వచ్చారు. ఎన్.పి.వో.లు వచ్చారు. వారిపై దయగల్గింది. శ్రీవారి దయ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. మొన్న వారిపై టియర్ గ్యాస్ వదలి ఇవాళ వారికి కొంత ఇచ్చారు. మొన్న గుర్రాలు చూస్తే జయన్ వాలాబాగ్ గుర్తుకు వచ్చింది. ఆ గుర్రాలు ఏమిటీ, చుట్టూ ఆ పోలీసులు ఏమిటీ, ప్రజా

స్వామ్యంలో ప్రజలను చూసి భయపడే ప్రభుత్వం ఎందుకు అని అడుగుతున్నాను. మంత్రాలయం విషయం కాన్‌స్టిట్యూషనల్ సమస్య, ముఖ్యమంత్రిగారు కాన్సిల్‌లో ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. మన చూపును ఎడ్జరన్ చేశారు. ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో తీర్మానం ప్రవేశపెట్టారంటే హరిజనులకు కాన్‌స్టిట్యూషన్‌లో ఇచ్చినరక్షణను వైయలేట్ చేసినట్లు అంగీకరించారన్నమాట. అంటే నేరం చేసినట్లు అంగీకరించారన్నమాట. In principle they have agreed that in the same constitution, there has been a breakdown, by being not able to protect the rights given to the harijans in the constitution. ప్రభుత్వం ఒప్పుకున్నదంటే రాజ్యాంగంలో ఇచ్చిన రక్షణ ఉల్లంఘించినట్లు కాదా? రాజ్యాంగంలో ఇచ్చిన రక్షణను ప్రభుత్వం కాపాడ లేకపోయింది. దానిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదో లేదో ఆలోచించండి. This is also supported by the resignation of Sri M Bagareddy, one of the Ministers, ఆయన అక్కడ నేను వుండగా, నా ప్రెసెన్స్‌లో జరిగినసంఘటనపై నేను ఏమిచేయలేకపోయానని ఆయన రాజీనామా ఇవ్వడం జరిగింది. అంటే రక్షణ కల్పించలేకపోయామని వారు ఒప్పుకుంటున్నా రన్నమాట. రక్షణ ఇవ్వకపోవడం కాన్‌స్టిట్యూషనన్ బ్రేక్ డౌన్ అవునా కాదా?

Sri R. Chengareddy:—Sir, Point or Order. She is misleading the House.

Mr. Speaker:—The Chief Minister is here to reply all the charges and why do you bother. There is no point of order.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—రాజ్యాంగంలో ఇచ్చిన రక్షణను భంగ పరచినందుకు ఈ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలా లేదా? ఈ సంఘటన జరగటమే కాకుండా the behaviour of the Government, the behaviour of the Chief Minister the behaviour of his colleagues . . . . . What is this behavionr?

అధ్యక్షా, నేను ప్రతి విషయంలోనూ మాట్లాడటం లేదు, డిమాండ్స్‌పై మాట్లాడటం లేదు నేను చాలాసేపటి నుంచీ సైలెంట్‌గానే వుంటున్నాను. Atleast when a subject like this comes, you must be liberal. ఈరన్నగారు నా ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి కాపాడండి బాబో. కాపాడండి బాబో అని ఇందిరాగాంధి కాళ్లు పట్టుకున్నారు. ప్రధానమంత్రితో ఉప ప్రధానమంత్రితో: హుమ్ మంత్రిగారితో చెప్పుకున్నారు. మీతో చెప్పుకుంటే నేనేమి చేస్తానన్నారు. హౌస్‌లో మీ ప్రాణాలకు మీకే రక్షణ ఉన్నదా? వారి ప్రాణాలు కాపాడటానికి? అతను భయపడటానికి అతను చేసిన పాపం ఏమిటి? అతను అసహాయుడు, హెల్ప్‌లెస్ రమిజాబి ఎవరు? మి ఈజ్ హెల్ప్‌లెస్. దీనికి బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? amma jabee is a helpless person and so also Sri Eranna is a helpless. The fudal mentality of the rulers is revealed by the behaviour with the so called downtrodden

and the underdogs This is a very serious matter pertaining to this House. దీనికి హౌస్ కమిటి వేశారు. అందులో కొందరు సభ్యులను వేశారు. ముగ్గురు మంత్రులు వారిని భోజనాలకు పిలుస్తున్నారు. డిన్నర్స్ ఇస్తున్నారు. మేము పోతే ఇంటర్వ్యూలు కావటూ వారికి డిన్నర్స్ ఇస్తున్నారు. వారిని ఇన్ఫ్లుయన్స్ చేస్తున్నారు. ఈవిధంగా వారికి వి.ఐ.పి. ట్రీట్ మెంట్ ఇవ్వడం వారిని ఇన్ప్లూయన్స్ చేయటానికి కాదా? This is more serious. This is a very serious matter pertaining to this House also.

ముఖ్యమంత్రిగారు చెప్పడం వారి తప్పు కాదు, మంత్రాలయం గురువుగారి తప్పు లేదు. ఇంకొకరితప్పు లేదు.....

Sri K. Venkatramaiah:—Sir, Point of order. It is a privilege of this House that a House Committee has been constituted by this Hon'ble House to investigate into the matter, which is a very serious matter. It is a Constitutional matter. When a Committee has been constituted. she is making serious allegations about this. It is a very serious allegation. Does it not lead to the breach of privilege of this House?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్. ఇదంతా ఇన్ఫ్లూయన్సు చేయటానికి కాదా అని అడుగుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిపై హక్కుల తీర్మానం పరిశీలకు పెట్టవలసిపుంటుంది.

(బెల్)

అధ్యక్షా, నాకు సమయం ఇవ్వాలి. ఈ సభలో ఎంతమంది లేడీస్ వున్నారు, ఇది పార్టీ సమస్యకాదు. వీరన్న సమస్యకాదు, రమీజాబి సమస్యకాదు, ఈసమస్య pertains to the people of the whole State and to the whole Assembly. So, you cannot treat this as a separate issue. You please give me time atleast from your quota.

మిస్టరు స్పీకరు:—నాకు కోటా ఏమీ లేదు.

12-40 p.m.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—రెండవది. The other thing is about the suppression of the Constitution, ప్రజలను రక్షించవలసిన ప్రభుత్వము వారే తీర్మానాలు పాసు చేసి బందు కాల్స్ ఇచ్చి పోలీసులను పెట్టి షట్టర్సు మూసివేయించి ప్రజలకు నష్టం కలిగిస్తే ఎట్లా చెప్పండి. The Government which resorts to suppress the Constitution, has no right to continue even for a moment, అవినీతి గురించి అందరు చెప్పారు.చిరాల్లో బంగారు నీళ్ళు అన్నారు, అదేమిటో నాకు తెలియదు రెండు లక్షల నీళ్ళు ప్రవాహారని చెప్పారు, కాని ముఖ్యమంత్రిగారు ప్రవాహినట్లుగా ఏమీ కనబడడం లేదు. మరి వైళ్ళు కదులుతున్నాయా? యీ వైల్సు మీద దాని ప్రభావం ఏమిటీ? ఎవరో ఒక లక్ష రూపాయలు తెచ్చి ఇస్తే వూరకనే ఇస్తాడా పాపం. ముఖ్యమంత్రిగారు వాలంటరీ కంట్రిబ్యూషన్సు అన్నారు. యీ సెల్ఫ్ స్టయిల్డ్ వాలంటరీస్ వచ్చి, రేపు, ఏమి పని చేశావు కమాన్ చేసి చూపెట్టు అన్నప్పుడు యీ అడ్మినిస్ట్రేషను పరిస్థితి

ఏమిటి? ఈ అడ్మినిస్ట్రేషన్ బ్రేక్‌డవున్ అవుతుందా? కాదా? the third thing is about the administration and the 4th point whieh I will submit is యీ ప్రభుత్వానికి ఎలఱున్ను జరిపే శక్తిగాని అధికారము గాని ప్రజాస్వామ్య హక్కులను రక్షించే శక్తిగాని వుందా? ఎలక్టోరోల్ లిస్టు తయారు చేయడానికి శక్తిలేనివారు. ఉన్న ఓట్లు తీసి దొంగవోట్లు పెట్టారు. చావనివారు వున్నారు, వారికి ఓట్లు లేవు. ఎలక్టోరోల్ రోల్స్ తయారు చేయలేని అసమర్థత ప్రభుత్వానికి వుంటే ప్రజాస్వామ్యం ఎట్లా మనుగడ చెందుతుంది? ఏ విధంగా ప్రజాస్వామ్యం బ్రతుకుతుంది. ఏ విధంగా ప్రజాస్వామ్య పరిస్థితులలో ప్రజలకు ఇచ్చిన హక్కుల ద్వారా ఎన్నికలుజరుపుకుంటాము. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు

(బెల్)

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రి గారి మీద మా మీద కలిపి అవిశ్వాస తీర్మానం ప్రకటించారు.

గౌ. ప్రతిపక్ష సభ్యులు :—మీ మీద కాదు.

(ఇంటరప్షన్స్)

(Mr. Deputy Speaker in the chair)

Sri P. Venkatrao :—Sir, the Government means "We" without us, there is no Government. రాజేశ్వరరావుగారు సుందరయ్యగారు మాట్లాడుతూ మాకు నిజమైనటువంటి పరిస్థితి ఏమిటో తెలుసు, అయినా, అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించవలసిన రాజకీయ అవసరాలు వున్నవని చెప్పారు. బయటకు చెప్పుకోడానికి సిగ్గుపడ్డారు జనతా పార్టీవారు. మొన్న ఎలఱున్నులో చావు తప్పి కన్ను లొట్టపోయిన జనతా పార్టీ సంవత్సరం అయినా ఆత్మ విమర్శ చేసుకోకుండా ఆంతర్గతమైన బేధాభిప్రాయాలను కప్పిపుచ్చుకొని రేపు సమితి ఎన్నికలలో ఒక యునైటెడ్ పార్టీగా ప్రజల ముందుకు వెళ్లాలనే వుద్దేశముతో కలహాలు ఏమీ లేవని బయట చెప్పుకుంటున్నారు. జనతా పార్టీ ఎం.ఎల్.ఎ ప్రాగ్భూనికి వెడితే ప్రజలు వచ్చి సానుభూతితో పలకకపోతే పార్టీ యిమేజ్ ఫేల్ అయిపోతుందని వారికి వున్నటువంటి కార్యక్రమాలలో ఏమీ మార్గాలు లేవని ఏదో రకంగా పార్టీ కార్యక్రమం నడిపిద్దామని రెండు రోజులపాటు యీ ప్రభుత్వాన్ని తిడుదామనే వుద్దేశముతో తీసుకువచ్చిన కార్యక్రమం తప్ప మరేమి లేదని చెబుతున్నాను. బడ్జెటు మీద మాట్లాడినదానికి ఇప్పుడు మాట్లాడినదానికి ఏమీ తేడా లేదు. జనతాపార్టీవారు పెట్టినటువంటి అవిశ్వాసతీర్మానాన్ని మిగతా మూడు రాజకీయ పార్టీలు సమర్థించాయి. సమర్థించాయి గాని ఒక రకమైన అలోచనా విధానం లేదు, తీరు లేదు, ఎవరి మాటలు వారు మాత్రం మాట్లాడాయ. కలసి కార్యక్రమం చేశారు. దీనివల్ల సాధించబోయేదేమంటే అందరు కలిసి క్రింద పడడం తప్ప మరొకటి కాదు. జయపాల్ రెడ్డిగారు ఎందుకు పెట్టారో ఒక లిస్టు తయారు చేసి చదివారు. హైస్కూల్స్ పెడుతామన్న దగ్గిర నుండి నా మాటను జి.ఓ గా పరిగణించాలన్నారనేచానివరకు ఒక దండకం చదివారు. నేను ఒక దండకర్ణి చదువాలా? కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమిటి? ఈ ప్రభుత్వములో శాంతి భద్రతలు చచ్చిపోయినవా అన్నారు. కేంద్ర ప్రభుత్వములో జరుగుతున్న

తీరుతెన్నులగురించి లిస్టు యివ్వుమంటారా? లచ్చన్నగారికి అవకాశం వుంటే చెప్పుమనండి. 77-78 వ సంవత్సరములో కేంద్రములో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత యీ దేశానికి పట్టిన దుర్గతి రాష్ట్రాలలో ప్రతిబింబిస్తున్నదని చెబుతున్నాను. మ్యానిఫ్యాక్చరింగ్ సెక్టరు గ్రోత్ రేటు ఏ రకంగా పడిపోయిందో చూడండి 76-77 లో 90.1 పర్సంటు వుంటే 77-78 లో జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత 3.6 కు పడిపోయింది. ప్రొడక్షను ఎవరివద్ద పడిపోయింది. ఈ దేశములో వందల కోట్లు బ్యాంకులనుండి తీసుకువచ్చి కనస్ట్రక్షను చేస్తున్న సమయములో.....

Sri S. Jaipal Reddy:—Sir, Mr. P. Venkatrao is very weak in economics. He is very bad at economics.

Sri P. Venkat Rao :—Sir, he is not a student of economics but he is a student of Parkinson's Law. కనస్ట్రక్షను యీ దేశములో 76-77లో 18.20 పర్సంటు వుంటే యీ రోజు 8 పర్సంటు వుంది. ఎసెండు అవడంలేదు. డిసెండు అవుతున్నది ఆ ప్రభావం యీ రాష్ట్రము మీదట పడి మమ్ములను బాధపెడుతున్నది, మీరు చెప్పే లా అండ్ ఆర్డరుకు సంబంధం లేదు. దేశములో ఎలక్ట్రిసిటి విషయం గాని ఆయిల్స్ విషయం గాని వాటరు సప్లయి విషయం గాని తీసుకుంటే we are at declining trend. 76-77లో 18.7 పర్సంటు డెవలప్‌మెంటు వుంటే యీ రోజు 8,7 పర్సంటుకు వచ్చింది. ఇది ఎవరికి మేమ్ అని అడుగుతున్నాను. కాగితాలు చూస్తే తెలుస్తుంది, వట్టి మాటలు, తిట్లు తప్ప ఏమీ మిగలవని చెబుతున్నాను. 76-77లో ట్రాన్స్‌పోర్టు కమ్యూనికేషను ఎఫిషియన్సీ 7.7 వుంటే యీ రోజు 4.20కు దిగజారింది. లారీ లకున్న డిమాండు దేనికి లేదు. రైల్వే భోగీలు పడుకుని వుంటే జరిగేది ఏమిటీ? పైగా రైల్వేలలో 9.6 పర్సంటు యిడిలరలో ఎఫిషియన్సీ వుంటే యీ రోజు 2,1 పర్సంటుకు వచ్చింది. లారీలు ఏ విధంగా బ్లాకు మార్కెటు జరుగుతున్నది వాటి ధర ఏ విధంగా పెరిగింది మనకు తెలుసు. ఎమర్జన్సీ రోజుల్లో నాలుగువేల వ్యాగన్లు ఎక్సెస్ వున్నవని సౌత్ సెంట్రల్ రైల్వే డిక్లేరు చేస్తే యీ రోజు 6 వేల వ్యాగన్లు తక్కువ వున్నవని చెబుతున్నారు. బెల్లం ఎక్స్‌పోర్టు చేయాలంటే వ్యాగన్లు లేవని, కావాలని భాట్టం శ్రీరామమూర్తిగారు అడుగుతున్నారు. ఎందుకు యీ స్థితి వచ్చింది? జనతాపార్టీ వున్న కేంద్ర ప్రభుత్వములో యినెఫిషియన్సీ పెరిగిపోతున్నందున దాని ప్రభావం పడి యిందిరా కాంగ్రెసు వున్న ప్రభుత్వాలు అభివృద్ధిని సాధించడానికి అడ్డువస్తున్నదనే విషయం మరిచిపోకూడదు. బ్యాంకింగ్, యిన్సూరెన్సు గ్రోత్ రేటు 19.2 పర్సంటు వుంటే 11 పర్సంటుకు పడిపోయింది. ఎగ్రిగేట్ యిన్వెస్ట్‌మెంట్సు 16. 1 పర్సంటు 76-77లో వుంటే యీ రోజు 14.2 పర్సంటుకు తగ్గిపోయింది. ఎక్స్‌పోర్టస్ ఆగిపోయినవి, యింపోర్టస్ పెరిగిపోయినవి. ఈ దేశములో స్మగ్లర్లను రాజ్యం చేస్తున్నారు. వారికి దండలు వేశారు మీ ప్రభుత్వములో అనే మాట మరిచిపోకూడదు. ఏ స్మగ్లర్లను అయితే మేము దేశద్రోహులు అని అరెస్టు చేశామో వారికి జనతాపార్టీ పెద్దలు దండలు

వేసి స్వాగతం పలికారు. డారి వెనుక రాజ్యం సాగుతుందనే మాట మరిచిపోకూడదు. ఇందిరా కాకగెర్నిస్ ప్రభుత్వం వచ్చిన యీ సంవత్సరములో ముఖ్యమంత్రి గారు ఏమి సాధించారని జయపాల్ రెడ్డిగారు అడిగారు అన్ని గ్రామాలకు బస్సులు పంపాలనుకోవడం తప్పా? చిన్న పిల్లకదరికి స్టెప్ బై స్టెప్ కర్మశిక్షణ యివ్వాలని పాఠశాలలను అభ్యుదయ పాఠశాలలుగా మార్చడం తప్పా అని అడుగుతున్నాను.

అది కా . గత సంవత్సరం చదవుకునే విద్యార్థులకు ఆరు మంది 12-50 p. m.
బోర్డర్సుకు గ్రాంట్సు ఇవ్వడం జరిగింది, శ్రీ మొరార్జీ దేశాయ్‌గారు ప్రధానమంత్రి అయిన మొదట్లో ఒక విషయం చెప్పారు. 10 సంవత్సరములదాకా ఈ దేశంలో ఉన్న అన్ ఎంప్లాయిమెంటును పరిష్కారము చేయలేనని చెప్పారు. 10 సంవత్సరములు నాకు టైము ఉంటే, 11 సంవత్సరములు నా ఆరోగ్యం బాగుంటే, 11 సంవత్సరముల వరకు నేను కంటిన్యూ అయితే అప్పటికి నేను అన్ ఎంప్లాయిమెంటు పరిష్కారం చేస్తానని చెప్పారు. తరువాత ఇంకొక మంత్రి ఒక స్టేట్‌మెంటు చేసాడు. ఆయన వై బర్నాలాగారు. 1987 నాటికి ఫుల్ రూరల్ ఎంప్లాయిమెంటు ఇస్తామని చెప్పారు. తరువాత పరిశ్రమల మంత్రి శ్రీ జార్జిఫెర్నాండెజ్‌గారు ఇక్కడ ఒక మాట చెప్పారు. మేము 1981కి ఫుల్ ఎంప్లాయిమెంటు ఇస్తామని అన్నారు. ఆయన చేతిలో మంత్రదండం ఏమైనా ఉందా? ఈ దేశంలో 198 సంవత్సరమునకు అన్ ఎంప్లాయిమెంటును ఎట్లాగ పరిష్కారం చేస్తారు.

Mr. Deputy Speaker:— You please confine to our State affairs. When the Prime Minister and the Government of India is not here to defend, you should not speak about them.

Sri P. Venkata Rao:-The Prime Minister is for the entire county, Whatever I am speaking, I am speaking with responsibility. The Prime Minister is responsible to the Country, to this State and to this House also.

ఈ కేంద్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక్కడ వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద కక్ష కట్టి వ్యవహారాలు చేస్తున్నది. ఈ రోజున కేంద్రం ప్రభుత్వం అనేక వ్యవహారాలు చేస్తున్నది. ఫుడ్ కార్పొరేషను చేత ధాన్యమును కొని పించాలంటే వెనుకకు మళ్ళించింది. వారు మిల్లర్సు దగ్గర లంచాలు తీసుకొని రైతుల దగ్గర లంచాలు తీసుకొని రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం లేదు. వారు చేస్తున్నటువంటి ద్రోహాలు ఈ రాష్ట్రం మరచిపోయిందా? అదే విధంగా ఇండస్ట్రీస్ విషయం ఉంది. 2 కోట్ల రూపాయలు కావాలని కేంద్ర ప్రభుత్వం దగ్గరకు మంత్రులు వెళితే జనతా పార్టీ ప్రెసిడెంటుగారు వెనుక దొడ్డి దారిన అపోజిషను లీడర్సును పిలిచి ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టి స్టేట్‌మెంట్సు ఇస్తున్నది. ఆ విధంగా రాష్ట్రంలో స్టేట్‌మెంట్సు ఇవ్వలేదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నెగ్లెక్ట చేయలేదా అని అడుగుతున్నాను. దానికి మీరు సమాధానం కూడా చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం ఈ కాంగ్రెసు

ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కౌంటర్ ప్రభుత్వాలు నడపడానికి సిద్ధపడిందా అని అడుగుతున్నాను. అది సాధ్యం అయ్యే పని కాదు. ఊడుంచిపోతున్న మీదళ, ఫేడ్ అవుతున్న మీ చరిత్ర మీ కళ్ళముందు ఉంటే చేతకాక ఈ రకమైనటువంటి దొంగ ఎత్తులు వేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏదో రకంగా అల్లరి చేయాలని మీరు చూస్తున్నారు. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు పోయిందని అంటున్నారు. లా అండ్ ఆర్డరు పోవడానికి మీరే కారకులు. మీరు గ్రామాలలోకి వెళ్ళి ఏమి మాట్లాడుతున్నారో మాకు తెలుసు. హరిజనులకు, ఇతరులకు మధ్య కొట్లాటలు, కాష్టాలు మండించేది మీరే. కుమ్మరివారిని ఒకచోట కూర్చోబెట్టి, రెడ్డివారిని ఒకచోట కూర్చోబెట్టి కులాలకు, కులాలకు మధ్య మాటలు చెబుతున్నది. జనతాపార్టీ. అది చేస్తున్నది మేము కాదని మనవి చేస్తున్నాను. సంఘం అంతా ఒక్కటేనని మాటను నేను మనవిచేస్తున్నాను. మీరు ఎన్నిచెప్పినా వారంతా మేల్కొన్నారని మనవిచేస్తున్నాను: ఈ రాష్ట్రంలో క్రయిం రేటు పెరిగిందని అన్నారు. బీహారులో రోజుకు 8 మర్డర్లు అవుతున్నాయి, అక్కడ కర్పూరి ఠాకూర్ గారు రాజినామా ఇవ్వనక్కర లేదా? బెంగాల్ లో క్రయిం రేటు ఏమిటో చెప్పండి. ఢిల్లిలో క్రయిం రేటు ఏమిటి? ఇది అంతా మరచిపోయారా? ఆంధ్ర ప్రదేశ్ లో పచ్చటి కళ్లద్దాలు పెట్టి చూడడం ప్రారంభించారు. వారికి పచ్చగా కనిపిస్తున్నదని మనవిచేస్తున్నాను లాండు రిఫారమ్సు గురించి చెబుతున్నారు. ఈ లాండ్ రిఫారమ్సును తీసుకొని వచ్చింది శ్రీమతి ఇందిరా గాంధి. లాండు రిఫారమ్సును తీసుకొని వచ్చింది ఇందిరా గాంధిగారి క్రింద పనిచేస్తున్న ముఖ్యమంత్రులు. ఈ రాష్ట్రంలో దానికి బలి అయి పోయినటువంటి పరిస్థితిని కూడా మనం మరిచిపోవడానికి వీలులేదని మనవిచేస్తున్నాను? ఆనాడు లాండు రిఫారమ్సును తీసుకొని వస్తే వారు ట్రిబ్యునల్సులో పిటిషన్సును పెట్టుకున్నారు. ఆ రోజున కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కాని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్సు కాని దాని మీద వ్యతిరేకంగా దాఖలు చేయడానికి వారికి హక్కు లేదా అని అడుగుతున్నాను. గత 8 సంవత్సరాలు అయిపోయిన తరువాత, సీలింగునుంచి వారు బైట పడిన తరువాత, క్రింద ట్రిబ్యునల్సులో బైట పడిన తరువాత ఈ రోజున ప్రభుత్వంమీదకు వచ్చి మళ్ళి తిరగ తోడండని అడుగుతున్నారు. ఇది ఎవరిమీద కక్ష సాధించడానికి అని అడుగుతున్నాను.

(ఇంట్రప్షన్సు)

లాండు రిఫారమ్సును తుంచ తప్పకుండా అమలు పరచడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయమైంది. మా కార్యకర్తలు కూడా కృత నిశ్చయమైవాము. మేము అమలు జరిపాము. ఆనాడు మీరు ఎన్ని కేసులు ట్రిబ్యునల్సులో రైతులకు వ్యతిరేకంగా పెట్టారని అడుగుతున్నాను. లిస్టు తీయండి. ఈ రోజున అయిపోయిన తరువాత, వారు కోర్టులలో తప్పుకున్న తరువాత ఈ వేళ గవర్నమెంటుమీద ఆర్యూ చేస్తున్నారు. నెల్లూరులో రైలను చంపిన పరిసి తి

తీసుకొని వచ్చి లాండు రిపారమ్మును వెనుకకు తోడతారా? కోర్టులలో బైటు:డిన తరువాత మీరు ఎట్లాగ వెనుకకు తోడతారా? ఆ రోజున కమ్యూనిస్టు పార్టీలు రెండూ కలసి టిబ్యునల్సు ముందుకు ఎందుకు వెళ్లలేదని అడుగుతున్నాను. దానికి సమాధానం లేదు. ఈవేళ మళ్లీ దానిని అమలు పరచాలని అరటున్నారు. అది సమంజసం కాదు. నేను లాండు రిఫారమ్సుకు వ్యతిరేకం కాదు. ఆ రోజున మీ పార్టీ నిలబడవలసిన సమయంలో నిలబడకుండా వెనుకకు పోయారని మనవిచేస్తున్నాను. 80%, 40% రైతులకు, కూలీలకు అన్యాయం జరిగితె, అది మీవల్లనే జరిగింది అపోజిషను పార్టీ ముందుకు వచ్చి కేసులను బైటకు లాగవలసిన సమయంలో లాగకుండా ఉన్నందు వల్ల ఆ అన్యాయం వారికి జరిగింది. ఇక్కడ మంత్రులెవరూ చేయలేదని మనవి చేస్తున్నామ. గ్రామాలకు వెళితె కూలీల వర్గం అని ఒకచోట కూర్చోబెడతారు, రైతుల వర్గం అని ఒక చోట కూర్చోబెడతారు. ఆల్ పార్టీస్ మీటింగు అని మరొక చోట జరుపుతారు. ఏ రోటి దగ్గర పాట ఆ రోటి దగ్గరే. ఎక్కడ చెప్పేది అక్కడే. గెస్టు హౌసులలో కూర్చొని మిల్లర్సు దగ్గర ఆ మాటలు చెబుతూ ఉంటారు. ఇది శోచనీయమైన స్థితి అని మనవిచేస్తున్నాను. కూలీల దగ్గరకు వెళితె మీకు కూలి రేటు పెరగాలని చెబుతారు, రైతు దగ్గరకు వెళితె మీకు అన్యాయం జరిగిపోతున్నదని చెబుతారు. అన్నింటికి కలసి ఒక స్టేటుమెంటు ఇమ్మని అడుగుతున్నాను. అన్ని రాజకీయ పార్టీలు కలసి అందరికి సంబంధించినటువంటి స్టేటుమెంటు మీరు చేస్తే మేము ఒప్పుకోకపోతె, అందులో ఏమైనా న్యాయం ఉండి మేము పరిష్కరించలేక పోతె దానికి మేము తలఒగ్గడానికి సిద్ధంగా ఉన్నాము. తరువాత కరప్షను విషయం వచ్చింది, కాల్పెట్సు విషయం తీసుకొని వచ్చారు. ఆ విషయాలలోకి నేను వెళ్లను. లచ్చన్నగారి ఇంటికి ఆపోజిషను లీడరుగా ఎంత ఖర్చు పెట్టారో ముఖ్యమంత్రిగారు బహిరంగంగా ప్రకటన చేయాలని అడుగుతున్నాను. అందులో రహస్యాలు లేవు. ఈ రాష్ట్రంలో జనతా పార్టీవారు ఎక్కువ చందాలు వసూలు చేస్తున్నారా, కాంగ్రెస్ పార్టీ-ఐ వారు ఎక్కువ వసూలు చేస్తున్నారా? మీరు ఎన్నికలలో ఎంత కలెక్టు చేసారో మాకు తెలుసు. సమితి ఎలక్షనుల కోసం ఏ ఏ జిల్లాలలో ఎవరెవరి దగ్గరనుంచి జనతాపార్టీవారు ఎన్ని లక్షలు వసూలు చేసుకొని తయారు అవుతున్నారో మాకు తెలుసు. మీరు డబ్బులతో ప్రజలను మోసం చేయలేరు, మీవల్ల కాదు. ఆ రోజు పోయింది. మానవుడు డబ్బుకు బలి అయ్యే రోజు ఏనాడో పోయింది. కాంగ్రెస్-ఐ మూలంగా ఆ రోజు పోయిందని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రశాంత పరిస్థితిని భంగపరచి కేంద్ర ప్రభుత్వాన్ని ఏదో ఒక రకంగా బ్లేకిల్ చేసి, ఏదో ఒక రకంగా ఈ కాంగ్రెస్-ఐ ప్రభుత్వాన్ని దెబ్బతీస్తే మనం వ్యవహారాలు చేయవచ్చు అనుకుంటే మాత్రం ప్రజలు మీకు గుణపాఠం నేర్పుతారు. రాబోయే 2 1/2 సంవత్సరాలలో ఈ జాతి మొత్తం తిరగబడి ఈ జనతా పార్టీని సమూలంగా తీసి మామూలుగా కాంగ్రెస్-ఐ ప్రభుత్వం రాబోయే రోజు వస్తుంది, ఇక్కడ కాంగ్రెస్-ఐ వెనుకంజ వేసే పరిస్థితి లేదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1-00 p. m.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, వెంకటరావుగారు చాల చక్కని ఉపన్యాసం ఇచ్చారు. చాల మిత్రులు ఇచ్చారు. వారికి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థించడం ఇష్టము లేకుండా ఈ ముఖ్యమంత్రిగారి మీద వచ్చిన ఆరోపణ ఖండించడానికి ఇష్టము లేక పాపము కేంద్ర ప్రభుత్వము మీద, జనతా పార్టీ మీద జనతా పార్టీ వైఫల్యాలను గురించి చెప్పారు. జనతా పార్టీ అన్ని విజయాలే సాధించింది, విఫలం కాలేదు అన్ని రంగాలలో అని నేను చెప్పలేను. జనతా పార్టీయే దేశాన్ని అంతా ముందుకు తీసుకు పోయింది అని ఇంక చేయవలసిన పని ఏమీ లేదు అని నేను చెప్పలేదు. అవి వచ్చినప్పుడు చెప్పడానికి అతిరథులు, భారత దేశం రాజకీయ చరిత్రలో కని వినీ ఎరుగని విధంగా చౌదరి చరణసింగు, బాబు జగజీవన్‌రామ్, అటల బిహారీ వాజపాయి, జార్జి ఫెర్నాండెజ్ పార్లమెంటులో ఉన్నారు. పార్టీలు మార్చిన, ఇందిరా గాంధిని శత్రువుగా విమర్శించిన ఈ నాటి ఇందిరా కాంగ్రెసు నాయకుడు పీరిని విమర్శించడం కోసం సి ఎం. స్టెఫెను పార్లమెంటులో ఉన్నాడు. వెంకటరావుగారు ఆ పార్టీలు మార్చిన స్టీఫెనుగారికి చెబితే బాగుంటుందని వారికి సూచన ఇస్తూ నా ఉపన్యాసము నేను ప్రారంభిస్తున్నాను.

ఎందుకు అవిశ్వాస తీర్మానం అని అడుగుతున్నారు. ఈ ముఖ్యమంత్రి మీద, ఈ మంత్రివర్గం మీద, ఈ రాష్ట్రంలో గత సంవత్సరములో జరిగినటువంటి అంతర్యుద్ధ కలగబట్టి, ఇబ్బందులు కలగబట్టి, బాధలు అనుభవించబట్టి రాష్ట్రీ వ్యాపితంగా పీడిత తాడిత ప్రజానీకం అంతా కూడా సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలు హరిజన, గిరిజన కార్మిక సంస్థ పీడిత ప్రజానీకం అంతా కూడా ఏక కంఠముతో, మా కోరికలు తీర్చలేకపోయింది ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం విఫలం అయిపోయి ది అని చెప్పిన కారణం చేత, గత్యంతరం లేక, మంత్రులు దొరక్క, అధికారులు దొరక్క చెప్పుకునే మార్గంలేక రాష్ట్రీ అసెంబ్లీ, కష్టపడి చార్జిలు పెట్టుకొని బాధలు పడి హైదరాబాదునగరానికి టీచర్లు, ఎస్.జి.టిలు,మున్సిపల్ ఎంప్లాయీసు, వర్క్ చార్జిడ్, ఎంప్లాయీస్ నర్సెస్,స్టూడెంట్సు,హరిజనసోదరులు అందరు కూడా, డాక్టర్లతో సహా ఇక్కడికి రావలసి వచ్చినందుకు ఆ పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వము క్రియేటు చేసినందుకు, ఆ విధంగా ఈ రాష్ట్ర మంత్రివర్గం తన కర్తవ్య నిర్వహణలో తను ఇచ్చిన వాగ్దానంలో విఫలమైనందుకు ఈ విశ్వాస తీర్మానం. ఈ తీర్మానం దెబ్బతిందనిగాని, చెన్నారెడ్డిగారు దిగిపోయి లచ్చన్న గారు అక్కడికి వెడతారనిగాని నేను ఆశించడం లేదు. అది వెంటనే జరగడం కూడా మంచిదికాదు. ప్రజాభిమానం కలిగిన ఎవరికి అయినా సరే ఎంత నాయకులకు అయినా సరే ఎంతటి నాటకాలు, బూటకాలు, గోకర్ణ టక్కు టమారం విద్యలు పెట్టి అధికారంలో ఉండగలిగిన ఇందిరాగాంధికి కూడా ఎలక్షన్‌లో ఓడిపోయే రోజు ఒకటి వచ్చింది అనే విషయం మనం మరచిపోకూడదు. చెన్నారెడ్డిగారు గాని, ఈ మంత్రివర్గంలో మంత్రులు గాని పొరబాటు చేస్తే దండించే హక్కు, అది తప్పు అని చెప్పే హక్కు విమర్శించే హక్కు మాకు ఉంది. ఆ విమర్శను తీసుకొని వానిని మంచిగానో చెడుగానో మీ ప్రవర్తనలు మార్చుకొని మళ్ళీ కనీసం రాబోయే రోజులలో మళ్ళీ ఎలక్షన్సుకి

సిద్ధము కావలసింది తప్పితే ఇంకేమీ లేదు. మాకు ఓట్లు వేశారు ఆనడం కాదు. ఓట్లు వేయకుండా మరి జనతా పార్టీ కేంద్రంలో ఎందుకు వచ్చింది? ఓట్లు రాకుంటే, జనతా పార్టీని గెలిపించకుంటే భారత దేశానికి మొరార్జీ దేశాయ్ గారు ఎందుకు ప్రధాని అయ్యారు? అందువల్ల అదికాదు. నేను చెప్పేది. ఎలక్షన్స్ గురించి చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజానీకానికి హరిజనులకు, గిరిజనులకు ఏ ఒక్క వర్గానికి కూడా రాష్ట్రంలో రక్షణ లేక పోబట్టి, కాన్స్టిట్యూషనల్ బ్రేక్ డౌన్ రాబట్టి, రాష్ట్ర మంత్రివర్గం తమయొక్క కర్తవ్యాన్ని మరచిపోయి మిగితా కార్యక్రమాలలో నిమగ్నం అయ్యారుకాబట్టి ఒక సారి గుర్తు చేయడానికి, ప్రజానీకానికి తెలియజేయడానికి కోసం ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చామని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో చెన్నారెడ్డిగారి హయాములో. వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క వర్గానికి రక్షణ లేదు. విద్యార్థులకు రక్షణలేదు అనేక యూనివర్సిటీలలో గందరగోళాలు. కాకతీయ యూనివర్సిటీలో, ఉస్మానియా, వెంకటేశ్వర, యూనివర్సిటీలలో, మదనపల్లిలో, కాల్పులు జరిపించి, లాటీ చార్జి చేసి. ప్రిన్సిపాలు వద్దంటున్నా వెళ్ళి కళాశాలలో దూరి కొట్టిన దమన కాండ చెన్నారెడ్డిగారి హయాములో జరిగిందని ఆరోపిస్తున్నారు. మరి ఎన్.జి.ఓలు తమ యొక్క ఉద్యోగ భద్రత లేకుండా ఇంటర్వ్యూ కోసము ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెడితే ఈ రోజు ముఖ్యమంత్రిగారు చెప్పారు, దాని రీపర్కషన్ రేపు ప్రొద్దున్న వారి దగ్గరనుంచి ఈ సాయంత్రం మేము కనుక్కుంటాము-అమోదం ప్రకటన చేశారు అని అన్నారు. కాని ఈ ముఖ్యమంత్రి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎన్. జి.ఓ లు నాలుగు పర్యాయాలు ప్రయత్నం చేసినపుడు ఇంటర్వ్యూ ఇవ్వలేదు అని నేను ఆరోపిస్తున్నాను. ఇక పోతే వారు చెప్పారు నేను కలిశానని. నేను అక్కడ ఎన్.జి.ఓలను అడిగాను. ఏమయ్యా ప్రయత్నం చేశారా అంటే మేము చాల పర్యాయాలు వారిని ఎప్రోచ్ ఆయ్యామ. కాని మాకు అవకాశం రాలేదు అని చెప్పారు సెక్రటేరియట్ ఎంప్లాయీస్ రెండుసార్లు మేము సైరి చేశాము సి.ఎం.ని, కలవడానికి మాకు అవకాశము రాలేదు అంటున్నారు. ఎవరికి అవకాశం వస్తుంది? హోటల్ ఓనర్సుకి, పేద వారు కాబట్టి, ఇబ్బందులలో ఉన్నారు కాబట్టి వారికి వెంటనే ఇంటర్వ్యూలు. ఈ కాంగ్రెస్ (ఐ) సభ్యులు అనేక మంది ఎం. ఎల్. ఏలు నాతో మా ముఖ్యమంత్రి దగ్గర మాకు అవకాశం లేదు. ఎం. ఎల్. ఏ లకు ఇంటర్వ్యూ లేదు. మేము ఇప్పుడు ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లినప్పటికీ కూడా చాలమంది, ఒకేరకమైనటువంటి మనుషులు ఎప్పుడూ వారి చుట్టూరా ఉండి మాకు అవకాశం కలిగించలేని పరిస్థితులు ఉన్నాయి. అని అంటున్నారు. ఈ ముఖ్యమంత్రిగారు, రాష్ట్రముఖ్యమంత్రి ప్రజానీకానికి దగ్గరలో ఉండవలసిన ముఖ్యమంత్రి ఒక ఐవరి టవరులో ఒక కాకస్ మధ్య, జనానికి ఏక్సెసిబుల్ లేకుండా దూరముగా వెళ్లి పోయే పరిస్థితి వచ్చింది. సామాన్యజనానికి వారు ఏక్సెసిబుల్‌గా లేరని ఆలోచిస్తున్నాను. నేను ఎం.ఎల్.ఏ కాకముందు రాజకీయాలలోనికి ఇంత ఉత్సాహంగా రాకముందు ఆ నాడు ముఖ్యమంత్రిని కలవడంకోసం ఆరు సార్లు ప్రయత్నం చేస్తే 15, 20 నిమిషాలలో

ఇంటర్వ్యూ దొరికింది సెక్రటేరియట్‌లో. మరి ఈ నాడు పరిస్థితి కాంగ్రెసు ఎం. ఎల్. ఏలు కూడా ఆఖరికి మంత్రులు కూడా ముఖ్యమంత్రిని కలవడం కోసం గంటలతరబడి నిలబడవలసిన పరిస్థితి వచ్చింది అంటే మరి ఈ రాష్ట్రములో ఈ ప్రభుత్వం మీద ఈ ముఖ్యమంత్రి మీద ఇంకా మాకు నమ్మకం ఉండాలా, లేదా ఆలోచించవలసిన పరిస్థితి వచ్చింది. ఇకపోతే సెక్రటేరియట్ ఎంప్లాయీస్ విషయం చెప్పాను. ఎవరు వచ్చినప్పటికి కూడా ముఖ్యమంత్రిగారి ఇంటర్వ్యూ దొరకకపోతే, కేవలం కొంత మంది వ్యక్తులు మధ్యలో ముఖ్యమంత్రిగారు బందీ అయిపోయి ఉంటే ఎట్లా ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ఎన్. జి. ఓ ల రీప్రజెంటేషను వారిని తెలుసుకో మనండి అది వేరే విషయం. అది వారికి వదలి పెడదాము. కాని ముఖ్యమంత్రి గారు పర్మిషను ఇవ్వలేదు అని అభియోగాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిని వారు నాముందే 5, 6 సార్లు కలిసిన సాధ్యాలు ఉన్నాయి. నాకు తెలుసు. ఎన్. జి. ఓ. లు కూడా సర్ పరిపరిధాలు చెప్పినా మీరు వినకండి, మేము ముఖ్యమంత్రిగారిని ఎన్నోమారులు కలసి చెప్పడం జరిగింది. వారిని రెండు సారులు కలుసుకున్నాము అని వారు చెప్పడం జరిగింది. మరి ఈ విధంగా గాప్ తయారు చేయడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. Sri M. Venkaiah Naidu: Hon'ble Chief Minister is at liberty to give his clarification. Let not the Revenue Minister take my time.

అధ్యక్షా, ఈ పరిస్థితిలో రాష్ట్ర మంత్రివర్గంలో ఉండే ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజానీకం ఇన్ని ఇబ్బందులలో ఉండగా, ఇన్ని కష్టాలలో ఉండగా ఒక పక్క అక్కడ తుఫాను బాధితుల కార్యక్రమాలు, మరొక పక్క ఆనాడు విజయవాడలో బస్సుల జాతీయం కోసం విద్యార్థులు సంక్షోభంలో పాటు పడుతూ ఉంటే వారిపైన లాటీ చార్జి జరుగుతూ ఉంటే, విశాఖపట్టణంలో ఆర్.టి.సి. బస్సు ఇద్దరిపైన ఎక్కిపోయినప్పుడు, అక్కడ ప్రజాందోళన జరుగుతున్నప్పుడు, రైతులు తమ వస్తువులకు సరసమైన ధరలకు ఆందోళన చేస్తూ ఉంటే ఎక్కడ ఉన్నారు, ముఖ్యమంత్రిగారు? షష్టిపూర్తి జరుపుకోవద్దని నేననలేదు. షష్టిపూర్తి గురించి పెద్దగా నేను విమర్శ చేయదలచుకోలేదు. అది అయిపోయింది. మనం చర్చించాము. వారు జవాబు కూడా ఇచ్చారు. He has left the responsibility of ruling the State. He is busy with his own engagements, నెల్లూరు జిల్లాకు ముఖ్యమంత్రి అనేక సార్లు పర్యటన ప్రోగ్రాము ఇచ్చి. అనేక ప్రభుత్వ కార్యక్రమాలు పెట్టి వాటిని లాస్టు మినిట్‌లో కాన్సిల్ చేశారు But he was prompt to come to Shastipurthi celebrations. అందుకని నేను నా అవిశ్వాసం ప్రకటిస్తున్నాను ఈ ముఖ్యమంత్రి మీద. తిరుపతి తిరుమల దేవస్థానంలో, అధ్యక్షా, ఒక ఉదాహరణ చెబుతాను. ప్రయాణీకులు అనేకమంది, వారి యొక్క దురదృష్టం చేత. అక్కడ ముందుగా టికెట్ రిజర్వు చేసుకొని కల్యాణ ఉత్సవం కోసం వెళ్ళి ఉంటే ముందుగా నెలల తరబడి టికెట్ రిజర్వు చేసుకున్న వారి అందరి టికెట్లు కాన్సిల్ చేసి రాష్ట్రపరిభుత్వపు ముఖ్యమంత్రి కల్యాణోత్సవము

చేసుకుంటున్నాడు కాబట్టి మీ యొక్క టికెట్లు అన్ని కూడా కేన్సిల్ అయ్యాయి అని చెప్పే దురదృష్ట పరిస్థితికి కూడా ఈ రాష్ట్రం వెళ్ళింది కాబట్టి అందుకు ప్రకటిస్తున్నాను అవిశ్వాసాన్ని ఈ రాష్ట్రప్రభుత్వ మంత్రివర్గం మీద. ఈ ముఖ్య మంత్రి మీద. నేను ఇందాకా ప్రస్తావించాను. ఏ ఒక్క వర్గానికి రక్షణ లేదు. ఎం.ఎల్.ఏ. లకు రక్షణ లేదు. శేషయ్యనా రెడ్డి గారి పైన హత్యా ప్రయత్నం. ఒంకారు పైన బాంబులు పడడం, ఈరన్నగారికి జరిగిన సంగతి అందరికీ తెలుసు. తోటకూర వెంకటప్పయ్య గారికి జరిగిన విషయం నేను చెప్పవలసిన పరిస్థితి లేదు. ప్రభుత్వం ఎవరిని అయినా సరే, ఏ కల్ప్రిట్ అయినా సరే దోషులు అయిన వారిని ఎవరినైనా ఈ రోజు పట్టుకోగలిగిందా, పట్టుకోవడం జరిగిందా? దీనిలో మీరు ఫెయిలు అయ్యారు కాబట్టి కనీసం శాసన సభ్యులకు రక్షణ కల్పించలేక పోయారు. కనీసం ఎం. ఎల్.ఏ క్వార్టర్సు పరిధిలో రక్షణ కల్పించలేకపోయారు కాబట్టి మీ మీద నేను అవిశ్వాస తీర్మానం తెస్తున్నాను. స్టూడెంట్సు యొక్క పరిస్థితి చూస్తే ఆంధ్ర రాష్ట్రములో ఉస్మానియా, వెంకటేశ్వరా. నాగార్జున యూనివర్సిటీలో, ఏ యూనివర్సిటీ చూసినప్పటికి కూడా ఆందోళనలు ప్రాణాల రక్షణ లేదు. చదువుకు రక్షణ లేదు, తినడానికి తిండి లేదు. స్కాలర్ షిప్పుల ఎమవుంట్ లు మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఉంది. వెంకటరామారెడ్డి గారు అంటే నాకు చాల గౌరవం ఉంది. నేను వారిని కోరుతున్నాను. ఎన్ని యూనివర్సిటీలు, ఎన్ని కళాశాలలు ఎన్నిసార్లు మూతపడ్డాయి. ఎంత కాలం వెయిట్ చేయవలసి వచ్చింది? చిన్న విషయాల మీద మీరు జోక్యం చేసుకోని కారణం చేత మరి ఆ మాత్రం ఓపిక లేని కారణం చేత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత కాలం పట్టిందో చూడండి ఇక స్త్రీల విషయానికి వస్తే ఇక చెప్పాల్సిన పరిస్థితి లేదు. చెన్నా రెడ్డి గారి పరిపాలన వచ్చినప్పటి నుంచి, అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కని విని ఎరుగని రీతి స్త్రీ కనీసం బయటకు రాలేని పరిస్థితి, స్త్రీ రాత్రి పూటే కాకుండా, పగటి పూట కూడా బయటికి వస్తే మానభంగము జరుగుతుందని, ప్రాణానికి భంగము జరుగుతుందని, ఆమె వస్తువులు అపహరించబడతాయని అనేక రకాలుగా బాధ పడే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదా ఒక్కసారి ఆలోచించండి, అందుకని అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తున్నాను. విశాఖపట్టణంలో రేపు కేసు, నెలటూరు రేపుకేసులో కూడా ముక్కు పచ్చలారని ముద్దు బిడ్డలు చెన్నా రెడ్డి గారు తండ్రిలాంటి వారని చెప్పుకుంటే, కన్నబిడ్డలు లాగ విన్నవిస్తే ఇప్పటివరకు కనీసం ఈ ప్రభుత్వం యొక్క ప్రాపకం ద్వారా అరెస్టు కాలేదు. రాష్ట్ర మంత్రులు మంత్రిమండలిలో పలుకుబడి కలిగిన కొంతమంది వ్యక్తులు ఆ వ్యక్తిని వదలి పెట్టి అతను దేశం నుంచి వెళ్ళిపోవడానికి కారకులు అయినారని నేను ఆరోపిస్తున్నాను. అందుకేనా అవిశ్వాసం నేను ప్రకటిస్తున్నాను. మధిరలో, ఖమ్మంలో, హైదరాబాదులో ఆర్. టి. సి. బస్సులో రమేజాబీ విషయం వచ్చినప్పుడు మనం అందరం ఎంతో బాధపడ్డాము. మరి స్త్రీలకు రక్షణ ఉందా ? పోలీసు స్టేషనులో రక్షణ లేదు. ఎమ్. ఎల్. ఎ. క్వార్టర్సులో రక్షణ లేదు. యూనివర్సిటీలలో రక్షణ లేదు.

పొలాలకు వెళ్లి పనిచేసుకుంటామంటే ఖమ్మంలో ప్రక్కన ఉన్న దిన్నె మీదకు తీసుకు వెళ్లి పడవేసి మానభంగం చేశారని ముఖ్యమంత్రి చెప్పినప్పుడు అక్కడా రక్షణ లేదు. ఎక్కడా రక్షణ లేదు. స్త్రీలకు రక్షణ లేకుండా, విద్యార్థులకు రక్షణ లేకుండా, ఎం.ఎల్.ఏ లకు రక్షణ లేకుండా, ఎన్.జి.ఓ. లకు రక్షణ లేకుండా ఉంది. మరి ఎవరికి రక్షణ ఇస్తున్నారు? హరిజనుల ఓట్లతో మేము అధికారంలోకి వచ్చామని చెబుతున్నారు నేను పూర్తిగా దానితో ఏకీభవించడం లేదు. హరిజనులు అనేవారు అందరూ అటుప్రక్క ఓటు వేసి ఉంటే ఈ పక్కన ఇంత మంది గెలిచివుండేవారు కాదు. కానీ ఒక్క విషయం ఆలోచించండి. ఎక్కడ మీరు హరిజనులకు రక్షణ కల్పించారు? శ్రీకాకుళంలో విద్యార్థిని తలగొరిగించి అవమానం చేసి ఊరేగింపు చేస్తే ఏమి చర్య తీసుకున్నారు మీరు? వరంగల్ జిల్లా కాలూకా, ముకుందాపురం అనే గ్రామంలో మంచినీటిబావి దగ్గర హరిజనులు పోతే అక్కడ ఉన్న సవర్ణులు, భూస్వాములు వీళ్లకు నీళ్లు చేదిపోసుంటే ఆరోజు వాళ్లు పోయడానికి నిరాకరిస్తే వీళ్లే పట్టుకుంటే, వాళ్ల పైన దౌర్జన్యం జరిపి వాళ్లను సోషల్ బాయ్‌కాట్ చేసి ఆ బావిలో మందు పోసిన పరిస్థితి వచ్చినప్పుడు ఎక్కడ హరిజనులకు రక్షణ? వీరన్న విషయంలో ఒక శాసన సభ్యుడుగా చూడడం లేదు. మీ పార్టీ వ్యక్తిగా చూడడం లేదు. హరిజనుల కోసం అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము అని మీరు చెప్పుకుంటున్నారు. మీ ఎమ్.ఎల్.ఏ. కు, మీ పార్టీవారికి ఇంత అవమానం జరిగితే, ఇంత అన్యాయం జరిగితే పార్టీ దృష్టితో మీరు అలోచిస్తున్నారా, మేము ఆలోచిస్తున్నామా? ఒక్కసారి ఆలోచించండి వీరన్న విషయాన్ని ఎవరు పొలిటికలైజ్ చేసింది?

1-10 p.m.

Who has politicalised the Eranna issue? Did I raise the issue? Is he from Janatha Party? He alone has raised the issue. He raised the issue in the house and prayed for the justice. నేను ఒక్క ఆరోపణ చేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రికి నిజంగా నిజాయితీ ఉంటే ఈ వీరన్న విషయంలో మాకు సంబంధంలేదు అని నిరూపించదలచుకుంటే ఎంక్వయిరీ చేయాలి. హౌసు కమిటీ విచారిస్తుంది దాని విషయాన్ని. ఎవరు హైదరాబాదు గోడల మీద వ్రాసింది? వీరన్నను కించపరుస్తూ, లేక బాగారెడ్డి గారిని కించపరుస్తూ లేకపోతే ముఖ్యమంత్రిని కించపరుస్తూ హైదరాబాదు గోడల మీద ఎవరు వ్రాయించారో నేను ఛాలెంజి చేస్తున్నాను. మీ పార్టీలో ఉన్నవాళ్ళు, మీకం మీకు వ్యతిరేకులో మీకు అనుకూలురో ఎవరో నాకు సంబంధం లేదు. మీ పార్టీ దీనిని పొలిటికలైజ్ చేసింది. వీరన్న ఇందాక బస్సులో చెబుతున్నారు—నా పుణ్యాన, నావల్ల కనీసం....

(ఇంటరప్షన్సు)

వీరన్న పుణ్యాన, వీరన్నవలన ఈ రాష్ట్ర ఎసంబ్లీలో చరిత్రాత్మకమైన తనకు జరిగిన అన్యాయం వీరన్న బయటకి చెప్పడంవల్ల నిన్న కొంతమందికి ఆ దేవాలయంలో ప్రవేశం దొరికింది. కనీసం దానికన్నా వీరన్నను అభినందిస్తున్నాము.

ఎవరండి నిన్న అక్కడ ఏర్పాటుచేసింది ? It was a State show. ఈ ప్రభుత్వం మీద నేను అవిశ్వాసం ప్రకటిస్తున్నాను. డైరక్టరు జనరల్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ డైరక్టరు, ఇన్‌ఛార్జ్ మేషను ఇచ్చి ప్రభుత్వ వాహనాలు పెట్టి, హైదరాబాదులో మనుష్యులను తయారు చేసుకొని దీనికి ఒక రాజకీయ రంగు పులమడంకోసం తద్వారా తమకు సంబంధం లేదని అనిపించుకోడం కోసం మంత్రాలయం దేవస్థానానికి తీసుకువెళ్ళి కర్నూలులో పెట్రోలు బంకులో పెట్రోలు పోయము, ప్రభుత్వం డబ్బు ఇవ్వదు అంటే, దానిని ఇప్పిస్తామని బెదిరించి, సబ్ కలెక్టరు దగ్గరకు తీసుకువెళ్ళి, ప్రభుత్వ వాహనాలు ఉపయోగించి, అక్కడ ఈ స్టేటు మేనేజ్డు షో జరిపినటువంటి ఈ ప్రభుత్వం మీద విశ్వాసం ఉంచమంటారా ? ఈ రాష్ట్రంలోని హరిజనులకు రక్షణ ఉంటుందని మీరు అనుకుంటున్నారా ? ఈవిధంగా హరిజనులకు ప్రాణ రక్షణ కలిగిస్తున్నామని అనుకుంటున్నారా ? అధ్యక్షా, మీ అనుమతితో బాగారెడ్డిగారు రాజీనామా చేశారు. దీనిమీద. ఈ రాజీనామా ఉంటుందో పోతుందో నాకు తెలియదు. వారికే తెలుసు. కాలం నిర్ణయిస్తుంది. అన్‌టచబిలిటీ చట్టం క్రింద ఇలాంటి నేరం ఈ ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు, వీరన్న వచ్చి శాసనసభలో చెప్పుకునేవరకు హరిజనుల పేరు పెట్టుకునే ఈ ప్రభుత్వం, హరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం, it has utterly failed. The Chief Minister Dr. Chenna Reddy is also personally responsible for this. He has failed in his duties as a acustodian of the rights of the people. He has utterly failed. బాగారెడ్డిగారు, కృష్ణమూర్తిగారు రాజీనామా ఇచ్చారు. ఆనాడు ఆ సంఘటన జరిగినప్పుడు అక్కడ ఉన్న జిల్లా అధికారులు ఆ సంఘటన తరువాత వారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఎస్. పి. గానీ కలెక్టరు గానీ ఏ చర్య తీసుకోనప్పుడు, వారిమీద ఏమి చర్య తీసుకున్నారు ? అంతేకాకుండా ముఖ్యమంత్రికి స్వయంగా అతను పిటిషను పెట్టుకున్నప్పుడు ఈ ముఖ్యమంత్రిగారు దానిని చదివి, హరిజనోద్ధారకులైన ముఖ్యమంత్రి ఏమి చేశాడు. .He has simply referred the matter after 12 days to the Revenue Department. హరిజనులకోసం, హరిజనుల దీనజనోద్ధరణకోసం నేను కంకణం కట్టుకున్నాననే ఈ ముఖ్యమంత్రి బాగారెడ్డిగారు కాదు He must resign on moral, legal and Coustitutional grounds. ఇది నేను ఎంతో బాధతో చెబుతున్నాను. ముఖ్యమంత్రిని ఏదో కేవలం నిమ్మించాలని కాదు...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. వెంగళరెడ్డి (నాగరి) :— హౌసు కమిటీ వేసినప్పుడు వీరన్న గారి విషయంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని అనడానికి వారికి అర్హత లేదు. దానిగురించి మాట్లాడడానికి కూడా అర్హత లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఈ రాష్ట్రంలో ఎమ్.ఎల్.ఏ లకే కాదు పల్లిజలకే కాదు, స్త్రీలకే కాదు, హరిజనులే కాదు, గిరిజనులకే కాదు; ఎవ్వరికి రక్షణ లేదు. గుంటూరులో లంబాడీ స్త్రీలు ఉత్సవంలో పాల్గొనడానికి వెళ్ళి

నప్పుడు పోలీసులు మమ్మల్ని అసభ్యంగా పర్శవర్తించారు, మా మీద లాటీచార్జి చేశారు, మమ్మల్ని కొట్టారు అని ఈ ప్రభుత్వానికి మనవిచేసుకుంటే ఇప్పటివరకు చర్య లేదు. శ్రీకాకుళం విషయం చెప్పాను. కడప జాలికల హాస్టలు విషయం చెప్పాను. వీరన్న ఉదంతం చెప్పాను భమ్మంలో జరిగిన విషయం చెప్పాను. మధిరలో జరిగిన విషయం చెప్పాను. ఈ సంఘటనలు అన్నిటితో సంబంధం ఉన్న వ్యక్తులు, బాధపడినటువంటి వ్యక్తులు, బాధితులు హరిజనులే అన్న విషయం మనం కాదనడానికి వీలులేని సత్యమని మనవిచేస్తున్నాను. కేంద్రమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ హైదరాబాదు వచ్చినప్పుడు, కేంద్ర రక్షణ మంత్రి బాబు జగజీవన్‌రామ్ సికింద్రాబాద్ ఎన్నికల సభలో పాల్గొనడానికి వచ్చినప్పుడు వారి స్టేజిని ధ్వసం చేసి, వాజ్‌పాయ్ కారుపై రాళ్ళు రువ్వింది ఎవ్వరు ? కేంద్ర మంత్రుల ప్రాణాలకు రక్షణ కల్పించలేక పోయింది ఈ ప్రభుత్వం ఎం.ఎల్.ఏ ల ప్రాణాలకు రక్షణ కల్పించలేక పోయింది. ఇక జనం ప్రాణాలు దేవుడికే ఎరుక. దేవుడికి ఏమన్నా రక్షణ కల్పించిందా ? సింహాచలంలో దేవుడికి రక్షణ లేదు. నా నియోజక వర్గంలో నల్లగండ అనే గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఉన్న దేవుడికి రక్షణ లేదు. ఇంకా ఎంతమందికి లేదో వెంకటనారాయణగారికి తెలుసు. ఏమి చేస్తాము ఆయన చాలా పెద్ద మనిషి. చాలా గౌరవవంతుడు. దేవుడికి రక్షణ లేదు. కేంద్ర మంత్రులకు రక్షణ లేదు. మనం అందరం గౌరవించే జాతీయ పతాకానికి ఉన్న గౌరవాన్ని కాపాడడంలో కూడా ఈ ముఖ్యమంత్రి, ఈ రాష్ట్రప్రభుత్వం విఫలం అయింది. ఆగస్టు 15న విశాఖపట్టణంలో ముందు నోటీసు ఇచ్చి, ఊరేగింపు తీసుకువచ్చి జగదాంబ జంక్షన్‌లో జాతీయ పతాకాన్ని తగలపెడితే అందులో కాంగ్రెస్-ఐ సెక్రటరీ మిలాఖత్ అయివుంటే ముఖ్యమంత్రి శాసనసభలో హోమి ఇచ్చినప్పటికి కూడా ఈ రోజు వరకు చర్య తీసుకోలేదు. ఇంకో దురదృష్టకరమైన విషయం, అందరం తలవంచుకోవలసిన విషయం, జనవరి 26 రిపబ్లిక్ డే నాడు-ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేపరులో రేపు మేము జాతీయ పతాకాన్ని తగలపెడుతున్నాము జగదాంబ జంక్షనులో, ఆంధ్ర యూనివర్శిటీ రెక్చరర్ ఫలానా ఆయన పిస్తైడ్ చేసి మాట్లాడుతాడు అని నోటీసు ఇచ్చి చర్యకు పూనుకుంటే కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. ఇంతకన్నా బుద్ధిమాలిన, బాధాకరమైన, చెప్పుకోడానికి సిగ్గయిన సంఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగివున్నాయి. వీటి అన్నిటి మీద ఈ మంత్రివర్గంలో ఉండే మంత్రులకు అధికారంలో కొనసాగేందుకు హక్కు లేదు. కరప్షను గురించి మాట్లాడడం కాదు రిజైన్ గా ఇవ్వండి అని చెప్పారు. ఎక్కడ చూసినా ఆంధ్రరాష్ట్రంలో అందుగలడని ఇందులేడని సందేహము వలదు చక్రి సర్వోపగతుండు-చెన్నారెడ్డి పరిపాలన యందు ఎందెందు వెదకి చూసిన అందందే కలడు అవినీతిపరుండు. ఆస్పత్రికి వెళ్ళితే లంచం ఇవ్వందే మంచం లేదు. పాపం మదన్‌మోహన్ గారు ఏమి చేస్తారు—అక్కడ పరిస్థితి అట్లా వుంటే. Corruption is rampant. నేను అనడం కాదు. శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులు 22 మంది శాసనసభ్యులు రాజారాం గారి సవాల్ స్వీకరించి ఇచ్చినప్పుడు ఈహోటల్ - ఓనర్సు దగ్గర సివిల్ సప్లయిస్ మంత్రి ద్వారా

ముఖ్యమంత్రికి 5 లక్షల రూపాయలు ముట్టిందని మేము ఆరోపణ చేస్తున్నామని, దానిని రుజువు చేస్తామని వాగ్దానపూర్వకంగా ఇస్తే ప్రిమాఫేసీ కేసు లేదా?

You cannot decide a prima-facie case. You say we cannot raise the issue and we have no right to speak. When we show a case, you say there is no prima facie case. మీ మీద అపవాదు వస్తే ఏ జడ్జికో లేక చీఫ్ జస్టిస్‌కో పంపించాలి. ప్రిమాఫేసీ కేసు ఉందో లేదో నిర్ణయించాలి, కానీ మా మీద కేసు లేదు లేదని మీరే చెప్పుకుంటూ ఎవరిని మోసగించేస్తారు? ఎవరిని ఏమార్చేస్తారు? ఎన్ని ఆరోపణలు చేయమంటారు?

ఈ రాష్ట్రమంత్రివర్గములో మోసాలు చేసినవాడు, కోర్టుల నుంచి వైనులు పడిన మంత్రులు కొంతమంది ఉన్నారని మనవి చేస్తున్నాను. ప్రూఫ్‌లు ప్రూవ్ ఇచ్చి వాటిని ఎగ్గొట్టడం కోసం ప్రయత్నము చేశారు—నా దగ్గర ఒక వైలు ఉంది. ఈ నో కాన్ఫిడెన్సు మోషన్ తేలిన తరువాత ఆ వైలును మీ ద్వారా ప్రభుత్వానికి అందచేస్తాను. ఆ వైలులో ఈ రాష్ట్రములో మార్కెటింగు శాఖా మాత్యులుగా పనిచేస్తున్న యం.యస్.వి. ప్రసాదరావు గారనే వ్యక్తి పదవి అయిన తరువాత విపరీతంగా డబ్బు అర్జించాడు, పొలాన్ని కొన్నాడు. 1-20 p.m.

(Interruptions)

I have taken previous permission of the Chair..I have already shown to him. ఇదే కాకుండా ఫలానా కేసులో ఇంత శిక్షపడింది.

(Interruptions)

Mr. Deputy Speaker :—Let us not involve the people here in person unless....

Sri M. Venkaiah Naidu :—I have shown it to the Speaker. I have got permission from him under the rules....

అధ్యక్షా, సి. సి. నెం 207/63లో రు. 175; సి.సి.నెం. 106/65 లో రూ. 75; సి. సి. నెం. 12/66లో రు. 150- ఒ. యస్. నెం. 67లో పంచాయతీ సమితి సొమ్ము తినివేసినట్లు అమలాపురం సబ్-జడ్జి కోర్టులో రు. 24, 98 కు డిగ్రీ ఇవ్వబడింది. ఇవి కాకుండా హైకోర్టులో పోలీసు వారు పెట్టిన చార్జిషీటులో వీరు కొన్న పొలాల వివరాలు ఉన్నాయి ఇలాంటి మంత్రులను పెట్టుకొని రాష్ట్ర మంత్రివర్గం కొనసాగటటువంటి నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి కాని ముఖ్యమంత్రికి కాని లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం.యస్.వి. ప్రసాదరావు :—ప్రూవ్ చేయమనండి అధ్యక్షా....

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—షుగర్ కేన్ గ్రోయర్స్ రు. 5 లక్షలు ఈ ప్రభుత్వానికి ఇచ్చారని కౌన్సిల్‌లో ఆరోపణ చేయబడింది. ఇది కాకుండా ఒక వండర్‌ఫుల్, థింగ్ ఉంది. మనకు ఏమైనా కావాలంటే డిపార్టుమెంటు

చుట్టూ తిరుగుతాము. అసిస్టెంటు డైరక్టరు ఆఫ్ అగ్రికల్చర్, షుగర్ కేన్ ఇనస్పెక్టరు ఆంధ్రప్రదేశ్ కందసారి మానుఫాక్చరర్స్ అసోసియేషన్‌కు ఒక ఉత్తరము వ్రాశారు. ఏమిటంటే మీ అందరికి లైసెన్సులు రెన్యూ చేస్తున్నాము. ఫలానా వారినందరినీ మీరు తీసుకువచ్చి, కలవచ్చు, మా దగ్గర ఉన్నాయి లైసెన్సులు తీసుకోండని వ్రాశారు. వ్యక్తులకు కాదు. అసోసియేషన్‌కు వ్రాశారు. షుగర్ వారంటే ఎంత ప్రేమండి, ఎందుకండి వారంటే ప్రేమంటే చాంట్లో షుగర్ ఉంది కాబట్టి. ఇది అరోజు చెప్పాము. దాని గురించి ఏమీ చెప్పడం జరగలేదు. దీని గురించి రుప్యూడియేట్ చేయలేదు.

ట్రైన్ గురించి ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. పొరపాటును రిపెంటు చేయబడిందేమోనని అన్నారు. భీమవరములో వాజ్ మాట్లాడితే ట్రైన్ మిస్టేక్ అన్నారు. ఇప్పుడు తాండూరులో జరిగిన సంఘటన చూసిన తరువాత ఈ ప్రభుత్వం ట్రైన్ వారు సిన్సియారిటీగా మీరు చెప్పినట్లు నడవడం కోసం, ఎమేర్జెన్సీ రోజులలో ఎట్లా నియంతృత్వ ధోరణిలో అనాడు నియంతలు సాగించినట్లుగా ఈ ప్రభుత్వం ట్రస్ భయానక పరిస్థితులు సృష్టించి తమ ట్యూన్‌ను పెట్టడానికి, తమ పాడినపాటకు డాన్స్ చేసే విధంగా ట్రైన్ పీపుల్‌ను ఉంచడానికి ప్రయత్నము చేస్తున్నారని నేను ఆరోపణ చేస్తున్నాను. ఈ ప్రభుత్వము మీద నాకు విశ్వాసము పోయింది. This is a Government of printing mistakes.

మినిస్టర్లు ఏమో ప్రింటింగు మిస్టేక్స్ అంటారు. ముఖ్యమంత్రిగారు ఒక మాట వినాలి. మేము లచ్చన్న గారికి ప్రతిపక్ష నాయకుడుగా కేబినెట్ మినిస్టరు హోదా ఇచ్చాము. వారిమీద ఎంతో ప్రేమ అన్నారు. ప్రభుత్వము వారు వేసిన డెయిరీలో లచ్చన్నగారి పేరు ప్రతిపక్ష నాయకుడుగా లేకపోతే ప్రింటింగు మిస్టేక్. రోశయ్యగారితో మొన్న కొత్తగూడెం వెళ్ళినప్పుడు సింగరేణి కోలరీస్ యాజమాన్యము వారు ప్రతిపక్ష నాయకునికి స్పీకరు, చైర్మన్, సి.యమ్. తరువాత గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకునికి కలక్టరు గారు వస్తారు, సి.యమ్. గారి కోసం ఎకామ్‌డేషన్ రిజర్వు చేశాము మీకు ఎకామ్‌డేషన్ లేదు పొమ్మన్నారు. ఎక్కడయ్యా మీకు ప్రతిపక్షం మీద ప్రేమ. మొన్న ఎవరో చెప్పారు, ప్రతిపక్షాల వారికే పనులు అన్నీ చేస్తున్నారని రాష్ట్రములో ఉండే ప్రజలు మాకు అన్యాయం జరిగిందని, అక్రమం జరిగిదని లేకపోతే మా దగ్గర అన్యాయముగా, బలవంతముగా భూమి శిస్తు వసూలు చేస్తున్నారు రెవెన్యూ మంత్రిగారు ఆర్డరు ఇచ్చిన తరువాత కూడా అని వస్తూ ఉంటే మేము తీసుకువెడుతున్నాము. వారు కలుస్తున్నారు. ఈ ఆరోపణలు కేవలం నేను చేయడం కాదు. ఈ రాష్ట్ర మంత్రివర్గములో, కాంగ్రెసు పార్టి (ఐ) నాయకులు రాజనుల్లుగారు, అనేకమంది నాయకులు ఈరాష్ట్ర ప్రభుత్వమును నిర్ద్వంద్వముగా, ఆరోపణ చేశారు. Law and Order failed and Corruption rampant. ఈరన్నకు న్యాయము చేయడములో ఈ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఉంటే ఏదో చరణ్ సింగ్ గారికి మొరార్జీ దేశాయ్‌గారికి.....

(ఇంటరప్షన్స్)

గవర్నరు గారి ప్రసంగము పెడుతూ, తరువాత మొన్న దానుగారు ప్రింటింగు మిస్టేక్ ఉంది ఈ రోజు రెక్టిఫై చేసుకుంటున్నామని అన్నారు. ఆ రోజు రెవెన్యూ శాఖామాత్యులు ఒక బడ్జెటు ప్రతి పాదించబోతూ ఇంకొక బడ్జెటు ప్రతిపాదించారు. మొన్న కోనేరు రంగారావుగారు చైర్మన్ పేరు ఏమిటని అడిగితే ఒక పేరు చెప్పి మరల అడిగితె అదే పేరు చెప్పి తరువాత ఎవరో వచ్చి చెప్పగా రెక్టిఫై చేసుకొంటున్నామని చెప్పారు. చాలావరకు మంచిది. రెక్టిఫై చేసుకొన్నారు కాబట్టి ప్రివిలేజ్ మోషన్ లేకుండా పోయింది. మన మంత్రివర్గములో ఇలాంటి మంత్రులు ఉన్నారు. కొంతమంది పెద్ద మనుష్యులు ఉన్నారు. నేను కాదను. పెద్ద మనుష్యులు వాహము, ఏమీ చేయలేని వారు, చాలా నీతి మంతులు సుధాకరరావుగారు, వెంకటనారాయణగారు, వెంకటస్వామిగారు, చౌదరిగారు, వెనుక కూర్చొన్న రామ్‌దేవ్ గారు ఉన్నారు. చెప్పడానికి చాలా మంది పెద్ద మనుష్యులు ఉన్నారు వీరితోపాటు ఈ రాష్ట్ర మంత్రివర్గాన్ని అవినీతి ఆరోపణ అనే క్లౌడ్ వీరి పైన ఉన్నంత కాలము, ఈ ముఖ్యమంత్రిగారి మీద ఉన్నంత కాలం, ముఖ్యమంత్రిగారు స్వయముగా పబ్లిపూర్తిలో వచ్చిన వాటి వివరాలు కానుకల వివరాలు బైట పెట్టినంత కాలం, ఈ హోటల్ ఓనర్స్ ఇచ్చారన్న ఆరోపణలు, షుగర్ కేస్ గోయెంకా వారు ఇచ్చారన్న ఆరోపణల విషయములో జుడీషియల్ ఎంక్వయిరీ జరిపించి తమ మీద ఉన్న అపవాదు తొలగించుకోనంత కాలం లేకపోతే ఈరన్నకు జరిగిన అన్యాయం, అక్రమం సరిదిద్దకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, వర్గ స్వార్థపర రాజకీయ ప్రయోజనాల కోసం వారిలో వారు ప్రయత్నము చేస్తే రాష్ట్ర ప్రజానీకం ఊరుకోదని నేను హెచ్చరిక చేస్తున్నాను. వారు సికింద్రాబాద్ ఎలక్షను సైట్ చేస్తున్నారు.

What about the Secunderabad elections? It was a tampered election.

ఓటర్స్ లిస్టు నుంచి 82 వేల మందిని తీసివేశారు. అయన ఇందిరాగాంధిని ఆనాడు అన్న మాటలు అలా ఉంచే మజ్లిస్‌తో మిలాకత్ అయిపోయి ఆ విధంగా ఎలక్షనులో విజయం సాధించిన వీరు మమ్ములను సవాల్ చేస్తారా?

Let us go to the people. People have taught elsewhere and they will teach you also. Do not get agitated.

మేము ఇక్కడ ఉన్నాము. వారు చేసిన అన్ని విమర్శలు భరిస్తున్నాము. మేము చేసిన విమర్శలను కూడా....

(ఇంటరప్షన్స్)

Sri P. Venkata Rao :— Are you prepared for bye-election?

Sri M. Venkaiah Naidu :— Yes.

Mr. Deputy Speaker :— It is not proper to throw challenges.

Sri M. Venkaiah Naidu :— This Chief Minister wants Separate Telengana. I was also once a separatist.

తెలంగాణా యన్ జీవోస్ అసోసియేషను వారు మాకు ప్రత్యేక తెలంగాణా కావాలని మూడు సార్లు తీర్మానము చేస్తే, బహిరంగముగా వారు ప్రకటన చేసి రిజల్యూషన్ పాస్ చేస్తే ఎందుకు ఈ ముఖ్యమంత్రిగారు కనీసం దానిని ఖండించ కుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయకుండా అన్ ఈక్వివకల్ సెరమ్స్‌లో నాకు ఇంటిగ్రేటెడ్ స్టేటు కావాలనో, సెపరేషన్ కావాలనో చెప్ప కుండా ఉన్నారు. ముఖ్యమంత్రిగారిని చెప్పవలసినదిగా కోరుతున్నాను.

He is in heart of hearts, interested in separation. He is waiting for a chance. He will again go back but the people know what is Chenna Reddy. What is Venkaiah Naidu and Latchanna. With these words, I am requesting you to search your heart and soul once again and you will modify yourselves in the coming days.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —అధ్యక్షా, నిన్న ఉదయం నుంచి కూడా చాలా ఓపికతో, ఓర్పుతో, సహనముతో ప్రతిపక్షాల వారు ప్రభుత్వాన్ని తిడుతున్న తిట్లను విన్నాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—విమర్శలు.....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—విమర్శలు విన్నాము ఇప్పుడు ఏవయినా విమర్శలు ప్రతిపక్షాల మీదిక వస్తే వారు మధ్యన ఇంటర్ పీస్ కాకుండా ఇంటరప్ట్ చేయకుండా సహనముతో వినాలని మీ ద్వారా ప్రతిపక్ష నాయకులను ముకుళిత హస్తాలతో అర్థిస్తున్నాను. మరి నేను అనుకొన్నాను.—ఈ ప్రతిపక్ష అంతా కొత్త బులెట్సు తెచ్చి ఈ ప్రభుత్వాన్ని, ఈ హౌసు సభలో కాల్చి పారేస్తారేమోనని అనుకొన్నాను. కాని కొత్త బులెట్ ఒక్కటీకూడా తేలేక పోయారు. వారు కాల్చేసిన బులెట్సును, పేలేసిన తూటాలను జేబులో పెట్టు కొని వచ్చి వాటిల్ని తూటాలుగా లోడ్ చేసి ట్రిగ్గర్ లాగినారు. ఒక్క గుండు కూడా ఈ ప్రభుత్వం మీద పడలేదనిపించింది. ఎందు వల్ల అంటే అవి కాలి పోయిన తూటాలు. పేలే అవకాశం లేదు కాబట్టి చెప్పిందే చెపుతున్నారు. పునశ్చరణ చేస్తున్నారు. చర్వితచరణముగా మాట్లాడుతున్నారు. కాబట్టే అందులో పస లేకుండా పోయింది. పిండి పిండి పాచేసినటువంటి పిప్పిని వారు ఉపయోగించుకొంటున్నారు. మరి సారము లేనటువంటి పిప్పి .....

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—వారు రెవెన్యూ మినిస్టరుగారి మీద ఉపయోగించింది.....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— సహనము ఉండాలి, మధ్యతో మాట్లాడడం న్యాయముకాదు. దయచేసి కాస్త ఓపిక పట్టమని కోరుతున్నాను. మరి అభివృద్ధి గురించి; ఈ సంవత్సరం ఏమి అభివృద్ధి జరిగిందని అంటే ఒక విషయం చెప్పి వదిలేస్తాను. నాకు ఎవరినీ పొగిడే అలవాటు లేదు, ఉన్నది ఉన్నట్లుగా చెప్పే అలవాటు, అభివృద్ధి గురించి ఒక విషయం చెప్పదలచు కొన్నాను. వెంకటగిరితాలూకాలో రెండు ఫిర్కాలు నా నియోజకవర్గం వెంకటగిరిలో ఉన్నాయి. వెంకటగిరి తాలూకాలో ప్రతి నెల ఎసైన్‌మెంటు

రెవ్యూ కమిటీలు పెట్టినారు. సభ–కలక్టరు, తహసిల్దారు వచ్చే వారు. ఈ సంవత్సరములో 11 వేల ఎకరాలకు 'డి' ఫారమ్ పట్టాలు ఇవ్వకుంటే 'డి' ఫారమ్ పట్టాలు 11 వేల ఎకరాలకు హరిజనులకూ, గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి, వీకర్ సెక్షన్స్‌కి నేను ఇప్పించగలిగాను. ఒక కార్యకర్తగా ఒక శాసన సభ్యుడిగా మరి 72 కోఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీలు రిజిస్టరు చేయించి 65 చోట్ల ఇరిగేషన్ వెల్సును సాంక్షను చేయించుకో గలిగాము. మరి అవి చేయించుకోలేకపోతే మనలో ఉన్న అసమర్థతే కారణం అవుతుంది. అధికార మిషనరీతో చేతులు కలిపి పని చేసినట్లయితే ఏ కార్యాన్ని అయినా మనము తప్పకుండా సాధించుకుంటాము. సాధించుకున్నామనే దానికి ఉదాహరణగా మాత్రమే నేను ప్రస్తావించాను. రన్నింగ్ కామెంటరీ ఉండకూడదని మధ్యలో లేచి అరవకూడదని రూల్‌లో కూడ క్లియర్‌గా వున్నది. పితృమానులు ఘుచ్చలపల్లి సుందరయ్యగారు, మిత్రులు రాజ్వేశ్వరావుగారు 1962 నుంచి విడిపోయినారు. సి.పి ఐ. అండ్ సి. పి. ఎమ్ ఈనాడు ఈ భూమి దురాక్రమణ విషయంలో ఏకమైనారు. ఇతర విషయాలలో యిప్పుడు కూడ ఏకీభవించ లేదు. అంతర్జాతీయంగా గాని, భారతదేశ విషయాలలో, యితర సిద్ధాంతపరమైన విషయాలలో గాని ఏకీభవించలేనటువంటి వ్యక్తులు ఈ నాడు ఏకం అయినారు. గ్రామాలలో చిచ్చు రగులుకొంటున్నది. పెట్రోలు డబ్బామీద అగ్గిపుల్ల గీసి పారేయడం జరిగింది. దావానలమై దహించుకొని పోతున్నది. రైతుల మధ్య కూలీల మధ్య అగాధం పెరిగిపోతున్నది. రైతు కూలీ సామరస్యానికి విఘాతం కలుగుతూ వున్నది చట్టబద్ధంగా చేసుకొనేదానికి అవకాశం ఉండేటటువంటి సంఘటన. చట్టాన్ని ధిక్కరించాల్సిన అవసరం లేనటువంటి సంఘటన. ఏ భూస్వామి దగ్గరనో భూమి ఉన్నది అంటే ఫారం నం 6,7 లో నోటీసు యిప్పించండి. కో ఎసైన్‌మెంట్ రెవ్యూ కమిటీలో ఫారం నం 6,7 రెండు నోటీసులు యిచ్చిన తరువాత మూడురోజులలో ఎవిక్ట్ చేయించండి. బాగా ఉంటుంది. చట్టబద్ధమైన విషయం. లాండ్ సీలింగ్ విషయం ట్రిబ్యునల్‌లో అప్పీల్‌లో ఉంటే, హైకోర్టులో రివిజన్‌లో ఉండేటప్పుడు మీరు పోయి దురాక్రమణ చేస్తే ఆ కోర్టుకు ఏమి విలువ యిచ్చిన వ్యక్తులు అవుతారు? ట్రిబ్యునల్‌కు ఏమి విలువ యిచ్చిన వ్యక్తులు అవుతారు అని అడుగుతున్నాను. ఇప్పుడు కూడ మీరు ఎవరి భూమి ఆక్రమించారో ఒకసారి జ్ఞప్తి చేసుకోమని ప్రార్థిస్తున్నాను. సిన్నగాకి మొన్న సి. పి ఎమ్. జనతా పార్టీ ఏకంగా పోరాడి జనతా పార్టీలో ఉన్నటువంటి మధ్యతరగతి రైతాంగం అంతా జనతా పార్టీమీద ఉన్న మోజుతో సి. పి. ఎమ్, ను గెలిపించిన సంఘటనలు సందర్భాలు ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో కూడ జనతా సపోర్టుతో కనీసం దరిదాపులుగా అయినా కొంతమంది సి.పి.ఎమ్. కాండిడేట్స్ వచ్చారు. ఇప్పుడు లాండ్ గ్రాబింగ్ ఎవరి మీద పెట్టినారు అని అడుగుతున్నాను. ఎవరైతే సి.పి ఎమ్. ను సపోర్టు చేశారో, కోవూరు నియోజక వర్గంలో, ఆ రైతాంగం మీదనే దాడి చేశారు. జనతా మోజులో పడి సి.పి.ఎమ్.కు సహాయం రైతాంగంయిపుడు అనుకుంటున్నారు

ఆది భూతరాష్ట్రి కొగిలి. పొరపాటు పడ్డాము అనుకుంటు న్నారు. మాటి మాటికి భూస్వామి అని సంబోధిస్తున్నారు. ఇంకా భూస్వామి ఎక్కడున్నాడు అని అడుగుతున్నాను. లాండ్ సిలింగ్ పెట్టి భూమి కుటుంబాము. భూమి ఈనాడు సేద్యం చేయాలన్నా కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగిపోయింది. అక్కడున్నటువంటి జనతా ప్రభుత్వం నీరం దానికి సరైన ధర ఇవ్వలేక పోయింది. మార్కెట్ గ్ ఫెసిలిటి కల్పించలేక పోయింది. దానికి గోడౌన్స్ అయినా కట్టకట్టలేకపోయింది. అంతకుముందు ఇందిరాగాంధి ప్రభుత్వంలో ఉన్నటువంటి ధర కూడ లేనటువంటి పరిస్థితి వచ్చింది. నడ్డ ధర. రైతాంగం చితికి పోతున్నారు. గ్రామీణ ఆర్థిక పరిస్థితి స్తంభించి పోతున్నది భూగ్రాసితం అయిపోతున్నది. రూరల్ ఎకానమీ దెబ్బతింటున్నది. గ్రామీణ ఋణభారం పెరిగిపోతున్నది. ఈ పరిస్థితులలో భూస్వామి అంటున్నారు. ఏ భూస్వామి అస్సలేవాడు ఉన్నాడు అని మీరు అనుకుంటున్నారు. అస్సలు లేకుండా ఉండే భూస్వామిని చూపించగలరా? ఈ భూమిలో పేద లేక కామయ వస్త్రధారి అయి స్వాములు వారితోకలిసిపోతేమేలేమో అంటున్నాడు so called భూస్వామి. ఈ రైతును పెద్ద అరిస్టోక్రాట్‌గా, పెద్ద భూస్వామిగా చిత్రించి ఎందుకు చితకగొట్టి గ్రామీణ వాతావరణాన్ని కలుషితం చేస్తారని నేను అంటున్నాను. రాజకీయ స్వార్థానికి రైతు కూలీలను బలి చేయవద్దు. వారిద్దరి మధ్య రైతు మధ్య కూలీ మధ్య ఆఘాతం పెంచవద్దు. సామరస్యానికి ఆఘాతం కల్పించవద్దు అని విజ్ఞప్తి స్తున్నాను.

లా అండ్ ఆర్డర్ గురించి చెప్పారు. పొలిటికల్ కారణాలు పురస్కరించిన రాష్ట్రాలలో జరిగిన రెండు సంఘటనలు మీకు గుర్తు చేస్తాను. అటువంటి సంఘటన ఈ రాష్ట్రంలోనే కాదు ప్రపంచ చరిత్రలో ఎక్కడైనా జరిగిందా అనడానికి మచ్చుతునక. ఉదాహరణమాత్రమే. పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్షాలు పరిపాలించే రోజులలో ఒక్కుమ్మడిగా 10 వేల మంది పోలీసులు రాష్ట్ర శాసనసభలో ప్రవేశించి శాసనసభ్యులను, మంత్రులను, ముఖ్యమంత్రిని చితకగొట్టిన సంఘటన పశ్చిమ బెంగాలులో జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా జరిగిందా? అటువంటి సంఘటన? లేకుంటే ప్రపంచ ప్రజా స్వామ్య దేశాలలో ఎప్పుడైనా యిటువంటి సంఘటన జరిగిందా? అని నేను అంటున్నాను. లా అండ్ ఆర్డర్ దిగజారిపోయింది అంటున్నారు. ఎక్కడి కంపారిజన్? ఇంకో అతి ముఖ్యమైన విషయం చెపుతాను. మూక ఉన్మాదిగా శీల హరణ జరిగినటువంటి సంఘటన. పశ్చిమబెంగాల్‌లో మానస సరోవరం అనే చోట ఒక ప్రదర్శన జరుగుతూ ఉంటే గూండాలు ప్రవేశించి, అక్కడ సంసార స్త్రీలు, పురుషులు ఉన్నారు.

శ్రీ పి. సుందరయ్య:—ఇవి పచ్చి అబద్ధాలు.

Sri Nallapareddi Srinivasul Reddy:—I am not going to yield, Sir. Is it a point of order.

(interruptions)

Sri Nallapareddi Srinivasul Reddy:—My statement is a fact. I assure you, Sir. పెద్దలు జాతీయ నాయకుల శ్రేణికి చెందిన సుందరయ్యగారికి అంత అసత్యమాడడం న్యాయం కాదు. జాలయ నాయకుల కోవకు చెందిన వ్యక్తులు. ఏ పార్టీ వేరు చెప్పలేదు.

(శ్రీ పి. సుందరయ్య:—మీ పార్టీ గురించి చెప్పండి.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—వ్యక్తిపరంగా అన్నాను గాని పార్టీ పేరు చెప్పలేదు. జరిగిన యథార్థం చెప్పుతున్నాను.

(శ్రీ పి. సుందరయ్య:—పిచ్చి అబద్ధాలు చెబుతున్నారు.

(యింటరప్షన్స్)

Mr. Deputy Speaker:—I am sorry. Nothing will go on record except the speech of the Member to whom I have given permission to speak. You cannot interrupt like this.

(Interruptions)

Sri P. Sundaraiah:—He is telling cock and bull stories.

Sri K. Satyanarayana:—I challenge. Is it a fact?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—మానస సరోవరంలో జరిగిన సంఘటన. ఒక ప్రదర్శన జరుగుతూ ఉంటే అక్కడ స్త్రీలు పురుషులు కూర్చుని ఉంటే ఆ ప్రదర్శనాలయంలోకి గూండాలు ప్రవేశించారు. స్త్రీలను తరుము తున్నారు. భారతనారీమణులను తరుముతున్నారు, పొదలచాటున తరిమి వివస్త్రలను చేశారు. (యింటరప్షన్స్) అది జరిగింది. పత్రికలన్నీ ప్రకటించాయి.

(శ్రీ పి. సుందరయ్య:—పిచ్చికూతలు కూస్తున్నారు.

(యింటరప్షన్స్)

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—వివస్త్రలను చేశారు.

(శ్రీ పి. సుందరయ్య:—వారు ఆ మాటలు విరమించుకోవాలి.

(యింటరప్షన్స్)

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఆ నాడు జరిగిన సంఘటన. ఆ ఆర్తనాదాలు వారు వినలేదా అని అడుగుతున్నాను. 1.40 p.m.

(Interruptions)

Mr. Deputy Speaker:—As far as possible don't try to drag Assemblies.

Sri M. Venkaiah Naidu:—Point of order.

Mr. Deputy Speaker:—When I am giving a ruling there is no point of order. Don't try to drag the Assembly. Let us not drag any other Assembly functioning outside. If that is the case I will ...

(interruptions)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, కేంద్రప్రభుత్వం యీ రోజున ఆడలేక మద్దెల ఓటు అంటున్నది. తను చేయవలసిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలపై నెడుతున్నప్పుడు.....

(interruptions)

Mr. Deputy Speaker:—I said the proceedings of the other Assembly cannot be taken up here.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—కేంద్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి కంకరెంట్ లిస్టు అని ఒకటి ఉన్నది.....

Mr. Deputy Speaker:—I have given my ruling. You cannot drag on the Assembly proceedings here in this Assembly.

Sri P. Sundaraiah:—Are you going to expunge all those things or not?

Mr. Deputy Speaker:—I will see, if it is against the Assembly or the other House.

(interruptions)

(At this stage Sri K. Satyanarayana rose up to speak)

Mr. Deputy Speaker:—I have given my ruling Mr. Satyanarayana.

(interruptions)

Nothing will go on record except the speech of the Member who is speaking with the permission of the Chair.

(Sri P. Sundaraiah rose up to speak)

I have great respect for you. I have already given my ruling and you can't interrupt the member like this when I have given him permission. Will you co-operate with the Chair?

(interruptions)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, దేశమంతటా దిన పత్రికలలో ప్రముఖంగా వేసిన విషయాలే నేను చెప్పాను. ఆ పాయింట్ అయిపోయింది. నేను వేరే పాయింటుకు పోతున్నాను, వారు కూర్చుంటే బాగుంటుంది..

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— అధ్యక్షా, మీరు సెలవిచ్చినట్లుగా, ఇది గౌరవ సభ్యులు ప్రశాంతంగా జరుపుకుంటే బాగుంటుంది. అందుచేత, గౌ. శ్రీనివాసుల్ రెడ్డిగారు కూడా వేరే పాయింటుకు పోతున్నామంటున్నారు. కాబట్టి, మీరు చెప్పినట్లుగా ప్రశాంతంగా పోతే బాగుంటుందని నేను వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె) :—అధ్యక్షా, ఒక విషయం చెప్పాలి..

(నో నో-అని ట్రెజరీ బెంచెస్ నుండి చెక్కు మంది సభ్యులు)

Mr. Deputy Speaker :- Leader of the House has already appealed to you.

శ్రీ కె. సత్యనారాయణ :— ఇప్పుడు - ముఖ్యమంత్రిగారిని చితగ్గొట్టారు పోలీసులు - అని చారు అంటున్నారు. ఈజిట్ ఎఫాక్ట్?

Mr. Deputy Speaker: Mr Satyanarayana, your own members have made so many allegations, wild allegations and whether they are correct or not. .

(interruptions)

Sri K. Satyanarayana : - If we have made any allegations we are prepared to prove them.

Mr. Deputy Speaker:— It is a different matter. Did I not allow other people also ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన కరంట్ రెంట్ లిస్టులో అనేక సమస్యలున్నాయి. కరంట్ రెంట్ లిస్టులో వుండబడే— కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మీరు విమర్శించ వద్దు అని అంటే అది న్యాయంగా వుండదని, ఆలోచించమని నేను మనవి చేస్తున్నాను ఈనాడు కేంద్ర ప్రభుత్వం-ఆడలేక మద్దెల ఓటు అన్నట్లుగా— నిరుద్యోగ సమస్యను తీర్చలేకపోయినప్పటికి, ప్రైస్ రైజ్‌ను కంట్రోల్ చేయలేక పోయినప్పటికి, పారిశ్రామిక ప్రొడక్షన్ పడిపోతున్నప్పటికి, ఈనాడు సిమెంటుకు పూర్తిగా కొరత వచ్చినప్పటికి, వీవర్సు తయారుచేసిన హౌండ్‌లూమ్ స్టాక్సు అమ్ముకోలేని పరిస్థితులు ఉన్నప్పుడు. విదేశాలకు ఎక్స్‌పోర్టు చెయ్యలేని పరిస్థితులు ఉన్నప్పటికి, ఈనాడు ప్రతిపక్షం- ఈతప్పు అంతా కేంద్ర ప్రభుత్వానిది కాదు, రాష్ట్రప్రభుత్వానిది అనడం న్యాయం కాదని మీకు మనవి చేస్తున్నాను.

1-50 p.m.

ఈ రోజు ఒక విషయం చెప్పారు యిక్కడ, ఎవరో, ఫర్నిచర్ విషయం చెబుతూ, ఈ రోజు కేంద్రమంత్రి హెల్మాండెజ్ గారు రెండు నెలలకొకసారి కొన్ని లక్షల రూపాయల ఫర్నిచర్ ఇంటికి మారుస్తూవున్నారు. వున్న ఫర్నిచర్ పంపం చేసి, కొత్త ఫర్నిచర్ తెప్పించుకుంటున్నారు.....

Sri S. Jaipal Reddy:—Point of order. He is a seasoned parliamentarian. He is as much aware of the Rules of the Business as anyone of us. He can always attack the Central Government or its performance. He should not cast reflections on individuals who are occupying offices in Delhi. Therefore, I would appeal to Mr. Srinivasulreddy to withdraw that allegation or I request the Deputy Speaker.....

Mr. Deputy Speaker:—Let us not involve individuals who are not in a position to defend themselves here.

Sri S. Jaipal Reddy :—You kindly expunge if he does not withdraw.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—నేను అవినీతి ఆరోపణ ఏమీ చెయ్యలేదు. అవినీతి ఆరోపణ చేస్తే అనుకోవచ్చు. కంపారిజన్ చెప్పాను. నేను ఎవరిపైనా అవినీతి ఆరోపణ చెయ్యలేదు.

Sri S. Jaipal Reddy :—It is a reflection.

Mr. Deputy Speaker:—I have already given my ruling.

Sri S. Jaipal Reddy :—He must gracefully withdraw or you must expunge.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఇది అవినీతికి సంబంధించి కాదు, కంపారిజన్ మాత్రమే, అందులో కూడ పొరపాటు వున్నదని సీజన్డ్ పొలిటీషియన్ జైపాల్ రెడ్డిగారు కూడా అట్లా అంటే ఎట్లా?

Mr. Deputy Speaker:—If he has said anything against the rules he will definitely withdraw.

Sri S. Jaipal Reddy:—He must say that it is withdrawn. It certainly reflects.

Mr. Deputy Speaker :—I will go through the records.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—నేను 'షష్టిపూర్తి'ని ఎప్పుడూ సమర్థించలేదు. ఇప్పుడు కూడా సమర్థించడం లేదు. కాని ప్రతిపక్షం వారు తీవ్రంగా విమర్శించారు. కాని, ప్రతిపక్షంలో వుండే కొంతమంది నాయకులు—తమించండి, వారికి ఏమైనా బాధ కలిగితే—వాళ్లే పంచెలచాపులు కప్పి, వాళ్ళే ఆ కమిటీస్‌లో వుండి, ఆ కార్యక్రమం అంతా అయిందాక వుండి, ఇప్పుడు మీరంతా పొగిడారు, ఉత్సవాలు చేశారు అంటే—నేను పోయి పంచెలచాపులు కప్పలేదు, ఆ పార్టీలో వున్నప్పటికి, ఎందుకంటే నేను ఇష్టపడలేదు ఈ వైపు నుంచి కృష్ణదేవరాయలు అంటే—ఆ వైపు నుంచి మస్మర్థ మొలక అని కూడా పొగిడారు. అప్పుడు పొగిడి, పొగిడి ఇప్పుడు ఎందుకు విమర్శలు? లెట్ బైగాన్స్ బి బైగాన్స్, అందరం కలిసి పని చేసుకుందాము. జరిగినదంతా విస్మరిద్దాం. ఇటువంటిది రిపీట్ కానివ్వ వద్దని చెప్పవలసిన అవసరం కూడా వుంది. కొంతమంది తెలియక, నందిమాగధులు, వాగుడుతూ ఉంటారు వారిని ఖండించాలి, ఇటువంటిది మంచిది కాదని, అంతేగాని, దీనికి ప్రభుత్వాలు కూలిపోవాలని అభిలంచించడం, ప్రభుత్వం పడిపోవడం వరకూ పోగూడదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. జనార్దన ఠాకూరు గారు చరణ్ సింగ్ గారి ఎన్నిక గురించి ఒక చిన్న విషయం వ్రాసారు. అది చదివి వినిపిస్తాను— దేశంలో హరిజనులకు జరిగిన అత్యాచారాలు గురించి ఇది కొంచెం చెబుతుంది.

"In the 1957 elections, Chaudhuri Charan Singh escaped defeat in his own citadel of Chhaprauli by just a few hundred votes. One

of his contestants was a Harijan Must have been a queer fish to have had the temerity to challenge the "dictator." Soon after the elections, the Harijan was found murdered....

Interruptions from opposition

Sri S. Jaipal Reddy:—Point of Order.

(Interruptions from Treasury Benches)

Sri Nallapareddi Srinivasul Reddy:—"....and a number of Jats were allegedly involved in the case. The Government, however, withdrew the case after Charan Singh became the Home Minister of Utter Pradesh.

(Interruptions from Both Sides)

Sri S. Jaipal Reddy, Sir, Point of Order. No allegation may be made about people who are in high office. He is reading from local dailies. If I too read some thing from the newspapers, they will have to hang themselves.

Sri P. Govardhan Reddy (Munugode)— You read the newspapers number of times.

Sri S. Jaipal Reddy:—Newspapers are different. I am talking of magazines and books. The whole thing must be expunged. Our Education Minister Sri Venkatram Reddy read from my book. In the instant case, he is reading from the comment made by the commentator and that should not be taken into consideration.

(Interruptions)

We all know the Nagarwala case. Indira Gandhi was the murderer of Nagarawala but we never made any allegation against her. Indira Gandhi was responsible for the murder of laks of people in the emergency days. Therefore, such allegations which are made in the streets and which cannot be replied to by the concerned persons cannot be made here. But political criticisum can be made. Therefore, we will have the liberty of reading from news magazines which will be disastrous to the Treasury Benches. 2 00 p.m

Mr. Deputy Speaker:—That is not a Point of Order.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—నాది పాయంట్ ఆఫ్ ఆర్డర్ కాదు. తమరు అనుమతి ఇస్తే మనవిచేస్తాను. నిన్నటి నుంచి, అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభమైనప్పటినుంచి, చర్చలలో పాల్గొని వింటుంటే ఒక కామెంట్ చేస్తున్నాను. (ఇంటరప్షన్స్) నా హక్కు అది. ఈ సభలో సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేసి అన్ని పక్షాల వారు రాజకీయ విధానాలపై దృష్టికేంద్రీకృత

రించి చర్చించుకోవాలనే దృక్పథంతో చర్చలు జరిగాయి. ఆ దృక్పథంతోనే కొనసాగుతుందని అనుకున్నాము. చిన్న చిన్న వ్యక్తిగతమైన అనవసరమైన సమస్యలపైన గందరగోళానికి చర్చలు దిగజార్చవద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఒక వైపు భారత దేశం మొత్తం మీద భూమి పేదవారికి పంచి ఉత్తర ప్రదేశ్‌లో గ్రామ ప్రజలలో—(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:—How can you call it a Point of Order? You want to make a speech? I have not allowed. It is not relevant.

Sri Nallapreddi Srinivasul Reddy:—Sir, let me complete. 'Soon after the elections, the Harijan was murdered, and a number of Jats were allegedly involved in the case. The Government, however withdrew the case after Charan Singh became the Home Minister of Utter Pradesh..

Mr. Deputy Speaker:—Why do you read unnecessarily all these things? You can avoid this controversy.

Sri M. Venkaiah Naidu:—Sir, Point of Order. The other day when the Hon'ble Transport Minister referring to a letter supposed to have been an incriminating nature against Mr. M. Eranna M.L.A. this Member (Sri N. Srinivasul Reddy) said that under Rule 305 the Speaker must give prior permission to make any allegation. 305 of the Assembly Rules says: "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned.

Provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion tht such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

Now the Hon'ble Member s making a sweeping allegation against the Finance Minister and the Deputy Prime Minister of our Country He has taken prior permisson of the Chair before making such a statement?

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—వారు చదివిన మాటలు రికార్డులో నుంచి తీసివేయించాలి. లేకపోతే మేము అలా చేయము.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి:— చరణసింగ్‌గారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్నపుడు లాండ్ గ్రాబ్ గురించి చెప్పిన సెంసెన్స్ దీనిలో కొచ్చేషన్‌లో వుంది.

"I hope they (the agitators) will not grumble, if their venture does not prove to be a picnic, or if they do not find the jails places of comfortable living that they have become since the advent of Independence." What he obviously meant was that he was going to restore the conditions prevailing in jails during the British days, and reintroduce the tortures then practised.

లాండ్ గ్రాబ్ చేస్తే జైలులో పెడతాము అది కూడ చదివి వినిపిస్తాను.

ప్రతిపక్ష సభ్యులు :—నో, నో, నో.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అయితే పుస్తకము మూసివేసి చెబుతాను. లాండ్ గ్రాబర్స్‌ని జైలులో పెడతాను అని ఆనాడు లాండ్ గ్రాబ్ ఉద్యమాన్ని వ్యతిరేకించిన చరణ్ సింగ్ గారి జనతాపార్టీతో ఏకమై లాండ్ గ్రాబ్ ఉద్యమాన్ని నడిపేవారు అవిశ్వాస తీర్మానమును యిక్కడ పెట్టారు. ఆ తీర్మానమును ప్రోసిపేయాలని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(Mr. Speaker in the Chair)

Sri S. Jaipal Reddy: - Sir, I am on a point of Order.

(Interruptions)

Mr. Speaker :— Yes. What is your Point of Order ?

Sri S Jaipal Reddy :— My point of Order is Sub-Rule (v) o. Rule 304 of Procedure and Conduct of Business in the A.P Legislative Assembly says : "A Member while Speaking shall not reflect upon the conduct of persons in high authority unless the discussion is based on a substantive motion drawn in proper terms".

Sri Paladugu Venkat Rao :—Heavens will not fall.. ..

Sri S. Jaipal Reddy :—Heavens did not fall when two lakhs of people were put in jail. You can only fall on earth. You never rise to Heaven.

Sir, some body can quote from the letter of the person in authority. But if the comment made by the other person on that letter derogate the prestige of the person (the author of the letter) that should not be read.

Sri M. Venkaiah Naidu :—Point of Order. Yesterday when Sri Jaipal Reddy was speaking, the Honourable Member raised a Point of Order without previous permission of the Speaker. Can he raise.

304 ప్రకారము కాని, 305 ప్రకారం గాని భారతదేశ ఆర్థికమంత్రిగా వున్న, గౌరవనీయమైన పదవిలో వున్న చరణసింగ్ గారి వ్యక్తిత్వాన్ని గురించి గౌరవ ప్రవత్తులను గురించి శ్రీనివాసుల్ రెడ్డిగారు ఎక్కడో ఒక పుస్తకమునుంచి ఎవరో వ్రాసిన విషయాలను చదవడం ద్వారా, భారతదేశ ఉప ప్రధాని పదవికి అగౌరవాన్ని ఆపాదించే ప్రతిపాదన చేశారు. కాబట్టి దానిని రికార్డు నుంచి

తీసి వేయాలని మనవిచేస్తున్నాను. పుస్తకాలలోనుంచి చదువచ్చు అని రూలింగ్ తమరు యిస్తే నేను దానిని కాదనడములేదు. శ్రీనివాసుల్ రెడ్డిగారి ఎలిగేషన్స్ ఎలావున్నాయి అంటే రోటిసుంచి బయట ఈ ఇన్సిడెంట్సు గురించి, రాష్ట్ర ప్రభుత్వం గురించి కరపత్రాలు, పేపర్స్, పీక్షిస్, పుస్తకాలలో వ్రాసిన విషయాలను రాష్ట్ర శాసనసభలో చదివే పరిస్థితి వస్తుంది అందుకని తమరు దీనిపై రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను

Mr. Speaker :— Do you want the debate or you want pandemonium in the House.

డా. యం. చెన్నారెడ్డి : — గౌరవ ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాలను మనము జాగ్రత్తగా ఆలోచిస్తే వారు చెప్పింది నేను అర్థముచేసుకున్నది సరి అయితే చరణసింగ్‌గారు గాని, ఇంకా ఎవ్వరూ గాని అన్న లెటర్, చదివితే ఎవరికి ఆక్షేపణ లేదు. వారిని ఎవరో వ్యాఖ్యానము చేసిన మాటలు చెప్పడంసబబా అని వారు చెప్పినట్లు నేను అర్థము చేసుకున్నాను. గౌరవ సభ్యులు శ్రీనివాసుల్ రెడ్డిగారు చరణసింగ్ గారు లాండ్ గ్రాబ్ మీద ఉన్న అభిప్రాయాన్ని చదివారు వ్యాఖ్యానము యివరులది శ్రీనివాసుల్ రెడ్డిగారిని కోరుతున్నాను. మీతో మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని మీరు పరిశీలించండి. చరణసింగ్‌గారు లాండ్ గ్రాబ్ పైన చెప్పారు అన్నంతవరకు ఎవ్వరికీ అభ్యంతరం లేదు, చరణసింగ్ గారిగురించి ఇక్కడ కోట్ చేయబడిం . అలు నా ఉపన్యాసములో చెప్పదల చుకున్నాను. ఇప్పుడు ఉనవసరమైనా చిక్కువచ్చినదేదో వచ్చింది. చరణసింగ్ గారు జనతాపార్టీ నాయకులు. అయనను ఏదో గొప్ప పట్టాలనే ఉద్దేశ్యము కాదు. He is an authority an experienced man and he knows about the land movement. He knows the Birth Day Celebrations also అనే ఉద్దేశ్యముతో నేషన్‌లోనే పెద్ద మనిషిగా వారిని కోట్ చేసి చెప్పారు. దానికి వారికి ఆక్షేపణ లేదనుకొంటాను మీరు దయచేసి రికార్డు చూడండి. మీరు ఏమైనా నిర్ణయం చేయండి.

Mr. Speaker ;—I will certainly go into the proceedings and give my ruling to-morrow. I request the press, till I give my ruling, not to publish this thing in the press.

2-10 p.m. Sri Nallapareddy Srinivsul Reddy ;—Sir, Point of Order

Sri Poola Subbaiah :—Sir, my Point of order is earlier than the Hon'ble Members Therefore, I must be given a chance. గత ఎసంబ్లిలో కూడా ఇటువంటి చర్చ జరిగింది. ప్రధానమంత్రిపై గాని, డెప్యూటీ ప్రధానమంత్రిపై కాని ఇటువంటి డిఫమేటరీ మేటర్స్ చెబితే వారు సమాధానం చెప్పుకోటానికి అవకాశం లేదు కనుక అటువంటి విషయాలు చెప్పకూడదని రూలింగు వుంది అది ఎందుకు పాటించడంలేదని అడుగుతున్నాను. There was a ruling.

Mr. Speaker :—That is why you need not tell me at length.As I told you, I wanted to see the whole record and therefore I will give the ruling to-morow. All of you please resum your seats.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, తమరు రేపు రూలింగ్ ఇస్తాను, అంతవరకూ ప్రెస్ వాళ్ళని వేయవద్దు అన్నారు తమరు వున్న పరిధిలో ఇక్కడ సభ్యులు తమ ఆధీనంలో వున్నారు. ప్రెస్ వారికి అవిధమైన ఆదేశం ఇవ్వడం అంటే కొత్త ప్రిసిడెంట్ క్రియేట్ చేసినట్లు అవుతుంది. అది న్యాయం కాదు. ఇప్పటివరకూ ఆ చైర్ నుండి ఏ స్పీకరు కూడా ప్రెస్‌ను కాని, ప్రపంచాన్ని కాని ఆజ్ఞాపించి వుండలేదు.....

మిస్టర్ స్పీకర్ .—నేను రికార్డు చూసిన తరువాత .. I will give my ruling. Suppose, to-morrow I come to a conclusion that it is not parliamentary..

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—స్పీకర్ క్స్‌పంజ్ చేశారని మరునాడు పత్రికలలో వేస్తారు. లెట్ ఇట్ బి ఇన్‌టు ది ప్రెస్ ఈ నిబంధన పెట్ట కూడదు.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడువేయడం ఎందుకు, తరువాత ఎక్స్‌పంజ్ చేశానని చెప్పడం ఎందుకు? అదంతా అనవసరం కదా. If I say that the point of order is not in order, then they will publish the whole thing to-morrow.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :— స్పెసిఫిక్ ఎలిగేషన్స్ లేకుండా, తమ ప్రయర్ పర్మిషన్ లేకుండా చేసిన ఎలిగేషన్స్ చెల్లవు అని మీరు చెప్పిన తరువాత గౌరవసభ్యులు ముఖ్యమంత్రిమీది, చేసిన అభూత కల్పనలు, అబద్ధ ఆరోపణలు రికార్డు నుండి తొలగించాలని కోరుతున్నాను.

Sri P. Sundaraiah ;—Sir, let us take a stand.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, రెండు రోజుల నుండి జరుగుతున్న చర్చలలో వచ్చిన చాలా విషయాల గురించి ఇప్పుడు సమాధానం చెప్పడం సాధ్యమే కాని సమయ లేక, చాలామంది భోజనాలకు పోవాలనుకుంటున్న సమయంలో చర్చ త్వరగా ముగించవలసిన పరిస్థితి వచ్చింది. కనుక కొన్ని ముఖ్య విషయాలకు మాత్రం సమాధానం చెబుతాను. గౌరవ సభ్యులు ఓపికతో ఆటంకపరిచకుండే ఒక అరగంటలోనే ముగించాలని అనుకుంటున్నాను

అధ్యక్షా, చర్చలలో సభ్యులు అనేక విషయాలు చెప్పారు. ప్రభుత్వం పైన, వ్యక్తిగతంగా నా పైన మాట్లాడారు. అవిశ్వాస తీర్మానం అనేది డెమోక్రటీస్ ట్రెడిషన్స్‌లో మొదటినుండి వస్తున్నదే. అన్ని దేశాలలో, అన్ని పార్లమెంట్‌లలో ఇది వున్నది అందువల్ల అవిశ్వాస తీర్మానంపై గౌరవసభ్యులు వాడిన పెద్ద మాటలు కోపంగా, తాపంగా చెప్పిన మాటలకు బాధ పడవలసిన అగత్యం లేదని మనవి చేస్తున్నాను. సమిష్టిగా రాష్ట్ర బాధ్యతను నిర్వహించే బాధ్యత మనపై వుంది. రాజేశ్వరరావుగారు చక్కగా మాట్లాడారు. రాజకీయ ధోరణిలో చర్చించుకునే ముందు పరిస్థితి బాగు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. నా పుట్టుపూర్తి గురించి మూల చర్చలలో వచ్చింది. పుట్టుపూర్తివల్ల

మాకు కావలసిన మసాలా దొరికిందని అప్పుడే కొందరు అన్నారు. అంటే వారికి మెటీరియల్ దొరికిందని వారు అభిప్రాయపడ్డారు. ఆ మేటర్ బాగా ఉపయోగ పడుతున్నది. నేను ఇక్కడ కౌన్సిల్‌లో కూడా ఇదివరకే చెప్పాను. ఎడ్యుకేషన్ మినిష్టరుగారు చదివిన ఉత్తరం గురించి వచ్చింది. రాజకీయ పార్టీలు విమర్శించినంత మాత్రాన, కొన్ని భేధాభిప్రాయాలు వున్నంత మాత్రాన ఎవరైనా కోపంతో, చిన్నపరచాలనే ఉద్దేశంతో చేసినా బాధ పడకూడదనుకునే వారిలో నేను ఒకడ్ని. నేను తప్పుచేస్తే చేయవచ్చు. బాధ్యతతో సమిష్టిగా మొత్తం దేశ వ్యవహారాలను దృష్టిలో పెట్టుకోవాలి. అక్కడ వారికి కూడా బ్రహ్మాండంగా జరిగింది. ఎందుకు జరిగింది. ఎట్లా వారు డబ్బు తెచ్చుకున్నారు అని నేను ఇప్పుడు కాని, ఎప్పుడు కాని ప్రశ్నించటానికి తయారుగా లేను But spontaneous and affectionate love for me అని మాత్రం చెబుతున్నాను. నేను విశ్వాసం సంపాదించుకోలేదని ప్రచారం చేశారు ఆ ప్రచారం నిజం కాదు. నేను అందరితో కలిసి వీలైనంతవరకూ జాగ్రత్తగా దేశానికి ఉపయోగపడే పద్ధతిగా సేవచేయడానికి ప్రయత్నిస్తున్నాను. నాలో లోపం లేదని అనను, కాని వారు చెప్పిన లోపాలు లేవు. ఎం ఎల్.ఏ లను కలుసుకోను అన్నారు. అధ్యక్షా, ఇక్కడ చూస్తూనే వుంటారు. సప్లిమెంటరీ ప్రశ్నలకుసమాధానం చెబుతున్నప్పుడు కూడా ఆ ప్రక్క వారూ, ఈ ప్రక్క వారూ కూడా వచ్చి నాతో ఇక్కడ మాట్లాడుతూ వుంటారు. ఇంటిలో, ఆఫీసులో రాత్రి 2, 3 గంటల వరకూ సభ్యులు కలుస్తూ వుంటారు. నేను ఎక్కువగా బయటకు పోను. హైదరాబాదులో వున్నప్పుడు కలుస్తూనే వుంటాను. నాకో అప్రదిష్ట వుంది ఎప్పుడూ పది, ఇరవై మందిని చుట్టూ కూర్చోపెట్టుకంటానని, జైపాల్ రెడ్డిగారంటే నాకు అభిమానం, నా అనుభవాల గురించి వారు చెప్పారు. వారు మా ఇంటికి ఎన్నో టీ ఇచ్చి, భోజనం పెట్టి వారి కలహాలు తీసుకుంటాను. I accept him as a part and parcel of the House and the whole State. Similarly Iwant to improve this State, not for my own sake, not even for just my party"s sake .. నాకూ పార్టీ వుంది. బాధ్యతతో రాజ్యం చేస్తున్నాము, ఇందిరాగాంధిని గౌరవిస్తున్నాము. నేను ఆ విధంగానే పని చేయటానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను. నా షష్టిపూర్తి విషయం రాజ్యసభలో, లోక్‌సభలో వచ్చినందుకు కృతజ్ఞత తెలపాలి. ఇక్కడ మహిళాసభ్యురాలు ఒకరు రెండు లక్షల బంగారం నీరు ప్రవాహమంటూ ఏదో చెప్పారు. ఆ బంగారం ఏమిటో కాని నేను బలవలేదు. కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ జుల్‌ఫకర్ చక్కని మాట చెప్పారు. "I am one of the few people in the country who submit the Income-tax returns and assessments regularly, and I am a March-Assessee.. మార్చి కాకపోయినా జూన్‌వరకూ రిటరన్స్ ఇస్తాను. నాకు ఏదో అదనంగా డబ్బు వచ్చిందన్నారు, నాకు యిబ్బంది వచ్చిందేమంటే,

2-20 p m గౌరవంగా మర్యాదగా నేను చెబితే శోభించకపోవచ్చు, చరణ్ సింగుగారు చెప్పినటువంటి మాటల్లో అనుమతి యిస్తే చెబుతాను. ఎఫెక్టునేట్ అండ్ స్పాంటేనియస్ అవి. ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష సభ్యులు కూడా-నేను హేళనగా చెప్పడం కాదు-చాలా సిన్సియర్‌గా అనాడు వారు ఎప్రిషియేట్ చేసి చేశారు.

ఒకసారి హౌస్‌లో చెప్పింది గుర్తుకు తెస్తున్నాను. వారి రిపర్కిజ్ షేటిఫ్స్ వుంటేనే నేను యిందులోకి వస్తానని చెప్పారు. ఉదాహరణకు పుత్తూరు వెళ్లాను. చెంగారెడ్డిగారు మా పార్టీ సభ్యులు రమ్మన్నారు. నేను అక్కడికి వెళ్ళుతానని ఒప్పుకున్నాను. ఒప్పుకున్న తరువాత గౌరవనీయ సభ్యులు సిద్ధయ్యగారు నాకు కొలిగ్రాం యిచ్చారు. ఈ చెంగారెడ్డిగారు నా ఏరియాలోకి వచ్చి నాకు సంబంధం లేకుండా చేస్తున్నారనే మాట నాకు బాధ కలిగింది, యింకొకసారి అయితే బాధ కలగకపోవచ్చు. పర్సనల్ పాలిటిక్స్ చూడడానికి ప్రయత్నం చేయకూడదు. రాజకీయాలు నాటి అంతట అవే కార్యక్రమాలతోపాటు రావాలి. అనుగడుగున రాజకీయాలు చెబితే రాజకీయాలకు దూరం అయిపోతామనే భయం కలవాళ్ళలో నేను ఒకడిని. 30, 40 సంవత్సరాల అనుభవములో నేర్చుకున్నాను. అప్పుడు వారికి కొలిగ్రాం యిచ్చాను వారికి యిస్తే సరిపోతుందో లేదోనని కలక్టరుకు యిచ్చాను అది సరిపోతుందో లేదోనని చెంగారెడ్డిగారికి యిచ్చాను I want all of you to work together and then only my coming will be a fine purpose చాలా ధైర్యంగా యిచ్చారు, పోయినసారి చెప్పినట్లు వారు యిచ్చారు గాబట్టి షష్టిపూర్తి ఉత్సవాలు బాగా వున్నవి లేకపోతే కావు అనే మాట కాదు. శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లు వారికి షష్టిపూర్తి నచ్చదు, వారు యిష్టపడరు, వారు ధోవతులు శాల్వాలు కప్పలేదు, అయినా జరిపించడానికి ఎవరికి అవకాశాలు వుంటే వారు జరుపుకుంటే పర్వాలేదు అన్నారు. అయినా జుల్ఫీకారుగారు చెప్పినమాట తరువాత మళ్ళీ మాట్లాడుకుంటే బాగుండదేమోనని మనవి చేస్తున్నాను.

ఇక రెండు మూడు స్థూలమైనటువంటి విషయాలు గౌరవసభ్యులు చెప్పారు. ఇంతవరకు యీ పక్కనుండి మాట్లాడినటువంటి గౌరవ సభ్యులు చాలా విషయాలు స్పష్టపరిచారు. నిజం చెప్పాలంటే తిరిగి చెప్పవలసిన అవసరం లేదు. కాని కొంతమందికి తృప్తి కలిగినట్లు లేదు. తృప్తిపరిచే బాధ్యత నాకు వుంది. ఈ హౌస్‌ను గౌరవిస్తాను, హౌస్ భావాలను గుర్తు పెట్టుకుంటాను, గుర్తు పెట్టుకొని జనం మధ్యలో పుండాలని, వుండి పెరగాలని వెరిగి మీరు మేము కలసి ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష వుంది గాబట్టి తిరిగి మీ అనుమతితో క్లుప్తంగా చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

ఉదాహరణకు జయపాల్ రెడ్డిగారు చెప్పిన మాట ఆనాడు వీరప్పగారు పెట్టిన కాగితాలలో కమీషనరుకు సంబంధించిన కాగితాలు లేవని చెప్పారు. ఆ కాగితాలు వుంటే తగాదా లేదని యిది ఆఫ్టర్ థాట్ అన్నారు.మిగతా చెప్పిన మాటలతో ఏకీభవిస్తూ ఆఫ్టర్ థాట్ కాదు, రెగ్యులర్ ఫైలులో వుంది మీరు అనుమతి యిస్తే ఆ పోర్షన్ చదువుతాను. ఆఫ్టర్ థాట్ అనే విధంగా చూడకుండా సమగ్రమైన దృష్టితో చూడాలి. మిగతా విషయాలు చెప్పకుండా ఒకటి మాత్రం చెబుతాను.

The same evening, the Commissioner of Civil Supplies held a meeting on 7th October with the hoteliers, where at the Inspector -

General of police, Commissioner of Police, Dy. Inspector-General ot Police; Intelligence Deputy Inspector General of Police, Joinl Secretery (Political), Collector of Hyderabad and the additiona Superintendent of Police, Vigilance-Cell were present.

"During the discussions it was agreed that further discussions will be held with all the hoteliers and that in the mean while they would not proceed ...against and in respect of the cases field already, long adjournment obtained. It was also made clear to them that there was no question of suspending order and that the difficulties expreessed both in compliance with the provisions of the orders will be considered and till such time they might differ with the closure of the hotels. The hoteliers agreed and accordingly withdrew the proposals to close the hotels from 7-10-78 It was also decided in the said meeting that further discussions with the hoteliers would be held on 27th by the Commissioner, Civil Supplies.. In view of the above, the collectors were informed over phone on 7-10-78 and 12-1-78 to go slow with the implementation of the orders. This was only with a view to averting the threatened strike. ఇది క్రక్స్ ఆఫ్ ది ప్రాబ్లం. ఆనాడు హోటలీయర్స్ని వ్యవహారం జరిగిందంటిది మనవి చేశాను. రెండవ విషయం. బ్రిడ్జి గురించి చెప్పారు. లోయస్ట్ టెండరు ఒకటి వుంది. టెండరు కమిటీలో చీఫ్ యింజనీరు, ఆయనే యీ మాట చెప్పారు. తరువాత ఏమి జరిగింది? ఎందుకుజరిగిందంటే సత్యనారాయణరెడ్డిగారు అనే స్నేహితులు వున్నారు, నాకు చాలా మంది స్నేహితులు వున్నారు. నిన్న నా ప్రక్కన వచ్చి రంగు పూసుకొని వున్న ఫోటోలో ఎవరు చూశారో ఆయన సత్యనారాయణరెడ్డి అనుకున్నా లేదో నాకు తెలియదు. సెప్టెంబరు 28.9.78 నాడు చెప్పిన మాట. ఆ సెక్రటరీ నటరాజ్. ఆయనకు మా ఆఫీసర్సులో చాలా గట్టిగా యిండిపెండెంటుగా వ్యవహారం చేస్తాడనే ప్రతిష్ట ఉంది మంచి ఆఫీసరు He said "I have gone through the papers, including the report of the Committee of the Chief Engineers The Committee has recommended that the first lowest negotiated tender of Sri Syed Musa Khadri for Rs. 56,27,237 was to be accepted, provided he is willing to abide by the original provisions of H.I.T. conditions". At para 16 of his report, the Joint Secretary has mentioned "that it is true that Sri Musa Khadri has not executed the work when it was entrusted to him in 1974. His Earnest Money Deposit was confiscated and that was refunded to him on humanitarian grounds. The Committee of Chief Engineers say, that there is no specific clause either in Chit tender notice or HIT conditions, for disqualifying the provisions of tenderer, and opined that considering the background, it is not desirable to entrust such a major project work of this magnitude to this contractor. Altough there is some risk of the talks going on to recall the tenders I feel that this is a fit case for such a recall. For one thing, the Committee of the Chief Engineers

have said that the tender of Sri Musa Khadri may be accepted, provided he is now willing to abide by the HIT conditions. This is not a desirable offer to me. If we give one such concession to the contractor, simular fresh other things in other spheres may be warranted in the case of the competing contractors. If a recall is suggested there and in the fresh tender notice, some mistakes were previously committed, namely, failure to indicate the varying specifications. etc., should be avoided' అంతేగాదు. మన రాష్ట్రములో చాలా చక్కని అందరి విశ్వాసం పొందినటు వంటి వారు—మిగతా వారు తక్కువ అని గాదు—ఫైనాన్స్ సెక్రటరీ కూడా యీ విషయం పరిశీలన చేశారు. ఆయన ఏమన్నారంటే "This is dificult decision, where three Chief Engineers have recommended the lowest tenderer, but the Chief Engineer Public Health, (because he is the concerned man, and the Chief Engineer, Public Health is incharge of the project and other things of the Municipal Corporation) has no confidence in him (ie., Sri Musa Khadri) due to his previous performance. The risk is increasing if there is a recall of the tenders but under the circumstances, I agree with the Secretary" యీ రెండు అయిన తరువాత ఫైలు సర్క్యులేట్ అయినప్పుడు నేను ఎగ్రీ అయినాను.

ఇక లా అండ్ ఆర్డరు గురించి గౌరవ సభ్యులు చెప్పారు. నేను తప్పించుకోవడం లేదు సంవత్సరములో అప్పుడప్పుడు, అందులోను అసెంబ్లీ జరుగుతూ వుండే సమయంలో ఏది జరిగినా మన వద్దకు వస్తుంది. గౌరవ సభ్యులు అటు ప్రక్కగాని యిటు ప్రక్కగాని చెప్పవచ్చు. మొన్న ఏదో సత్య జరిగితే యిటుప్రక్కనుండి కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు. మేము ఏమి చెప్పకుండా ప్రశాంతంగా అంతా జరిగిపోతుందని చెప్పేటటువంటి మాట కాదు. అటువంటి విషయాన్ని not in comparision and not to run down any other State. They have no business, and I am very clear about it. ఏ మెంబరుకు అయినా బాధ కలిగితే ఆ బాధలో నేను షేర్ చేస్తాను. ఒక్కొక్కసారి మనం చేస్తున్నది కంపేర్ చేసుకొని చెప్పడానికి ఆలోచించడానికి ఉపయోగపడుతుంది గాని Not that to show we are better than those or inferior to those... అనేటటువంటి మాట కాదు. దేశములో మన ప్రభుత్వం వుంది, ఆ ప్రభుత్వం ఏ విధంగా జరుగుతుందో తెలుసు. అసెంబ్లీలో అందరు వస్తున్నారంటారు. అసెంబ్లీలో ఎవరు వచ్చినా మీ డోర్సు ఓపెన్, మా డోర్స్ క్లోజ్ వున్నా ఓపెన్ అయిపోతున్నాయి. మీ వద్దకు అయిదుగురు వస్తారు, నావద్దకు 50 మంది స్తారు. ప్రతిపక్ష నాయకులు వచ్చి కలుస్తూ ఉంటారు, మాట్లాడుతూ ఉంటారు. 2-30 p. m.

ఇది పొరపాటు అవుతుందా, ఇదిమంచిదా? ప్రెషర్ టాక్టిస్ ఈనాడు దేశంలో ఈ సమస్యలన్ని పరిష్కారం చేసేమార్గం మంచిదా? అయితే మేము ఏమి చేయగలేదు, మొద్దుబారిపోయాము, పనికిరాకుండా ఉన్నాము అని చెప్పడం భావ్యంగా లేదు. మేముకవి టీలు పెట్టి చర్చించడానికి తయారు అయినాము. బడ్జెటు డిస్కషన్ ఈవిధంగా కాకుండా కమిటీలను ఏర్పాటు చేసి డిస్కస్ చేద్దామని అనుకున్నాము. కన్సల్టేటీవ్ కమిటిలు మనం పెట్టుకున్నాము నా ప్రభుత్వము కాని నా ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులు కాని ఈ పక్షంలో ఉన్న సభ్యులు కాని ఇటువంటి అన్ని విషయాలలో ఇంటర్ ఎక్ఛేంజి చేసుకొనుటకు, డిసైయిడ్డుగా డిస్కషను చేసుకొని మాట్లాడుకొనడానికి మేము తయారు. 20 కోట్ల రూపాయల బాధ్యత మేము తీసుకుంటే ఈనాడు ఇది చేస్తామని ఆశాపడ చేస్తున్నారు. వారు ఎన్నోసార్లు కలిసారు. కొన్ని మాసాల క్రితం నవంబరు ఫస్టుకు వైట్ గిఫ్ట్‌గా ఇవ్వాలని అన్నారు. 60 సంవత్సరాలకు సర్వీసు కాలాన్ని పొడగించమని వారు అంతా వచ్చి ప్రభుత్వానికి చెబితే మరునాడు క్యాబినెట్ మీటింగు ఉంది అని చెప్పాను. నేను ఈవిధంగా ఇన్ని వ్యవహారాలు స్పష్టంగా చెప్పాను. వెంకయ్యనాయుడుగారికి, పెద్దలకు నామీద, నా ఆలోచనమీద, నా యాటిట్యూడ్ టువర్డ్సు ఇంటిగ్రేషను మీద విశ్వాసం కలగడం లేదంటే అది తప్పు వారిది కాదు. ఎక్కడో నా లోపం ఉన్నట్లు ఉంది. ఆ లోపాన్ని ఎప్పుడైనా మరింత తీవ్రంగా పరిశీలన చేయించి కోపంగా చెబితే మాత్రం కాదు స్నేహపూర్వకంగా వారు ఏదైనా చెప్పగలిగితే వారి నేను పిలిపించుకొంటాను. లేదా వారు నన్ను భోజనానికి పిలిస్తే నేను పోతాను. మాట్లాడుదాము. నేను ఈ వేదికపైన కూర్చొని ఇంటిగ్రేషనుకు కాకుండా సెపరేషను కోసం ప్రయత్నం చేసేటటువంటి, కుట్రచేసేటటువంటి మనిషిని కాను. నా బలహీనతే అది. I am a frank man—I suffered from frankness and outspokenness and I am proud of it and I will continue to keep the pride—శ్రీ వెంకయ్యనాయుడుగారు నన్ను కలిసినప్పుడు ఆప్యాయతగా మాట్లాడుతాడు నేను చాలా మంచివాడినని నాతో చెబుతాడు, మిత్రులతో చెబుతాడు. అయినా ఆయనకు ఇంత కోపం ఎందుకు కలిగించానో, ఎన్.జి.ఓ.ల అసోసియేషనువారు నన్నుఅడిగినప్పుడు నేను స్పష్టంగా చెప్పాను. "I will place it before the Cabinet because this is not a simple question". That is what I said ఆ రాత్రే వారితో డిస్కస్ చేసాము. మూడు రాత్రుళ్లు ఒంటిగంట, రెండు గంటలవరకు కూర్చున్నాము. నాకు దర్బారు అలవాటులు ఏమీ లేవు. రాత్రిళ్ళు రంగు వేసే అలవాటు ఇప్పటికి రాలేదు. వేస్తే బాగుండేది, సుఖంగా వానికి ఒకసారి బొంబాయి పోయి, 15 రోజులకు ఒకసారి మద్రాసు పోయి హాయిగా తిరుగుతూ ఉండేవాడినేమో. అలాగ తిరిగే ముఖ్యమంత్రిలు ఉన్నారు. అంత అంటుకొని, ముట్టుకొని కూర్చుంటే నామీద ఈ మాటలు చెబుతున్నారు. కలవలేదని అంటున్నారు. దయచేసి ఈ హౌసు అయినా నన్ను ఆశీర్వదించమని కోరుతున్నాను. నేను ఈరన్న విషయం గురించి చెప్పాను. I am as much a man of this side as of that side of the House as long as I have the position of the Leader of the House. మేము చేస్తున్నాము. ఫెయిల్యూర్సు

లేవని నేను చెప్పడం లేదు నేను చూడలేదని అంటున్నారు. అరోజున క్యాబినెట్‌లో పెట్టాము. హైకోర్టు జస్టిస్టరుగారు, రెవిన్యూ మినిస్టరుగారు ఆ కాగితం నాకు ఇచ్చారు. వారు ఒక రోజున లంచ్ డిమాన్‌స్ట్రేషను చేస్తూ ఉంటే ఆ సమయంలో నేను షేక్ అబ్దుల్లాగారు కలిసి గ్రీన్‌లాండ్సుకు పోతున్నాము. అప్పుడు షేక్ అబ్దుల్లాగారిని భోజనానికి పిలచాను. మేము వెళుతున్నప్పుడు వారు కేకలు వేస్తూ ఉంటే నేను దిగివచ్చి టాప్ చేసాను. మరునాడు చెప్పాను. As long as I am Chief Minister, I will treat them as my children and as members of my family. You have given me this privilege of leading this family and having that pride, of leading the family of the entire members of the House elected by the people. ఆనాడు కూడా వాళ్లో, వాళ్లో చెప్పాను. కలుసున్నాము, అన్ని ఉన్నాయి. అయితే ఇటువంటి విషయాలలో జాయింటు కౌన్సిల్ ఆఫ్ యాక్షను ఉంది. ఈ జాయింటు కౌన్సిల్ ఆఫ్ యాక్షన్‌వారు ఆలోచించాలి. ఏ సమస్య అయినా మామూలుగా సంసార వ్యవహారాలు జరిగినట్లు జరగాలి కదా. సంసార వ్యవహారాలలో కూడా మీ కొడుకు మిమ్ములను ఏమైనా అడగాలంటే ముందు తల్లిని అడిగి మీతో ఒక మాట చెప్పించుకుంటాడు. వెంకయ్యనాయుడుగారికి అంత అనుభవం లేకపోవచ్చు. అయిన కొడుకులు చిన్నగా ఉండిఉండవచ్చు. ఆయనను అడిగేవారు లేకపోవచ్చు, అధ్యక్షా, మీకు పిల్లలు ఉన్నారు. తమకు అనుభవం ఉంది. ముందు తల్లిని అడుగుతాడు, తల్లిచేత చెప్పించి మెల్లగా నచ్చచెప్పే ప్రయత్నం ఉంటుంది. నేను నీరుగా ఈ నిధియాలలో 26,27 కోట్ల రూపాయలు ఇచ్చిన తరువాత వారు క్వశ్చన్ చేస్తాము అంటున్నారు. ఇవ్వకపోతే ఇప్పుడు క్వశ్చన్ వేసాము అంటున్నారు ఈ అవస్థ మాకు తెలుసు. అయితే అధికార బాధ్యతలు తీసుకున్నప్పుడు ఈ అవస్థలకు తయారు కావాలి. అందుకే మా కైనాన్సు మినిష్టరుగారిని, రెవిన్యూ మినిస్టరుగారిని ఇద్దరు బాధ్యతగల వాడని, అనుభవం గలిగినవారిని పెట్టి మా ఆఫీసును ఉంటూ వారితో అనేక సందర్భాలలో అనేక పర్యాయాలు మాట్లాడారు. నేను మళ్లి వారితో కూర్చుని I really acknowledge the N. G. Os' goodness. నేను రాతి చివర మాట్లాడుతూ ఒకటి చెప్పాను. ఎంత డబ్బు, ఏ కైలు అనే మాట మీరు నాపై వదలిపెట్టి విశ్వాసం ఉంటే చెప్పండి. లేదు అంటే As the head of the State Government I will be failing in winning their confidence. They were very good enough to give me that right. Only after they gave me, in the night itself I told them about the relief from 1st Aprial. ఇది ఫస్టు ఏప్రిల్ నుంచి పెట్టి వారితో ఒక కొత్తసూచనకూడా చెప్పాను. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనటువంటి వెల్ఫేరు ఫండు ఆఫ్ దెయిర్ ఓన్ పెట్టించి దానికి సూపర్ విజను అంతా వారే చేసుకుంటారు. అది సక్రమమైన పద్ధతిలో ఉండుటకు కైనాన్సు సెక్రటరిని అధ్యక్షుడుగా ఉండాలంటే వారు ఒప్పుకున్నారు. మేము విభేదించడం కాదు, నేను అనుకున్నాను అట్లాగ. They have taken a constructive attitude–ఇప్పుడు వారిని కనుక్కుంటామని అన్నారు కనుక్కోండి, విషయాలు చెప్పండి. ఎప్పుడైనా తెలుసుకోవలసిందే, రహస్యమైన మాట ఏమీ కాదు. మేము ఈ విధంగా చెప్పాము. మేము కలవడం లేదని చెప్పే మాట దయతో అనకూడదు, అనుకోకూడదు అని చెబుతున్నాను.

లా అండ్ ఆర్డరు గురించి ఒక మాట చెప్పాలి. లేకపోతే అసంపూర్ణంగా ఉంటుంది. నేను ఇదివరకు చెప్పిందే మరల చెబుతున్నాను. నేను గవర్నరు అడ్రసు సందర్భంలో చెప్పినది, పొలిసీడింగ్సు పుస్తకంలోనుంచి చెబుతున్నాను. ఇప్పుడే ఈ పుస్తకం అడిగి తీసుకున్నాను. అప్పుడు ఏమి చెప్పాను అంటే " There has been increase in the crime rate in the year 1977-78 compared to the year 1976. As Members are all aware, the year 1976 was the year of Emergency. The increase in the crime rate in year 1977 compared to 1976 was 19% and from 1977 to 1978 it is 21%, i.e., 2% increase. Thus the net increase in crime rate in 1978 compared to 1977 is not particular to our State only. For example, the rate is only 2%. The increase in the crime rate in the year 1977 compared to 1976 was 48.1% in Haryana, 29.2% in Karnataka, 28.5% in Kerala. The All-India figures for the year 1978 are available only for the first quarter of 1978. The crime rate in Andhra Pradesh for the first quarter has increased to 18.9% as against 107.2% in Haryana 31.7% in Karnataka, 55.2% in Kerala, 43.2% in M.P, 36.7% in Uttar Pradesh and all India average is 22.3%. The volume of crimes which is expressed in terms of number of crimes in population in Andhra Pradesh during 1977 was 90.5% compared to all-India average of 189.9%. The volume of crime in A.P. is the lowest in India. The comparative figures in some of the States viz., M.P. 295.6% as against our 9.5% Jammu&Kashmir 283.6% M.P. 253.4%, Gujarat 105%, The volume of crime in Andra Pradesh for the year 1978 is 91:8% which continues to be the lowest in India

2-40 p.m.

అధ్యక్షా, ఇవి అన్ని కాదు. ఎక్కడ ఎక్కడ జరిగినా ఏది ఎక్కడ జరిగినా మన స్త్రీల పైన మానభంగాలు జరిగి ఎన్నో చోట్ల అత్యాచారాలు జరుగుతూ ఉంటే నాకు ఏ మాత్రం పరవాలేదు అని చెప్పే భావము లేదు. నేను ముఖ్యమంత్రిగా సిగ్గుతో తలవంచుకుంటాను. నిజమే అవి అన్ని ఎట్లా అరికట్టాలి అనే బాధ అనుదినం ఉంటుంది. నేను అందుకే గౌరవనీయ పార్లిమెంటు సభ్యులతో ఆ సభలో కోరినపుడు మాట్లాడదాము అనుకున్నాను. ఎక్కడో స్పొరాడిక్‌గా ఒక చోట జరుగుతున్నపుడు మనం వెంబడే చేయజాలము. అయితే ఎందుకు జరగాలి? మొన్న ఓంకార్ గారిపైన బాంబులు బడినాయి. కొంతకాలం అక్కడ పోలీసులు కూడా చుట్టూ ఉన్నారు. వరంగల్లులో ఉండే వారు అక్కడనుంచి వచ్చి వారు కొంతమంది చేశారు. Even then it is not justified; I plead guilty for it అలాగే శేషయనరెడ్డిగారిపైన కూడా జరిగింది ఇది కాంపౌండులోపల. అది కాంపౌండు బయటట్లా జరిగాయి. వారు కూడా ఆ ఊరునుంచి వారి జిల్లానుండి అక్కడ స్థానికంగా అక్కడ ఏర్పడిన పగతో ఇక్కడ జరిగింది. అటువంటి వాటిమీద తప్పకుండా ప్రయత్నంచేస్తాను. I do not want to take any shelter నేను చదివింది అది అప్పుడు చదివింది ఈ మాటనుముందు రావాలని చదివానుగాని I am not trying to justify. అధ్యక్షా, గౌరవనీయులైన జైపాలరెడ్డిగారికి

పొరబాటు అయిన అలవాటు ఉందేమోనని నేను అనుకుంటాను. ఇది అన్నారు, అది అన్నారు. అది చేయలేదు, ఇది చేయలేదు అని. He overflows with his ideas vehemently and violently.

మొన్న ఎస్. జి. ఓల మీటింగ్‌లో మాట్లాడినపుడు మొత్తానికి షష్టిపూర్తి వల్లనే డబ్బు ఇవ్వలేదు అన్న మాట అన్నారు. ఆయనకు నా మీద చాల కోపము ఆత్మీయుడు కాబట్టి కాగా దగ్గరవాడు కాబట్టి నేను బాగు పడాలి అనే ఉద్దేశములో ఏ చిన్న తప్పు ఉన్న నన్ను బాగుచేయాలనే చెబుతూ ఉంటారు. నేను చెప్పే మాటలు అన్నీ ఉదహరణకు బస్సులు అన్నారు ఏవి బస్సులు అని అడుగుతాడు వారికన్నా ఎక్కువగా నాకు తెలుసు. నేను ఈనాడు ఇచ్చిన డబ్బుతో బస్సులు కొనాలి అంటే బస్సులు దొరకడం లేదు. మార్కెట్ అంత డిఫికల్ట్‌గా ఉంది. మేము 4 కోట్లు ఇచ్చాము. దానికి 4 వంతులు బ్యాంకులనుంచి డబ్బు వస్తే కోటి చామంటే బస్సులు లేవు బస్సులు కోనుక్కోండి అని ఇదివరకు మా వెంట తిరిగేవారు ఏజెంట్లు ప్రొడ్యూసర్లు. కాని ఇప్పుడు అట్లా దొరకడం లేదు. ఈ రోజు కథ అడ్డము తిరిగింది ఈ రోజు ప్రజలలో చైతన్యము వచ్చింది. ఈ రోజు ట్రాన్స్‌పోర్టు కొరకు డిమాండు పెరిగి పోయింది. ప్రతి రాష్ట్రి ప్రభుత్వము బస్సులు కొనడానికి వీలైనంతవరకు ప్రయత్నము చేస్తున్నది. అట్లా ఉంది. నేను 5000 బస్సులు ఇస్తానని కలలో గాని నిద్రలోగాని, నేను నుత్తు పదార్థాలు అన జాలను నేను అట్లా అన్నాను అని చెప్పడానికి వీలులేదు. అయితే ఒక వేళ I do not blame the press Correspondents నాకు జ్ఞాపకం ఉంది 15,494 అర్ సమ్ తింగ్ మళ్లీ ఈ ఫిగరు ఏమైన తప్పు అయితే పట్టుకోని డాక్యుమెంటరీ ఎవిడెన్స్ అని అనగలడు బ్రెహ్మానందరెడ్డిగారు కాని నేను నా మిమరీతో ఆధారపడి చెబుతూ లాస్టు రెండు ప్లానులలోనూ రోడ్డుల ప్రోగ్రాము లేదు మన రాష్ట్రమనే కాదు, మొత్తం భారత దేశంలో సభరు అయిన సంగతి మన రోడ్స్ బిల్డింగ్స్ మినిష్టర్‌కి తెలుసు ఆయన ఎప్పుడు కలిసిన రోడ్లు సంగతి చేబుతాడు 800 మైళ్లు రోడ్డు అ టాడు ఆయన ఎన్నో లెక్కలు చెబుతారు. ఆ లెక్కలు నాకు తెలవ్వ డబ్బు కావాలి అంటే బాధ డబ్బు లేక అవస్త పడుతున్నారు When I was the Finance Minister, when Mr. Gurumurthy was the Tranport Minister and Mr. Brahmananda Reddy was the Chief Minister, this Proposal was tremendously appreciated when the central team came here, the Cabinet Secretary, Mr. Pandey who was also chairman was there. నేను అయిడియా చెబితే వారు they were really excited. ఆ పనులు వద్దు. పాత బస్సులు అయినా సరే రోడ్డుమీద పెట్టండి అన్నాను. అది అంతా ఆర్.టి.సి. వేస్తారు. Under the Act we have given the whole responsibility to the R.T.C. అర్థమైన వారు అప్పుడు ప్రయివేటు సెక్టారుకి ఇవ్వకూడదు అనేమాట వారికి లేదు. వారు ఏమి అనుకున్నారు అంటే నేషనలైజేషనుకి దెబ్బ కొట్టడానికి చేస్తున్నామని ఉహుళ: మా ఎక్స్‌ప్లనేషనులో పొరబాటు అయిందో ఏమో నేను ఏమి అన్నాను అంటే 15,000 villages. We start a programme and the Programme has to be started somewhere. వెంకటరామరెడ్డి గారు మా అయిడియాస్ అన్ని చక్కగా చెప్పారు. అన్ని

చేస్తున్నప్పుడు అనేకమైన అయిడియాస్ we have to create public opinion and an atmosphere వరుసగా ఎన్నో చెప్పినాడు. అధ్యక్షా, గౌరవనీయ లైనజైపాలరెడ్డిగారిని మీరు అనుమతి ఇస్తే వారినస్తే నా వెంబడే నేను ఇంటికి పోయేటప్పుడు తీసుకువెడతాను. భోనము పెడతాను, నా దగ్గర ఎన్ని ఫైల్సు పెండింగు ఉన్నాయో వారు చూడవచ్చును. 10, 20 ఫైల్సుకన్నా ఎక్కువ ఉండవు. ఆమాత్రం ఫైల్సు ఎన్నడైనా ఉంటాయి. ఎన్నడైనా జైపాలరెడ్డి గారు మంత్రి అయినప్పుడు ముఖ్యమంత్రి అయినప్పుడు అధ్యక్షా, మీరు, నేను ఇక్కడ ఉంటామో ఉండమో తెలియదు మనం చూడగలిగితే వారు ఎట్లా చేస్తారో చూస్తాము. నిజంగా నా దగ్గర ఫైల్సు లేవు. రాత్రి ఎంత సేపు అయినా ఫైల్సు చూస్తాను. ఇక్కడ కూడా ఎంతో మంది ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా మాట్లాడుతూ ఉంటే ఉపన్యాసాలు ఇస్తూ ఉంటే నేను నా సీటులో ఫైల్సు చూసుకుంటూ ఉండడం మీకందరికీ తెలుసు, అంటే ఉపన్యాసం వినరని కాదు. వింటూనే ఫైల్సు చూసుకునే అలవాటు నాకు గత 30 సంవత్సరాలనుంచి అబ్బింది. Chief Minister has great experience అని అన్నారు. ఆ ఎక్స్‌పీరియన్సు నేను ఉపయోగిస్తున్నాను అని అన్నారు. అది నేను ఎక్కడ ఉపయోగిస్తున్నాను. ఎక్స్‌పీరియన్సు ఉపయోగించి నేను ఏదో చేస్తున్నాను అని చెబితే అది న్యాయం కాదు.

ఇక కింగు కోటి గురించి చెప్పారు రామ రామ ఇంతకన్నా అన్యాయం లేదు. చివరకు మిత్రులు వి. బి. రాజుగారు కూడా అన్నారు. మేము ఇది చేయగానే నాకు ఉత్తరము వ్రాశారు. You have done the thing that we have been dreaming for years- అక్కడ డాక్టరుని బజాజ్ అనే అతనిని పెడితే అతను బిర్లా చుట్టం అన్నారు. He is a Diabcted Specialist and he is a Sardar and what has he got anything to do with Birla? What busines will he have with King Koti? ముస్లిమ్ ఎడ్యుకేషన్ సొసైటీవారు మొదలు అడిగారు కాని మేము కొన్నప్పుడు అడగలేదు. మీరు ఇలాగా ఏర్పాటు బిల్డింగు చూసుకోండి లేకపోతే రామకృష్ణా మఠము మొదలైన వాటికి యిచ్చినట్లుగా భూమి యిచ్చి మీకు ఒక బిల్డింగు కట్టుకుంటే మీకు ఏమైనా గ్రాంటు ఇవ్వవలసి వస్తే తప్పకుండా ఇస్తామని చెప్పి నేను వారితో చెప్పాను. డాక్టరు బజాజు చాల మంచివాడు. He is one of the best doctors, not only here, but in the entire world. Probably one of the Birlas, suffering from diabetes might have been treated by this doctor - I don't know! Regarding the river waters—నాకు ఏమీ లేదు. అయిదు స్టేట్సులో ఉండే వాటర్ డిస్‌ప్యూట్స్ తుమించాలి నాగరించి నేను చెప్పుకోవలసి వచ్చింది. వారి కోపము తగ్గుతుందేమో, వారి ఆశీర్వాదం దొరకుతుందేమో అని నేను చెప్పుకోవలసిన కర్మ నాకు పట్టిందిగాని లేకపోతే వారికి తెలియదు కదు. 12 సంవత్సరాలు గోదావరి డిస్‌ప్యూట్ ఉండి ఏ ప్రాజెక్టుకి ఆ ప్రాజెక్టు చిక్కులు పడికప్పుడు నాలుగు స్టేట్సుతో మాట్లాడినప్పుడు ఒక్కడ ముఖ్యమంత్రులతో మాట్లాడుకొని ఒరిస్సాతో వచ్చినప్పుడు గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు కూడా

కొంతమంది చూసినారు. పిలైనంతవరకు అవుటాఫ్ ట్రబ్యునల్ చేయడానికి నేను ఏ విధంగా అవకాశం కల్పించగలిగాను నేను వేరుగా చెప్పనవసరంలేదు. ఇంకా వెంకటప్పయ్యగారు, ఈరన్నగారి సంగతి కూడ మాట్లాడారు. ఈరన్నగారికి నేను ప్రొటెక్షన్ ఇవ్వలేదు అన్నారు నేను ఈరన్నగారికి చెప్పాను, నాకు స్పెసిఫిక్‌గా ఒక లెటరు వ్రాయమన్నాను. ఆయన ఇవ్వలేదు. హావుసుకమిటీ ఎండి అడుక్కోండి. On my own initiative even at the risk of being misunderstood. There was an order 3 days back నాకు మొన్న గౌరవనీయులైన సుందరయ్యగారు ఓంకార్‌గారి మీద బాంబులు పడ్డ సంగతి చెప్పారు అది నా ధర్మం. He is my colleague in the Assembly. వెంగళరావుగారు కూడా ఈ బాధ్యతల్లో వారు ఆఫీసు లేడౌన్ చేసినప్పుడు మీకు నక్సలైటు పాలిటిక్స్ ఉంది అని నేను ఇంకా వ్యాఖ్యానం చేయకుండానే వారి ఇంటికి పోలీసులను కాపలా ఏర్పాటు చేశాను. Your protection is my responsibility నేను స్పష్టంగా ఆర్డరు ఇచ్చాను. ఇక వెంకయ్యనాయుడుగారు ఎంతదూరము పోయినారంటే నన్ను పోర్ట్రేక్యూట్ చేయాలి అన్నారు. హావుసు కమిటీ ఉంది. నేను చెప్పకూడదు వారు చెప్పినప్పుడు తప్పదు, నారాయణ గారు ఉత్తరం వ్రాశారు. The only case in which I have spoken immediately on phone. I am more conscious of the seriousness of the situation of untouchability. నేను పిలిచి మీకు వీరన్న తండ్రి, నాకు ఆరోజు వచ్చిన సమాచారం మా ప్రక్కన ఉండే ఒక ఎసెంబ్లీ సభ్యుడు, లోపల వీరయ్య నిన్ను ఎవరో పిలుస్తున్నారు. పిలిచారు అని ఈయన చెబితే, బయట ఇంకో ఎసెంబ్లీ మెంబరు కొడుకు ఈయనను పిలిచాడు అని చెబితే, చప్పుడు ఇవన్నీ జరుగుతుంటే,—బాగారెడ్డిగారు రాజీనామా ఇచ్చినప్పుడు ఉత్తరంలో రాజీనామా ఇచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. He has risen to the occasion. I congratulate him. ఆయన ఏమి అన్నాడు నా తప్పు అయింది అనలేదు పొరపాటు అయిందని పదిలి పెట్టలేదు. ఆయన ఏమి అన్నాడు అనవసరంగా నామీద అభాండాలు వేస్తున్నారు. గోడల మీద వ్రాస్తున్నారు నేను అక్కడ కూర్చున్నప్పుడు వెనకాల ఆయన ఉండె. ఇది పేపర్లలో వచ్చింది కాబట్టి నేను చదవడం లేదు ఆ చప్పుడులో ఈయన ఎప్పుడు వెళ్ళాడు మీరు ఎప్పుడైనా మంత్రాలయం వెళ్ళారా—చాలామంది ఆయన మా గురువు అన్నారు. నాకు ఒక బలహీనత ఉంది. ఎవరైనా పెద్ద మనిషి ఉంటే ఆదరిస్తాను. గురువు అనే నేను ఎవరినీ చేసుకోను. నాకు ఒకరు గురువు అయినాడు. ఎట్లా అయ్యాడో హౌసులో చెప్పడం బాగుండదు ఆయన శంకరాచార్యులు తప్ప మిగతా వారందర్ని పెద్దవారిగా భావిస్తాను, గౌరవిస్తాను. నాకు విశ్వాసం ఉండనీ లేకపోనీ, I recognise and respect all the elders whether they are Hindus, Christians, Muslims or anybody. This is an individual freedom. ఉదాహరణకు సుందరయ్యగారికి విశ్వాసంలేదు. వారు ఇంకొక రకంగా వ్యవహారం చేస్తారు. అక్కడికి మీరు ఎప్పుడైనా వెళ్ళారోలేదోగాని నేను మొరార్జీగారికి ఈ విషయాన్ని చెప్పాను మొదట్లో వెళ్ళినప్పుడు. 24,25 నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్‌కు వెళ్ళినప్పుడు మీకు తెలుసునా అంటే బేబిల్ 2-50 p.m.

మీద నుంచి తీసి రాఘవేంద్రస్వామి ఫోటో చూపించాను. నేను రాఘవేంద్రస్వామి శిష్యుడనని చెప్పి తిట్టుతున్నాను. కానీ మొరార్జీగారిని మీరు ఎవ్వరూ తిట్టకండి. ఆయన చాలా పెద్ద మనిషి. ఆయన కూడా అభిమానిస్తాడు ఆయన శంకరాచార్యులను పోయి మరొకచోట కాని పెచ్చు ధరకు రంగంలో కాని, చూసి వచ్చాడు నేను పోయి చూసివచ్చాను. కాబట్టి ఆ చప్పుడు వినకుండా, చప్పుడు జరుగుకుంటే హారతి జరుగుతున్నప్పుడు పిలిపించినందుకు ఆయన వెళ్ళిపోయాడో కూడా తెలియదని బాగారెడ్డిగారు చెప్పారు. అయితే అది హౌసు కమిటీకి సంబంధించిన విషయం కాబట్టి-నేను అప్పుడు ఏమి చెప్పానంటే వాళ్ళను పిలిపించి మీళ్ళు వచ్చినప్పుడు—మీరు ఇద్దరు, ముగ్గురు పార్టీ తగాదా ఉన్నట్లుగా ఉంది. మంత్రాలయం వారిది గానీ, ప్రభుత్వోద్యోగులదిగా గాని అనిపించడం లేదు, మీరు కావాలంటే వారందరిని పిలిపించి సామరస్యంగా మాట్లాడుతాము అని చెప్పి రెవిన్యూ సెక్రటరీకి పంపించాను. రెవిన్యూ సెక్రటరీకి పంపాను అంటే Revenue Secretary is in chage of Endowments. Because, he is Secretary to Endowments, అందుకని పంపించాను. ఆయన సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంట్ నుంచి, కలెక్టరు నుంచి, ఎస్.పి. నుంచి రిపోర్టులు తెప్పించాడు రిపోర్టులలో ఈసమాచారంఉంది అది హౌసు కమిటీ ముందు వచ్చేవిషయం. నేను ఎంప్లాయిమెంట్ స్కీమువిషయం చెప్పాను. లక్ష కాలేదు. 91 వేలు ఇప్పటికి అయింది. ఒక కొత్త పద్ధతి పెట్టి ఒక స్పెషల్ ఆఫీసరును, by name Mr. Ugandhar, we have appointed. He is a very good officer. ఢిల్లీ నుంచి పిలిపించాము; without seeing him and without knowing him. He is doing wonderful work. ఆయన మ్యాక్లిమమ్‌గా 20 వేల మందిని తయారు చేశాడు. దీనిని ప్రతి డిపార్టుమెంటుతో లేజాన్ పెట్టుకొని, ఆ డిపార్టుమెంటు రిసోర్సెస్‌తో ఒక ఎంప్లాయిమెంట్ జనరేట్ చేస్తున్నాము. సుమారు 91 వేలు అయ్యారు. ఇంకా 9 శాతం తక్కువ వచ్చాయి. మాకు 91 శాతంలో 45 శాతం వచ్చినా నేను పాస్ అయిపోతాను. నన్ను పాస్ చేయమని కోరుతున్నాను, మంచినీళ్లకు పెద్దిరెడ్డి స్కీము ఒకటి తయారు చేశాము. If I am permitted I may say, that this State is going by default in not going to exploit all the possible avenues besides what the Plannig Commission suggested. ఇంటర్ నేషనల్ ఆర్గనైజేషన్సు ఉన్నాయి. డబ్ల్యూ. హెచ్. ఓ. కు ఇంట్రెస్టు ఉంది. యునెస్కోకు ఇంట్రెస్టు ఉంది. కొన్ని కంట్రీస్‌కు ఇంట్రెస్టు ఉంది. డబ్ల్యూ హెచ్. ఓ. డాక్టరు ఏమి చెప్పాడంటే మీరు ఉత్సాహంగా అంటున్నారు. మీరు ఒక స్కీము తయారుచేయండి, మేము పాల్పు చేస్తాము అన్నాడు. వాళ్ళ ఆఫీసర్లు వచ్చి పాల్పు చేశారు. 750 కోట్లు స్కీము తయారుచేసి, వేరు వేరు ఇంటర్ నేషనల్ ఆర్గనైజేషన్సుకు తీసుకు వెళ్ళి చేసుకోవాలని ఆలోచనగా చెప్పాను గానీ 1000 కోట్లు నాకు పిచ్చి ఎక్కిందా, నాకు ఫైనాన్సు సంగతి తెలియదా. బడ్జెటు సంగతి తెలియదా, అవన్నీ తెలుసు. ఈ స్కీము తయారుచేసి we should be able to create an atmosphere where we will try to mobilise different resources. 250 కోట్లు పబ్లిక్ సెక్టార్‌ను విషయం. ఒకటి చేశాము. సైక్లోన్

పరియాస్‌లో ఇళ్ళు కట్టిస్తే లెట్రిన్ లేనిదే డబ్బు ఇవ్వమనే పద్ధతి పెట్టి చేయిస్తున్నాము ఊరు ఊరుకు ఒకేసారి వాళ్ళకు 250 కోట్లు అవుతాయి. Many International Organisations have shown interest కాబట్టి మేము చేస్తున్నాము. విజయనగర జిల్లా కావాలంటే, 40, 50 ఏళ్ళ నుంచి, ప్రకాశంగారి నుంచి కూడా ఆ ప్రాంతంలోని ప్రజలు కోరుతుంటే, ఎప్పటికప్పుడు వాయిదా వేస్తే ఈనాడు మీరందరూ పోరే అవుతుంది రెండు జిల్లాల ఎమ్మెల్యేలకు ఇంకా రూ. 10 మిలియన్ ఇస్తానన్నప్పుడు మేము చేశాము. ఈ విధంగా మేము అక్కడ చేశామని ఎక్కడైనా అంటే ఏదో గాలికి అంటూ ఉంటాను జి. ఓ అంటున్నాను అంటే ఎలా? వంకాయలూరు కావాలంటే జి.ఓ. కాదు. కనస్ట్రక్షన్ పర్మిషన్ ఉంది. దానికి బిల్డింగ్ ఇవ్వకపోతే ఎట్లా ఉంటుందని చెప్పి దాని క్లియర్‌గా లేటర్ అవసరమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది వైజాగ్ సమస్యలు జాతీయం చేయాలంటే చేశాము. గ్రీవెన్సెస్ సెల్‌కు ఒక స్వరూపం ఇచ్చి ఆర్.డి.ఓ. వరకు బాధ్యత అప్పగించి చేయమన్నాము. 12 వేల కేసులు ఉంటే 8 వేలు పబ్లిక్ గ్రీవెన్సెస్‌గా తేలాయి. అందులో 242 సాల్వ్‌డ్ అయ్యాయి. ఒక జిల్లాలో మాకు వచ్చిన అప్లికేషన్లు చూసి చులకనగా తీసి పారేయకుండా జాగ్రత్తగా పెడితే—ఒక 1912 నాకు వస్తే వాటిలో 1196 డిస్పోజ్ చేయడానికి ప్రయత్నం చేయబడ్డది. నేను చెప్పింది ఫార్మానా కాదు.

During my tours, I issue certain Orders to District Collectors or Concerned District Officers. They should implement the orders first and then get the ratification from the Superiors. ఈ బిల్డింగు ఇవ్వమన్నాము. నేను అక్కడ మునిసిపల్ కమిషనర్‌ను జిల్లా కలెక్టర్‌ను అందర్ని మఆడి చెప్పాక, మునిసిపల్ సెక్రటరీని పంపించి ఆలోగా 6 నెలలు అయిపోతుంది. వారిలు మేము టూర్సు పోతే పనులు జరుగాయి అనుకుంటారు. కాబట్టి ఆలస్యం చేయకుండా ఇస్తామని చెప్పి, instructions are there. They can get the ratification from the Superiors later. In case there is any problem in implemention. They can meet. దాని మీద ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్స్ 8-6-78లో "where the Chief Minister pass Orders. The Department head should implement the orders first and report the compliance to the Chief Minister through proper channel. If there any problem in implementing the orders, the Secretary of the Department should see the Chief Minister personally with the file and take the orders" పనులు తొందరగా జరగాలని ఏమైనా చేప్పినప్పుడు. నేను ఏమేమి ఆర్డర్స్ ఇచ్చాను ఏ విధంగా జరగాయి అని నా దగ్గర ఒక లిస్టు ఉంది.

The Chief Minister pass orders during his tour. The District collector and the concerned District officers should implement the orders first, In case if they got any problem in implementition, they can bring this to the notice of the Chief Minister. గ్రామంలో ఉండి మేము ఈ బిల్డింగు ఇవ్వాజాలలేదు. ఈ పని చేయాలంటే ఎందుకు చేయలేదు

అసాధ్యం అంటే నా దృష్టికి రానటువంటి పేక్టర్స్ ఏమన్నా ఆయిన దృష్టిలో ఉంటే తప్పకుండా మేము పాటిస్తామని చేప్పే మాట. ఇటువంటివి అనేకము చేస్తున్నాము. ఒక సంవత్సరములో నా వెంటుకలు నిగం నేరసి పోయినాయి. ఇప్పుడు మరీ పూర్తి కనబడడం లేదు జైపాల్ రెడ్డి గారికి నా వెంటుకలు ఎంత తెల్లబడ్డయో అర్థం కాదు. ఒక రెండు వారాల తరువాత టోపీ తీసేస్తాను. అప్పుడు బాగా అర్థం అవుతుంది, నేను ఎంత కష్ట పడుతున్నానో నా వెంటుకలు మీద వచ్చే ప్రభావం బట్టి కనబడుతుంది. ఇంకా హౌసింగ్ స్కీమ్సి టర్నియబల్స్ పరియాలో కట్టించడం, ఆఫీసులు కట్టించడం అటువంటివి చాలా ఉన్నాయి. ఇవన్ని మేము చేశాము. కాబట్టి ఆగ్రహం తగ్గించుకోని అనుగ్రహంతో ఈ తీర్మానం ఉపసంహరించుకోవాలని నేను వారితో ప్రార్థిస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ప్రతిపక్షాల తరపున ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానము సందర్భములో జరిగిన డిస్కషన్‌లో చాలా విషయాలు చర్చించారు. సుమారు 12 మంది సభ్యులు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. అప్పుడే మూడు గంటలు అయిపోయింది. అందరూ చెప్పిన పాత విషయాలు నేను చెప్పను. కాని ఒక్క విషయము—ముఖ్యమంత్రి గారు ఈ ప్రజాస్వామ్యములో అవిశ్వాస తీర్మానము ఒక డెమొక్రటిక్ సాంప్రదాయం అన్న మాటను వారు పార్టీ మీటింగులో చెప్పిడంటే ఇంత గల్లంతు వచ్చి ఉండేదా అని నాకు ఒక సందేహము. ఆ పార్టీ మీటింగులో చెప్పుకొని ఉంటే—మాకు ఇంత మెజారిటీ ఉంది అంటే సంఖ్యాబలము తక్కువ ఉండేదే ప్రతిపక్షం, సంఖ్యాబలం ఎక్కువగా ఉండేదే అధికార పక్షం. ప్రతిపక్షానికి సంఖ్యాబలం తక్కువని తెలియక కాదు, తెలుసు, సాంప్రదాయమని, ముఖ్యమంత్రిగారు ఇక్కడ చెప్పిన ఆ మాట పార్టీ మీటింగులో చెప్పి ఉంటే పాపం అధికార పార్టీ సభ్యులు అంత అపవ్యయముగా మాట్లాడి ఉండేవారా! తప్పనిసరిగా ఒక సంవత్సరం పరిపాలన జరిగిన తరువాత—ప్రతిపక్షము అనేది ప్రభుత్వము యొక్క లోపాలను ఎత్తి చూపించే దానికే. అధ్యక్షా, మీకు తెలుసు. మీరు కొన్నాళ్ళు మా ప్రతిపక్షములో ఉండి పెద్దగా మా తరపున వాదించిన పెద్దలలో మీరు ఒకరు. ముఖ్యముగా సంఖ్యాబలం గురించి అందరికి తెలిసిన విషయమే. ఈ సందర్భంలో ఒకటి మనవిచేయాలి. సంఖ్యాబలం శాశ్వతం కాదని చరిత్ర రుజువు చేసింది

మనము చూస్తూనే ఉన్నాము. కేవలం మొన్న 1977 పార్లమెంటు ఎలక్షన్స్‌లో జరిగినదే కాదు, 1951 లో ప్రకాశంగారి ఆనాటి కాంగ్రెసు మంత్రివర్గం మీద యునైటెడ్ ఫ్రంటు తరపున ఇచ్చిన అవిశ్వాస తీర్మానము మీద రెండు రోజులు జరిగిన చర్చ మీరు మరచిపోలేదని నా నమ్మకం, అప్పుడు అధికార పక్షములో ఉన్నవారు ఇట్లాగే అన్నారు—ఈ అరుపులు ఇవీ మాకు ఏమి లెక్క అన్నారు. మాకు కావలసిన సంఖ్యాబలం ఉంది ఒక చెయ్యెత్తమంటే, రెండు చేతులు ఎత్తుతాము మాకేమి భయము అన్నారు. 1952 ఎలక్షన్సులో ఏమి అయినారు? ఒక్కమంత్రి కూడా తిరిగి రాలేదు. కొంతమందికి డిపాజిట్సు కూడా గతిలేదు. 1952 ఎలక్షన్సులో జరిగినది మరచిపోయారా అని నేను అడుగుతున్నాను. సంఖ్యాబలం ఉందని గర్వపడకండి. అది ఎవరికీ శాశ్వతము కాదు. ఈ రోజున ఢిల్లీలో వున్న జనతాపార్టీకి అయినా సరే—ఎవరికైనా సరే ప్రజాస్వామ్యములో ప్రజలు

ఇచ్చిన అవకాశాన్ని సక్రమముగా వినియోగించుకోకపోతే తప్పనిసరిగా చెప్పు దెబ్బలతో సహితముగా ప్రాయశ్చిత్తము పొంది తీరుతారు ఎవరయినా సరే— అది అధికారములో ఉన్నవారు ఎవరయినాసరే గమనించాలి. అది గమనించమని నేను మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ రోజున మేము చెప్పిన విషయాలు తప్పయితే వాటిని ఖండించాలి. మేము రుజువుచేస్తాము అన్నప్పుడు వారు నిలబడితే అందులో ఉంది వారి సొగసు, అందులో ఉంది వారి గౌరవము, అందులో ఉంది వారి గొప్పతనము. వారి ప్రజాస్వామ్యములో విశ్వాసము ఉంటే కాన్సిల్‌లో ఇచ్చిన వాగ్దానము ఎందుకు విత్‌డా చేసుకోవాలి. మాకు ప్రజలు విశ్వాసంతో ఓట్లు ఇచ్చారు అన్నారు. ఢిల్లీలో ఉన్న వారికి ప్రజలలో విశ్వాసము లేదంటున్నారు ప్రజలు వారికి విశ్వాసము ఇచ్చారు అంటే ఒకసారి జనరల్ ఎలక్షన్సుకి పోవడానికి వారు ఎందుకు భయపడాలి. వారికి ప్రజలమీద అంత విశ్వాసము ఉంటే, ప్రజలు వారి ప్రయివేట్ ప్రాపర్టీ అని వారికి నమ్మకము ఉంటే జనరల్ ఎలక్షన్సుకు పోదాము ప్రజలు వారి ప్రక్కన ఉన్నారుకదా, వారికి ఎందుకు భయం?

(ఇంటరప్షన్స్)

సంఖ్యాబలం అన్నది తప్పుమాట. వారికి మాట్లాడడం చేతకాదని నేను చెపుతున్నాను సంఖ్యాబలం చూపించి వారు వ్యవహారం చేయలేరని చెపుతున్నాను.

(ఇంటరప్షన్స్)

అది వారి తరం కాదు సంఖ్యాబలం ఉందికదా అని వారు కేకలేయడం... మాట్లాడడం సాధ్యంకాదు. అది మాత్రం బాగుండదని నేను మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

(శ్రీ యం. ఓంకార్) :—ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు ఈ రకమైన అల్లరి చేయడం భావ్యమా?

(శ్రీ గౌతు లచ్చన్న) :—అధ్యక్షా, సంఖ్యాబలం ఉన్నదికదా అని ప్రతిపక్షం నోరు మూయించగలము, మెజారిటీ బలము ప్రయోగిస్తాము అంటే వారి ఆటలు సాగవని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఇది మీరు ప్రత్యేకముగా తీసుకోవలసిన బాధ్యత. మీ యొక్క విధ్యుక్త ధర్మం, ఎవరయినా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ఉన్నప్పుడు చేతులెత్తి, కేకలేసి నోరు మూయిస్తే ఈ సభను మీరు జరిపించలేని పరిస్థితి తెచ్చిపెట్టుకోవద్దని నేను మనవి చేస్తున్నాను. ఆ విషయము అటుంచి ముఖ్యముగా నేను మనవిచేసేది—ఈ అవిశ్వాస తీర్మానము విషయములో గత సంవత్సరం నుంచి ప్రభుత్వములో ఉన్న లోపాలు ఎత్తి చూపించకపోతే ఇంక ఎందుకు ప్రతిపక్షము. ఇది ఎందుకు ఇక్కడ ఉండాలి? ప్రతిపక్షం అధికార పక్షం భజనకే ఉంటుంది అనుకొంటున్నారు వారు తాన తందానా పాట పాడడానికి ఉంటుంది అనుకొంటున్నారు. వారు చేసిన తప్పులు కనిపెట్టడానికి ప్రజాస్వామ్యములో ప్రతిపక్షం కావాలి. ప్రజాస్వామ్యములో ప్రతిపక్షం యొక్క కనీస కర్తవ్యం అది అధికారపక్షము వారు చేసిన తప్పులు చెప్పకపోతే ప్రతిపక్షం ప్రతిపక్షం కాదు.

అందువల్ల మేము చెప్పినది ఒప్పయినప్పుడు వారికి ఆత్మ విశ్వాసము ఉంటే, ప్రజాస్వామ్యములో సాంప్రదాయాలను గౌరవించాలి అంటే- నిన్ననే పూజ్య రాజాజీ శాలువాకు సెంటెనరీ సెలబ్రేషన్స్ జరిగాయి. చెన్నా రెడ్డి గారు కూడా అందులో చాలా గొప్పగా సాంప్రదాయాల గురించి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడారు. ప్రజాస్వామ్యము మీద గౌరవము ఉంటే నిజము ఒప్పుకోవాలి. నిజాన్ని కప్పిపుచ్చడానికి ఒక తప్పు చేసి దానిని దిద్దుకోడానికి బదులు దానిని కప్పెట్టుకోడానికి 10 తప్పులు చేసే దౌర్భాగ్య పరిస్థితి తెచ్చిపెట్టుకోకండని మనవి చేస్తున్నాను. తప్పును తప్పుగా గుర్తించండి, ఒప్పును ఒప్పుగా గుర్తించండి. మేము కూడా ప్రతిపక్షాల వారిని మంచిచేసినా చెడ్డ అని చెప్పే సందర్భము ఉంటే సమ్మతించమనండి. ప్రజలు మాకూ తీర్పు ఇచ్చారు; వారికి తీర్పు ఇచ్చారు. మాకూ, వారికి ఇచ్చినవారు ఉన్నారు. వారికి ఒక సావకాశం ఉంది. వారికి సాంప్రదాయాలను మెజారిటీ ఉందన్న రీతిగా వ్యవహారము చేసే పద్ధతి వద్దని మాత్రము మనవి చేస్తున్నాను. ఏమి తప్పులు చేశారంటే ఇప్పుడు చెప్పారు. మేము కొత్త కొత్త ఐడియాలు చెప్ప వద్దా అని వారు అన్నారు. అధికారములోకి వచ్చాక ఐడియాలు చెప్పి వారు పరపతి ఆర్జిస్తారా? చేతనయితే ఒక పని చేసి చూపించండి, తరువాత, చెప్పండి. ఊరికే పోటీలు పడి చీప్ పాపులారిటీ కోసం స్టేటుమెంట్సు ఇవ్వడం వెనక్కు వెళ్ళడం. వెనక్కు వెళ్ళలేదా? పంచాయతీ బ్లాకులు ఏమి చేశారు? వారు వారి పార్టీలో తీర్మానము చేసుకొన్నారు; కాబినెట్‌లో తీర్మానము చేసుకొన్నారు. అంతా కాంగ్రెస్ బ్లాక్ కోఆర్డినేషన్ చేస్తామని పెద్ద పరిచారాలు చేశారు. అమలు పెట్టగలిగారా? ఇది చాలా సిగ్గుచేటు మాట కాదా? ఇది వారికి చేత కాని తనము కాదా? ఇందుకు మేము అవిశ్వాసం ప్రకటిస్తే తప్పా? వారు తప్పు వారు గుర్తించాలి. బస్సుల గురించి చెప్పారు 15 వేలు కావాలన్నారు. నేను ఏమయినా పిచ్చివాడినా; పోనీ 5 వేలు అనండి అంటే అయిదు వేలే అనండి. మీరు వేసిన బస్ రూట్స్ 750 లో యివ్వడు గ్రామాలకు వెళ్ళకుండా మధ్యలో నుండి తిరిగి వచ్చిన లెక్క మీకు తెలియదా? మీరు త్రిప్పుకోగలరా? ఎందుకు తెలివి తక్కువ ప్రకటనలు చేసుకుంటారా? చేయదలచుకొన్నది ఏదైనా ఐడియా ఉంటే డిపార్టుమెంట్ హెడ్స్‌ను పిలవండి, ఫైనాన్స్ డిపార్టుమెంటు మంత్రిని, సెక్రటరీని పిలిచి యిది చేయగలమా లేదా? చేయగలము అనుకొని చెపితే మీకు మర్యాద గౌరవం. అయ్యవారు ఏమి చేస్తున్నారు అంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారు అన్నట్లు యిది గౌరవమా? గొప్పా? మేము ఐడియాస్ యిచ్చేస్తున్నాము అంటున్నారు. ఐడియాస్ యిచ్చిన వారు చాలమంది అడ్రస్ లేకుండా పోయారు. వెంకట్రామా రెడ్డిగారు గుర్తు పెట్టుకోవాలి. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు వచ్చినవారల్లా ఒక ఎక్స్‌పెరిమెంట్. ఈ కర్మ. 32 సంవత్సరాలు అయింది. ఈ దేశానికి అధికారానికి వచ్చినవాడల్లా ఒక ఎక్స్‌పెరిమెంట్. మధ్యలోనే వాడు అడ్రస్ లేకుండా పోవడం, ఆ ఎక్స్‌పెరిమెంట్ గాలికి పోవడం. అందువల్ల చేయదలచుకొన్నది సంపూర్ణంగా దానియొక్క కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకొని దాని

కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసుకొని అమలు పెట్టి చెప్పండి. మీరు 10 కాలాల పాటు బ్రతకండి. దానివల్ల మీకు గౌరవం, మర్యాద దక్కుతుంది. ఒకటి చెప్పి ఒకటి చేసుకుంటూ బొడ్డుపురి పనే రీతిగా వ్యవహారం చేయడం అధికార లక్షణం కాదు. ఊరికే అతృత, ఆవేశం పెట్టుకొని వ్యవహారం చేయడం తప్పు అని మనవి చేస్తున్నాను

బంజరు భూములు జనార్ధనరెడ్డిగారు రెవెన్యూ పద్దుల సందర్భంలో ఎవరు ఏమి అనినా చిరువ్వు నవ్వితే తన పాపం పోతుంది అనుకుంటారు. పాపం పట్టి పీడిస్తుంది. ముఖ్యమంత్రిగారు గమనించాలి. మీరు అధికారానికి వచ్చి ఏమి చెప్పారు? అయన చెప్పిన మొట్టమొదట వాగ్దానం ఎకరాలు రెండు ఎకరాలకు పన్ను రద్దు చేస్తాను అని స్పష్టంగా చెప్పలేదా? చేవగ్లలో అందరు గోలపెడితే నిజంగా తప్పు ఉంటే వెంటనే వారు రెండున్నర ఎకరాలు పూర్తికాదు, అందులో మెట్ట శిస్తు భాగం అని క్లారిఫికేషన్ యివ్వడానికి కడపునొప్పి వచ్చిందా? ఎందుకు చెప్పలేదు? పత్రికలలో క్లారిఫికేషను ఎందుకు ఇవ్వ లేదు? మీకు అధికారం వున్నదని ఆర్డినెన్స్ పాస్ చేయడమా? అధ్యక్షా, తమకు తెలును. తమ నోటీసుకుకూడ తెచ్చాము. సెప్టెంబరులో బడ్జెట్ మీటింగు ఐపోగానే నవంబరులో శాసనసభ పెట్టండి, చాల సమస్యలు ఉన్నాయి, గవర్నమెంట్ బిల్స్ వున్నాయి, అవి వాయిదా పడ్డాయి అంటే ముఖ్యమంత్రి గారు గవర్నమెంట్ బిజినెస్ ఏమీ లేదు ఇని స్టేట్‌మెంట్ యివ్వలేదా? గవర్న మెంట్ బిజినెస్ లేని స్టేట్‌మెంట్ ఇవ్వలేదా? ఇప్పుడు ఈ బడ్జెట్ వచ్చినప్పుడు అన్ని గవర్నమెంట్ బిల్స్ అందులో పెట్టి ప్రజలను విసిగించి, విసిగిపోతే గంటలో పాస్ చేసుకోవచ్చునని కుతంత్రమా? లేక దురాశా? ఇది తప్పుమాట కాదా? సభమీద విశ్వాసం వుంటే నవంబరులో మీటింగు పెట్టడానికి బాధ ఏమి వచ్చింది? చెప్పిన మాటలు చేయరు. చేసినది చెప్పరు. ఇది మీకు అలవాటు అయిపోయింది. రెవెన్యూ పద్దులగురించి డిమాండ్ నోటీసులేకుండా జప్తులు చేయలేదు అని గుండె మీద చెయ్యి వేసుకొని జనార్ధనరెడ్డిగారుగాని, చెన్నారెడ్డిగారుగాని చెప్పగలరా? అది నిజం కాదంటారా? రెవెన్యూవారు చేస్తున్నది దుర్మార్గం, దౌర్జన్యం, దోపిడి కాదు అని చెప్పగలరా? మీరు ఇప్పటికయినా చెప్పండి. నోటీసు యిచ్చి జప్తులు చేయించాము అని చెపుతారా? ఇటువంటి అరాచకాలు, అక్రమాలు మీ చేతిలో అధికారం వున్నదని చెలాయిస్తున్నారు. మొన్ననే రాజాం వెళ్ళాను. 12 రోజులు అయింది. ఆయన కంప్లయింట్ యిచ్చారు. అక్కడున్న డిప్యూటి తాసిల్దారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వెళ్లి ఒకరి ఇంటిలో రేడియో తీసుకువచ్చారు. మనుష్యులు లేకుండా ఒకరి యింటిలో సైకిల్ తీసుకువచ్చారు. వారిమీద తిరిగి కేసులు పెడతాము అంటారు. వీరిమీద కేసులు పెట్టలేమా? రెవెన్యూ ఆఫీసర్ మీద భార్య లేనప్పుడు ఆ యింటిలోకి వెళ్ళి ఆడమనిషిమీద ఈ దౌర్భాగ్యుడు దుర్మార్గ బుద్ధితో నా యింటిలోకి వచ్చాడు అని కేసు పెడితే వాడి బ్రతుకు ఉంటుందా? చెప్పండి. ఎందుకు వచ్చిన తగువులు తెచ్చుకుంటారు. రైతులను ఉద్ధరించడానికి వచ్చాము అంటారు. ఉద్ధరించండి. రాజ్యం ఏలండి. ప్రజలు మీకు

3-10 p. m.

అవకాశం యిచ్చారు. మీకు వచ్చిన మెజారిటీ చాలకనా యింకా యింకా కలుపుకుంటాము అంటున్నారు. ఇది బలుపో, బలహీనతో కలుపుకోండి. మాకు అభ్యంతరం లేదు. ఈ బలుపు మంచి పనికి పడితే బాగుంటుంది ప్రయత్నం చేయండి. రైతుల మీద జరుగుతున్న అరాజకం ప్రత్యక్షంగా తెలిసినదే. మీ తాలూకాకు రెవెన్యూ మంత్రిగారు వస్తే మీమాట కాదనలేక వాయిదా వేశారు. ఇస్తులు చేయడము వాయిదా. వారు స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత ఏమైనా జరిగినాయని కంప్లయింట్స్ రాలేదా? ఒక్కడానికి విచారణ చేయగలిగారా? ఒక్కడానికి న్యాయం యిప్పించగలిగారా? ఏమి చేశారు? బంజరు భూముల గురించి చెపుతున్నారు. 32 సంవత్సరాలు అయిపోయింది. ఈ రాష్ట్రంలో ఎవరు పరిపాలించినారు. కొత్తగా పొరపాటుగా ఇందిరాగాంధీ ఐ.లో వెళ్ళినంత మాత్రాన ఈ రాష్ట్రంలో ఇంతవరకు పరిపాలించింది యెవరు? కాంగ్రెసేనా కాదా? మీ దేశంలో ఎన్ని బంజరు భూములు ఉన్నాయి? ప్రతి సంవత్సరం ఎంత పంచుతున్నా బంజరు భూములు తరగవు. బీదవారికి దొరకవు. 32 సంవత్సరాలను చి పించుతూనే వున్నారు పాలకులు. భూ సంస్కరణలు అని భూమి బ్రద్దలు కొట్టారు. ఆ భూములు అక్కడ ఏడుస్తున్నాయి. ఈ పెద్దమనుష్యులు యిక్కడే ఉన్నారు. ఎక్కడ యేమి చేశారు భూసంస్కరణలు? వీరు నిజంగా పంచిపెడితే తగ్గడా ఉంటాయా? ఎవరికయినా పంచాయతీబోర్డు సర్పంచ్‌కు యిస్తే ముందర పంచేసి వుండరు ఇదంతా బూటకం. బీదలకు సేవ చేస్తున్నాము. బీదల సేవ చేస్తున్నామని చెప్పుకొని బ్రతకాలి. బీదలసేవ చేయాలంటే బీదలనేవారు బీదలుగా వుండాలనే ధర్మం బీదలందరు భాగ్యవంతులు అయితే వీరు సేవ జేయడానికి ఎవరు ఉంటారు? బీదలను బీదలుగా వుంచి సేవ చేస్తాము అని చెప్పుకొని బ్రతుకుతున్నారు. ఆ బీదలకు ఒక రోజు కాకపోతే ఒకరోజయినా బుద్ధి వస్తుంది. అప్పుడు మీకు మాకు అంకరకు ఒక్కడాడే భరతవాక్యం. రాబందులకు ఒక్కరోజే వస్తుంది గాలివాన. ఎన్నో రోజులు రాదు. పట్టపగ్గాలు గొడ్డులను తింటూనేవుంటుంది. గాలివాన వచ్చినపుడు మాత్రం కనపడదు. అఖరికి వెంట్రుకకూడ గాలిలో ఎగిరిపోతుంది. అందువల్ల గుర్తు పెట్టుకోండి అని మనవి చేస్తున్నాను. బంజరుభూములు ఎవరికి పంచారు? మీ జీ.ఓ.ను మీరే అతిక్రమిస్తున్నారు జనార్థనరెడ్డిగారికి ఎన్నో కేసులు వచ్చి ఉన్నాయి. తాసిల్దారు, కరణాలు ఏమి చేస్తారు? మంత్రిగారు వస్తున్నారు బంజరు భూములు పంచండి అంటారు. రాత్రికి రాత్రి కరణంగారు పిలిపించ బడతారు తాసిల్దారు చేత. 50 పట్టాలు తయారు చేయండి అంటారు. ఆ కరణంగారి కంటికి కడుపు మంట ఉన్నవాడి భూమి కనపడుతుంది. పొడుగు చేతుల యాడి భూమి, బొజ్జ ఉన్న వాడి భూమి కనపడదు. బీదవాడు మన గవర్నమెంట్ జీ. ఓ. ప్రకారంగా లాండ్‌లెస్ పూర్ అనే డెఫినిషన్ క్రింద వచ్చి 10 ఏండ్ల నుంచి ఆ భూమి వాడు దున్నుకొని పెనాల్టీలు కడుతున్న రామయ్య భూమి తీసి కామయ్యకు ఇస్తారు. వారు కోర్టులకు వెడతారు. ఇది కాదంటారా మీ భూముల పంపకం? ఇది భూముల పంపకం కాదు అని చెప్పగలరా? ఇదంతా బీదలకు సేవ. బీదలకు బంజరు భూములు పంచుతాము అన్నారు. హరిజనులు. వీరన్న గారి గురించి. చాల మంచి వారు అన్నారు

ముఖ్యమంత్రిగారు యిప్పుడు కూడ చెప్పారు. ముఖ్యమంత్రి మూడు నెలల తరువాత యిప్పుడు స్టేట్ మెంట్ యివలసిన అవసరం ఎందుకు రావాలి? వారి పార్టీ ఎమ్. ఎల్. ఎ వారి పార్టీ మీద భక్తి శ్రద్ధలు ఉన్న వారు. వారి నాయకత్వంలో ఉన్న వాడు. మూడు నెలల తరువాత శాసనభలో గోల పెట్టుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ముఖ్యమంత్రి ఎందుకు కల్పించాలి? దాని మీద శ్రద్ధ ఉన్నట్లయితే ఆ పూజారిని ఎప్పుడో పిలిపించి అక్కడ అధికారులను పిలిపించి అది తప్పు అని ఆ ఎమ్ ఎల్ ఎ. చేత చర్య తీసుకొని ఉంటే అయన వచ్చి శాసనభలో చెపుతాడా? ఇక్కడ రాజకీయం తెచ్చి పెడతారు అంటే ఎవరు తెచ్చారు రాజకీయాలు? ఈ నాడు ఆ యొక్క చర్య మీద రాజీనామా యిస్తే ముఖ్యమంత్రి గాని ఎండోమెంట్స్ మంత్రిగాని యివ్వాలి గాని పంచాయితిరాజ్ మంత్రికి ఏమి పాపం వట్టింది. ఆయనకు ఏమైనా అధికారం వున్నదా? దీని మీద చర్య తీసుకోడానికి? ఎండోమెంట్స్ మంత్రిగారు అంటారు. నాకు కాగితం యివ్వు చర్య తీసుకుంటాను అని. అంటే కాగితం యివ్వలేదని వారు అన్నారని తెలుస్తున్నది. ముఖ్య మంత్రిగారికి కాగితం యిచ్చారు గదా? ముఖ్యమంత్రిగారు ఫర్ రిమార్క్స్ అని రిఫర్ చేస్తే పనులు అవుతాయా? శ్రీనివాసుల్ రెడ్డిగారు ఒక మాట అన్నారు ఆడలేక మద్దెల ఓడిపోయింది అని కేంద్రంలో జనతా పార్టీ విఫలం అయితే మేము యిక్కడ నో కాన్ఫిడెన్స్ పెట్టడం, అక్కడ ఆడలేక యిక్కడ మద్దెల ఓడిపోయినట్లు మేము వ్యవహారం చేస్తున్నామని సామెత తెచ్చారు. ఇక్కడ మేము నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో యిది నేరం అని స్టేట్ గవర్నమెంట్ మీద పెడితే దానికి జవాబు చెప్పలేక కేంద్ర ప్రభుత్వానికి వెళ్లడం ఆడలేక మద్దెల ఓడిపోవడం మద్దెలదా? లేక మాదా శ్రీనివాసుల్ రెడ్డిగారికి తెలియదా? రూలింగ్ పార్టీలో ఉన్నారు కాబట్టి చెప్పాలని ఏదో మాట చెప్పారు. గాని నిజంగా ఆడలేక మద్దెల ఓడిపోయిందా కేంద్ర ప్రభుత్వం మీ పడుతున్నారు శ్రీ వెంకటరావుగారు వీరాధివీరుడు, శూరుడు. గుహక నాయకుడు. ప్రభుత్వంలో అన్యాయం అని చెప్పండి. ఏ ప్రభుత్వం అయినా అన్యాయం అన్యాయమే. మీరు చెప్పండి లక్కడ స్టీఫెన్‌కు అది అన్యాయం అని చెప్పడానికి తప్పు అని చెప్పడానికి. x x x

(Interruptions)

Mr. Speaker :-I expunge that word.

(Interruptions) 3-20 p.m.

శ్రీ జి. లచ్చన్న:—పాయింట్ పై ఆర్గ్యూ చెయ్యవచ్చు....

మిస్టర్ స్పీకర్:—మీరేమైన చెప్పండి, అంతే.

శ్రీ జి లచ్చన్న:—పార్లమెంటరీ భాష ఏదో, కానిదేదో స్పీకర్ గారు కొత్తగా నేర్చుకోవలసిన స్థితిలో ఉన్నారా....

Mr. Speaker: Don't comment on those things. I take very strong objection to that.

---

x x x Expunged as ordered by the Chair.

శ్రీ జి. లచ్చన్న:— కామెంట్ కాదు, తమకు తెలుసు అని చెబుతున్నాను. మీరు ఏదయినా చెయ్యవచ్చు. నన్ను కూడా ఎక్స్‌పంజ్ చెయ్యవచ్చు, మీకు అధికారం ఉన్నదని చెబుతున్నాను. ఈ మాటలే కాదు, నన్ను కూడా మీరు ఎక్స్‌పంజ్ చెయ్యవచ్చు. ఇక్కడ మేము ప్రభుత్వం చేసినటువంటి లోపాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి, సభ దృష్టికి తెచ్చి, ప్రజలకు హెచ్చరిక చేయడానికి ఒక తీర్మానం తీసుకు వస్తే, మీ జనతా పార్టీ అక్కడ ఏమిటి చేసింది? అంటున్నారు, మీకు తెలుసు—పొరపాటునో, గ్రహపాటునో రెండు కాంగ్రెస్—ఐ గవర్నమెంటులున్నాయి బెంగుళూరులోను, ఆంధ్రప్రదేశ్‌లోను, భారతదేశము మొత్తం మీద రెండు వున్నాయి శాంపుల్‌గా, ఉండనివ్వండి. మేము పోవాలని కోరడం లేదు. మేము పొమ్మంటే పోతాయని కాదు, తీర్పు చెప్పే వారికి తిరిగి ఛాన్సు వస్తుంది. వారు చెబుతారు, అక్కడ వున్న ప్రతిపక్షాలు ఏమి చేస్తున్నాయి? అక్కడ వున్న ప్రతిపక్షం వారు చెప్పవచ్చునుగదా. కేంద్రం ఏమిటి చేసింది? అంటున్నారు. గత 32 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు నూటికి 40 వంతులు బడ్జెట్ కేటాయింపు —గ్రామీణ డెవలప్‌మెంట్‌కు నూటికి 40 వంతులు బడ్జెట్‌లో కేటాయింపు జరిగిందని ఎవరయినా చెప్పగలరా? అని నేను అడుగుతున్నాను ఈమాట ప్రతి జిల్లాలో, ప్రతి తాలూకాలో వంద గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ కొరకు కేంద్రం మీకు డబ్బు ఇవ్వలేదా? మేము మేలు చేస్తున్నామని డబ్బా కొట్టుకోవడం లేదా? ఫుడ్ ఫర్ వర్క్ అని పెడితే ఆ ఫుడ్ మీరు తింటున్నారో, వారు తింటున్నారో, ఎవరు తింటున్నారో ఒకసారి ఆలోచించుకొని మాట్లాడండి కేంద్రము ఏమిటి చేసింది అంటున్నారు. కేంద్రం విఫలమైందని చెబుతున్నారు. మన ముఖ్యమంత్రి గారు క్రిందటిసారి ఒక స్టేట్‌మెంట్ చేశారు. 11 జిల్లాలలో ఇండస్ట్రియల్ సెంటర్సు పెట్టామని. ఎవరు పెట్టారు? మంచినీటి కొరత తీర్చడానికి ఎవరు డబ్బు ఇచ్చారు? ఇట్లా మీరు నాటకాలు ఆడి ఎన్నాళ్ళు నడుపుతారు? నిజాన్ని ఒప్పుకుంటే నాలుగు కాలాలపాటు బ్రతుకుతారు. అందువలన మీరు అర్థం చేసుకోవాలి—బంజరుభూములకే సంబంధించినంతవరకు—భూసంస్కరణల చట్టం క్రింద 12,76,311 ఎకరాలు మిగులు భూమి అని డిక్లేర్ చేశారు. నిజమా కాదా? డిక్లేర్ చేసి, అందులో ఎంత స్వాధీనం చేసుకున్నారు? మిగతా వివరాలలోకి వెళ్ళకుండా, నేనే ఆ లెక్కలు మీకు చెబుతాను కోర్టు, ట్రిబునల్స్ అన్ని వ్యవహారాలు మినహాయించి చూస్తే మొత్తం 2,19,818 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఒక లక్షా పది ఎకరాలు మీ వద్ద మిగులు ఉన్నది. అది పంచడానికి ఎన్ని పంచవర్ష పరిగాళికలు కావాలో అర్థం కావడం లేదు. దానికి ప్రతిసారి డాంబికాలు పలుకుతారు. మేము అది చేశాము, ఇది చేశాము అని డాంబికాలు పలుకు తున్నారు. లెక్కలోకి వస్తే అసలు సంగతి తెలుస్తుంది.

ఇంక హరిజనులపై జరిగిన దౌర్జన్యాలు, దుర్మార్గాల గురించి నా దగ్గర పెద్ద లిస్టు వుంది. అది తమకు పంపిస్తాను. హరిజనులపై, వీ-ర్ న్ సెక్షన్లపై అక్టోబరు 31 నుంచి జరిగిన దౌర్జన్యాలు, దుర్మార్గాలు నేను కవరింగ్ లెటర్‌తో

సహా వాళ్ళని పంపించాను పరిభుత్వానికి, దానిపై ఏమి చర్య తీసుకున్నారు? 14 కేసులు, ఏమి చర్య తీసుకున్నారు? ఊరికే ఇక్కడకు వచ్చి డబ్బా కొట్టుకుంటే సరిపోయిందా? అధ్యక్షా, ఈ లిస్టు మీకు పంపుకున్నాను. దీనిపై వారు యీనాడు కాకపోయినా, యీ బడ్జెట్ సెషన్ అయిపోయేలోగా ఏమి చర్య తీసుకున్నారో వారు చెప్పాలి.

ఇకపోతే బాక్‌వర్డ్ క్లాసెస్ వారిని ఉద్ధరించాము అంటున్నారు, ఏవిధంగా, ఎంతవరకు ఉద్ధరించారో ఒకసారి చూడండి. మన రెవిన్యూ రెసిట్స్ ప్రకారం మన ఆదాయం 1600 కోట్లు. అనంతరామన్ కమిటీ వారు– ఇది ప్రభుత్వం వేసిన కమిటీ, లచ్చన్నో బుచ్చన్నో వేసిన కమిటీ కాదు–వారు మన రాష్ట్రంలో నూటికి 48 మంది వెనుక బడిన తరగతుల వారు వున్నారు, 14 మంది హరిజనులు ఉన్నారు 6 గురు గిరిజనులున్నారు అన్నారు. ఈ నూటికి 48 మంది వున్న వారి కోరకు మీరు ఇచ్చింది 7 పర్సెంట్ కాదా? 6లో–12 ఎక్సెపెండిచర్, బాక్‌వర్డు క్లాసెస్ క్రింద, అంటే 7 పర్సంట్ అవుతుంది. మీరు బలహీన వర్గాలు అని పడుకున్నా, లేవనా, భోజనం చేస్తున్నా, నిద్రపోతున్నా, స్నానం చేస్తున్నా, అఖరి ఘడియ తింటున్నా బలహీన వర్గాలు బలహీన వర్గాలు అని పాడుతూ ఉంటారు. ఆ పాట పాడుతున్నవారు బలపరుస్తున్నారుగాని బలహీనవర్గాలవారు మాత్రం అట్లానే వున్నారు. మేమే దోచేస్తున్నామని అంటూ వుంటారు. ఒకటవ తరగతి నుంచి అయిదవ తరగతికి వరకు బాక్‌వర్డు క్లాసెస్ వారికి మీరు స్కాలర్‌షిప్స్ ఇచ్చారా? ఉద్ధరించామనికబుర్లు చెబుతున్నారు. స్కాలర్ షిప్స్ కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? మీరు ఎన్ని ఇచ్చారు? నూటికి 20 మందికి ఎలిజిబుల్—పాసర్టి సర్టిఫికేట్ వుంటే–పరీక్ష పాస్ అయితే, వందమంది దరఖాస్తు పెడితే, 20 మందికి ఇస్తామని చెబుతూ పదిమందికి ఇచ్చామనిచెప్పి పది మందికి ఎగవెయ్యడం నిజమా కాదా? ఈ విధంగా మీరు నాటకం ఆడుతున్నారా, లేదా? స్వరాజ్యం వచ్చి 32 సం లు అయింది. 32 సం.ల పరిపాలన తరువాత వీరి పరిస్థితికి—యీ హరిజనులు, గిరిజనులు వెనుకబడిన వర్గాలవారి పరిస్థితి యీనాటికి ఏ విధంగా వుందో గమనించారా ? వెంకట్రావు గారు ఇందాక లెక్కలు చెప్పారు. దీనిగురించి చెప్పండి, మహాశయా, 32 సం.లు మీరు పరిపాలన చేశారు.

శ్రీ పి. వెంకట్రావు :— మీరిప్పుడు 72 సం.లు వెనక్కి తీసికెళ్లారు.

శ్రీ గొతు లచ్చన్న :—అధ్యక్షా, ఈ రాష్ట్రి పరిభుత్వాన్ని ఏదో విధంగా పడగొట్టించాలని, దెబ్బ కొట్టించాలని మేము ఏదో చేస్తున్నామనుకోవడం పొరబాటు. అది వారి స్వానుభవం. ఎవరు కాదన్నా మీరు కాదనలేరు. 3-30 p.m.
కేంద్రానికి వ్యతిరేకంగా ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం వస్తే ఆరు నెలల్లో పడగొట్టడం ఆచారమైపోయింది కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వానికి. అందువల్లనేఇప్పుడు నిద్రలో కూడా భయపడుతున్నారు తమ పని అట్లాగే అవుతుందని. మొరార్జీదేశాయి గారు హైదరాబాదు వచ్చి చెప్పారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రి ప్రభుత్వ వ్యవహారాల్లో

జోక్యంచేసుకోదని. 30 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ఎప్పుడైనా చెప్పగలిగారా ఈ మాటను? మీ నిబద్ధంగా చెప్పగలిగారా? గంగారెడ్డి గారు టూపర్స్ గురించి రాత్రింబవళ్ళు బాధపడుతున్నారు. సారాయి దుకాణాల గురించి బ్రాందీ షాపుల గురించి వారికి బాధ లేదు. వారిని వదిలిపెట్టేసారు. ఈ నాడు టూపర్సును సరాసరి స్వర్గ లోకం పంపడానికి మార్గం ఏమిటని ఆలోచించి నూటికి నూరు పాళ్ళు పన్ను పెంచారు. ఇదేమిటంటే నవ్వుతాడు. మెజార్టీ ఉంది కదా అనుకుంటాడు. మెజార్టీ శాశ్వతం కాదు. మీ ఆత్మ పరిశోధన చేసుకోండి. టూపర్సును చంపుతున్న దుర్మార్గం ఇంతా అంతా కాదు. అవినీతి గురించి మేము ఏమీ మాట్లాడడం లేదు బజారులో చెప్పుకుంటున్నవి ఇక్కడ శాసన సభలో చెప్పకూడదు అంటారు. మేము చెప్పకపోయినా మీ చెవు కు చేరుతున్నాయి కదా. బ్రాందీ షాపులు వేలాం వేస్తామని స్టేటుమెంటు ఇవ్వలేదు. ఎందువల్ల? ఆపద అనే అవకాశం మీకు వచ్చింది? గవర్నమెంటు సారాయి ఫాక్టరీలో లీటరు సారా రు. 4-50 లకు ఎగుమతి అవుతుంటే పోటీలపై పోటీలు పెట్టి గ్రూపులు తయారు చేసి చివరకు లీటరు ఈ నాడు రు. 24 లకు అమ్మేట్లు చేసారు కదా. బ్రతికేవాడు ఎవరు? పేదవారు, కార్మికులు కష్టజీవులు. మనలాంటి నాజూకు సరుకు బ్రాందీ షాపుల చుట్టూ ఉంటారు కనుక అవి వేలాం వేయకూడదు, ఇది మీకు సీసం ధర్మమా? లోకంలో చెప్పుకుని సమర్థించుకోగలరా అని అడుగుతున్నాను. మనం అధికారంలో ఉండగా ఎవరు సాధ్యం చెయ్యరు అనుకుంటారేమో, అధికారంతము నందు చూడవలెగా ఆ అయ్యి సౌభాగ్యముల్ అన్నట్లు పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నాము. హోటల్సు గురించి చంద్రాక చెప్పలేదు. హోటల్సు గురించి వెంకట్రామరెడ్డి గారు చెప్పింది, నేను సరిగా అర్థం చేసుకుంటే, ఏమంటే ముఖ్య మంత్రిగారు ఇక్కడ లేరు, డిప్యూటీ ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు, డిపార్టుమెంటల్ అధికారులు విచారణ చేసి నిలుపు ల చేసారు అన్నారు, ఫిబ్రవరి 25 న ఆంధ్ర ప్రభలో పడిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను:

"హోటల్లలో ఆహార పదార్థాల ధరలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు అమలును జాప్యం చేయడానికి తాము రు. 5 లకు లంచం ఇచ్చినట్లు వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోటల్ల యజమానులను సంఘం నేడు నిరాకరించింది" ఖండించకపోతే వారు హోటల్లు ఎట్లా నిర్వహిస్తారు?

> "హోటళ్ళ సంఘం అటువంటి లంచం చెల్లించ లేదని, అటువంటి ప్రస్తే ఎప్పుడూ తలెత్త లేదని సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్.పుట్టన్నయ్య నేడిక్కడ చెప్పారు. గత సెప్టెంబరు 12 వ తేదీన ప్రభుత్వ ఉత్తరువును ప్రకటించిన తరువాత ఆ ఉత్తరువును అమలు పరచడంలో హోటలు యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తమ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి పత్రం సమర్పించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో అక్టోబరు 8 వ తేదీన హోటలు యజమానులు సమావేశమై నిరవధిక సూచనగా హోటల్లను నిరవధికంగా

మూసివేయాలని నిర్ణయించారని, ఈ లోగా పౌర సరఫరాల కమిషనరు హోటలు యజమానుల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసారని రెండు సమావేశాలు జరిగినా, అనుకూలమైన నిర్ణయం జరుగకపోడంతో— వెంకట్రామ రెడ్డి గారు జరిగింది అన్నారు.

"రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన హోటలు యజమానులు అక్టోబరు 25 వ తేదీన ముఖ్యమంత్రిని కలుసుకున్నారని శ్రీ పుట్టన్నయ్య వివరించారు. హోటలు యజమానులతో వివరంగా చర్చించి, తమ నివేదిక సమర్పించాలని అప్పుడు ముఖ్యమంత్రి తన సెక్రటరీని ఆదేశించారని ఈ విషయంలో తుది నిర్ణయం జరిగే వరకు, ఉత్తర్వును ఉల్లంఘించినందుకు హోటలు యజమానులపై ప్రారంభించిన పాసిక్యూషను చర్యలను నిలిపి ఉంచాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారని ఆయన తెలిపారు."

వారు లేనప్పుడు కమిషనరు గారు చేసారు అన్న మాటనరైనది కాదని ఈ స్టేటు మెంటువల్ల రుజువు అవుతుందని తమకు మనవిచేస్తున్నాను. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయకూడదు. నిజం నిజంగా చెప్పాలి. అబద్దమైతే ఖండించాలి ఆ విధంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా తమరు కైండ్ చేస్తున్నారు, సమస్యను వదలి వేస్తున్నారు. ఇదెందుకు చెప్పాం? కక్షతో, కార్పణ్యంతో చేసినది కాదని తమకు కూడా తెలుసు. ఇటీవల రమీజాబీ కేసు విషయంలో కాని తరువాత మత కల్లోలాల సందర్భంలో కాని ప్రభుత్వానికి ప్రతిపక్షాల వారు సహకారం ఇచ్చారో లేదో వేరుగా చెప్పనక్కరలేదు, ముఖ్యమంత్రి గారికి తెలుసును. అవకాశం దొరికితే అరాచకం రెచ్చగొట్టాలని చూసి పనస కాయ దొరికితే తద్దినం పెట్టాలని కాని మాకు ఉద్దేశం లేదు. మీరు సవ్యంగా చక్కగా పరిపాలన చేయాలి. ఈ విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెట్టకపోతే మా విద్యుక్తధర్మాన్ని నిస్మరించినవారం అవుతాము. మీకు భజన చేయడానికి కాదు మేము ఇక్కడ కూర్చున్నది. మీరు చేసిన తప్పులు ప్రజలలో చూపించి వారిలో చైతన్యం కలిగించాలి. మీరు సవరించుకోండి. ఇప్పుడు ఎన్నికలు లేవు కదా. ఇందిరా గాంధీ గారి దయ వల్ల ఐదు సంవత్సరాలవరకు ఆయుష్షు మీకు మాకు ఉంది. పోనీ మొత్తం ఐదు సంవత్సరాలు అనుకున్నా ఇంకా నాలుగు సంవత్సరాలు ఉంది. బాగా చేయండి. పంచాయతీ ఎన్నికలు గురించి చెప్పాలి. చెన్నారెడ్డి గారు ఎన్ని ఆర్డుమెంట్సు చెప్పినా లోకం నమ్మదు. పైగా నవ్వుతారు గ్రామ పంచాయతీ అనేది ప్రాథమిక మైనది. అక్కడ ఎన్నికలు జరపడానికి ఎందుకుభయం? ఎందుకు గుండెదడ! వాటికి ఎన్నికలు జరిపిక్కడా పంచాయతీ సమితులను జిల్లా పరిషత్తులను నిర్మాణం చేయాలి. మధ్య సమితులకు వెళ్ళి పార్టీ టికెటు ఇస్తాం అన్నారు. మొదట అట్లా అన్నారు. ఇప్పుడు మానుకుంటారని లోకం అంటున్నది. మాకు తెలియదు. మొండి చెయ్యి చూపించండి, మాకు అభ్యంతరం లేదు. పంచాయతీ సమితులలో మొండి చెయ్యి అధికారం నెలకొల్పితే, సమితులను పట్టుకుంటే జిల్లా పరిషత్తులు ఆటోమేటిక్. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు

మాచేతుల్లో ఉంచే పంచాయతీలు ఎక్కడకు పోతాయో చూద్దాం అనేది కదా మీ తత్వం? గ్రామ పంచాయతీల మీద మీకు విశ్వాసం, మర్యాద ఉందా అని అడుగుతున్నాను. ముమ్మాటికి లేదని మనవిచేస్తూన్నాను. కాని ఇది జ్ఞాపకం పెట్టుకోండి—మానవుడు ఒకటి తలస్తే దేవుడు మరొకటి తలుస్తాడు. ఆ దేవునిపై ఆయనకు నాకూ కూడా విశ్వాసం ఉంది.

3-40 p.m.

పట్టిపుర్తి గురించి ఒక మాట చెప్పాలి. పట్టిపూర్తి ఉత్సవమనేది అన్ని మతాలలోను వున్న సాంఘికాచారము. పట్టిపూర్తి చేసుకున్నారనే కడుపు మంటతో అట్లా మాట్లాడుతున్నారని చెప్పి అసలు విషయాన్ని మభ్యపరచి తప్పుడుగా చిత్రించి డిఫెన్స్ చేసుకొందామంటే చేసుకోనలేరు. పట్టిపూర్తి గురించి ఎవ్వరూ తప్పు పట్టటంలేదు. శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లు నేను కూడా చెప్పాను. రేపు 81 వ జన్మదినం జరుపుకుంటే నాకు చేతనైతే నా దగ్గరి డబ్బు పుంటే నాకు తోచినది ఒక కండువా, పంచె యివ్వడానికి నాకు ఏమీ ఆక్షేపణ లేదు. వారి జన్మదిన ఉత్సవానికి వెడతాను. వీరి పట్టిపూర్తి ఉత్సవాన్ని చరణసింగ్‌గారి జన్మదిన ఉత్సవముతో పోల్చి చూశారు. చరణసింగ్‌గారి జన్మదిన సందర్భముగా డిసెంబరు 23 వ కిసాన్ సెమ్మేళనాన్ని జరిపించారు, అప్పుడు ఆయన అధికారములో లేరుఅనేది జ్ఞాపకము పుంచుకోవాలి. రాజీనామా యిచ్చి బయట వున్నారు. కిసాన్ సమ్మేళన్ వారు వారి జన్మదినము చేస్తామని ఆ సందర్భముగా కిసాన్ నిధికి నిధులు కావాలని బహిరంగముగా ప్రకటించారు. అక్కౌంట్స్ ప్రకటించారు. ముఖ్యమంత్రులు వసూలు చేశారని అంటున్నారు. చేయలేదని నేను అనను. ఏ రూపముగా వసూలు చేశారు? ఇక్కడ జరిగిన పద్ధతిగా అక్కడ జరిగిందని వెంకటరావుగారు అంటారా? వెంకటరావుగారిని విచారణకు పంపించండి. మాకు అభ్యంతరం లేదు. పట్టిపూర్తి సందర్భములో ఎంత మందినుంచి ఎట్లా వసూలు చేసినది చెబితే తప్పు అంటారేమో? ఒక్కొక్క డాక్టరు నుంచి రు.50/లు కంపల్సరీ చందా వసూలు చేసినది కాదంటారా? దీనిమీద వచ్చింది గోల, ఈ గోలను కప్పిపుచ్చగలరా? ఒక వ్యక్తి అధికారములో వున్నా, లేకపోయినా ప్రజలకు సేవ చేసే సేవకుడిగా, గుర్తింపబడిన వ్యక్తిగా పట్టిపూర్తి ఉత్సవము జరుపుకొనవచ్చు. నాకు కూడ పట్టిపూర్తి ఉత్సవము చేశారు, తద్దినాలు పెట్టారు. ప్రతిపక్షాల వారు ఏదైనా చెబితే మీ నాయకులు ఏమి చేశారు? అని అంటారు. మన విధానము ప్రజా స్వామ్య విధానము కాబట్టి ఈ రకంగా మాట్లాడుకుంటున్నాము పట్టిపూర్తి లో వచ్చిన విమర్శలు దానికి సంబంధించినవా? అధికారములో వున్నా, లేకపోయినా ఆయన ప్రజాసేవా తత్పరతను గౌరవించగలినవారు ఎవ్వరైనా వారికి కావలసినవారు వుంటారు దాన్ని గురించి ఈనడింపు మాట్లాడనక్కర్లేదు. ఈగ్రంథ పడక్కర్లేదు. పట్టిపూర్తి చేసుకొన్నారనే కడుపు మంటతో మాట్లాడుతున్నారని అంటే మరి తగులు పడుతుంది, అటువంటి ప్రయత్నానికి దిగకండి. ఒక సంవత్సర పాలన తరువాత ప్రభుత్వములోని లోపాలను ఎత్తి చూపించడం మా కనీస కర్తవ్యము కాబట్టి ఈ తీర్మానమును ప్రవేశపెట్టాము. దీనిని ఒక హెచ్చరికగా

తీసుకోండి. మేము చెప్పినవాటిల్లో ఏమైనా నిజము వుంటే సరిదిద్దుకోండి ప్రజలకు సేవ చేయండి. ప్రజలపైన విశ్వాసము వుంటే ప్రజలలోకి రండి అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—Now I am putting the motion to vote.

The question is :

"This House expresses want of confidence on the Council of Ministers headed by Dr M. Channa Reddy "

The motion was lost.

Mr. Speaker :—The House now stands adjourned to meet again at 6-00 p.m. to-day

(The House then adjourned to meet again at 6-00 p m. on 16th 3-45 p.m. March, 1979).

The House reassembled at 6-00 p.m.

(Mr. Deputy Speaker in the Chair)

Matters Under Rule 329
re: (1) Removal of 92 employees of Siris Limited

(శ్రీ) సిహెచ్. విరల్ రెడ్డి:—అధ్యక్షా, సెరిస్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని విజయవాడలో వుంది, ఆ కంపెని మేనేజిమెంటు దాదాపు 20 సంవత్సరాల నుండి అక్కడ పని చేస్తున్న 92 మంది కార్మికులను చట్ట విరుద్ధంగా అన్యాయంగా తొలగించటం జరిగింది ఈ విషయాన్ని లేబరు మంత్రిగారి దృష్టికి. మీదృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం జరిగింది. అయిగా ఇంతవరకు ఆ మేనేజిమెంటు పై ఎలాంటి చర్య తీసుకోలేదు. ఈ విషయంలో లేబరు మినిష్టరు తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు పిలచినా మేనేజిమెంటు వారు రావడం లేదని చెబుతున్నారు. ఈ విషయంలో హెల్తు మినిష్టరు గారికి కూడా సంబంధం వుంది. లేబరు విషయంలో లేబరు మంత్రిగారు డ్రగ్ కంట్రోలు యాక్టు క్రింద హెల్తు మినిష్టరుగారు చర్యలు తీసుకోవాలి. వీరిద్దరు కలసి చర్యతీసికొంటే ఆ 92 మందికి ఉద్యోగాలు దొరుకుతాయి కనుక ఆ ఇద్దరు మంత్రుల ద్వారా తమరు స్టేట్ మెంటు ఇప్పించాలని కోరుతున్నాను.

Minister for Labour (Sri G. Venkataswamy):—Sir, the Siris Employees Union, Hyderabad, was registered at Hyderabad to represent the workers in the Siris Laboratories in Hyderabad Subsequently, the Union has approached the Deputy Commissioner, Labour, Hyderabad who is the Deputy Registrar of Trade Unions to amend the Bye-laws, extending the Jurisdiction of the Union over Vijayawada and amendment was registered. 92 employees of Siris submitted a letter to the department to the effect that they resolved at a meeting that they were

not members of this Union ; and thus the Union has no local-stand to raise the Industrial dispute over the Vijayawada Unit of this company and elected four representatives to represent the grievances of the workers. The Writ Petition has also been filed by two Vijayawada Employees in the High Court of Andhra Pradesh, questioning the authority of the Deputy Registrar of Trade Unions, Hyderabad in extending the area of operation of Hyderabad unit to Vijayawada. The Writ Petition is pending. Between August and November 1978, the above Siris Employees Union raised the dispute with the Management over the termination of the services of 58 work-men. The disputes was admitted by the Assistant Commissioner of Labour in conciliation in two batches in respect of seven workers The failure conciliation report was sent to the Government and a reply was given to the Union-stating that five of the seven workmen have already resigned voluntary and the remaining two were the workers of Siris Private Limited. Another conciliation report in respect of 51 workmen was also received out of these 51, 16 have resigned, three workers were terminated because of the continuous absence, under the Standing Order. One was retrenched due to closure of Painting Section and another was also removed from service after domestic enquiry. The other 30 workmen were said to be not employed by the Siris Private Limited but by its sister concern, whose Managements are different The Conciliation Officer has therefore informed the Union to raise an industrial dispute with the respective managements. But the Union has not so far raised any industrial dispute with the Conciliation Officer

On 6-2-1979, the Joint Commissioner of Labour convened a meeting at Hyderabad but the Union representatives did not participate in the meeting. The representatives of the Management participated in the meeting and said that since the 17 workers belonging to their unit had already received their terminal dues and have either resigned or were retrenched and the other four workers were dealt with as per the Standing Orders of the Company. There is no industrial dispute in respect of them. However, the conciliation report received in respect of them is under examination About a week back I received a list of 92 workmen from the Union alleging that they were locked out by Siris Management and its sanctioned Associated companies at Vijayawad, The above lost covers the names of 58 work men in whose case to conciliation report has already been received. In the case of 27 workmen the Assistant Commissoner of Labour, Vijayawada held a conciliation proceeding on 13-3-1979 and 14-3-1979.

During the conciliation meeting, the Management stated that of the 27 workmen, 8 workers resigned, two workers were removed due to absence from the duty from 18 to 20 days. Three were dismissed on the charges of mis-conduct after the enquiry. One worker stopped attending work ; two trainees who had completed their period of four months were removed as per the terms of contract and the remaining eleven persons did not belong to the Siris Laboratories. The efforts of the Conciliation Officer, to solve the dispute ended in failure.

Necessary action will be taken by the Government immediately after the receipt of the failure report. I am however, instructing the Commissioner of Labour to hold a joint meeting for settling the disputes.

(శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి:—అధ్యక్ష, మంత్రిగారి ప్రకటనలో స్వంతంగా వారే రిజైను చేసినట్లు చెప్పారు. అది వాస్తవం కాదు. నావద్ద లెటరు ఉంది. మీ ద్వారా వారికి అందిస్తాను. వారు రిజైను చేయలేదు. బలవంతంగా రిజైను చేయించారు. రెండవది, ఆ మేనేజిమెంట్ పిలిస్తే కూడా రావడం లేదు. ఎన్నోసార్లు రాలేదని మినిస్టరుగారే చెబుతున్నారు. మేనేజిమెంట్‌కు వ్యతిరేకంగా ఏమి చర్యలు తీసుకున్నారు? లేబరు మినిస్టరుగారు నిస్సహాయస్థితిలో వున్నారు. హెల్తు మినిస్టరుగారు వీరు, యిద్దరు కలసి సమస్యను పరిష్కారము చేయాలి. హెల్తు మినిస్టరుగారు వచ్చిన తరువాత స్టేట్‌మెంటు యివ్వమని చెప్పండి. 6-10 p.m.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—హెల్తు మినిస్టరుకు ఏమి సంబంధం?

(శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి:—డ్రగ్ మ్యానుఫాక్చరింగు వుంది. లేబరు మినిస్టరుగారు వారిమీద ఎలాటి కంట్రోల్స్ పెట్టి చర్య తీసుకోడానికి చట్టములో ప్రొవైడ్ చేయలేదు. డ్రగ్ కంట్రోల్స్ యాక్టు వుంది. దానిప్రకారం భయ పెట్టి చేస్తే ఆ సమస్య పరిష్కారము అవుతుంది. మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. స్టేటుమెంటు చదివి వూరుకున్నారు. చర్యల గురించి ఏమి చెప్పడం లేదు. సుదీర్ఘంగా చెబితే బాగుంటుంది.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—వారు సుదీర్ఘంగా స్టేటుమెంటు యిచ్చారు.

(శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి:—ఆ స్టేట్ మెంటులో ఏముంది? 92 మందిని తొలగించారు. పరిష్కారం ఎలా చేస్తారు?

మిస్టర్ డిప్యూటి స్పీకరు:—హెల్తు మినిస్టరుగారు వచ్చిన తరువాత చూస్తాము

re: Shortage of Railway Wagons in Gudur Railway Station Nellore District, for Lifting Stock of Limes

Minister for Roads & Buildings (Sri M. Manik Rao) : Sir, in September, 1978, the Member has raised the matter relating to shortage of Wagons in Gudur Railway Station of Nellore District for Lifting Limes. The following statement was made by me on 11-9-1978 in Assembly :

2. The South Central Railway which was consulted on shortage wagons in Gudur Railway Station of Nellore District for lifting limes, stated that the limes traffic originating at Gudur during the season from January to July (the peak season being March to July) every year is mainly towards Delhi and the largest quantity of traffic offered during any previous season was in 1975 and was 16.3 tonnes on an average daily. This traffic was cleared by hauling one bogie parcel van of 15 tonnes carrying capacity by No. 17 Madras-Jammu Tawi Janata Express and by the two luggage compartments of the same train with 4 tonnes each. Similar arrangements were made during 1978 also. However, there were some difficulties during 1978 in clearing the traffic owing to paucity of vans as these were held up at unloading points in the Northern and Eastern Regions.

3. The South Central Railway also stated that about 20 new

parcel vans were received on this Railway after a good deal of effort. The position considerably improved in September, 1978 and the traffic was cleared. Every endeavour is always made to clear the offering traffic without delay. A close watch is being kept on its clearance.

4. After reading out the statement on the floor of the House the Hon'ble Member had brought to my notice that large quantity of lime were still lying uncleared. I have assured that the matter will be taken up with the South Central Railway authorities. In view of this assurance, the General Manager, South Central Railway who was addressed, informed that orders were issued to the effect that whenever room was available, the Gudur Station would be loading lime in a parcel van which would be moved by Jayanthi Janata Express from Gudur It would give the necessary relief for the time being for the despatch of lime, from Gudur.

5. In the circumstances stated by the Honourable Member, the State Government will now address the Railway Board and Minister of Railways immediately for making ... arrangements for allotment of rebuired number of wagons ... the clearance of lemons from Gudur Railway Station from time to time.

(శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు:— అధ్యక్షా, ప్రతీ సంవత్సరము ప్రతి సీజనులో జరుగుతున్నది. గూడూరు ద్వారా నెల్లూరు ద్వారా జరుగుతుంది. మాకు నిమ్మతోటలు వున్నవి. అవే మాకు ఆధారం. దానికోసము ఎన్నో తంటాలు పడుతున్నాము. ఎప్పటికప్పుడు యిది సమస్యగా తయారు గాకుండా ఒకసారి రైల్వే అధికారులతో కలసి సంవత్సరములో ఎంత అవసరమునదని ప్రతి రోజు యిన్ని వ్యాగన్లు కావలసివస్తాయని ఒక పద్ధతి ప్రకారము పరిష్కారం చేసుకుంటే బాగుంటుంది. 500 రూపాయలు వచ్చే చోట 30 రూపాయలు వచ్చే దయనీయమైన పరిస్థితులు వున్నవి. దేనికి మార్కెటు లేకపోయినా నిమ్మ కాయలకు మార్కెటు వుంది. వాటిమీద ఆధారపడే యీ చొక్కాలు వేసుకొని తిరుగుతున్నాము. రైతులను కొంతవరకు అవే కాపాడుతున్నాయి. ఏదో ఒక నిమ్మకాయల మూట ఎత్తుకొని పోతే 600 వస్తాయి ఒక ఫ్లాట్ వడ్లు కొనుక్కొని ప్రతకవచ్చు. ఇక ఆ ఆపకాశం లేకపోతే ప్రతకడమే కష్టం అవుతుంది. దీనిని సీరియస్‌గా తీసుకొని శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

(శ్రీ యం. మాణిక్‌రావు:— నేను మొదలే మనవి చేశాను. రైల్వే మినిస్టరు గారు దండావతే గారు 20,21 లలో రమ్మని నన్ను పిలిచారు. We have got some discussions there. Definitely I will raise this point there for discussions.

(శ్రీ కె.బి. సిద్ధయ్య:— అధ్యక్షా, నిన్న ఎస్.సి, ఎస్.టి లకు చెందిన వారు ఒక ప్రదర్శన జరిపారు, దానికి సంబంధించి 329 క్రింద యిచ్చాను. ఈ ఉదయం యిచ్చాను.

Mr. Deputy Speaker:— Yes, that was passed on to the concerned Ministers. That is under consideration.

(శ్రీ కె.బి. సిద్దయ్య:— నేను యిప్పుడు విషయం చెబుతాను. మార్నింగ్ ఇచ్చిన తరువాత మంత్రిగారు సమాధానం చెప్పే పద్ధతి వుంది

Mr. Deputy Speaker — It is alright that will be taken up please..

(శ్రీ కె.బి. సిద్దయ్య.— ఎప్పుడు తీసుకుంటారో చెప్పండి.

Mr Deputy Speaker:— I think it will be taken on Monday or so

Calling Attention to Matters of Urgent Public Importance

re: (1) Misappropriation Charges against Sri Chalama Reddy, Business Manager, Sidhout, Agrl-Development Bank Cuddapah District.

సహకార శాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాధరెడ్డి) :— శ్రీ జి వి. చలమారెడ్డి చేసిన ఈ క్రింది అవకతవకలను కడప వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ప్రాంతీయ అధికారి శ్రీ బి అంబరీషుడు ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకువారి దృష్టికి తెచ్చారు:

1. రూ. 1000/— ల దుర్వినియోగం చేయుట. అది దరిమిలా తిరిగి చెల్లించబడింది.

2. పోసేజి క్రింద చెల్లించబడిన రూ. 400/-లకు సరియైన లెక్కలను చూపకపోవుట.

3. ప్లాంటులు వగైరా కొనుగోలు చేయుటకు 30—6—1978 తేదీన డ్రా చేసిన రూ. 292/-లకు సరిగా లెక్కలు చూపకపోవుట.

4. ఆఫీసు సంపుసెట్లు మరియు ఇంప్లిమెంట్సు లిమిటెడు వారికి 23—8—78 వ తేదీన రూ. 9838/-లకు 8 చెక్కులను నగదు నిల్వను పరిశీలించకుండా ఇచ్చుట. అందుచేత అవి నిరాకరించబడుట.

5. 1977 ఆగస్టులో డ్రా చేసిన రూ. 3000/-ల రుణానికి సంబంధించిన మోటారు సైకిలును, రిజిస్ట్రేషను పుస్తకమును తెచ్చి చూపలేకపోవుట.

6. డ్యూటీలోలేని అటెండరుకు రెండు నెలల కాలానికి వేతనమును చెల్లించుట.

7. 1977—78 సంవత్సరపు సీజనులో అద్దెకు తీసుకొనబడిన వాహనమునకు లాగ్ పుస్తకమును నిర్వహించకపోవుట.

8. ఏ రోజుకారోజు నగదు పుస్తకమును నిర్వహించకపోవుట.

9. మే, జూన్ నెలలో స్టేషనరీ మరియు లెక్కపుస్తకముల కొనుగోలు కుగాను ఖర్చుచేసిన రూ. 1,964-50 పైసల మొత్తమునకు సరియైన లెక్కలు వ్రాయకపోవుట.

10. కొటేషన్లు తీసుకొనకుండా ఫర్నీచరును కొనుగోలు చేయుట.

11. సూపర్ వైజరు అయిన (శ్రీ) ఎన్. రాజుల్ రెడ్డిపై గల అభియోగములకు సంబంధించిన రికార్డును, ఫైలును చూపలేకపోవుట.

12. పార్శీయ అధికారి వచ్చుచున్నారని ప్రకటించినప్పటికి 16—9—78 తేదీన డ్యూటీకి హాజరుపడరు అగుట.

13. 1978 మే నుండి 1978 సెప్టెంబరు వరకు పర్యటన వివరాలను, పర్యటన దినచర్యలను నివేదించకపోవుట.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు (శ్రీ) జి. వి. చలమారెడ్డిని సంజాయిషీ ఇవ్వవలసిందిగా కోరింది. (శ్రీ) చలమారెడ్డి ఇచ్చిన సంజాయిషీ సంతృప్తికరముగా లేనందున ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకుకు చెందిన ఒక సీనియరు అధికారి విచారణాధికారిగా నియమించబడ్డారు. విచారణాధికారి నివేదిక రావలసివుంది.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు మేనేజింగు డైరెక్టరు కడపలో 23—2—79 తేదీన జిల్లా కార్యక్రమాలను సమీక్షించు సమావేశమును జరుపుచుండగా ఉదయం 10-30 గంటలకు (శ్రీ) అంబరీషుడు మేనేజింగు డైరెక్టరుకు వ్యక్తిగతపూర్వకంగా ఒక ఫిర్యాదుచేశారు. (శ్రీ) చలమారెడ్డి 22—2—79 తేదీ రాత్రి చెప్పు తీసుకొని తన మీదికి వచ్చాడని,
6-20 p m. అసభ్యకరమైన మాటలు అన్నాడనీ, తనను చంపుతానని బెదిరించాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

(శ్రీ) జి. వి. చలమారెడ్డిని 23—2—79 తేదీన సస్పెండు చేశారు. ఆయనపై అవసరమైన తదుపరి చర్య తీసుకోబడుతున్నది.

(శ్రీ) వి. శివరామ కృష్ణారావు :—అధ్యక్షా, వారిమీది ఉన్న అభియోగాలు చాలాపరకు తేలాయని చెప్పారు. క్యామ్‌బుక్ కూడా మెయిన్ టెయిన్ చేయలేదని వారు ఒప్పుకున్నారు. ఆ అంబరీషుడు అనే రీజనల్ ఆఫీసరు పోయినప్పుడు ఆ ఎంక్వయిరీ సందర్భంగా ఆయన అక్కడ ఉన్నాడు. 20—2—1979 న తోడుతో కొట్టాలనే ప్రయత్నం జరిగింది. తరువాత హత్యా ప్రయత్నం జరుగుతుందనే భయంతో పోలీసులకు కంప్లయింటు కూడా చేయడం జరిగింది. అయినా ఈనాటికి ఆయనను అదే పదవిలో ఉంచితే ఆ కార్యక్రమాన్ని ఎలాగ నిర్వహించగలుగుతారో నాకు అర్థం కావడంలేదు. ఆ బ్యాంకులో బిజినెస్ మేనేజరుగా పని చేస్తున్నాడు, ఇన్ని తప్పులు చేసాడని తేలిన తరువాత ఆయనను ఎందుకు సస్పెండు చేయలేదు ?

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :—అతనిని 28—2—1978న సస్పెండు చేసారని చెప్పాను,

(శ్రీ) వి. శివరామకృష్ణారావు :—చాలా మంచిది. పూర్తి విచారణ జరిపించి తగు శిక్ష ఎప్పటికి వేస్తారో చెబుతారా ?

(శ్రీ) ఎన్. అమరనాధరెడ్డి :—శిక్ష వేసేది మంత్రి కాదు. అతని ఎడల సరిగా ప్రవర్తించలేదని మేనేజింగు డైరక్టరు తాత్కాలికంగా సస్పెండు చేసారు. ఎంక్వయిరి ఆఫీసరు నివేదిక రావలసి ఉంది. According to rules they will take all necessary action.

(Call-attention matter No. 2 was postponed).

re; (3) Retrenchment of attenders in Nagarjunasagar Canal Department :

Sri G. V. Sudhakar Rao : —Sir, no retrenchment of attenders, Low paid employees working in Nagarjunasagar right and left canals who have put in more than 10 to 15 years service took place in Febru ary or March, 1979. Hence no hardship was caused to the above Low paid employees.

(శ్రీ) సిహెచ్. కాళయ్య (కొత్తగూడెం) :—అధ్యక్షా, ఇటీవల ప్రభుత్వం నుంచి చీఫ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ వారికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అటెండర్సును రిట్రెంచి చేయవలసి ఉంటుందని, రిట్రెంచి చేయమని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయినా లో పెయిడ్ ఎంప్లాయీస్ అనే ఉద్దేశం తో ఇంకా వారిని రిట్రెంచి చేయలేదు కాని మార్చి 80 లోగా వారందరిని రిట్రెంచి చేస్తారని అంటున్నారు. కావున దీని విషయంలో మంత్రిగారు స్పష్టంగా ఒక ప్రకటన చేయాలి నాగార్జునసాగర్ లెఫ్టు కెనాల్‌లో పనిచేస్తున్నటువంటి అటెండర్సును కాని వర్కు ఇన్‌స్పెక్టర్స్‌ను కాని మేము రిట్రెంచి చేయడం లేదని స్పష్టంగా మంత్రిగారు ప్రకటన చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

(శ్రీ) జి. వి. సుధాకరరావు :—రిట్రెంచ్‌మెంటు చేయబడలేదని నేను చెప్పాను; అయితే ఈ అటెండర్సు చాలామంది ఉన్నారు, అందుకోసం అటెండర్సు పద్ధతిని అదువులో పెట్టాలని, దానికి తగిన రేషనలైజేషను చేయాలనే ఉద్దేశ్యంతో నాగార్జునసాగర్ రైట్ అండ్ లెఫ్టు కెనాల్స్ చీఫ్ ఇంజనీర్లకు ప్రాయడం జరిగింది. అయితే దాని ప్రకారంగా రిట్రెంచ్‌మెంటు అవుతుందా, ఎవరు రిట్రెంచిమెంటు అవుతారు అనే వివరాలు నాదగ్గర లేవు, అయితే ఏం పరరీ ఎంప్లాయీస్ ఎవరైనా ఉంటే వారు బహుశా రిట్రెంచ్ కావచ్చు. కాని రిట్రెంచ్ చేసేవారిని మళ్ళీ అక్కడ అవకాశం ఉంటే అక్కడే అబ్‌జార్బ్ చేసే ప్రయత్నం కూడా ఉంది.

PAPERS LAID ON THE TABLE

Amendment to rule 65 of the Andhra Pradesh Cooperative Societies Rules, 1964

Sri N. Amarnatha Reddy :—Sir. I beg to lay on the Table a copy of the amendment to rule 65 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964, issued in G.O,Ms.No. 57. Food and Agriculture (Coop. IV) Department, dated 6—2—1979 and published in the Rules

supplement to Part-II of the Andhra Pradesh Gazette issue No. 7 dated 15—2—1979, as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Co operative Societies Act, 1964.

Mr. Speaker—Paper Laid on the Table.

Annual financial statement for the year 1979-80 and supplementary Financial Statement for 1978–79 of the Andhra Pradesh Electricity Board.

Sri N. Amarnatha Reddy :—Sir, on behalf of the Minister for Finance and Power, I beg to lay on the Table a copy of the Annual Financial Statement for the year 1979-80 and supplementary Financial Statement for the year 1978-79 of the Andhra Pradesh State Electricity Board, as required under sub-section (3) of the section 61 of the Electricity (Supply) Act, 1948.

Mr. Speaker :—Paper Laid on the Table.

Notification issued with G.O.Ms. No. 1071, Revenue (S) dated 20 6-78 amending Andhra Pradesh Sales Tax Rules, 1957.

Sri G. V. Sudhakar Rao :—Sir, I beg to lay on the Table a copy of the notification issued with G. O. Ms. No, 1071, Revenue (S) dated 20—6—1978. amending the Andhra Pradesh General Sales Tax Rules, 1957 and published at pp. 257-258 of the Rules Supplement to Part-I of the the Andhra Pradesh Gazette dated 20—7—78, as required under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act. 1957.

Mr, Speaker :—Paper laid on the Table.

Sri K. B. Narasappa :—As per the direction of the Speaker yesterday (15-3-79) I beg to lay on the Table of the House a copy of the D,O.L.R. No. PS—M.S. 78895 dated 13—9—78 of Sri Bhanupratap Singh, Union Minister of State for Agriculture and Irrigation, New Delhi addressed to Sri M. Channa Reddy, Chief Minister, Andhra Pradesh, Hyderabad regarding cane price payable by Sugar Factories in season 1978-79.

Mr. Speaker:—Paper laid on the Table.

GOVERNMENT BILL

The Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1979.

Sri V. NageswaraRao :-Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1979.

Mr. Deputy Speaker: Motion moved.

(Pause)

Mr. Deputy Speaker: The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1979."

The motion was adopted, and the Bill was introduced.

Annual Financial Statement (Budget) for 1979-80. Demands for Grants—

Sri P. Ganga Reddy: I beg to move :—

"That the Government be granted a sum not exceeding Rs. 5,55,71,000 under Demand No. IX—Excise Administration"

Mr. Deputy Speaker: Motion moved.

Sri N. Janardhana Reddy : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 22,77,11,700 under Demand No. VI—District Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 6,58,38,000 under Demand No VII—Land Revenue Department.

"That the Government be granted a sum not exceeding Rs. 2,08,60,000 under Demand No. VIII—Stamps and Registration".

"That the Government be granted a sum not exceeeding Rs. 2,47,86,000 under Demand No. XIX—Political and other Pensions".

"That the Government be granted a sum not exceeding Rs. 10,11,64,000 under Demand No. XXX—Relief on account of Natural calamities.

Mr. Deputy Speaker :—Motions moved.

Sri G. V. Sudhakara Rao :— Sir, I beg to move :

"That the Government granted a sum not exceeding Rs. 5,13,71,000 under Demand No. X—Commercial Taxes Administration".

Mr. Deputy Speaker :—Motion moved.

Sri V. Venkatanarayana :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 65,57,000 under Demand No. XXXII—Administration of Religious Endowments".

Mr. Deputy Speaker :—Motion moved.

Sri A. Veerappa :—Sir, I beg to move :

t "That the Government be granted a sum not exceeding Rs. 1,57,07,000 under Demand No. XXVI—Civil Supplies Administra-

Mr. Deputy Speaker :—Motion moved.

Sri Bhattam Sirama Murthy:—I move :

To reduce the allotment of Rs 22,77,11,700 for District Administration by Rs. 100/—

విశాఖపట్నం జిల్లా పరిపాలనా యంత్రాంగం స్థానికమంత్రి చెప్పుచేతలో వుండి—వారి వ్యక్తిగత కోసం తాబేదార్లుగా వ్యవహరిస్తూ మంత్రిగారికి మీటింగులు ఏర్పాట్లు చేయుటము వారికి జనానీకాన్ని సమకూర్చుటకు ప్రభుత్వవుద్యోగులను, కార్లను అధికారమును వినియోగిస్తూ కేవలం పాక్షికంగాను—పక్షపాతం వైఖరితో పనిచేస్తున్నందుకు నిరసనగా—

Sri Ch. Rajeshwara Rao:—I move:

To reduce the allotment of Rs 22,77,11,700 for District Administration by Rs 100/—

జిల్లా స్థాయిలో (పరిపాలన) విపరీతమైన లంచగొండి విధానము అవినీతి దుర్వినియోగము పక్షపాతము కేసుల పరిష్కారములో జాప్యమునకు, ప్రజలు వివరీతంగా బాధలకు గురిఅవుతున్నందుకు వీటిని అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 22,77,11,700 for District Administration by Rs 100/—

రాష్ట్రప్రభుత్వం ఆదేశాలను మరియు అభివృద్ధికరమైన చట్టము అనగా రుణ విమోచరణచట్టము, వికేంద్రీయనిషేద భూమి చట్టము, భూసంస్కరణచట్టము అమలు జర్పటంలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 22,77,11,700 for District Administration by Rs. 100/—

"For the failure of the Government in achieving the emotional integration of the District administration with the common public"

To reduce the allotment of Rs. 22,77,11,700 for District Administration by Rs 100/—

"To criticise the rampant corruption prevaialing at all levels of the District Administration".

Sri M. Omkar—I move.

To reduce the allotment of Rs. 22,77,11,700 for District Administration by Rs. 100/—

"Since the Government have failed to streamline the District Administration free from red-tapism, corruption anthoritarianism"

To reduce the allotment of Rs. 22,77,11,700 for Disirict Administiation by Rs. 100/—

"Since the Government have failed to protect the interests of Scheduled Castes, Scheduled Tribes and othet Weaker Sections in the district".

Sri P. Janardhan Reddy:—I move:

To reduce the allotment of Rs. 22,77,11,700 for District Administration by Rs. 100/—

"For not making Talukas co-terminus with Panchayat Samithis".

Sri Kasu Venkata Krishna Reddy:—I move:

To reduce the allotment. of Rs. 22,77,11,700/— for District Administration by Rs. 100/—

"Proper balance must be introduced between the areas of district administration in between the bureaucracy and regular representatives, resulting in efficient administrative system".

Sri Desini China Mallaiah :— I move:

To reduce the allotment of Rs. 22,77,11,700 for District Administration by Rs. 100/-

కరీంనగరు జిల్లా పరిషత్తు రోడ్ గ్యాంగ్ వర్కర్స్‌ను ప్రతి కి.మీ మానములకు permanent చేయుటకు పర్మినెంటు చేయకపోవడము ప్రతి కి కిలోమీటర్లకు గ్యాంగ్ కార్మికులను ఏర్పరచలేనందులకు విమర్శనగా—

Sri Bhattam Sri Rama Murthy :— I move:

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

అనకాపల్లి తాలూకా మునగపాక గ్రామంలో సర్వే పూర్తిఅయినా అవకతవకలు వున్నందున పట్టా భూమికి అతని సర్వేనెంబరు విస్తీర్ణము నికరంగా తెలియని పరిస్థితి వున్నందున అక్కడ తిరిగి సర్వే చేయనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100-

విశాఖజిల్లా సబ్బవరం సమితి ప్రాంతంలో పంటలు ప్రతీ సంవత్సరం పోతున్నప్పటికీ సరియైన నీటి వసర్లు లేనప్పటికి మిక్కిడ ఎడిషనల్ ఎసెస్ మెంట్ వసూలుచేస్తూ రైతాంగానికి కష్టం కలిగిస్తున్నందున—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/

పట్టాదార్ల పాస్‌బుక్‌లు యివ్వనందుకునూ జాయింటు పట్టాలు నేటివరకు విభజన చేయనందున్ను చిన్న రైతులకు భూమి శిస్తు రద్దుచేయడం శిస్తులు తగ్గించడం నేటివరకూ జరపనందునకూ—

To reduce the allotment of Rs. 6,58,38.000 for Land Revenue Department by Rs 100/-

మెదక్ జిల్లా, నర్సాపూరు తాలూకాలో గ్రామం పూట్లలో పట్వారిగారు తమ భార్య పేరిట తమ సహోదరుల పేరిట ఎస్.నెం. 230—1,2,3 పొరంబోకు భూములు పట్టాలు చేసుకున్నారు ఇంతవరకు రద్దుచేసి భూమిలేని హరిజనులకు ఇవ్వగలందుకు విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by 100/-

రాష్ట్రంలో ప్రభుత్వం శిస్తు వసూళ్లలో రైతులను నిర్బంధం ఉపయోగించి బలవంతంగా వసూలు చేస్తున్నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

రెవిన్యూ పాలనలో మౌలికమైన మార్పులు తీసుకురావటంలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

"To criticise the failure of the State Government is abolishing the out moded land revenue system and to replace it by a scientific system tax based on principles of equity and social justiee".

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

"To critisise the day light malpractices that are going on in the implemeutation of the records of rights in land Act".

To reduce the allotment of Rs. 6.58,38,000 for Land Revenue Department by Rs. 100/-

"To criticise the oppressive and coersive methods. in collecting the land revenue, despite the legitimate request of the peasents to give reasonable time to dispose of their products on reasonable prices"

To reduce the allotment of Rs,6,58,38,000/- for land Revenue Department by Rs. 100/-

"For the signal failure of the Government in introducing the pattadars pass books".

To reduce the alltment of Rs. 6,58,38,000/- for Land Revenue Department by Rs. 100/-

"For the inordinate delay in comming forward with an Inam Act covering the Service inams in Telangana area".

To reduce the allotment of Rs.6,58,38,000/- for Land Revenue Department by Rs 100/-

"For the failure of the State Government in producing adequate number of Surveyors to cater to the needs of each taluk."

To reduce the allotment of Rs. 6,58,38,000/- for Land Revenue Department by Rs. 100/-

" for the failure of the State Government to abolish the vatandari system lock stock and barrel".

To reduce the allotment of Rs. 6,58,38,000/- for Land Revenue Department by Rs. 100/-

" To critcise the policy of collecting wet rates for the land irrigated by lift irrigations drawing wuter from the precarious sources of irrigation".

To reduce the allotment of Rs. 6,58,38,000/- for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకా, గ్రామం తిర్మాపూరులో ఎస్. నెం, 22 పొరంబోకు భూమిని భూమిలేని హరిజనులకు బలహీనవర్గాలకు పట్టా అయినప్పటికి అధిక భూమివల్ల భూ ఆమందులు ఆధీనములో చట్టవిరుద్ధముగా వుంచుకున్నట్లుగా వైవారు పలుసార్లు అర్జీలు యిచ్చినప్పటికిన్ని చర్యలు తీసుకొనుటకు విఫలమైనందుకుగాను.

To reduce the allotment of Rs. 6,58,38,000/- for Land Revenue Department by Rs. 100 —

మెదక్ జిల్లా నర్సాపూరుతాలూకా, గ్రామం తిర్మాపూరుఎస్. నెం.22చట్టవిరుద్ధమైన పట్టాలు చేసుకొని మరియు కొంత భూమిని తమ అధీనములో వుంచుకున్నారు. వారలయొక్క పట్టాలను రద్దుచేయుటకు వారలను తొలగించి భూమిలేని హరిజనలకు పట్టాలు యిచ్చుటలో విఫలమైనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 6,58,38,000/- for Land Revenue Department by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూరు తాలుకాలో గ్రామం బొల్లారంలో ప్రభుత్వం పొరంబోకు భూమి ఎస్. నెం. 84 ఎ 164 ఎకరము భూమి చట్టవిరుద్ధంగా శ్రీ మధుసూధన రెడ్డి అధీనములో వుంచుకున్నారు. యిట్టి భూమినుండి వారిని తొలగించి భూమిలేని పేదవారలకు పట్టాలవైన ఇచ్చుటలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,31,000/- for Land Revenue Department by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకాలోని గ్రామం దేగలపల్లి మాజీ పట్వారీ చట్ట విరుద్ధంగా తమ పేరిట మరియు తమకుటుంబ సభ్యులపేరిట ఎస్. ఏం. 117–7,8,2 ప్రభుత్వము పోరంబోకు భూములు పట్టాచేసుకొనుట జరిగినది. కాని ఇంతవరకు రద్దుచేసుడంలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

గ్రామం పెద్దగోటములో ఎస్. నెం: 267, 268, 269, 270, 271, 272, 273, 274, 275, 276, 277, 278, 279, 280, 281, 282, 283, 284, 285, 286, 287, 288, 289, 290, 291, 292, 293, 294, 295, 318, 319, 320 గల దస్నగడ్డ భూములు, ఎదరు కాబిజు లేవన్న రికార్డులో సృష్టించి ఇనాం రద్దు శ్రీ తహసిల్దారుతో ముల్ఖాఖ అయ్యి శ్రీ సబ్-కలెక్టరు, మెదక్ డివిజను వారికి తెల్సికూడా సంతకము పెట్టి సర్టిఫికేట్ యిచ్చినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకా, గ్రామం శివంద్రాపూరు మిర్కా- శివంపేటలో భూస్వాములు, ప్రభుత్వం భూములు చట్టవిరుద్ధంగా పట్టాలు చేయించుకున్నారు. తమ ఆధీనములో వుంచుకున్నారు వాటిని రద్దుచేసి వారి ఆధీనమునుండి తొలగించనందుకు విఫలమైనందుకు గాను—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకా, లోని గ్రామం సోలక్‌పల్లిలో ప్రభుత్వం భూములు ఎస్. నెం: 901, 849, 867 స్థానిక భూస్వాముల చట్టవిరుద్ధంగ పట్టాలు చేసుకున్నా వాటిని రద్దుచేయటంలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకా, గ్రామం చండూరులో ప్రభుత్వం భూములు చట్టవిరుద్ధంగ ఎస్. నెం: 708 కారీజు భూము ఎ62-08 పట్టా చేసుకున్నట్లుగా సృష్టించుకొని, అనుభవించుచున్నారు. వీటిని రద్దుచేసి వెంటనే భూమిలేని వారకు ఇవ్వనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకాలో, గ్రామం ఎల్లమ్మగూడంలో ప్రభుత్వం భూములు ఎస్.నెం: 449, 615, 500, 509, 330-2, 330-3, 649, 446-1, 444, 446-2, 648, 330, 198, 460, గలభూములు పట్టా చేసుకున్నారు. దీనిపైన విచారణ జరిగినది. గౌరవనీయులగు రెవిన్యూమాత్యులుగారు రద్దుచేస్తూ

వున్నట్లుగా అసెంబ్లీలో ప్రకటించారు. కాని ఆచరణలో యథావిధిగా వున్నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 65,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా గ్రామం పెద్దగోటముకులాలో ప్రభుత్వం భూములు ఎస్.నెం: 64–3. 2, 35, 1. 72, 263, 594, 34–35, 84–9, 64–11, 84–76 చట్టవిరుద్ధముగ భూస్వాములు పట్టా చేసుకున్నారు వాటిని రద్దుచేసి పేదవారికి ఇవ్వటంలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకా లో గ్రామం కానుకుంటలో భూస్వాములు ప్రభుత్వ భూమి ఎస్.నెం: 807, మంజూరులేక తమ అధీనము లో చట్టవిరుద్ధంగా వుంచుకున్నారు. వారిని ఖాళీచేసి పేద భూమిలేని వారలకు ఇప్పించటంలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58, 38,000 for Land Revenue Department by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరులో గ్రామం చెన్నాపూరు పట్వారు తమ కుమారులైన గోపాలరావు మరియు మైనరు సంజీవరావు గారల పేరిట ప్రభుత్వ పోరంబోకు భూమి ఎస్,నెం: 64 భూమిని చట్టవిరుద్ధంగా పట్టాలు చేయుట జరిగినది. అట్టి పట్టాలు రద్దు చేసి భూమిలేని హరిజనులకు ఇవ్వటానికి విఫలమైనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,33,000 for Land Revenue Department by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా గ్రామం కప్కాయ పల్లిలో ప్రభుత్వం భూములు ఎస్. నెం: 42-8,9,7,6,21,5,10 చట్ట విరుద్ధంగ భూస్వాములు పట్టా చేసుకున్నారు. ఇట్టి పట్టాలను రద్దు చేయటకు విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలో గ్రామం సత్నాయ పల్లిలో భూస్వాములు ప్రభుత్వము బంజరాయి భూములు ఎస్. నెం. 48,109,156, 108,54,611,57,62,52 మరియు గ్రామం నాశారంలో ఎస్. నెం. 119 భూములు చట్ట విరుద్ధంగ పట్టాలు చేసుకున్నారు. వీటిని రద్దుచేసి భూమిలేని హరిజనులకు ఇంతవరకు పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 9,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా గ్రామం పెద్దగొటిమలో ఎస్. నెం. 84

అధిక భూమి కల్గిన భూస్వాములు శ్రీరామచంద్రారెడ్డిగారి అధీనంలో చట్ట విరుద్ధంగ వుంచుకున్నారు. వారిని తొలగించి పేద హరిజనులకు భూములు ఇప్పించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for the Land Revenue Department by Rs. 100/

మెదక్ జిల్లా తాలూకా నర్సాపూర్ గ్రామం అన్నారము భూస్వాములైన చామోదరరెడ్డి, శాంతివర్ధారెడ్డి గారి అధీనములో చట్టవిరుద్ధంగ ప్రభుత్వం భూమి ఎస్. నెం. 281—1, ఎ 273, 13 సెంట్ భూమి అధీనములో వుంచుకున్నారు. వారిను తొలగించి భూమి లేని వారలకు ఇప్పించడానికి విఫలమైనందుకు నిరసనగా—

To reduce the alltotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100—

"For criticising the unbridled currption rampant in the land revenue offices from top to bottom".

Sri M. Omkar :—I move:

To reduce the allotment of Rs. 6,58.38,000 for Land Revenue Department by Rs. 100—

"Since the Goeernment have failed in abolishing the loanipattas given to rich and landlords and in eligible persons at Dharmaraopet village in Narasampet Taluq Warangal District; and failed to take action against Sri V. Venugopal Rao, now Joint Collector, Warangal who is responsible for the dely in solving the said problem and giving protection to the rich and landlords at the said village."

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

"Since the Government have not accepted to enhance the exgratia amount of Rs. 1,500/— to each victim.

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

"Since the Government have not taken stringent action against Sri Sanjeeva Reddy, Tahsildar worked in Narasampet in 1976-77 in Warangal District.

To reduce the allotment of Rs. 65,83,822 for Land Revenue Department by Rs. 100/—

"Since the Government have miserably failed in the implementation of land reforms, distribution of Government lands to landless poor; and not abolishing land revenue and all kinds of water taxes, cesses from 5 acres of wet and 22 acres of dry.

Sri Veesam Sanyasi Naidu:—I move:

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా, ఏటికొప్పాక గ్రామంలో సర్వే నెం. 285 య. 200.00 భూమిలో 9 మంది భూమి లేని పేదలను సాగునుంచి తొలగించి అసైనుమెంటు కమిటి మెంబర్లకు తెలియకుండా సర్వీసుపట్టం సబ్‌కలెక్టరువారు సదరు య. 200.00 భూమిని పట్టాలకు యివ్వకూడదని నిషేధపు భూమి అని ఉత్తర్వులు వేసినందుకు.

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

విశాఖపట్నం జిల్లా యలమంచిలి తాలూకా అచ్చుతాపురం గ్రామంలో హోమ్ స్టెడ్ అక్టు క్రింద యిచ్చిన యిండ్ల జాగాపట్టా మహాలక్ష్మి తాలూకుకేన్సిలు చేసినందుకు శివలంక నాగరాజు వగైరాలకు యిచ్చిన పట్టాలు ప్రొసిడింగ్సు వారికి అందకుండా చేసినందున—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

1977 వ సం. లో సంభవించిన తుఫానులో విశాఖజిల్లా యలమంచిల తాలుకాలో సైతారుపేట గ్రామము వద్ద మాలగెడ్డపైని, పెదపాడు గ్రామము వద్దపూరుడు గెడ్డపైన వంతెనలు పోయినందున యింతవరకు కాలినడకపక్క వంతెనలు నిర్మించనందున—

To reduce the allotment of Rs. 6,58,38,000/ for Land Revenue Department by Rs. 100/—

విశాఖపట్నం జిల్లా యలమంచిలి తాలూకాలో రెవిన్యూవసూళ్లలో సరియైన బాకీ పట్టీలు తయారుచేయకుండా రైతులను వసూళ్లకు హింసించుచున్నందున—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

విశాఖజిల్లా, యలమంచిలి తాలూకా, వూడిమడక గ్రామములో అగ్నిబాధితులకు 180లో 80 మందికి గవర్నమెంటు యిచ్చే 150 రు.లు చెల్లించనందుకు—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి తాలూకా, వూడిమడక గ్రామంలో గ్రాడు యేటు దరఖాస్తులు మంజూరు చేయకుండా బినామి సహకార సంఘములను ఉప్పు పండించే సొసైటీలను రిజిస్టరు చేసినందున అంధ్రప్రదేశ్ హైకోర్టువారు సదరు సంఘములను రద్దు చేసి ఉత్తర్వులు యిచ్చినప్పటికి ఉప్పు పండే భూమిలో దౌర్జన్యముగా పోలీసుబలగము మద్దత్తు యిచ్చి ఆరద్దుకాబడిన సంఘములచే పనిచేయించుచున్నందున—

To reduce the allotment of Rs. 6,58.38,000 for Land revenue Department by Rs. 100/—

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి తాలూకాలోని అచ్చుతాపురం గ్రామములో హోమ్‌స్టెడ్ లాట్ క్రింద యిచ్చిన యిండ్లు పట్టాలు శిక్కోటి నాగరాజు వగైరాలకు పంచనందున, రాష్ట్రీ సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు స్వయముగా బదిలీకాబడిన రామేశ్వరరావు అనే గవర్నమెంట్ ఆఫీసరుతో చెప్పి పట్టాలు కిచ్చిన మహాలక్ష్మి పట్టా కాన్సిల్ చేయించనందున —

Sri Desni China Mallaiah.:—I move :

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/—

బస్వాపురు గ్రామంలో 10, వేదలు భూస్వామి భూమి ఇండ్ల స్థలానికి కాల్వ బంచ రాయి అని ఆక్రమించ నందులకు పెట్టబడిన కేసును ఉపసంహరించనందు లకు విమర్శనగా—

To reduce the allotment of Rs. 6,58,38 ,000 for Land Revenue Department by Rs.100/-

రేకొంత గ్రామము లో నెనుకబడిన వారికి ఇండ్లస్థలాలు 3 సం.ల నుండి యివ్వక భూస్వామిపై రక్షికలేనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs.100/-

ముగిలిపాలెం గ్రామ అఖాది స్థలాన్ని భూస్వాములు అధికారులు ఆక్రమించుకొని దొంగపట్టా చేసుకొనిన దానిని విడకొట్టనందుకు అందులో వేదలగుడిసెలను పీకివే యించి వేదలపై కేసులు పెట్టి చేయుచున్నందులకు నిరసనగా -

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs.100/-

1.28 (ఒక లక్ష ఇరువై ఎనిమిది) ఎకరాలు తేలిన మిగలు భూమిని ప్రభుత్వం స్వాధీనము చేసుకోనందులకు పంచనందులకు నిరసనగా మరియు 1.05 (లక్షా ఐదు వేల) ఎకరాలు స్వాధీనము చేసుకొని పంచనందుకు నిరసనగా —

Sri P. Janardhan Reddy :—I move :

To reduce the allotment of Rs.6,58.38,000 for Land Revenue Department by Rs.100/-

For the forcible collection of land revenue from the poor farmers.

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs. 100/-

అయిదు ఎకరాల మెట్టతో సహా మూడెకరాల వరిభూమికి శిస్తు రద్దుచేయనందుకు.

Sri K. Venkateshwara Rao :—I move:

To reduce the allotment of Rs.6,58,38,000 for Land Revenue Department by Rs.100/-

ప్రజలనుండి రెవిన్యూ బకాయిల పేరుతో పీనల్ వడ్డీ హద్దుపద్దు లేకుండా విధించి చెల్లించిన బకాయి వివరాలు సక్రమంగా పొందుపరుచక వెత్తనం చేసి వసూలు చేసినందుకు —

To reduce the allotment of Rs. 6,58,38,000 for Land Revenue Department by Rs.100/.

సన్నకారు, చిన్నకారు రైతాంగానికి ముఖ్యంగా గిట్టుబాటుగాని రైతాంగానికి భూమిశిస్తు ప్రభుత్వం చేయనందుకుగాను—

To reduce the allotment of Rs.2,08,60,000 for Stamps and Registration by Rs.100/-

రాష్ట్రములో ఎ 5 మెట్టా మరియు 2 1/2 మాగాణి భూములను హరిజనులకు వెనుకబడిన వర్గాలకు మరియు గిరిజనులకు పరిపతి పొందుటకు కనీసం స్టాంపు డ్యూటి మినహా ఇవ్వగల చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,08,60,000 for Stamps and Registration Department by Rs.100/-

రాష్ట్రములో హరిజనుల వెనుకబడిన వర్గాలకు, గిరిజనుల యొక్క భూముల విక్రయ లావాదేవిలలో స్టాంపు డ్యూటి మినహా ఇచ్చుటలో విఫలమైనందుకు నిరసనగా

To Reduce the allotment of Rs.2,08,60,000 for Stamps and Registration by Rs.100/-

"For fixing the values of land for the purpose of stamp duty and registration fees; quite arbitrary".

To reduce the allotment of Rs. 2,08,60,000 for Stamps and Registration by Rs. 100/-

"For continuing regulated and systemetised corrupt practices in the registration offices of the State".

Sri P. Janardhan Reddy :—I move:

To reduce the allotment of Rs. 2,08,60,000 for Stamps and Registration by Rs. 100/—

For unduly raising the stamp duty on Partnership firms,

Sri Ch. Rajeshwara Rao :—I move:

To reduce the allo ment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

గీచే వారకె చెట్టు పెంచాల్సిన ప్రభుత్వంలో విఫలత కె దినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

గీత కార్మికుల కొరకు పెన్షనుతో చెట్లు ఎక్కే యోగ్యత వయోపరిమితి పథకాన్ని ప్రభుత్వము మోసపూరితంగా నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

మెదక్ జిల్లా సంగారెడ్డిలో కాలుష్యంతో పిల్లలు చనిపోతున్న పరిశ్రమల యాజమాన్యాలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

తాటి ఈత చెట్లనుండి పెద్ద ఎత్తున పరిశ్రమలకోసం కల్లును వెలికితీసే ఉద్దేశము విరమించుకొనుటకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

నిరుద్యోగులైన తమ సభ్యులకు గీత కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

తాటి ఈతవనాల పెంపుదలకు అవకాశాలు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

గతకార్మికులు అనాస్థాగా చెట్లపై నుండి పడిపోయినా కోల్పోయినలేదా వికలాంగులకు వర్క్ మెన్ కంపెన్సేషన్ పెంచనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

కరీంనగర్ జిల్లాలో బెల్టుషాపు గ్యారంటీకి కేటాయించిన రూ తక్షణమే జంగవెల్లిని అబ్కారీ శాఖవారు యిప్పించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

కల్లుగీతవృత్తి వారికి 100 చెట్లకు కనీసం 3 సంవత్సరాలు ఉచితముగా గీచుకునే అవకాశము కల్పించనందులకు విరసనగా

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

ప్రతిగీత కార్మికుని కనీస జీవిత అవసరాలను తీర్చుకొనుటకై అప్పుడప్పుడైన ఆదాయాన్ని అందించుటకై చెట్లను ఉచితముగా యిచ్చే విధానాన్ని అమలుజరుపనందుకు నిరసనగాను.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

కల్లు గీత వాండ్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసే అవకాశము కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

కల్లుగీత వాండ్లకు రమ్మగ్ది ఆదాయములో నుండి కనీసం 100కు 10 శాతము సంక్షేమనిధి ఏర్పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

"To criticise the failure of Government to have the enhanced tree tax payable to the owners of the trees!,

Sri M. Onkar;—I move:

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

"Since the Government have failed to adopt uniform tree tax at the rate of Rs. 20/- and Rs. 15/- for toddy and Sendhi trees respectively by excluding all other taxes and failed in providing two trees for each tapper family grates; and for not introducing tree for tapper throught the state."

Sri P. Janardhan Reddy: I move:

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

గీత పారిశ్రామికులకు గీచుకొనే చెట్లును ఉచితముగా యివ్వనందుకు.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

సారాయి అమ్మే వ్యాపారస్థులకు ప్రోత్సాహము కమీషను పెంచినందుకు

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

గ్రామగ్రామానికి సారాయి దుకాణములు పెట్టించి పేదల కష్టాన్ని దోచుకుంటున్న ప్రభుత్వానికి వ్యతిరేకముగా.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

కల్లు సారాయిల అమ్మకములో కల్తీ నిరోధించనందుకు.

Sri Desini China Mallaiah; I move.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

గీసుకోగల చెట్లపై తాటికి 5-00 రూపాయలు పెదుకు 4-00రూ.లు అదనంగా పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,55,71,000 for Excise Administration by Rs. 100/-

లైసన్సులు కల్లు దుకాణముల టి.వి.యస్.వి. రినీవల్ చేయుప్పటి రద్దుచేయనందుకు విపరీతముగా అవినీతికి గురికాకుండా కాపాడగలందులకు విమర్శనగా.

To reduce the allotment of Rs.5,13,71,000 for Commercial Taxes Administration by Rs.100/-

"To criticise the practice of under estimation and improper assessment of taxes by the corrupt officers".

To reduce the allotment of Rs. 5,13,71,000 for Commercial Taxes Administration by Rs. 100/-

"For the signal failure of the Government in prompty collecing tax arrears from the people who can pay the arrears."

Sri M. Omkar :—I move :

To reduce the allotment of Rs.5,13,71,000 for Commercial Taxes Administration by Rs. 100/

"Since the Government have increased the Commercial Taxes."

Sri P. Janardhan Reddy :—I move :

To reduce the allotment of Rs. 6,13,71,000 for Commercial Taxes Administration by Rs. 100/-

"For the Department's failure to curb corruption and harrassment by the staff to small traders."

Sri Ch. Rajeswara Rao : I move :

To reduce the allotment of Rs. 2,47,86,000 for Political and other Pensions by Rs. 100/-

మాజి శాసనసభ్యులకు పెన్షన్ చట్టములో 6 నెలలు గడువు తక్కువ వున్నప్పటికి పూర్తిగ రూ. 250/- చెల్లించనందుకు చట్టములో సవరణ తీసుకు రావటంలో విఫలమైనందుకుగాను నిరసనగా

Sri P. Janardhan Reddy :—I move :

To reduce the allotment of Rs. 2,47,86,000 for political and other pensions by Rs. 100/—

"For failure to grant pension to the people took part in the armed stuggle against Nizam Regime".

Sri Bhattam Sri Rama Murthy :—I move :

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/-

రైతాంగంపండించిన వరి, చెరకు పొగాకు ప్రత్తి వంటి పంటలకు సరి అయిన ధర నిర్ణయించలేక పోయినందు నన్నూ-ఆ పంట కొనుగోలు చేయుటలో విఫల మైనందునన్నూ — రైతుకు అవసరం అయిన inputs విషయంలో ధరలు తగ్గించ లేక పోయినందునన్ను నిరసనగా

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/-

మెదక్ జిల్లాలో రైతుల గృహనిర్మాణములు చేయుటకు అవసరమైన సిమెంట్ దొరుకక చీకటి బజారులో అధికధరలు చెల్లించుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/-

మెదకు జిల్లాలో రైతులు ఉత్పత్తి చేసి మినుములు వరిధాన్యము కొనుటా నికి అవుసరమైన కేంద్రము లేక రైతులు వ్యాపారుల వడ్డివ్యాపారులు దోపిడికి గురి అవుతువున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/-

"To criticise the signal failure of the State Government in purchasing the Paddy, through the Civil Supplies administration, which would provide immense relief to the agriculturists who are facing the glut of paddy in the market".

Sri M. Omkar:—I move :

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/-

For not guaranteed remuneration prices to all agricultural produces, for failure in prevension of distress sale of food grains etc., for aot removing the scarcity of and of black marketing in Cement Kerosene, Diesil oil etc. and for not providing rice at cheaper rates to the poor consumers.

Sri P. Janardhana Reddy :—I move :

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/

రైతులు పండించేధాన్యానికి గిట్టుబాటుధర ఇవ్వని చర్యను

To reduce the allotment of Rs. 1,57,07,000 for Civil Supplies Administration by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా అమ్మిన బియ్యము, పసుపు మొదలగు వ్యవసాయ ఉత్పత్తులపై వచ్చేలాభములో కొంతపైనా రైతును చెందనందుకు

Sri Ch. Rajeshwara Rao:—I move;

To reduce the allotment of Rs. 65,57,000 for Administration of Religious Endowments by Rs. 100/-

మెదక్ జిల్లాలో అంచోలు సాగుసానిపల్లి దుర్గమ్మ దేవాలయము యొక్క డబ్బులు కాజేసిన అధ్యక్షుణ్ణి ఇంతవరకు నామమాత్రము తొలగించుటకు వారి వద్ద రికార్డ్సు తీసుకునుటలో విఫలమైనందుకు గాను నిరసనగా

To reduce the allotment of Rs. 65,57,000 for Administration of Religious Endowments by Rs. 100/-

For failure of the Government in providing reasonable salaries to the pujaries who render full time service in the temples.

Sri Veesam Sanyasi Naidu :—I move :

To reduce the allotment of Rs. 65,57,000 for Administration of Religious Endowments by Rs. 100/-

సింహాచలం దేవాలయములలో నవంబరు మాసములో ఘోరమైన దొంగ తనము జరిగినప్పటికి యిప్పటివరకు ఆ ఆస్తిని స్వాధీనము చేసుకొన లేకపోయి నందుకుగాను, దేవుని సొత్తుకూడా కాపాడలేని దుస్థితికి ప్రభుత్వము దిగజా నందుకు నిరసనగా

Mr. Deputy Speaker :—Cut Motions moved.

నాడు భూమి సాగు అవుతున్నట్లు మన లెక్కలు తెలుపుతున్నాయి. ఒక చిత్తూరు జిల్లాలోనే ఈ నాడు ఒక లక్ష ఎకరాలు వేలు ఉన్నది. తరువాత ఈ రాయలసీమ వాటర్ డెవలప్‌మెంటు ప్రోగ్రామువారు స్వర్ణముఖి, ఆర్నియార్, పోన్‌లో 428 చదరపు కిలో మీటర్లు 18 నెలల కాలము అక్టోబరు 7వ నుంచి మార్చి 78 వరకు తరిశోధనలు జరిపి ఒక రిపోర్టును ఇచ్చినారు. ఆ రిపోర్టులో స్వర్ణముఖి చంద్రగిరి తాలూకాలో ఉన్నది. ఆర్నియారు చిత్తూరు తాలూకాలో ఉన్నది. స్వర్ణముఖి ప్రాంతంలో 8 వేల చిల్లర బావుల ద్వారా నేడు భూగర్భ జలాలలో 50 శాతము మాత్రము ఈ బావులద్వారా వినియోగింప బడుతున్నట్లు, ఇక ఆర్నియారు ప్రాంతం 2072 బావుల ద్వారా భూగర్భంలో ఉండే మొత్తము జలములో 25శాతము మాత్రము ఈనాడు రైతాంగం వినియోగించుచుంటున్నది. కనుక ఈ మొత్తము నీటిని వినియోగించుకునేదానికోసం వీరు కొన్ని ముఖ్యమైన సిఫార్సులను 1978 మార్చిలో డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్ అథారిటీ వారికి ఇవ్వడం జరిగింది. వారు వారి శిఫార్సులను ఇచ్చిన తరువాత శాసన సభలో నేను ఒక ప్రశ్న వేయడం ఆ ప్రశ్న 1-8-1979 వ తేదీన సభ ముందు రావడం ఆ సందర్భంలో మంత్రిగారు ఆ శిఫార్సులను అన్నిటిని చూడాను అది మాకు సంబంధం లేదు అది ఏదో అక్కడ జిల్లా అథారిటీ వారో లేకపోతే ఎవరో చూచిని అమలు జరపాలి అని చెప్పినప్పుడు అది సరి కాదు. మొత్తంగా ఇందులోని శిఫార్సులు చాల మంచివి అని మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఆలోచన చేయవలసిన చాల ముఖ్యమైన సూచనలు అన్ని కూడా చేయడి ఉన్నవి. కనుక కనీసం అర్ధగంట చర్చ దీనిపైన ఇవ్వాలి అని కోరే సమయం అంగీకరించి ఈ కాలాన్ని ఇచ్చినారు. అన్యథా, ఈ శిఫార్సులను అన్నిటిని చూడాను పరిశీలన చేస్తే ఆన్నిటిని కూడాను చక్కగా సూక్ష్మంగా వీటిని పరిశీలన చేయమని మంత్రిగారిని కోరుతూ ఉన్నాను. అందలో మొట్టమొదటివి వారు ఇచ్చిన శిఫార్సు చాల ముఖ్యంగా ఉన్నది. చాల చక్కగా మనం అందరము కూడా ఆలోచన చేయవలసింది. ఈ నాడు వ్యవసాయంకు మనం నీరు ద్వారా చేస్తున్నాము. మరి ఈ నీరు రెండు రకాలుగా మనకు వస్తున్నది. ఒకటేమో బావుల ద్వారా, రెండవది ఏమో చెరువులు, కాలువలు. మొదటి శిఫార్సులో తెలిపినది ఏమిటంటే ఈనాడు మనం ఒక చిన్న చెరువుని త్రవ్వుకోవాలి అన్నా లేదూ ఒక ప్రాజెక్టు కట్టాలి అన్నా రైతాంగం కట్టుకోవడంలేదు. దానికి ఇరిగేషన్ డిపార్టుమెంటువారు, వారందరూ కూడా ఏ స్థలంలో చెరువు వేయాలి, ఏ స్థలంలో ప్రాజెక్టు కట్టాలి అనే విషయాలు అన్నిటిని కూడాను చక్కగా పరిశీలన జరిపి ప్రభుత్వమే డబ్బు పెట్టి ఆ విధంగా చెరువు ప్రాజెక్టును కట్టి ఈ నాడు ఆ ప్రాంతం రైతులకి ఆ నీటిని పరఫరా చేస్తున్నారు.

6-40 p. m.

కానీ బావివిషయంలో ఎక్కడ బావి త్రవ్వాలి,ఎంతఖర్చు పెట్టాలి అనేవిషయం ఒక శాస్త్రీయమైన సహాయం ఏమీ లేకుండా ఉంది. ఈనాడు రైతాంగం తాము స్వంతంగా స్థలం నిర్ణయించుకొని, తమ స్వంత డబ్బుతో బావి త్రవ్వుకొని, దానిని స్వతంత్రంగా మెయిన్‌టెయిన్ చేసుకొని అనేక బాధలకు గురి అవుతున్నారు. ఈ

విధానం పోవాలి. ఎక్కడెక్కడ బావులు త్రవ్వితే సౌకర్యం ఉంటుంది, అనేది ప్రభుత్వమే ఒక శాస్త్రీయమైన సహాయం చేయాలని మొదటి సిఫార్సు. ఈనాడు రైతులు త్రవ్వుకునే బావులు చిన్నచిన్నవి. రెండు ఎకరాలు, మూడు ఎకరాలు, అయిదు ఎకరాలు మించి పెద్దగా సాగు అయ్యేదానికి వీలుండదు. ఆ బావుల్లో రెండు పంటలకు నీళ్లు రావు. ఆ విధంగా కాకుండా 40 హెక్టార్ల నుంచి 100 హెక్టార్ల వరకు పారుదల సౌకర్యం కలిగించే విధంగా అధిక నీటి సాగు కలిగే బావులు నిర్మించడానికి వీలుందని చెప్పి రెండవ సూచనలో తెలియజేశారు. ఈనాడు కొన్ని లక్షలు పెట్టి ఒక పెద్ద చెరువు కడితే ఆ చెరువు ఎంతో విస్తీర్ణం ఆక్రమించుకోగా అది కూడా ఒకే పంటకు సాగు అయేందుకు నీరు ఇస్తుంది. ఆ విధంగా కాకుండా ఈ హై ఈల్డింగ్ బావులు చాలా లోతులో శాస్త్రీయ పద్ధతిలో త్రవ్వితే దాదాపు 10 లక్షలు ఖర్చు పెట్టిన చెరువు ఎంత నీటిని భూమికి ఇవ్వగలదో అంతకన్నా ఎక్కువగా అధిక తక్కువ ఖర్చుతో రెండు పంటలకు నీటిని ఇచ్చే సౌకర్యం కలుగజేసేందుకు వీలు ఉన్నదని ఈ రెండవ సిఫార్సులో తెలియచేశారు. ఈ రెండు సిఫార్సులు ఏ కలెక్టరో, తాసిల్దారో ఆలోచన చేయవలసిన విషయాలు కావు. రాష్ట్రం మొత్తంమీద రాష్ట్ర ప్రభుత్వం వీటి అన్నిటిని ఆలోచనలోకి తీసుకొని ఒక పథకం తయారు చేయవలసిన అవసరం ఉండే సలహాలు ఈ హై ఈల్డింగ్ బావులు త్రవ్వించే విషయంలో ఇప్పుడు సరైన పద్ధతిలో లేదు. రైతులు డిపాజిట్ కట్టాలి, మీరు డబ్బు ఇస్తే పరిశోధన చేస్తామని చెప్పే పద్ధతి సక్రమంగా లేదని ఇందులో చెప్పడం జరిగింది. ఆ విధంగా కాకుండా ఎక్కడైతే నీకు లేదో, ఏ ప్రాంతంలో ప్రజలకు నీటిసౌకర్యం లేదో మీరే ప్రభుత్వం ద్వారా బావిని ఎక్కడ త్రవ్వితే అధికంగా నీరు వస్తుందో పరిశీలన చేసి అక్కడ మీరే ఒక బావి త్రవ్వించి త్రవ్విన తరువాత అధికంగా నీరు వచ్చిందని తెలిసిన తరువాత రైతులకు అందరకు నీరు ఇస్తాము అంటే తప్పకుండా పంటకు ఇంత డబ్బు ఇవ్వాలంటే ఇస్తారు. మరొక ముఖ్యమైన సలహా—ప్రభుత్వమే తమ స్వంత ఖర్చుతో ఈ హై ఈల్డింగ్ బావులు ఎక్కడైతే నీరు అధికంగా లభ్యం అవుతుందో అక్కడ త్రవ్వి నీరు వచ్చిన తరువాత రైతాంగం దగ్గిర ఎకరానికి ఇంత డబ్బు అని తీసుకోడం చక్కగా ఉంటుంది కానీ ముందే మీరు డిపాజిట్ చేయాలంటే డబ్బు డిపాజిట్ చేస్తే అక్కడ బావి వస్తుందో రాదో తెలియదు, ఆ విధానం సరైంది కాదని అందులో సూచించబడింది. వర్క్యులేషన్ చెరువుల్లో ఈనాడు పైపడే నీళ్ళు అన్నిటిని వృథాగా వెళ్ళిపోకుండా అంటే భూమిలోకి ఇంకేందుకుగాను అక్కడక్కడ చెక్ డామ్స్ కట్టాలని చెప్పారు. వర్క్యులేషన్ చెరువులంటే ఈ నీటిని వృథా పోనీయకుండా ఆనకట్ట కట్టి ఆ నీటిని బావుల్లోకి వచ్చేట్లుగా భూగర్భంలో జలాన్ని అధికంగా ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని దానికోసం చెక్ డామ్స్ కట్టాలని సలహాలు ఇస్తూ రాయలసీమ డెవలప్‌మెంట్ అథారిటీ వారు కొన్ని చక్కని సూచనలు చేశారు. చిత్తూరు జిల్లాలోగాని రాయలసీమలో గాని పెద్దపెద్ద నదులు లేవు. వ్యవసాయంకోసం

చెరువుల మీద రైతులు ప్రవ్వుకునే బావుల మీద అధారపడడంవల్ల శాశ్వతంగా కరువు నివారించేందుకు అవకాశం లేకుండా ఉంది. భూగర్భంలో ఉండే జలాన్ని బయటికి తీసి వినియోగించుకోవడం ఒక్కటే కరువును శాశ్వతంగా పోగొట్టే
6-50 p. m, మార్గం కనుక ఈ ప్రభుత్వం చిన్నతరహాగా అక్కడక్కడ ఈ శాస్త్రీయ పద్ధతిలో భూగర్భజలాన్ని పరిశోధన చేయడం అనే పద్ధతి కాకుండా రాయలసీమ మొత్తంలో ఎక్కడెక్కడ భూగర్భ జలం ఉంది అనే ఈ శాస్త్రీయ పద్ధతి ద్వారా పరిశోధన జరిపి, హై ఈల్డింగ్ బావులను ప్రవ్వించి అక్కడ శాశ్వతంగా కరువు నివారించేందుకు ప్రభుత్వం పూనుకోవాలని ఆ రిపోర్టులో చేసిన సిఫార్సులు అన్నిటిని కూడా పరిశీలన చేసి వాటిని అమలుచేయాలని మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, సిద్దయ్యగారు ప్రతిపాదించిన ఈ చర్య చాలా అవసరమైంది. దాని మీద నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గ్రౌండ్ వాటర్ మేనేజిమెంట్ ప్రోగ్రాం మాదిరిగా ఒక సంస్థ నెలకొల్పారు. దానిలో నేను కొన్నాళ్ళు మెంబరుగా ఉండడం జరిగింది. డాక్టర్ జగదీశ్వరరావు అనే ఒక సైంటిఫిక్ ఆఫీసరు ఉన్నాడు అక్కడ. వారు పరిశోధన చేసి ఎక్కడ గ్రౌండ్ వాటర్ ఉంటే అక్కడ నీటివనరు కలుగజేయడం జరుగుతున్నది. కావలిలో కూడా నీటిఎద్దడి చాలా ఎక్కువగా ఉంటే వారు ఆ కాలేజీకి ఒకసారి వెళ్ళి అక్కడ గ్రౌండ్ వాటర్ చెక్ చేశారు ఆవిధంగా కావలికి శాశ్వతంగా నీటి ఎద్దడి సమస్య తీసింది. తిరుపతి ప్రాంతంలో కూడా చాలాచోట్ల వారి టీమ్ పోయి గ్రౌండ్ వాటర్ చెక్ చేయడం జరిగింది మీరు ఇచ్చిన నోట్‌లో చాలా విషయాలు తెలియజేశారు. చుట్టు ప్రక్కలు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకే అవకాశం ఉంది. స్వర్ణముఖ నది వడ్డున కూడా నీటిని చెక్ చేస్తే చుట్టుప్రక్కల అనేక వందలాది హెక్టార్లు ఇరిగేట్ చేయడానికి అవకాశం ఉంది. మాకు నీటివనరు లేదని చెప్పవచ్చు, రైల్వే వేగన్ ఫాక్టరీ అక్కడ పెట్టాలంటే అక్కడ తగిన నీరు లేదని చెప్పారు. కానీ స్వర్ణముఖ బెల్ట్ ప్రాంతం అంతా నీటికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయి. మనం పరిశ్రమలు నెలకొల్పుకోవడమే కాకుండా రైతులకు కూడా ఇతోధికంగా సహాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. నాగపట్ల చెరువు అని ఒకటి ఉంది. అది వోటు చెరువు అని చెప్పారు. ఇది కల్యాణి రిజర్వాయరుకు సమీపంలో ఉంది. దానిని మైనర్ ఇరిగేషన్‌వారుగాని గ్రామీణ అభివృద్ధి శాఖవారుగాని మరమ్మతు చేయించి ప్రక్కన చెక్ డామ్స్ కల్పించి నీటిని పెట్టాలి ఉంటే, ఎవరూ చర్య తీసుకోవడం లేదు. అది చాలా పెద్ద చెరువు. దానిలో నీరు వుంటే వందలాది ఎకరాలు నీటి పారుదల లేకపోయినా కూడా ఆ నీటి లెవెల్ బట్టి పండించుకునేందుకు అవకాశం వుంది కల్యాణి నీరు ఎక్కువగా ఉంటే పరిశ్రమల ఏరియాకు, గాజులమండ దగ్గిరకు కూడా దాని ప్రవహింపచేయవచ్చు. దానికి ఇంత అని చార్జి చేస్తాము అనడం మంచిది కాదు అని

ప్రాసారు ఇక్కడ నోట్‌లో ఆ కల్యాణి నీరు ఎంతైనా కూడా ప్రాగునీటి వసతికి కల్పిస్తే బాగుంటుంది. రేణిగుంట కూడా పెద్ద పట్టణం. అక్కడ నీటికి కటకటలాడుతున్నారు. ఆ నీరైనా వారికి అందచేస్తే బాగుంటుంది దాని మీరు గమనించవలసిన ఆవశ్యకత వుంది. రేణిగుంట ప్రక్కన ఉన్న ప్రాంతమంతా ఆల్కలైన్ సాయిల్ అవడం వల్ల అక్కడ సరిగా పండడం లేదు. దానిని అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు అయితే నేమి అగ్రానమీ డిపార్టుమెంటు వారు ఆయితేనేమి పరిశోధనలు చేసి ఈ సెలైన్ సాయిల్ బాగు చేస్తే అక్కడ ఏదయినా పండించుకొనేదానికి అవకాశం ఉంటుంది; రైతాంగం సాగుబడి చేసుకొనే దానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ నోట్‌లో ఇంకొకటి చెప్పారు. తిరుపతి పక్కన పెద్దచెరువు, రామచంద్ర గుంట అని పెద్ద తటాకాలు ఉన్నాయి. వీటిని ఊరికే చెరువులని చెప్పడమే కాని అవి సంవత్సరం పొడుగునా నీళ్లు లేకుండా ఉండడం జరిగి పబ్లిక్ లేవటీస్‌గా ఉన్నాయి. ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్ కూడా జరుగుతోందని ప్రాశారు. వాటిని డిమాలిష్ చేసి ఎక్కడ ఏదయినా కనస్ట్రక్షను మొదలు పెడితే బాగుంటుందని లేకపోతే ఈ సెలైన్ లినస్ ఆఫ్ ది హాస్పిటల్స్ తీసుకునచ్చి అక్కడ అపరిశుభ్రం చేయడం జరుగుతోంది. కాబట్టి దానిలో ప్రాణ మేరకు గ్రౌండ్ వాటర్‌ని టాప్ చేస్తే అనేక రిసోర్సెస్ ఇన్‌ఫార్మేషన్ కార్పొరేషన్ తరపున చేయించి అవి రైతాంగానికి ఉపయోగపడేలా సేవ చేయవలసినదిగా మంత్రిగారిని, ఇంకా కొంచెము శ్రద్ధ తీసుకొని ఆ ప్రాంతము అంతా అభివృద్ధి చెందాలి అంటే మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటువారు, రూరల్ డెవలప్‌మెంటు మంత్రిగారయిన శేషావతారము గారిని శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శేషావతారం (నర్సాపూర్) :— అధ్యక్షా, గౌరవ సభ్యులు సిద్ధయ్యగారు, ఈశ్వరరెడ్డిగారు ఇంతవరకు ప్రసంగించారు, డ్రాట్ ప్రోన్ ఏరియాలలో ఉండే శాసనసభ్యులు ఎంతమంది మాట్లాడినా. వారు సూచనలు ఇచ్చినా వాటిని ఆహ్వానిస్తాను. ఈ డ్రాట్ ప్రోన్ ఏరియాలకు సంబంధము లేని వారు మాట్లాడడానికి నేను అభ్యంతరము చెప్పను కాని అది ఎక్కువ అనుభవాన్ని మనకు అందివ్వ లేదేమోననే సందేహము మాత్రం వెల్లడిస్తున్నాను. సిద్ధయ్యగారు, ప్రొఫెసరు జగదీశ్వరరావుగారు ఇచ్చిన గ్రౌండ్ వాటర్ సర్వే రిపోర్టును చర్చించడం నిమిత్తం ప్రత్యేకంగా ఈ అవకాశాన్ని ఏర్పాటు చేశారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఎందుకంటే ఈ డ్రాట్ ప్రోన్ ఏరియాస్‌లో అత్యంత ప్రాధాన్యం వహించవలసినటువంటిది ఈ భూగర్భ జలాల విషయమని అందరికి తెలుసు. అట్లాంటి విషయము మీద ఒక సమగ్రమైనటువంటి ఒక నిర్దిష్టమైనటువంటి విధముగా పెద్ద ఎత్తున ఒక ఉద్యమముగా ఒక కార్యక్రమం నడిపించడం లేదనేటువంటి ఆవేదన వారు పడుతున్నారు. దానితో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. కాని ఒక చిన్న విషయాన్ని మాత్రము గౌరవసభ్యులు అపార్థము చేసుకొని బాధ పడరని నేను అభిప్రాయపడుతున్నాను. అది ఏమిటంటే డి.డి.ఏ.పి. ప్రాజెక్టులు అన్నీ కూడా ఏ జిల్లాకు ఆ జిల్లా—డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్

7-00 p.m. అథారిటీ ద్వారా ఈ కార్యక్రమాలు అమలుజరగడం అనేటటువంటిది జరుగుతుంది. అది అమలుజరిపే ఏజన్సీ. అందుచేత ప్రభుత్వానికి అమలు జరిపే బాధ్యత లేదనే మాట నేను మనవి చేయడం లేదు. ప్రభుత్వానికి ప్రత్యేకమైన బాధ్యత ఉంది. ఈ డివిజను నడపడం, వారు ఇచ్చే ప్రపోజల్సు అన్నికూడా అవసరమయితే ఆదేశించే బాధ్యత, అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత, అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత, ఎందుకంటే కేంద్ర ప్రభుత్వానికి పంపే ప్రపోజల్సు అన్నీ కూడా సవ్యముగా పాస్ అయి వచ్చే దానికి ప్రయత్నము చేసి ఆ కార్యక్రమం నడిపించే బాధ్యత ఉన్నది. డిస్ట్రిక్ట్ డెవలప్ మెంటు అథారిటీ అని ప్రతి జిల్లాకు ఒక సంస్థను రిజిస్టరు చేస్తారు. దానికి జిల్లా కలక్టరు అధ్యక్షులుగా ఉంటారు. సీనియర్ అధికారి ఒకరు ప్రాజెక్టు ఆఫీసరుగా, కార్యనిర్వహణాధికారిగా ఉంటారు. ఇది కాక నాన్ ఆఫీషియల్ మెంబర్స్ ముగ్గురు ఉంటారు. అందులో ఇదివరకు అంటే జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఉన్నప్పుడు వారు ఉంటూ వచ్చారు. వారు వెళ్లిపోయిన తరువాత ఆ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్‌లు కొనసాగిస్తూ వచ్చారు. అది కూడా చెయి జారిపోయిన తరువాత ప్రత్యేకమైనటువంటి శ్రద్ధాసక్తులు ఉన్నటు వంటి పెద్ద మనుష్యులను అందులో ఏర్పాటు చేయడం—అలాగే సన్న కారు రైతుల అభివృద్ధి సంస్థ కూడా అదేవిధంగా జరుగుతూ ఉంది. కనుక డిడిపి ద్వారా అమలు జరిపే ఏజెన్సీ ఆ విధంగా జరుగుతోంది, ఈ డిడిపికు అధికారుల యొక్క హెచ్చు కోపరేషన్—అగ్రికల్చర్ డిపార్టుమెంటు, కోపరేషన్, ఫారెస్టు, ఎనిమల్ హజ్‌బెండరీ, ఫిషరీస్ ఒకటే కాక వాట్ నాట్—ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారుల యొక్క సహకారాన్ని తెచ్చుకోవాలన్నట్లయితే దానికి జిల్లా కలక్టరు మాత్రమే కో ఆర్డినేటరు కనుక అతనిని ఆ రకంగా అధ్యక్షులుగా ఈ కార్యక్రమానికి నియమించడం జరిగింది. ఈ డిడిపికి డైరక్టుగా డబ్బు కేంద్రంనుంచి నూటిగా పంపిస్తారు. తెచ్చుకొనే దానికి అవకాశం ఉంది. కేంద్రము ఎంత సొమ్మును చేస్తే అంత 50 : 50 వారు ఎంత మొత్తము ఇస్తే మనము అంటే రాష్ట్ర ప్రభుత్వము కూడా అంత డబ్బు వారిచ్చిన దానికి కలిపి ఈ డిడిపి యొక్క డిస్పోజల్‌లో పెడుతుంది. అందుచేత నేను ఒకటి ఆలోచిస్తున్నాను. ఈ చర్చ వచ్చింది కనుక ఇది మన మంచికే వచ్చిందని నేను ఆశిస్తున్నాను, నానఫీసియల్స్ యొక్క సంపూర్ణమైన ఇన్‌వాల్వుమెంటు ఇందులో లేకపోవడం ఒక లోపము గానే ఉంది. ఈ సందర్భములో నానఫీషియల్స్ నాకు చెప్పవలసింది పోయి నన్ను వారు అడిగే పరిస్థితి వచ్చింది కనుక ఇది మన లోపమని అనుకోకతప్పదు. కనుక నానఫీషియల్స్ యొక్క ఇన్‌వాల్వుమెంటు తీసుకురావాలి అన్నట్లయితే నేను అందరి శాసన సభ్యులకు మనవి చేసేది ఏమంటే ప్రతి కమిటీ సమావేశము జరిగినప్పుడు కూడా అందరు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు కూడా హాజరవ్వాలి. వారికి ఆహ్వానాలు పంపమని నేను అధికారులకు ఉత్తరువులు జారీ చేస్తాను. వారంతా కూడా శ్రద్ధగా పాల్గొని ఈ కార్యక్రమానికి శోభ తీసుకురావాలని నేను కోరుతున్నాను.

జగదీశ్వరరావుగారు ఇచ్చిన సర్వే రిపోర్టు ఒక డివిజనుకి సంబంధించినంత వరకు 1 మొదలు 5 వరకు ఉన్న సూచనలు, 10వ సూచన, 14వ సూచన—మొత్తము 7 సూచనలు మనకు సంబంధించినవి ఉన్నాయి. తతిమ్మావి తిరుపతికి వాటర్‌కి సంబంధించినవి. అక్కడ కళ్ళలమ్ముతో బాధ పడుతున్న అనారోగ్య పరిస్థితులు, తిరుపతి మొదలుకొని రేణిగుంట వరకు మధ్యన ఉండే చెరువులు అన్నీ కూడా చౌడుగా మారిపోయిన పరిస్థితి ఉంది అని వాటిని గురించి తీసుకోవలసిన చర్యలు గురించి, తిరుపతిలో ఉత్తరోత్తరా మంచినీటి అవసరం ఏర్పడుతుంది కనుక కళ్యాణి రిజర్వాయరు నుంచి నీటిని మదుపులో పెట్టుకొని, బోర్‌వెల్సు కాని ఏవయినా పెట్టుకొని అక్కడ ఉండే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనువారు ఇండస్ట్రీస్‌కు నీరు వాడుకుంటే మంచిదని అన్నారు. కళ్యాణి రిజర్వాయర్ నీరు ఇప్పటి నుంచి వాడుకోవడం మొదలుపెట్టినట్లయితే బాగా పెరుగుదల అయ్యేటటువంటి తిరుపతి పట్టణానికి ఉత్తరోత్తరా నీటి కరువు వచ్చే పరిస్థితి వుంది. ఆ మంచినీటి కరువు రాకుండా చూడాలి. తిరుపతి దేవస్థానం తాలూకు పుష్కరిణి పగైరా వాటికి కూడ నీరు ఎలా తీసుకోవాలో యివన్నీ బహుముఖంగా ఆయన సూచనలు చేశారు. మేము ఈ సూచనలు అన్నీ అందిన తరువాత వీటన్నిటి మీద మాకు సంబంధించినంతవరకు మేము తీసుకొని దానికి యివ్వవలసిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ ద్వారా స్కీమును చేయించి వారు ఇచ్చిన తరువాత మీకు చదివి వినిపిస్తాను. ఎంతవరకు దానిమీద చర్యలు తీసుకొన్నాము అనేది కూడ మనవి చేస్తాము. ఆ విధంగా చేయడం జరిగింది. ఇది గాక, పవర్, ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారు. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్ వారు పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ వారు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు, తిరుపతి దేవస్థానం వారు, ఈ విధంగా ఏ ఏ శాఖలకు సంబంధించి ఉన్నారో వారందరు కూడ దీని నిమిత్తమై చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ మేము వారికి సమాచారం పంపించడం జరిగింది. ఇందులో కొన్ని ఎకనమిక్ ఫీజిబిలిటీ ఏమిటో, దానిమీద ఏ రకమైన చర్యలు తీసుకోడానికి ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉన్నది అనేది ఇరిగేషన్, పవర్ డిపార్టుమెంట్ వారితో సంప్రదించడం జరిగింది ఆలాగే గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ వారితో మొత్తం ఈ డి.పి.ఎ.పి. ఏరియాలో ఉండే, రాయలసీమలో ఉండే వాటుగు జిల్లాలు, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలో దేవరకొండ, తాలూకా, ప్రకాశం జిల్లాలో ఉండే మూడు తాలూకాలు కనిగిరి వగైరా, వాటిలో అక్కడక్కడ పారే అనేక ఉపనదులు, నదులు ఉన్నాయి. వాటిన్నిటి మంచి ఎంత నీటిని వాడుకొనే అవకాశం ఉంటుందో మొత్తం సర్వే చేయించి. దానికి బృహత్తర కార్యక్రమాలు రూపొందించడం అవసరం ఉన్నది. కనుక దానిని రూపొందించవలసిందిగా గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ వారిని కోరాము. దానికి డబ్బు ఎలా వస్తుంది? ఎలా ప్రపోజ్ అవుతాము అనేది మనమందరం కలిసి తరువాత ఆలోచించుకోవచ్చు. వరల్డ్ బ్యాంక్‌ను అడుగుదామా, లేక ఎవరిని అడుగుదాము అనేది. అసలు కార్యక్రమం అంటూ

ఉంచే ఇవన్నీ చేయవచ్చు నా దగ్గర డి.పి.ఎ.పి. సంబంధించి ముఖ్యంగా చిత్తూరుకు సంబంధించి, చిత్తూరులో పుత్తూరు చంద్రగిరి ఈ రెండు సమీసులలో ఉండే కార్యక్రమాల గురించి గ్రౌండ్ వాటర్ వారు క్లియరెన్స్ యిచ్చినది. 210 community irrigation wells are cleaned by the ground water department and 30 deep bore well points also were fixed. చిత్తూరులో 11, గంగాధర్ నెల్లూరు 11, పుత్తూరు 81, తిరుపతినగరం 39, వాయల్పాడు 15, చెన్నకొత్తపల్లి 17, మదనపల్లి 2, పుంగనూరు 10 బంగారుపాళెం 10 ఇవి ప్రధానమైనవి. ఇరిగేషన్ వెల్స్, బోర్ వెల్స్ సంగతి చెపుతున్నాను. జగదీశ్వర రావుగారి రిపోర్టు వచ్చిన తరువాత గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ ఇచ్చినతరువాత దానిమీద డి.డి.ఎ. వారు తీసుకొన్న చర్యలు చెపుతున్నారు. చౌడేపల్లి 5, పూడిచర్ల 1. ఇరిడిడ్యూయల్ వెల్స్ 220. ఇది ఇంతవరకు చిత్తూరు డి.డి.ఎ. వారు తీసుకొన్నచర్య. మనకు ఉన్న ఇన్ ఫర్మేషన్ ప్రకారం 8.80 మిలియన్ హెక్టార్స్‌కు గ్రౌండ్ వాటర్ యాన్యుయల్ డిస్‌చార్జ్ ఉంటుందని మనకు ఈ లెక్కలవల్ల తెలుస్తున్నది. ఇదివరకు అయిదున్నర లక్షల హెక్టార్స్ భూమికి ఈ డి.డి.ఎ పి. పరియాలో ఈ బావుల వల్ల నీరు వున్నది. ఇప్పుడు 20 లక్షల హెక్టార్స్‌కు గ్రౌండ్ వాటర్ పొటెన్షియల్ వున్నదని ఈ రిపోర్టు వల్ల తెలుస్తున్నది 7,76,000 మీటర్లు ఇప్పుడు ఉంచే 16,44,000 మీటర్లు త్రవ్వుకోనేందుకు అవకాశం ఉన్నదని ఈ రిపోర్టువల్ల మనకు స్థూలంగా తెలుస్తున్నది. (ఇంటరప్షన్) మొత్తం డి.పి.ఎ.పి. సంగతి మాట్లాడుతున్నాను. రాయలసీమ, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాలలో డి.పి.ఎ.పి.కి సంబంధించి మొత్తం మాట్లాడుతున్నాను. 16,44,000 మీటర్లు త్రవ్వుకోని వీటిని అనుభంలోకి తెచ్చుకోవాలంటే 1600 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. ఇది దీని కథ. మీ ముందు పెడతాను. బరువు భారం చూసుకోండి. ఎంత కాలంలో చేయగలుగుతాము. ఎప్పటికి గట్టు ఎక్కగలుగుతాము. మీరు ఉండి నడిపించుకోండి. మేము దానికి కావలసిన దోహదం చేసే వాళ్ళం. ముద్ర వేసే వాళ్ళం దానికి కావలసిన ఉత్సాహం ప్రోత్సాహం కలిగించే వాళ్లం అని మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో 3, కడప జిల్లాలో 6, 7; ప్రకాశం జిల్లాలో 4, 5; చిత్తూరు జిల్లాలో 9; కర్నూలు జిల్లా 5; మహబూబ్‌నగర్ జిల్లా 2; నల్గొండ జిల్లా 4. ఇవ చిన్న చిన్న నదులుగా ఉన్నటువంటివి. పెద్ద పెద్ద నదులగా ఉన్నటువంటివి. వాటి నుంచి నీరు సంపాదించుకొనే అవకాశం వున్నది. దీని విషయంలోనే నేను మనవి చేశాను. గ్రౌండ్ వాటర్ డిపార్టు మెంట్‌ని కోరాము. దీనికి ఒక పథకాన్ని తయారు చేసి ఉంచాలని చెప్పాము. ఈ డిటెయిల్స్ ఈ విధంగా యిచ్చుకుంటూ పోతే రెండుగంటలు మాట్లాడటానికి సరిపడ మాటర్ వున్నది. మీరు ఆవేదన పడినా, మీరులోపల అనుకున్నా నేను రాయలసీమవాడిని కాకపోయినా డి.పి.ఎ.పి. కార్యక్రమాలలో, ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ వెలికి తీసుకొని

7-10 p. m.

దానికి ప్రాధాన్యత యివ్వడంలో నా కాలంలోనే దీనికిప్రత్యేకమైన ప్రాధాన్యత యిచ్చి దీనికి సంపూర్ణంగా న్యాయం చేకూర్చే స్కీము తయారు చేసి ఆ పేరు యింకొకరికి దక్కనివ్వనని మీ ద్వారా మనవి చేస్తూ వారి సహకారం అర్థిస్తున్నాను.

(శ్రీ ఎం. టంకార్ :—అధ్యక్షా, ఇందులో ముఖ్యమైనవి రెండు పాయింట్సు ఉన్నాయి. ఈ రికమెండేషన్స్‌లో 3, 14, రికమెండేషన్స్ చాలా ముఖ్యమైనవి. 3 వ రి మెండేషనులో యీ విధంగా ఉన్నది.

"నీటిపారుదల నిమిత్తం భూమిపైగ నీటి వనరులను అభివృద్ధిపరచడంలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ, భూగర్భజలాల వనరులను అభివృద్ధిపరచడంలో ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ పనిచేస్తున్న తీరులనుబట్టి చూస్తే భూమిపైగల నీటిని వినియోగించుకునే వారికి ఇవ్వబడిన ప్రయోజనాలను భూగర్భ జలాలను వినియోగించుకునేవారికి విస్తరింపజేయడంలేదని స్పష్టంగా తెలుస్తున్నది. ఉదాహరణకు—బహుప్రయాసమీద సుమారు 100 హెక్టార్ల భూమికి ఒక సీజనులో నీటిపారుదల సౌకర్యం కల్పించే చిన్నతరహా నీటిపారుదల చెరువును నిర్మించడానికి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ రూ. 10.00 లక్షల ప్రభుత్వాన్ని ఖర్చుపెట్టవచ్చు. అదే విస్తీర్ణానికి రెండు సీజన్లలో పారుదల సౌకర్యం కల్పించే నిమిత్తం భూగర్భ జలాల వనరులను అభివృద్ధి పరచడానికి ఆంధ్రప్రదేశ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ప్రభుత్వ నిధుల నుండి ఆంత కంటే చాల తక్కువ మొత్తాన్ని అయినా ఖర్చుపెట్టే స్థితిలోలేదు. ప్రభుత్వానికి సంబంధించిన యీ పాత పద్ధతులు సవరిస్తే తప్ప అనావృష్టి పీడిత ప్రాంతాలలోని సమస్యలు పరిష్కరించబడవు. బోసిన్లలో లభ్యమయ్యే నిల్వ భూగర్భ జలాల కొరకు అనేక బావులు త్రవ్వడానికి బదులు భూగర్భ జలాలను ఎక్కువ మొత్తంలో లభ్యంచేసే అధిక నీటిశక్తి గల కొద్ది బావులను నిర్మించడం మంచిది. ఇది ఒక పాలసి మాటర్. ఇది ఎటువంటి పద్ధతో ఒకసారి మీరే ఆలోచించండి. దీనిని మార్చుతారా, లేదా? అదే విధంగా 14 రికమెండేషన్ కూడా ఒకసారి గమనించండి.

భూగర్భ జలాలను వినియోగించుకునే వారు బావులను త్రవ్వడంలో ఎంతో కష్టపడవలసి వున్నందున, భూగర్భ, జల సంబంధమైన. విద్యుత్ సంబంధమైన రెసిస్టివిటి. సెస్మొగ్రఫింగ్, బెస్టు—డిల్లంగు పద్ధతులను భారీయెత్తున పూర్తిగా అమలుపరచడం ద్వారా భూగర్భజలాన్ని కనిపెట్టటానికి, నీటి మచ్చలు మరియు సెస్టుబోర్ యొక్క వివరాలు తెలుసుకోవడానికి, ప్రభుత్వమే జిల్లాలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయడం వాంఛనీయం. ఈ కార్యం నిమిత్తం జిల్లా అభివృద్ధి అధికారవర్గము డి. సి. ఎర్ రేసిస్టివిటి మీటర్లను, వండ్రు మట్టిలో ఉపయోగించడానికి వివిధ రకాల బ్యోండ్-బోరింగు సెట్లను, రాతి భూభాగాల్లో ఉపయోగించడానికి కాల్వె-క్రొరిడిల్లులను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేయవచ్చును. ఈ పరికరాలను భారీయెత్తున ఉపయోగించడంవల్ల

చాలామందికి ఉపాధి కల్పించవచ్చును. అంతేగాక, ఈ విధమైన భూగర్భ వనరుల దర్యాప్తువల్ల పూర్తి నిదర్శనాలతో అధిక సిటి శక్తిగల బావులను కనుగొనవచ్చును. ఈ విధంగా మాత్రమే శాసిన్లలోని అనావృష్టి పరిస్థితిని సమర్థవంతగా ఎదుర్కొనడానికి వీలవుతుంది. ఈ రకంగా, చిత్తూరు జిల్లాలో యిటువంటి ఎక్విప్‌మెంటుతో ఒక సెల్ ఏర్పాటు చేయడం అవసరమని వారు సూచించారు. దీనిపై ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :– అధ్యక్షా. జగదీశ్వరరావుగారు యూనివర్శిటీలో రీడర్. అయన సర్వీసెస్–పార్ట్‌టైమ్ ఆఫీసర్‌గా వారిని వుపయోగించుకుంటున్నాము. గ్రౌండ్ వాటర్ టాప్ చెయ్యడానికి, ఆ వాటర్ మేనేజ్ చెయ్యడానికి ఆ పోస్టుగ్రాం క్రింద వారి సేవను ఆ విధంగా వుపయోగించుకుంటున్నాము. ప్రభుత్వం వారిని ఫుల్‌టైమ్ ఆఫీసర్‌గా తీసుకుని వారియొక్క సర్వీసెస్ వుపయోగించుకుని, వారు చెప్పినట్లుగా యీ చుట్టుపక్కల ఆ వాటర్ పొటెన్షియాలిటిని టాప్ చేస్తే బాగుంటుంది. అందుకుగాను చర్యలు తీసుకుంటారా ?

శ్రీ పి. శేషావతారం :– ఓంకార్ గారు కొన్ని వివరాలు చెప్పమన్నారు. సర్‌ఫేస్ వాటర్‌కు సంబంధించి పి. డబ్ల్యు. డి. వారు డిల్ చేస్తారు. గ్రౌండ్ వాటర్‌కు సంబంధించి ఇరిగేషన్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ వారు డిల్ చేస్తారు ఈ కార్పొరేషన్ వారు కూడ పీ బ్యాంకు నుంచో రుణము తెచ్చుకుని యిన్‌వెస్ట్ చేస్తున్నారు. 20–40 ఎకరాల మధ్య విస్తీర్ణం కలిగిన చోట్ల యీ స్కీము లేకప్ చేస్తున్నారు. పరిభుత్వ వనరులకు–అంటే పరిభుత్వం వారు విధించే నీటితీరువకు, యీ కార్పొరేషన్‌వారు విధించే నీటి తీరువకు ఎక్కడా సంబంధం లేదు. ఈ సర్‌ఫేస్ వాటర్ పై పరిభుత్వం చేసే దానికి, దీనికి యింత వ్యత్యాసం ఉండడం అనేది చాలా అన్యాయం అనే యీ ప్రిన్సిపుల్‌లో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఇది చాలా మంచి సూచన. అయితే ప్రభుత్వం ఒకటి చేసింది. 80 రు. ల చొప్పున నీటి తీరువలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారికి రిబేటు ఇచ్చింది. ఈ రిబేటు 7 సంవత్సరాలపాటు ఉంటుంది. ప్రభుత్వం ఏ ఏజెన్సి ద్వారా చేసినప్పటికి, వ్యత్యాసం లేకుండా సర్‌ఫ్లేస్ వాటర్‌కు, గ్రౌండ్ వాటర్‌కు ఒకరకమైన రేటు విధించేట్లు మనం చూడవలసిన అవసరం ఉంది. ఈ సూత్రాన్ని అంగీకరిస్తూ, దీనికి సంబంధించిన ఎకనమిక్స్ వివరించవలసిందిగా ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు వారిని రూరల్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు వారు ప్రత్యేకంగా కోరడం జరిగింది.

ఇంక 14వ రికమెండేషన్ గురించి, అనావృష్టి పీడిత ప్రాంత కార్యక్రమం క్రింది జిల్లాల అవసరాలు తీర్చడానికి, హైదరాబాదు, కడపలలో వున్న ప్రాంతీయ కార్యాలయాల్లోను, అనంతపురంలో వున్న ప్రాంచి కార్యాలయంలోను, జిల్లా పరిషత్ మండలాల సైజము, లోతు, మందాన్ని లోతట్టు డాయి

మంచాన్ని నిర్ణయించడానికి ఉపయోగపడే 'రెసిస్టివిటీ మీటర్లు' తదితర అవసర మైన ఉపకరణాలు అందుబాటులో ఉంచబడ్డాయి.

అనావృష్టి పీడిత ప్రాంత కార్యక్రమం క్రింద గల అన్ని జిల్లాలలోను ఒక్కొక్క విభాగాన్ని ఏర్పాటుచేసి, అవసరమైన పరికరాలను సరఫరా చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. 7-20 p.m.

అనంతపురం జిల్లాకు మినహా అనావృష్టి పీడిత ప్రాంత కార్యక్రమం క్రింద జిల్లాలకు 1977 సంవత్సరంలో ఒక రిగ్ ఇదివరకే కొనుగోలు చేయబడింది. ఈ-రిగ్-1979-80 నుండి కేవలం కర్నూలు జిల్లా నిమిత్తమే ఉపయోగించబడుతుంది. అనంతపురం, చిత్తూరు కడప, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలకు మరో అయిదు రిగ్గులు 28-11-78న మంజూరు చేయబడ్డాయి. చిత్తూరు జిల్లా కొరకు ఒక రిగ్ భూగర్భ జలాల శాఖ డైరెక్టరుకు 6-2-1979న విడుదల చేయ బడింది. మిగిలిన నాలుగు రిగ్గులు త్వరలో అందగలవని తెలుపబడింది.

ఇంతేగాకుండ, ఇదివరకే మంజూరు చేసిన రిగ్గులు, అత్యవసరాల ఉపకర ణాలతో పాటుగా అనేకంగా హేమర్లు, రాడ్లు వంటి మరికొన్ని ఉపకరణాలు, మకాం సామగ్రి, జీపులు ట్రక్కులు వంటి మొత్తం రు. 18 92 లక్షలు విలువ జేసే సాధన సామగ్రిని కొనుగోలు చేసే విషయాన్ని ప్రభుత్వం చురుగ్గా పరిశీ లిస్తున్నది.

ఇంకా, జగదీశ్వరరావు గారు వెంకటేశ్వర యూనివర్సిటీలో ఆయన ప్రొఫెసరు. అది ఒక నానఫీజయబుల్ ఏజెన్సీ. పుత్తూరు, చంద్రగిరి చుట్టు ప్రక్కల సుమారు 9 లక్షలు ఖర్చుపెట్టి, 200 మంది స్టాపుతో దాదాపు 90 గ్రామాలలో ఆయన సర్వే కండక్టు చేశారు. ఇది డి.పి.ఎ.పి భరించింది. ఇంక యీ సర్వేల గురించి-వెంకటేశ్వర యూనివర్సిటీ వారు జరిపారు, దానిపై ఆంధ్రయూనివర్సిటీ వారిని అడిగితే-వారు మాదే అసలైన సర్వే అంటారు-ఉస్మానియా యూనివర్సిటీ వారిని అడిగితే-అసలు లాబ్, ఎక్విప్‌మెంట్ అంతా మాది అంటారు. ఇలా ఒకరిని గురించి ఇంకొరిని అడిగితే వారు యీ విధంగా చెబుతూ ఉంటారు ఒక పండితుడి మరో పండితుడు ఒకే అభిప్రాయం గలిగివుండరు. అనుకోవచ్చు. ఇది టెక్నికల్ కాబట్టి డిఫరెన్స్ ఉంటుంది.

శ్రీ కె.వి. సిద్దయ్య :—నేను వివరాలలోనికి పోను. మేజరు, మీడియం, మైనరు ఇరిగేషనులకు ఏ విధంగా డిపార్టుమెంటులు ఉన్నాయో అదేవిధంగా గ్రౌండ్ వాటరుకు కూడా డిపార్టుమెంటు ఏర్పాటుచేసి దానికి వేరే కేటాయింపులు చేయడం అవసరం ఆ విధంగా చేసి ప్రతి జిల్లాకు ఇప్పుడు చెప్పినవాటి కంటే ఎక్కువ పరికరాలు సమకూర్చాలని కోరుతున్నాను.

శ్రీ పి. శేషావతారం :—వారి కోరిక సమంజసమైనది. సిబ్బంది వెంచా లంటే ఒక ఆఫీసు నుంచి మరొక ఆఫీసుకు తిరుగుతూంటుంది కాగితం. తగిన సిబ్బంది లేక ఎంత కాలంగానో బాధపడుతున్నాం. రాజారాం గారి డిపార్టు మెంటు వారు ఎన్నివిధాలైన క్వెరీలు వేసి బాధపెడతారో తమకు తెలియనిది

కాదు. స్కీము తయారుచేసిన తరువాత ఇంత స్టాఫ్ కావాలని డబ్బు ఇంత కావాలని అడుగుతాం.

Non-Official Resolutions

re: Fixing up of reasonable prices of paddy and allowing export of paddy to other States.

శ్రీ శ్రీనివాసరావు (నాగర్‌కర్నూల్) :—ఆహార వంటలకు రీజనబుల్ ప్రైసెస్ గురించి అందరూ మాట్లాడారు. కేంద్రంలో అగ్రికల్చరల్ ప్రైసెస్ కమిషను ఉంది. మన రాష్ట్రంలో ఈ స్థాయిలో ధాన్యం ధరలు ఫిక్స్ చేయడానికి కమిషనును ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రానురాను నూనె గింజలు మొదలైన వాటిని కూడా ఇందులో తేవడానికి ఉపయోగంగా ఉంటుంది. నూల్ ప్రొక్యూర్‌మెంట్ విషయం—ధాన్యం తీసుకోడానికి సంచులు లేవంటున్నారు, ప్రతి పర్చేజింగ్ సెంటరులోను దీనికి ఏర్పాటు చేయాలి.

శ్రీ ఎ. వీరప్ప:—అధ్యక్షా, ఇది వరకు రెండు దినాలు ఈ తీర్మానంపై చర్చ జరిగింది. 16-17 మంది గౌరవ సభ్యులు, రెండు పైపుల నుంచి, చర్చలో పాల్గొని మంచి సూచనలు చేసారు. నిజానికి ఇది చాల సమంజసమైన విషయం. మన రైతాంగాన్ని నేవ చేసే పరిస్థితిలో ఉండారనే భావంతో వారు చేసిన సూచనలన్నిటిని నేను కూడా అంగీకరిస్తున్నాను. ఈ అనధికార తీర్మానంలో మూడు విషయాలున్నాయి. మొదటిది ధరలు సరిగా ఫిక్స్ చేయాలి. రెండవది ఎక్కువ పర్చేజింగ్ సెంటర్లు ఓపెన్ చేయాలి. మూడవది ఎక్స్‌పోర్టు అవకాశం కలిగించాలి. అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషను వారు తీర్మానం చేసిన ప్రకారంగా ధరలు నిర్మాణం అవుతాయి, ఆ రకంగా దేశం మొత్తం మీద సపోర్టు ప్రైస్ ఉంటుంది కాని ఆంధ్ర ప్రదేశ్‌కు వేరుగా ఉండదు. పర్చేజింగ్ సెంటర్లు అనేవి ఎఫ్‌సిఐ వారి డిస్క్రిప్షనులోనిది. వారిపై వత్తిడి తెస్తున్నాం. పోయిన సారి కంటే ఎక్కువ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా సివిల్ సప్లయిస్ కార్పొరేషను వారు కూడా ముందుకు వచ్చి సెంటర్లు ఓపెన్ చేయడం జరిగింది అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషను ముందు మేము మొదటనే చెప్పాం — పొడిదొడ్డు కాస్ట్ ధాన్యానికి రు.114 లు వరకు ఉంటుందని రు. 20 లకు తక్కువ కాకుండా సపోర్టు ప్రైస్ నిర్ణయించాలని చెప్పడం జరిగింది. గోధుమకు ధాన్యానికి 1952-58 సంవత్సరాలలో ఉన్న గ్యాప్ రు.114 లైతే ఇప్పుడు దాదాపు రు. 80 ల వరకు తేడా వచ్చింది. ఇది కూడా వారికి చెప్పడం జరిగింది. కస్ట్యూమర్ సబ్సిడీ ఇవ్వాలని కూడా అడిగాము. ముఖ్య మంత్రిగారు అనేక సార్లు చర్చించి ఇబ్బందులు తెలియ చేయడం జరిగింది. నేను కూడా వ్యవసాయ మంత్రిగారికి తెలియచేయడం జరిగింది. అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషను వారితో మేము మాట్లాడింది శాసన సభలో ఇదివరలో తెలియ చేయడం జరిగింది. వారు యోచన చేస్తాం అన్నారు. కాని ఇట్లా జరిగిందంటే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము రిప్రెజెంట్ చేయడమే తప్ప నిర్ణయం చేయ

వలసింది కెంద్ర ప్రభుత్వం. వారి తీర్మానంలో స్టేటు, సెంట్రల్ గవర్నమెంటు విషయం వచ్చింది. ఇంతకు ముందున్న పరిస్థితులకు ఇప్పుడున్న పరిస్థితులకు చాలా తేడా వచ్చింది. ఇంతకు ముందున్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు సెల్ఫ్—సఫిషియంటు కాని రోజులు. అప్పుడు మనకు డిమాండు ఎక్కువగా ఉండేది. ఉత్పత్తిని కూడా పంజాబు, హర్యానాలో పాడి ప్రొడక్షను ఉండేది కాదు. ఇప్పుడు వారు మనకంటే ఎక్కువగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఉత్పత్తిని పెంచుతూంగి,దక్షిణాదిన డిమాండు తగ్గుతోంది. తమిళనాడు సెల్ఫ్-సఫిషియంటు ఐనది. కర్నాటక, మాద్దినల్లీ సెల్ఫ్-సఫిషియంటు ఐనది. ఇక ఎక్స్‌పోర్టు విషయం. దానికి కేంద్ర ప్రభుత్వము పర్మిషను ఇవ్వాలి. ఐదు లక్షల టన్నులు ఎగుమతికి పర్మిషను ఇవ్వాలని అడిగాము. వారు 30 వేలటన్నులకు అవకాశం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వమే కావాలంటే సపోర్టు ప్రైస్‌కు కొన్నప్పటికి ఎక్కడ పెట్టాలి? గొడవున్ను ఇబ్బంది వుంది. సివిల్ సప్లయిస్ కార్పొరేషను పర్చేస్ ఏమిటంటే లోకల్ కన్సప్షన్‌కు అవకాశం ఉన్న వెరైటీలు ప్రొకూర్ చేసి డిమాండు బట్టి వెరైటీలు అక్కడకు పంపాలని ఉద్దేశం. అత్యధికంగా ప్రొకూర్ చేసి నిలువ చేయడానికి గొడవున్స్ లేవు. ఎక్కువ ఎఫ్.సి.ఐ చేయవలసిన కార్యక్రమం ఇది. వారిని సప్లిమెంటు చేయాలని మనం ముందుకు వచ్చాం. ఇప్పుడుండే మూడు వెరైటీలే కాకుండా నాలుగు వెరైటీలు చేసి నాసిరకం కూడా కొనుగోలు చేయాలని సెంట్రల్ టవెన్ చేసాం. నాసిరకం వాటికి నష్టం వచ్చినప్పటికి భరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. ఆ రకంగా సెంటర్లు టవెన్ చేసాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన యావత్తు చర్యలు తీసుకున్నది. ఇంకా కొనుగోలు చేస్తే లోకల్‌గా డిమాండు లేనప్పుడు దక్షిణ రాష్ట్రాలలో డిమాండు లేనప్పుడు ఉత్తర రాష్ట్రాలలో ఉత్పత్తి పెరుగుతున్నప్పుడు ఎక్స్‌పోర్టు ద్వారా తప్ప మార్గం లేదు.

7-30 p.m.

మేము కొన్నప్పటికి యఫ్. సి. ఐ. కి యివ్వవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇక్కడనిల్వలు ఎక్కువ అయినప్పుడు ఎక్స్‌పోర్టు చేయవలసిన పరిస్థితి వస్తున్నది. పైరిసెస్ నిర్ణయము అయితేనేమి, ఎక్స్‌పోర్టు విషయం అయితేనేమి కేంద్రప్రభుత్వ వ్యవహారము. మేము కొంటే దాచడానికి గోడౌన్స్ వున్నవా అనేది చూసుకోవాలి. పంజాబు, హర్యానాలలో యఫ్.సి.ఐ.కొనుగోలు చేస్తున్నది. ఎక్కడైతే సపోర్టు తక్కువ వుంటుందో అక్కడ యఫ్. సి. ఐ. పర్చేజ్ చేయడం జరుగుతున్నది. ఎక్స్‌పోర్టుకి 5 లక్షల టన్నులకు అడిగితే ఇప్పటికి 30 వేల టన్నులకు పెర్మిషన్ యిచ్చారు. రష్యానుంచి కూర్డ్ ఆయిల్ తీసుకుని దానికి బదులుగా మన రాష్ట్రంనుంచి రైస్ యిస్తామని ప్రపోజ్ చేశాము. రైస్ ఎక్స్‌పోర్టుకు మనకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఇక్కడ ధాన్యము ఎక్కువగా వుంది కనుక రష్యాలో ఎక్స్‌పోర్టు చేయవచ్చునని మొన్ననే ఉత్తరం ప్రాశాము. యఫ్.సి.ఐ. బాధ్యత కాకుండా 4వ వెరైటీ అని పెట్టి మారుమూలప్రాంతాలలో వున్న ధాన్యాన్ని తీసుకొనడానికి, దానివల్ల వచ్చే నష్టాన్ని భరించడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలియచేశాను. పైరిసెస్ నిర్ణయం, ఎక్స్‌పోర్టు,టవెనింగ్ ఆఫ్ మోర్

re : Broadbased programme to provide housing facilities to poor Harijans etc. by spending Rs. 5,000/- on each house.

సెంటర్స్ కేంద్రానికి సబ్ మిట్ చేసినవి. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి ఈ తీర్మానంను ఏకగ్రీవముగా పాస్ చేసి రికమెండ్ చేయుడాని అభ్యర్థన లేకుండా ఒప్పుకుంటున్నాను. ప్రొడ్యూసర్ కి రెస్ట్రిక్షన్స్ ఏమీ లేవని మనవిచేస్తున్నాను. రెస్ట్రిక్షన్స్ అనేది డిలీట్ చేయాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker: -Now I am putting the motion to vote. The question is:—

"This house recommends to the Central Government to fix up reasonable prices to the different type of paddy produced in Andhra Pradesh and allow export of paddy and also to start sufficient number of paddy purchasing centres wherever necessary."

The motion was unaimously adopted.

re : Broadbased Programme to provide housing facilities to poor Harijans etc.

Sri Bhattam Sreerama Murthy:—Sir, I beg to move—

"This House recommends to the Government to take up a broadbased programme to provide housing facilities on large scale, to the poor Harijan, Girijan and Backward Class people by spending Rs 5,000/- on each house and thus solve their housing problem in a period of three years."

Mr. Deputy Speaker:--Motion moved.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్ష. ఒక్కొక్క యింటిమీద రు. 5000/లు ఖర్చు పెట్టి హరిజన, గిరిజన మరియు వెనుకబడిన తరగతులకు చెందిన పేద ప్రజలకు పెద్ద ఎత్తున గృహ వసతి కల్పించడానికి విస్తృత పాథక పథకమై కార్యక్రమమును చేపట్టవలసినదిగా, ఆ విధంగా 3 సంవత్సరాల కాలములో వారి గృహ సమస్య పరిష్కరించవలసినదిగా ప్రభుత్వానికి ఈసాన్ రికమెండ్ చేయుచున్నది. ఇళ్ల సమస్య పరిష్కారము చేయాలని ప్రభుత్వానికి సంకల్పంవుంది. మంత్రిగారు యిస్తామన్న ఇళ్లు ఎట్లా కన్పించడంలేదో మంత్రిగారుకూడ అట్లా కన్పించడంలేదు ఇళ్లు కట్టాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి వుంది. సంతోషము కాని ఉద్దేశ్యము వుంటే చాలదు. కార్యరూపము ధరించాలి. కార్యరూపము ధరించడానికి అనేక ఫైనాన్సింగ్ సంస్థలనుంచి డబ్బు తెప్పిస్తున్నామని చెప్పారు. పట్టణాలలో వున్నవారికి హాయ్యర్ ఇన్కం గ్రూప్ వారికి ఎమైనా కార్యక్రమాలను చేస్తే చేయవచ్చు. నిరుపేదలు హరిజనులు, గిరిజనులు, వెనకబడిన తరగతుల కోసము పరిశీలించి ఏదైనా కార్యక్రమం తీసుకుంటే తప్ప ప్రయోజనం లేదు. అట్లు యిళ్లు కడుతున్నట్లు ఆర్థిక మంత్రిగారు తమ బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. ఈ మధ్య లోపల 25,000 ఇళ్ళు కడుతున్నామన్నారు. ఇళ్లు చూశాను. ఇల్లు ఒక్కంటికి రు. 150/ లు ఖర్చు పెడుతున్నారు. 150 రూపాయలతో యిల్లు ఏమిటి ? అది వచ్చేది ఎట్లా ?

నిలబడేది ఎట్లా ? కొంచెంగాలి వేస్తే నిలబడుతుందా ? అక్కడ మంత్రిగారు లేరు. మంత్రిగారు లేకుండా మంచిది కాదు. మంత్రిగారు వచ్చి వెళ్లిపోవడం బాగలేదని ఒక మాట మీరు చెప్పి సభను వాయిదా వేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—Mr. Sreerama Murthy, you may continue on the next non-official day.

Now the House stands adjoured to meet again at 8-30 a.m on 19th March, 1979. 7-36 p.m.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Monday the 19th March, 1 79.)